అనుదినం... జనస్వరం
www.navatelangana.com

నవతెలంగాణ

బుధవారం 21-08-2024
సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 233 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50


కోల్‌కతా ఘటనపై సీబీఐకి సుప్రీం ఆదేశం

దర్యాప్తుపై నివేదిక ఇవ్వండి

ఎఫ్‌ఐఆర్ నమోదులో జాప్యమెందుకు?

- ఆస్పత్రిపై దాడి జరుగుతుంటే ఏం చేస్తున్నారు?
- బెంగాల్ ప్రభుత్వం, పోలీసులకు అక్షింతలు
- నిరసనకారులపై బలప్రయోగం తగదని హితవు

జాతీయ ప్రొటోకాల్ కోసం టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు



న్యూఢిల్లీ : కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ వైద్య కళాశాల ఆస్పత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికోపై జరిగిన లైంగిక దాడి, హత్య ఘటనకు సంబంధించి జరుపుతున్న దర్యాప్తుపై నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు మంగళవారం సీబీఐని ఆదేశించింది. దేశంలోని వైద్య సిబ్బంది భద్రత కోసం అవసరమైన మార్గదర్శకాలను రూపొందించేందుకు జాతీయ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తూ మూడు వారాలలో మధ్యంతర నివేదిక అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ జేబీ పార్దీవాలా, మనోజ్ మిశ్రాతో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ కోల్‌కతా ఘటనపై సుమోటోగా విచారణ జరుపుతోంది.

మరో అఘాయిత్యం జరిగే వరకూ ఎదురు చూడలేం

సంఘటనకు సంబంధించి ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడంలో జరిగిన జాప్యంపై న్యాయస్థానం తీవ్ర అభ్యంతరం ...3లో



మరోసారి వెనక్కి తగ్గిన కేంద్రం

లేటరల్ ఎంట్రీ ప్రకటన రద్దు చేయాలంటూ యూపీఎస్సీకి లేఖ

ఇది ప్రజా విజయమన్న ప్రతిపక్షం

న్యూఢిల్లీ : యూపీఎస్సీ జారీ చేసిన ఉద్యోగ నియామక ప్రకటనలో రిజర్వేషన్ విధానాన్ని పాటించకపోవడంపై సర్వత్రా విమర్శలు చెలరేగడంతో కేంద్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. తాజా లేటరల్ ఎంట్రీ ప్రకటనను రద్దు చేయాలని యూపీఎస్సీని కోరింది. ఈ మేరకు కేంద్ర సిబ్బంది శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ యూపీఎస్సీ ఛైర్మన్ ప్రీతి సూడాన్‌కు లేఖ రాశారు. అట్టడుగు వర్గాల వారు ప్రభుత్వ సర్వీసుల్లో తమకు న్యాయబద్ధంగా దక్కాల్సిన ప్రాతినిధ్యం పొందేందుకు వీలుగా నియామక ప్రకటనను రద్దు చేయాలని ఆ లేఖలో ఆమెకు సూచించారు. యూపీ ఎస్సీ ఈ నెల 17న లేటరల్ ఎంట్రీ ద్వారా 45 మంది జాయింట్ సెక్రెటరీలు, డైరెక్టర్లు, డిప్యూటీ డైరెక్టర్ల నియామకం కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే ఈ చర్యపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీల రిజర్వేషన్ హక్కు లను ఇది కాలరాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రభుత్వ ...3లో

పాపం పసిమొగ్గలు

టాయిలెట్‌లో స్వీపర్ లైంగిక వేధింపులు

మహారాష్ట్ర థానేలో ఘటన..
తల్లిదండ్రులు సహా స్థానికుల రైల్‌రోకో
ఏడుగంటలపాటు పట్టాలపై నిరసనలు
ఆందోళనకారులపై లాఠీచార్జీ



థానే: నాలుగేండ్ల వయసున్న ఇద్దరు పసిమొగ్గలపై టాయిలెట్‌లో ఓ స్వీపర్ లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన బీజేపీ సంకీర్ణ సర్కార్ ఏలుతున్న మహారాష్ట్రను మండిస్తోంది. థానే జిల్లాలోని బద్లాపూర్‌లో ఓ స్కూల్‌లో జరిగిన ఈ అమానవీయ ఘటనను ఖండిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులు, స్థానికులు తమ ఆందోళనను కొనసాగిస్తున్నారు. చిన్నారులపై దుశ్చర్యకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేస్తూ దాదాపు ఏడు గంటలపాటు బద్లాపూర్ ...3లో



తిట్లే పరమావధా?

- రాజకీయంగా కాక రేపుతున్న నేతల కామెంట్లు
- నిన్న రుణమాఫీ, నేడు విగ్రహాలపై రాజకీయం



రాజీవ్ విగ్రహాన్ని టచ్ చేయండి చూస్తా

- దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన ఘనత ఆయనదే
- అధికారం పోయినా బీఆర్ఎస్ నేతలకు అహంకారం తగ్గలే
- తాగుబోతులు, దొంగల విగ్రహాలకు సచివాలయం వద్ద స్థానం లేదు : రాజీవ్‌గాంధీ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి

14లో

- సీఎం వర్సెస్ కేటీఆర్
- తగ్గేదేలేదంటున్న నేతలు

తిట్ల పురాణాలు.. వ్యక్తిగత దూషణలే పరమావధిగా రాష్ట్ర రాజకీయాలు కొనసాగుతున్నాయి. అది అసెంబ్లీ అయినా, బయటైనా ఇదే రకంగా నేతలు వ్యవహరిస్తుండటం ఇప్పుడు రివాజుగా మారింది. దాదాపు ఏడాది నుంచి (శాసనసభ ఎన్నికల సమయం) కొనసాగుతున్న ఈ ట్రెండ్... అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తర్వాత ఏ ఎన్నికలు లేని ప్రస్తుత సమయంలో కూడా కొనసాగడాన్ని చూసి రాష్ట్రంలోని మేధావులు, సామాజికవేత్తలు విస్తుపోతున్నారు.

అసలు సమస్యలు పక్కకు రెచ్చగొట్టేవ్యాఖ్యలు ముందుకు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గతనెల్లో అసెంబ్లీ సమా వేశాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్, ప్రతిపక్ష నేతలు హరీశ్ రావు, కేటీఆర్‌లు పరస్పరం దూషణ భాషణలకు దిగిన సంగతి విదితమే. అదే సమావేశాల్లో మాజీ మంత్రి సబితనుద్దేశించి సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు, ప్రతిగా బీఆర్ఎస్ సభ్యులు చేసిన కామెంట్లు కలకలం రేపాయి. మాజీ మంత్రి దానం నాగేందర్, గులాబీ పార్టీ నుంచి దుందుడుకుగా వ్యవహరించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సభలో రచ్చ రచ్చ చేశారు. ఆ వేడి చల్లారకముందే రుణమాఫీ రూపంలో మరో కీలకాంశం ముందుకొచ్చింది. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి చూపించామనీ, అందువల్ల మాజీ మంత్రి హరీశ్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలంటూ ముఖ్యమంత్రి రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మరికొందరు మంత్రులు, కాంగ్రెస్ నేతలు సవాళ్లు విసిరారు. ప్రతిగా హరీశ్, కేటీఆర్‌లు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయని సీఎం రేవంతే రాజీనామా చేయాలని, ఆయన రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఏ గ్రామానికైనా వెళదామనీ, పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగిందా? లేదా? చూద్దామనీ సీఎంకు వారు ఛాలెంజ్ చేశారు. చివరికి ఈ సంగతి తేలకుండానే మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు కూడా దుమారం రేపాయి. సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై కేటీఆర్ గతంలో, ప్రస్తుతం చేసిన తాజాగా కామెంట్లు ...14లో

మేం అధికారంలోకి రాగానే సచివాలయం చుట్టూ ఉన్న చెత్తను ఎత్తేస్తాం

'రాజీవ్ గాంధీ విగ్రహం'పై కేటీఆర్ వ్యాఖ్యలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తాము అధికారంలోకి రాగానే సచివాలయం చుట్టూ ఉన్న చెత్తను ఎత్తేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. సెక్రెటేరియట్ వద్ద మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. 'నా మాటలు గుర్తు పెట్టుకో మిస్టర్ చీఫ్ మినిస్టర్' ...13లో



రియాల్టీకి రియల్ సపోర్ట్

రాష్ట్రాభివృద్ధిలో మీరంతా భాగస్వాములే

క్రెడాయ్ స్టేట్‌కాన్-2024లో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి భరోసా

వివరాలు 13లో

జోరువాన

హైదరాబాద్‌లో దంచికొట్టిన వర్షం
అప్రమత్తమైన జీహెచ్‌ఎంసీ అధికారులు
రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

- మ్యాన్ హోల్స్ తెరవొద్దని సూచన
- క్షేత్రస్థాయిలో మేయర్, కమిషనర్ పరిశీలన
- వరదలో కొట్టుకుపోయి వ్యక్తి మృతి
- పలు జిల్లాల్లో పొంగిపొర్లుతున్న వాగులు

రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో రెండ్రోజులుగా జోరువాన కురుస్తోంది. పగలంతా ఉక్కపోత.. సాయంత్రానికి కొన్ని చోట్ల భారీ వర్షం పడుతోంది. దీంతో వాగులు పొంగిపొర్లుతున్నాయి. రోడ్ల పైనుంచి వరద ఉధృతంగా పారుతుండటంతో గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. యాదాద్రి భువనగిరిలో మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. రహదారులు కాలువలను తలపించాయి. ట్రాఫిక్ స్తంభించింది. వర్షం ధాటికి నగరంలోని ఎల్బీ స్టేడియం ప్రహరీ కూలింది. సాయంత్రం నుంచి రాత్రి సమయాల్లో వరుణుడు ప్రతాపం చూపించాడు. మరో మూడ్రోజులు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. వివరాలు 13లో







అపహరించి.. లైంగికదాడి

ఖమ్మంలో ఆలస్యంగా వెలుగులోకి

- పక్కింటి మహిళ సహకారంతోనే గుర్తు తెలియని వ్యక్తి అఘాయిత్యం!
- తీవ్ర రక్తస్రావంతో ఆస్పత్రికి బాధితురాలు
- మీడియా దృష్టికి రావడంతో పోలీసుల హడావుడి

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి/ ఖమ్మం

కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై లైంగికదాడి, హత్య ఘటనపై యావత్ దేశం అట్టుడుకుతుండగానే ఖమ్మంలో ఓ గృహిణిని మభ్యపెట్టి తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై వారం రోజుల తర్వాత ఖమ్మం అర్బన్ పోలీసుస్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. బాధితురాలు (42) 16వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేయగా, ...6లో

ఆరుగురు ఐఏఎస్‌లు బదిలీ

ఆమ్రపాలికి జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా పూర్తి బాధ్యతలు

సీఎస్ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న కాట ఆమ్రపాలిని పూర్తి స్థాయి కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. హెచ్‌ఎండీఏ, మూసీ అభివృద్ధి, హెచ్‌జీసీఎల్ అదనపు బాధ్యతల నుంచి రిలీవ్ చేసి ఇద్దరు సీనియర్ అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆరుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ మంగళవారం ...13లో

సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం

భారత్, మలేషియా మైత్రి బలోపేతం చేద్దాం :మోడీ



న్యూఢిల్లీ : భారత్, మలేషియా ఇరు దేశాల మధ్య సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం దిశగా పెంచుతామని ప్రధాని మోడీ అన్నారు. భారత్ పర్యటన కోసం మలేషియా ప్రధాని ఢిల్లీకి చేరుకున్నారు. మంగళవారం ...13లో

వ్యవసాయ సలహాదారుగా పోచారం

క్యాబినెట్ హోదా కల్పించిన సర్కార్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్ : రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారుడిగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని ప్రభుత్వం నియ మించింది. క్యాబినెట్ హోదాను కల్పిస్తూ ఆదేశాలిచ్చింది.

రాష్ట్ర డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మెన్‌గా గుత్తా అమిత్‌రెడ్డి

శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కుమారుడు గుత్తా అమిత్‌రెడ్డిని రాష్ట్ర డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మెన్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెండేండ్లపాటు ఆయన ఆ పదవిలో కొనసాగుతారు.



ఎంహెచ్ 23వ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డుల ప్రదానోత్సవం

ఆంధ్రజ్యోతి పాత్రికేయులు కె.వెంకటేష్‌కు దక్కిన అవార్డు

విజయవాడ : ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా మోటూరు హనుమంతరావు 23వ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును ఆంధ్రజ్యోతి దినపత్రిక ఫీచర్స్ విభాగంలో పని చేస్తున్న సీనియర్ పాత్రికేయులు కె.వెంకటేష్ అందుకున్నారు. మంగళవారం ఉదయం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో సవ్యసాచి మోటూరు హనుమంతరావు 23వ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు ప్రదానోత్సవ సభను నిర్వహించారు. ముఖ్యుల ప్రసంగాల అనంతరం ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను కెఎస్.లక్ష్మణరావు చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం కవి, సీనియర్ పాత్రికేయులు నల్లి.ధర్మారావు మాట్లాడుతూ ఈనాటికీ తన కవితలు, రచ నలు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు చదవుతున్నారంటే తనకు జీవనాడిగా ఉన్న ప్రజాశక్తి కారణమని చెప్పారు. ప్రజాశక్తి అసిస్టెంట్ ఎడిటర్ గెడ్డన్న మాట్లాడుతూ ఒక్క కోవిడ్ సమయంలో తప్ప మిగతా అన్ని సమయాల్లోనూ ఈ ఎంహెచ్ అవార్డులను అందజేస్తున్నామన్నారు. 2021లో వార్త ప్రతిక సంపాదకులు కె.రామచంద్ర రావుకి ఇచ్చామన్నారు. ఆ తరువాత చాలామంది ప్రముఖులు ...13లో

సెబీ ఛైర్‌పర్సన్‌ను విచారించం

హిండెన్‌బర్గ్ రిపోర్ట్‌పై ఆర్థిక శాఖ వెల్లడి



న్యూఢిల్లీ : పెట్టుబడులు, మార్కెట్ల రెగ్యూలేటరీ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) ఛైర్‌పర్సన్ మాధబి పూరీ బచ్‌పై వచ్చిన తీవ్రమైన ఆరోపణలను ఆర్థిక మంత్రిత్వ శాఖ పెడచెవిన పెడుతోంది. అదానీ కంపెనీలు, విదేశీ ఫండ్ కన్సల్టెన్సీ కంపెనీలతో మాధబి బచ్, ఆమె భర్తకు ఉన్న సంబంధాలపై ఇటీవల అమెరికన్ పరిశోధన సంస్థ హిండెన్‌బర్గ్ ఓ కీలక రిపోర్ట్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలను పరిశీలించడానికి ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్యానెల్‌ను ఏర్పాటు చేసే యోచనలో ఉందని కథనాలు వచ్చాయి. కాగా.. దీనిపై మంగళవారం ఆర్థిక శాఖ స్పష్టతనిచ్చింది. మాధబిపై విచారణకు ఎలాంటి ప్యానెల్‌ను ఏర్పాటు చేయడం లేదని వెల్లడించింది.

సెబీ ఛైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా ఆరోపణలు వస్తే మిగితా ఎనిమిది మంది సెబీ బోర్డు సభ్యుల గురించి కూడా ఆలోచించాల్సిందేనని.. అయితే ఆ ఆరోపణల్లో అర్థమే లేదని ఓ సీనియర్ అధికారి పేర్కొన్నారు. అదానీ గ్రూప్‌పై గతంలో వచ్చిన ఆరోపణలపై సెబీ తన విచారణను తప్పించుకుందని హిండెన్‌బర్గ్ విమర్శించింది. ఈ విషయంలో మాధబి బచ్‌కి, అదానీ కంపెనీలకు, కన్సల్టెన్సీలకు పరస్పర సంబంధాలున్నాయని ఆరోపించింది.



పీఎస్‌బీలకు ముప్పు..!

కన్సల్టెన్సీ సంస్థలు, అదానీ కంపెనీలతో సెబీ చీఫ్ మాధబి అంటకాగుతోందనే రిపోర్టులు వాస్తవమైతే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లకు ప్రమాదం పొంచి ఉందనే ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. బ్యాంకుల వ్యవహారాల్లో పారదర్శకత, జవాబుదారీతనంగా ఉండటం ద్వారా పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంపొందించడంలో సెబీ పాత్ర అత్యంత కీలకమైంది. ఈక్విటీ, డెట్ మార్కెట్ల నుంచి నిధులను సేకరించే సంస్థల సామర్థ్యాన్ని సెబీ నేరుగా ప్రభావితం చేస్తుంది. ఈ క్రమంలో సెబీ అనుమతులపై బ్యాంక్‌లు ఎక్కువ విశ్వాసం చూపుతాయి. సెబీ ప్రమాణాలకు అనుగుణంగా బ్యాంకులు స్థిరమైన కార్యాచరణతో ఆర్థిక సంక్షోభాల సంభావ్యతను తగ్గిస్తాయి. కార్పొరేట్ గవర్నెన్స్ నిబంధనలకు బ్యాంక్‌లు కట్టుబడి పని చేస్తాయి. ముఖ్యంగా బ్యాంక్‌ల విలీనాలు, వాటాల విక్రయాలు, నిధుల సమీకరణ, ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో), ఎఫ్‌పీఓల్లో సెబీ పాత్ర కీలకంగా ఉంటుంది. సెబీ ప్రమాణాలు లోపిస్తే బ్యాంక్‌లకు ప్రమాదం కలిగించడమే కాక ఆ ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా ఉంటుంది.

24 వరకు ధ్రువపత్రాల పరిశీలన

- 27, 28 తేదీల్లో వెబ్‌ఆప్షన్ల నమోదు
- లాసెట్ సవరణ షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో లా కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్ ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా ఈనెల 24 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌తోపాటు ధ్రువపత్రాల పరిశీలన జరగనుంది. ఈ మేరకు లాసెట్ ప్రవేశాల కన్వీనర్ పి రమేష్‌బాబు మంగళవారం సవరణ షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈనెల 25న ధ్రువపత్రాల పరిశీలన పూర్తయిన అభ్యర్థుల వివరాలను ప్రకటిస్తామని తెలిపారు. అదేనెల 27, 28 తేదీల్లో వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశముందని పేర్కొన్నారు. అదేనెల 31న తొలివిడత సీట్ల కేటాయింపు ఉంటుందని వివరించారు. వచ్చేనెల రెండు నుంచి ఆరో తేదీ వరకు కేటాయించిన కాలేజీల్లో అభ్యర్థులు రిపోర్టు చేయాలని కోరారు. అభ్యర్థులు ఇతర వివరాల కోసం www.://lawcetadm. tsche.ac.in వెబ్‌సైట్‌ను బుధవారం నుంచి సంప్రదించాలని కోరారు. రాష్ట్రంలో లాసెట్‌కు 50,684 మంది దరఖాస్తు చేయగా, 40,268 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. వారిలో 29,258 (72.66 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు.

నేడు, రేపు ఇంజినీరింగ్ కాలేజీల్లో స్లైడింగ్

- ఒకే కళాశాలలో బ్రాంచ్ మారినా ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హులే
- ఎప్‌సెట్ ప్రవేశాల కమిటీ కన్వీనర్ శ్రీదేవసేన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ కాలేజీల్లో అంతర్గత స్లైడింగ్ (ఒకే కాలేజీలో బ్రాంచ్ మార్పు చేర్పులకు అవకాశం) ప్రక్రియ బుధవారం ప్రారంభం కానుంది. ఈ మేరకు ఎప్‌సెట్ ప్రవేశాల కమిటీ కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బుధ, గురువారాల్లో అంతర్గత స్లైడింగ్ చేసుకునేందుకు అవకాశముందని తెలిపారు. ఒకే కాలేజీలో స్లైడింగ్ ద్వారా బ్రాంచ్ మారినా అర్హులైన విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హులేనని స్పష్టం చేశారు. ఈనెల 24న స్లైడింగ్‌కు సంబంధించిన సీట్లను కేటాయిస్తామని వివరించారు. అలాట్‌మెంట్ ఆర్డర్‌ను డౌన్‌లోడ్ చేసుకుని అదేనెల 25 వరకు అదే కాలేజీలో రిపోర్టు చేయాలని సూచించారు. ఇతర వివరాల కోసం https.://tgeapcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదిం చాలని కోరారు. రాష్ట్రంలో 175 ఇంజినీరింగ్ కాలేజీల్లో 86,943 సీట్లున్న విషయం తెలిసిందే. ఇంజినీరింగ్ తుదివిడత కౌన్సెలింగ్ ప్రక్రియలో 81,904 (94.20 శాతం) మందికి సీట్లు కేటాయించారు. ఇంజినీరింగ్ కోర్సుల్లో ఇంకా 5,039 (5.80 శాతం) సీట్లు మిగిలాయి. వాటిలో స్లైడింగ్‌కు అవకాశమున్నది.

22,23 తేదీల్లో దోస్త్ ఇంట్రా కాలేజీ విడత కౌన్సెలింగ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)కు సంబంధించి ఈనెల 22, 23 తేదీల్లో ఇంట్రా కాలేజీ విడత కౌన్సెలింగ్ ప్రక్రియ జరగనుంది. ఈ మేరకు దోస్త్ కన్వీనర్, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 22,23 తేదీల్లో ఇంట్రా కాలేజీ విడతలో అభ్యర్థులు వెబ్‌ఆప్షన్లను నమోదు చేయాలని సూచించారు. అదేనెల 24న సీట్లు కేటాయిస్తామని వివరించారు.

DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM

Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street,
Narayan Bhawan, Dabagardens, Visakhapatnam – 530020

Case No. OA/433/2024

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993

Union Bank of India Exh.No. 118
Vs
Yuvaraju

To,
Yuvaraju Reddycharla, D/W/S/o. Late Nagaraju, Shiva Nagar, Attapur, Hyderabad, Telangana - 500048.

SUMMONS

Whereas Case No. : OA/433/2024 was listed before Hon'ble Presiding Officer / Registrar on 23-08-2024.

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue Summons / notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs. 45,56,012.90/-** (application along with copies of documents etc. annexed)

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:

(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted:

(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application:

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties:

(iv) You shall not transfer by way of sale, lease or otherwise except in the Ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal:

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar **on 23-08-2024 at 10.30 A.M.** failing which the application shall be heard and decided in your absence.

THE DEFENDANTS SHOULD APPEAR BEFORE THIS TRIBUNAL ON 23-08-2024.

Given under my hand and the seal of this Tribunal on this date 23-07-2024.

Signature of the Officer
Authorised to issue summons
Assistant Registrar
Debts Recovery Tribunal, Visakhapatnam

ASTRA MICROWAVE PRODUCTS LIMITED

CIN: L29309TG1991PLC013203
Registered Office Address: Astra Towers, Survey No: 12 (Part), Opp: CII Green Building, Hitech City, Kondapur, Hyderabad, Telangana - 500038,
Phone: +91-40-46618000, 46618001 Email : secretarial@astramwp.com,
Website: www.astramwp.com

Notice of Loss of Share Certificate

NOTICE is hereby given that the following Share Certificates issued by the company are stated to have been lost or misplaced or stolen and I, the registered holder thereof have applied to the company for the issue of Duplicate Certificates.

Share / Debenture Certificate Nos.		No. of Shares	Distinctive Nos.		Name of Registered Holder
			From	To	
0051424	0051424	500	33481686	33482185	RAJASEKHAR GOLLA
0052236	0052236	500	80897456	80897955	RAJASEKHAR GOLLA

The public is hereby warned against purchasing or dealing in any way, with the above Share Certificates. Any person(s) who has/ have any claim(s) in respect of the said Share certificates should lodge such claim(s) with the Company at its registered office at the address: **Astra Towers, Survey No: 12 (Part), Opp. CII Green Building, Hitech City, Kondapur, Hyderabad, Telangana - 500038** within 15 days of publication of this notice, after which no claims will be entertained and the Company will proceed to issue Duplicate Share Certificates to Folio No.R00125, Face value INR 2/- Per Share.

Place : HYDERABAD **Date :** AUGUST 20, 2024

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK)
ఘట్‌కేసర్ శాఖ: 5-122, అమటెక్స్ ఎదురుగా, కెనరా నగర్, బోడుప్పల్ మెయిన్ రోడ్డు, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా-500052.
Ph: 7625079230. CIN: L85110KA1987PLC008699

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

అనుబంధం-IV-A [రూల్ 9(1) కి సంబంధించిన నిబంధనలను చూడండి]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, ఘట్‌కేసర్ శాఖ యొక్క అధీకృత అధికారి భౌతిక స్వాధీనం చేసుకొని **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**కు చెందిన బకాయి మొత్తమును **ఋణగ్రహీతలు: శ్రీ పాముకుంట్ల రవిచందర్ (ఋణగ్రహీత) & శ్రీ పాముకుంట్ల సుగుణ (సహ-ఋణగ్రహీత)**ల నుండి తేది: **21.08.2024** నాటికి భవిష్య వడ్డీ మరియు ఇతర చార్జీలతో కలుపుకొని **రూ.71,50,384/-** (అక్షరాల డెబ్బై ఒక్క లక్షల యాభై వేల మూడు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నదో, ఏది ఎలా ఉన్నదో మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే" ప్రాతిపదికన తేది: **12.09.2024** న అమ్మకానికి నిర్ణయించడమైనది. సదరు ఆస్తి యొక్క **రిజర్వు ధర రూ.72,50,000/-** (డెబ్బై రెండు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) మరియు ధరావతు సొమ్ము **రూ.7,25,000/-** (ఏడు లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)గా నిర్ణయించడమైనది.

స్థిరాస్తి వివరణ

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మండలం, ఎల్‌బి నగర్ సర్కిల్, జిహెచ్‌ఎంసి పరిధి, కొత్తపేట్, మోహన్ నగర్, ఫ్లాట్ నం.1 వద్ద గల సర్వే నంబు.128, 130, 131లోని ప్లాట్ నం.6 పడమర భాగంలో మొదటి అంతస్తులో పాక్షికంగా నిర్మించిన ఇల్లు ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 1500 చ.అ.లు మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 400 చ.అ.ల కార్ పార్కింగ్‌తో కలిగిన భూమిలో 87.25 చ.గజాలు లేదా 72.94 చ.మీటర్లు (174.5 చ.గజాలలో) అవిభాజ్య వాటా గాగల ఆస్తి యావత్తు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.1, దక్షిణం: 25 వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.6 తూర్పు భాగం, పశ్చిమం: ప్లాట్ నం.5.

Encumbrance: NIL

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అధికారిక వెబ్‌సైట్ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ **www.canfinhomes.com** వద్ద లభించును. క్రింద తెలిపిన లింకు అనగా ఇందుమూలముగా తెలియజేయడమేమనగా **https://www.canfinhomes.com/SearchAuction.aspx** ను రెఫర్ చేయండి.

తేది: 21.08.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: ఘట్‌కేసర్ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102లోని సబ్-సెక్షన్ (1) ప్రకారం)
శ్రీమతి శ్వేతా రెడ్డి యొక్క క్రెడిటార్ల శ్రద్ధ వహించడం కోసం
మెసర్స్ స్మాట్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ (కార్పొరేట్ డెటార్)
యొక్క వ్యక్తిగత హామీదారు

క్ర. సం.	సంబంధిత వివరాలు	వివరాలు
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీమతి శ్వేతా రెడ్డి
2.	వ్యక్తిగత హామీదారు యొక్క శాశ్వత చిరునామా	6-104, ఓల్డ్ మాహిర్, సహార్ ఎస్టేట్, మన్సూరాబాద్, హైదరాబాద్-500068.
3.	మధ్యంతర రుణ విరామం ప్రారంభం తేది	15.12.2023
4.	వ్యక్తిగత ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ విధానం ప్రారంభం తేది	14.08.2024
5.	రుణ విరామం ప్రారంభం తేది	14.08.2024
6.	వ్యక్తిగత ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ విధానం ముగింపు అంచనా తేది	10.02.2025
7.	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబర్	సిఏ బి.నాగ భూషణ్ రిజిస్ట్రేషన్ నెం BBI/IPA-00 1/IP-P00032/2016-17/ 10085
8.	రిజల్యూషన్ ప్రొఫెషల్‌ను సంప్రదించేందుకు ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	సిఏ బి.నాగభూషణ్, ఇంటి నెం.161-380/38, అశోక్ నగర్ ఎక్స్‌టెన్షన్, హైదరాబాద్-500020. Email: swetha.pirp@gmail.com bnagabhushan@yahoo.com Mobileno:9849995678,
9.	క్లెయిమ్‌ల సమర్పణ కోసం చివరి తేది	బుధవారం, 11-09-2024, సా.గం.5-00 లోపు
10.	క్లెయిమ్‌ల సమర్పణ కోసం సంబంధిత ఫామ్స్	https://ibbi.gov.in/home/downloads

ఇందుమూలంగా ప్రకటన ద్వారా గౌరవ ఎన్‌సిఎల్‌టి వారి తరఫున తెలియజేయునది ఏమనగా గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) హైదరాబాద్ బెంచ్ వారి ఆదేశాల మేరకు **శ్రీమతి శ్వేతా రెడ్డి (మెసర్స్ స్మాట్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు)** యొక్క ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రక్రియ ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 95 ప్రకారం సిపి(ఐబి) నెం.63/95/హెచ్‌డిబి/2024, తేది:14-08-2024 ప్రకారం ప్రారంభమైంది.

(శ్రీమతి శ్వేతా రెడ్డి (మెసర్స్ స్మాట్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు) యొక్క క్రెడిటార్లందరికీ తెలియజేయునది ఏమనగా వారందరూ వారి యొక్క క్లెయిమ్స్‌ను ఫామ్-బి తో పాటుగా బుధవారం, తేది:11-09-2024న, సా.గం.5-00లోపు లేదా అంతకంటే ముందుగా రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు పైన పేర్కొన్న పట్టికలోని క్రమ సంఖ్య 8 వద్ద పొందుపర్చబడిన చిరునామా వద్ద ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ద్వారా లేదా కొరియర్ ద్వారా లేదా స్పీడ్ పోస్ట్ ద్వారా లేదా రిజిస్టర్డ్ లేఖ ద్వారా సమర్పించాల్సి ఉంటుంది.

దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే ఐబిసి, 2016లోని నిబంధనలు మరియు ఇతర వర్తింపదగిన నిబంధనల ప్రకారం తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే రుజువులను క్లెయిమ్ కోసం సమర్పించినట్లయితే తగిన జరిమానా విధించబడును.

తేది:20-08-2024 సిఏ బి.నాగభూషణ్
ప్రదేశం: హైదరాబాద్ రిజల్యూషన్ ప్రొఫెషనల్
IBBI/IPA-001/IP-P00032/2016-17/10085

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2 బెంగళూరు వారి సమక్షంలో

బిఎస్ఎన్ఎల్ బిల్డింగ్, టెలిఫోన్ హౌస్, 4వ అంతస్తు, రాజ్‌భవన్ రోడ్, బెంగళూర్-560001.

ఓ.ఎ. నెం. 73/2022

మధ్య : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ....దరఖాస్తుదారు

- మరియు -

శ్రీ సుధాకర్ కందుకూరి ..... ప్రతివాదులు

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రొసీజర్) రూల్స్, 1993 యొక్క రూల్ 23 (VII) క్రింద ప్రతివాదులకు పత్రికా ప్రచురణ మార్గంలో సమన్ల జారీ టు,

శ్రీ సుధాకర్ కందుకూరి, తండ్రి : శ్రీ కె.సుబ్బాలక్ష్మయ్య, ఫ్లాట్ నెం. 20, ఇ.నెం.5-5-35/302/1 & 2, శ్రీ సాయిబాబానగర్ కాలనీ, విద్యాప్రెస్ సమీపంలో, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072.

ఎక్కడైతే, బ్యాంక్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషనల్ యాక్ట్, 1993 యొక్క సెక్షన్ 19 క్రింద ఇక్కడ మీకు వ్యతిరేకంగా గౌరవనీయ ట్రిబ్యునల్ సమక్షంలో ఎ/సి నెం. 39343172438 కి సంబంధించి 29-08-2022 వరకు మొత్తం రూ.42,88,857- (రూపాయలు నలభై రెండు లక్షల, ఎనభై ఎనిమిది వేల, ఎనిమిది వందల యాభై ఏడు మాత్రమే)తోపాటు ప్రస్తుత మరియు భవిష్యత్ వడ్డీ ఏడాదికి 7.40 శాతం రేట్‌తోపాటు నెలవారీ వడ్డీలు మరియు జరిమానా వడ్డీ ఏడాదికి 2 శాతం రేట్‌తో మరియు 30-08-2022 నుంచి చెల్లింపు జరిపే తేదీ వరకు/ పూర్తిగా వాస్తవికమైనది మరియు ఇతర రిలీఫ్‌లు రాబట్టుకొనుటకు దరఖాస్తు చేసియున్నారు.

వ్యక్తిగతంగా లేదా ప్లీడర్/అడ్వకేట్ ద్వారాగానీ ఈయొక్క ట్రిబ్యునల్‌లో 30 రోజుల్లోగా లేదా 27-09-2024 ఉ.10.30 గం.కు తప్పనిసరిగా హాజరై, ప్రార్థించిన రిలీఫ్ ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాల్సిందిగా ఇక్కడ మిమ్మల్ని కోరనైనది.

మీరు గమనించాల్సిందేమనగా, మీరు డిఫాల్ట్ అయినచో, మీరు గైర్హాజరైనప్పటికీ దరఖాస్తుపై విచారించి నిర్ణయం తీసుకోబడును. 05-06-2024న ఈ ట్రిబ్యునల్ యొక్క సీలువేసి నా స్వహస్తాలతో ఇవ్వబడినది.

ట్రిబ్యునల్ యొక్క ఆఫీసు ద్వారా
సం./- రిజిస్ట్రార్, డెట్స్ రికవరీ
ట్రిబ్యునల్-2, బెంగళూర్.

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093
కార్పొరేట్ కార్యాలయం: 167-169, రెండో అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయం: రెండో అంతస్తు, టి19 టవర్స్, కర్బలా మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్-తెలంగాణ-500003. www.hindujahousingfinanace.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించమని దిగువ పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు కంపెనీ యొక్క అధీకృత అధికారిచే డిమాండ్ నోటీసు జారీచేయబడినది. రుణగ్రహీత బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్,2002లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) మరియు దీనితో పాటుగా రూల్ 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొని దిగువ పేర్కొన్న ఆస్తిని తమ స్వాధీనంలోకి తీసుకోవడం జరిగింది. ఇందుమూలంగా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్8 ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు లభ్యమయ్యే కాలపరిమితి తదితర వివరాలను పొందవచ్చును. ఇందుమూలంగా రుణగ్రహీతకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించకూడదు మరియు సదరు ఆస్తి హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క ఛార్జీకు లోబడి ఉంటుంది, పైన పేర్కొన్న డిమాండ్ చేయబడిన మొత్తాన్ని వడ్డీతో పాటుగా తిరిగి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత/లు / హామీదారుడు (లు) యొక్క పేరు/ ఎల్ఏఎన్	డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం	స్వాధీనతా తేదీ
1	(1) 1) శ్రీ రామదాసు బుర్ర..........రుణగ్రహీత, 2. శ్రీ సుమన్ గౌడ్ బుర్ర..........సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఫ్లాట్ నెం.45, సర్వే నెం.98/1, బృందావన్ కాలనీ, బండ్లగూడ జాగీర్, హైదరాబాద్, తెలంగాణ-500086. LAN: AP/HDB/MBNR/A000000056 & AP/HDB/LBNG/A000000271	19-04-2024 & రూ.29,74,716/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై నాలుగు వేల ఏడు వందల పదహారు మాత్రమే)	19/08/2024
	సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు (స్థిరాస్తి) : ఆస్తికి సంబంధించి ఇంటి యొక్క నిర్మిత విస్తీర్ణం 5500 చ.అ. ప్లాట్ నెం.62పై ఉన్న నిర్మాణం, సర్వే నెం.98/1, విస్తీర్ణం 200.00చ.గ. బండ్లగూడ జాగీర్ గ్రామం, గండిపేట్ మండలం (ఇంతకుముందు రాజేంద్రనగర్ మండలం) రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: తూర్పు: 20'-0 వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.65, ఉత్తరం: ప్లాట్ నెం.63, దక్షిణం: ప్లాట్ నెం.61.		

ప్రదేశం: హైదరాబాద్, తేది:21-08-2024 (అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్

SBFC
రిజిస్టర్డ్ కార్యాలయం: యూనిట్ నెం.103, 1వ అంతస్తు, సి&బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, సిటిఎస్ నెం.95ఏ, 127, అంధేరి కుర్లా రోడ్, విలేజ్ చాకల, అంధేరి (ఈస్ట్), ముంబయి-400059
ముంబయి-400059 |టెలిఫోన్ : +912267875300 |ఫ్యాక్స్: +91 2267875334 |
www.SBFC.com |కార్పొరేట్ ఐడెంటిటీ నెంబర్ : U67190MH2008PTC178270

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల వేలం దిగువ పేర్కొన్న బ్రాంచ్ చిరునామా వద్ద 27,ఆగస్టు, 2024న ఉ.10.30గం.లకు ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్‌చే నిర్వహించబడును. మా వివిధ ఖాతాదారులు వారి బకాయిలను చెల్లించుటలో విఫలం చెందినందున, వారి రుణ ఖాతాలకు చెందిన బంగారు ఆభరణాలు వేయబడును. వేలంకు సంబంధించిన మా నోటీసులు ఈ రుణగ్రహీతలకు సక్రమంగా జారీచేయబడినవి. వివిధ ఖాతాదారుల కొరకు కస్టమర్ ఐడి యొక్క అన్ని లింక్‌చేయబడిన ఖాతాలకు చెందిన వేలంవేయబడు బంగారు ఆభరణాల వివరాలు దిగువ పేర్కొన్న బ్రాంచ్ వివరాలతో కలవు.

దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ చిరునామా: ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, 16-2-741/15, ఫ్లాట్ నెం.51, ఆంధ్రా బ్యాంక్ కాలనీ, కోనార్క్ డయాగ్నస్టిక్ సెంటర్ దగ్గర, ఎస్‌బిఐ పైన, మొదటి అంతస్తు, దిల్‌సుఖ్‌నగర్-500060 AP00514147,AP00540279

సికింద్రాబాద్ బ్రాంచ్ చిరునామా: ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.1-8-160/8/1, 1వ అంతస్తు, అన్నపూర్ణ హోటల్ ప్రక్కన, పిజి రోడ్, పార్క్‌లైన్, సికింద్రాబాద్-500003. AP00126459,AP00459721

మరిన్ని వివరాల కోసం, దయచేసి ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్ వారిని సంప్రదించండి, సంప్రదించాల్సిన నెంబర్లు: 18001028012
(ఏదేని ముందస్తు నోటీసు లేకుండా వేలం వేయబడు ఖాతా నెంబర్లు మార్చువేయు &/ వేలంను వాయిదావేయు/ రద్దువేయు అధికారం ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్‌కు ఉంది.)

AUROBINDO PHARMA LIMITED

AUROBINDO Committed to healthier life!

Corporate Identification Number (CIN): L24239TG1986PLC015190
Registered Office: Plot No. 2, Maithrivihar, Ameerpet, Hyderabad- 500 038, Telangana, India
Corporate Office: Galaxy, Floors: 22-24, Plot No.1, Survey No.83/1, Hyderabad Knowledge City, Raidurg Panmaktha, Ranga Reddy District, Hyderabad - 500 032, Telangana, India
Contact Person: Mr B Adi Reddy, Company Secretary and Compliance Officer
Tel. No.: +91 40 2373 6370/ 2374 7340; **Fax:** +91 40 2374 1080/ 2374 6833
Website: www.aurobindo.com; **Email:** info@aurobindo.com

POST BUYBACK PUBLIC ADVERTISEMENT FOR THE ATTENTION OF THE EQUITY SHAREHOLDERS / BENEFICIAL OWNERS OF EQUITY SHARES OF AUROBINDO PHARMA LIMITED

This post buyback public advertisement ("**Post Buyback Public Advertisement**") is being made in compliance with Regulation 24(vi) and other applicable provisions of the Securities and Exchange Board of India (Buy-Back of Securities) Regulations, 2018, as amended ("**Buyback Regulations**") regarding completion of the Buyback. This Post Buyback Public Advertisement should be read in conjunction with the Public Announcement dated Friday, July 19, 2024 published on Monday, July 22, 2024 ("**Public Announcement**") and the Letter of Offer dated Thursday, August 01, 2024 ("**Letter of Offer**") issued in connection with the Buyback.

Unless specifically defined herein, capitalised terms and abbreviations used herein have the same meaning as ascribed to them in the Public Announcement and the Letter of Offer.

1. THE BUYBACK

1.1 Aurobindo Pharma Limited ("**Company**") had announced the Buyback of up to 51,36,986 (Fifty One Lakh Thirty Six Thousand Nine Hundred and Eighty Six only) fully paid-up equity shares, each having a face value of ₹ 1/- (Rupee One only) ("**Equity Shares**"), representing 0.88% of the total number of Equity Shares in the paid-up equity share capital of the Company, at a price of ₹ 1,460/- (Rupees One Thousand Four Hundred and Sixty only) per Equity Share ("**Buyback Price**"), payable in cash, for an aggregate amount not exceeding ₹ 750,00,00,000/- (Rupees Seven Hundred and Fifty Crore only) ("**Buyback Size**") from all of the Equity Shareholders/ Beneficial Owners, including members of the Promoter & Promoter Group, who hold Equity Shares as of the Record Date i.e., Tuesday, July 30, 2024, on a proportionate basis through the "Tender Offer" route as prescribed under the Buyback Regulations, Companies Act, rules framed thereunder including the Share Capital Rules and Management Rules, to the extent applicable, and the Listing Regulations ("**Buyback**"). The Buyback Size does not include any expenses incurred or to be incurred for the Buyback viz. brokerage costs, fees, turnover charges, applicable taxes such as buyback tax, securities transaction tax, goods and services tax, stamp duty, etc., expenses incurred or to be incurred for the Buyback like filing fees payable to the SEBI, advisors/ legal fees, public announcement publication expenses, printing and dispatch expenses and other incidental and related expenses, etc. ("**Transaction Costs**"). The Buyback Size constitutes 3.84% and 2.67% of the aggregate of the fully paid-up equity share capital and free reserves of the Company as per the audited standalone and consolidated financial statements of the Company as at March 31, 2024, respectively (i.e., the last audited financial statements available as on the date of Board Meeting recommending the proposal of the Buyback).

1.2 The Company adopted the Tender Offer route for the purpose of the Buyback. The Buyback was implemented using the "Mechanism for acquisition of shares through Stock Exchange" notified by the Securities and Exchange Board of India ("**SEBI**") vide SEBI circular no. CIR/CFD/POLICYCELL/1/2015 dated April 13, 2015 and SEBI circular CFD/DCR2/CIR/P/2016/131 dated December 9, 2016 and SEBI circular no. SEBI/HO/CFD/DCR-III/CIR/P/2021/615 dated August 13, 2021, and such other circulars or notifications, as may be applicable, including any amendments or statutory modifications for the time being in force.

1.3 The tendering period for the Buyback opened on Monday, August 05, 2024, and closed on Friday, August 09, 2024.

2. DETAILS OF THE BUYBACK

2.1 The total number of shares bought back by the Company under the Buyback were 51,36,986 (Fifty One Lakh Thirty Six Thousand Nine Hundred and Eighty Six only) Equity Shares, at a price of ₹ 1,460/- (Rupees One Thousand Four Hundred and Sixty only) per Equity Share.

2.2 The total amount utilized in the Buyback is ₹ 749,99,99,560/- (Rupees Seven Hundred and Forty Nine Crore Ninety Nine Lakh Ninety Nine Thousand Five Hundred and Sixty only) excluding Transaction Costs.

2.3 The Registrar to the Buyback i.e., KFin Technologies Limited ("**Registrar**"), considered 9,569 valid bids for 2,10,18,508 Equity Shares in response to the Buyback, resulting in the subscription of approximately 4.09 times the maximum number of Equity Shares proposed to be bought back.

2.4 The details of the valid bids considered by the Registrar are as follows:

Category of Shareholders	Number of Equity Shares reserved in the Buyback	No. of valid bids received in the category	Total no. of Equity Shares validly tendered	Response (%)
Reserved Category for Small Shareholder	7,70,548	8,670	1,58,144	20.52%
General Category for other Eligible Shareholders	43,66,438	899	2,08,60,364	477.74%
Total	**51,36,986**	**9,569**	**2,10,18,508**	**409.16%**

2.5 All valid bids were considered for the purpose of Acceptance in accordance with the Buyback Regulations and the Letter of Offer. The communication of acceptance/rejection has been dispatched by the Registrar via email to the relevant Eligible Shareholders (who have their e-mail IDs registered with the Company or the Depositories) on Monday, August 19, 2024. In cases where email IDs were not registered with the Company or Depositories, physical letters of acceptance/ rejection were dispatched to the Eligible Shareholders on Monday, August 19, 2024 by the Registrar.

2.6 The settlement of all valid bids was completed by the Clearing Corporation on Monday, August 19, 2024. The Clearing Corporation has made direct funds payout to Eligible Shareholders whose Equity Shares have been accepted under the Buyback. If bank account details of any Eligible Shareholders were not available or if the funds transfer instructions were rejected by RBI or relevant bank, due to any reason, then the amounts payable to the Eligible Shareholders were transferred to the concerned Seller Member for onward transfer to such Eligible Shareholders.

2.7 Equity Shares held in dematerialized form accepted under the Buyback were transferred to the Company's Demat Account on Monday, August 19, 2024. The unaccepted Equity Shares in dematerialized form have been returned to the respective Eligible Shareholders/ lien removed by the Clearing Corporations on Monday, August 19, 2024. No Equity Shares were tendered in physical form.

2.8 The extinguishment of 51,36,986 Equity Shares accepted under the Buyback, all of which are in dematerialized form, is currently under process and shall be completed in accordance with the Buyback Regulations, on or before Wednesday, August 28, 2024.

3. CAPITAL STRUCTURE AND SHAREHOLDING PATTERN

3.1 The capital structure of the Company, pre and post Buyback, is as under:

SR. NO.	PARTICULARS	AMOUNT (IN ₹)
A	**AUTHORISED SHARE CAPITAL**	
	4,54,29,93,820 Equity shares of ₹ 1/- each	4,54,29,93,820
	2,12,10,000 preference shares of ₹ 100/- each	2,12,10,00,000
	Total	**6,66,39,93,820**
B	**ISSUED, SUBSCRIBED AND FULLY PAID UP SHARE CAPITAL PRE BUYBACK**	
	58,59,38,609 Equity Shares of ₹ 1/- each	58,59,38,609
C	**ISSUED, SUBSCRIBED AND FULLY PAID UP SHARE CAPITAL POST BUYBACK***	
	58,08,01,623 Equity Shares of ₹ 1/- each	58,08,01,623

Subject to extinguishment of 51,36,986 (Fifty One Lakh Thirty Six Thousand Nine Hundred and Eighty Six only) Equity Shares accepted in the Buyback.

3.2 Details of the Eligible Shareholders from whom Equity Shares exceeding 1% of the total Equity Shares have been bought back under the Buyback are as mentioned below:

Sr. No.	Name of the Eligible Shareholder	No. of Equity Shares accepted under the Buyback	Equity Shares accepted as a % of the total Equity Shares bought back	Equity Shares accepted as a % of the total post Buyback Equity Share capital of the Company*
1	RPR SONS ADVISORS PVT LTD	18,14,893	35.33	0.31
2	MIRAE ASSET FUND THROUGH MULTIPLE SCHEMES	4,62,477	9.00	0.08
3	GOVERNMENT PENSION FUND GLOBAL	4,16,321	8.10	0.07
4	KIRTHI REDDY KAMBAM	1,87,148	3.64	0.03
5	VENKATA RAMPRASAD REDDY PENAKA	1,66,354	3.24	0.03
6	AXIS CLINICALS LIMITED	1,54,585	3.01	0.03
7	M SIVAKUMARAN	1,33,928	2.61	0.02
8	ROBECO CAPITAL GROWTH FUNDS THROUGH MULTIPLE SCHEMES	1,30,025	2.53	0.02
9	LIFE INSURANCE CORPORATION OF INDIA THROUGH MULTIPLE SCHEMES	1,22,800	2.39	0.02
10	FUTURE FUND BOARD OF GUARDIANS MANAGED BY ROBECO THROUGH MULTIPLE SCHEMES	1,00,076	1.95	0.02
11	INTEGRATED CORE STRATEGIES (ASIA) PTE. LTD.	72,551	1.41	0.01
12	PGGM WORLD EQUITY B. V.	70,422	1.37	0.01
13	K SPOORTHI	60,827	1.18	0.01
15	GENERAL ORGANIZATION FOR SOCIAL INSURANCE	59,651	1.16	0.01
16	LONG TERM EQUITY FUND	58,372	1.14	0.01
17	AUSTRALIANSUPER	56,334	1.10	0.01

Subject to extinguishment of 51,36,986 (Fifty One Lakh Thirty Six Thousand Nine Hundred and Eighty Six only) Equity Shares accepted in the Buyback.

3.3 The shareholding pattern of the Company, prior to the Buyback (i.e., as on the Record Date, being July 30, 2024) and post the completion of the Buyback, is as follows:

Category of Shareholder	Pre Buyback#		Post Buyback*	
	No. of Equity Shares	% of total outstanding Equity Shares	No. of Equity Shares post Buyback*	% of total outstanding Equity Shares
Promoter & Promoter Group and persons acting in concert (A)	30,35,15,471	51.80	30,09,48,721	51.82
Shareholding of non-promoters (B)	28,24,23,138	48.20	27,98,52,902	48.18
Foreign Investors (OCBs/ FIIs/ NRIs/ Non-residents/ Non-domestic companies)	10,17,78,928	17.37		
Indian Financial Institutions/ Banks/ Mutual Funds/ Government Companies	14,14,24,962	24.14		
Others (Individuals, Bodies Corporate, Employees, etc.)	3,92,19,248	6.69		
Total (A+B)	**58,59,38,609**	**100.00**	**58,08,01,623**	**100.00**

As on the Record Date

Subject to extinguishment of 51,36,986 (Fifty One Lakh Thirty Six Thousand Nine Hundred and Eighty Six) Equity Shares accepted in the Buyback.

4. MANAGER TO THE BUYBACK

AXIS CAPITAL

AXIS CAPITAL LIMITED
1st Floor, Axis House, C-2 Wadia International Centre,
P. B. Marg, Worli Mumbai - 400 025, Maharashtra, India
Tel.: +91 22 4325 2183; **Fax:** +91 22 4325 3000
Contact Person: Harish Patel/ Simran Gadh
Email: apl.buyback@axiscap.in; **Website:** www.axiscapital.co.in
SEBI Registration Number: INM000012029

5. DIRECTORS' RESPONSIBILITY

In terms of Regulation 24(i)(a) of the Buyback Regulations, the Board of Directors of the Company accepts full responsibility for the information contained in this Post Buyback Public Advertisement and confirms that this Post Buyback Public Advertisement contains true, factual and material information and does not contain any misleading information.

This Post Buy Back Public Advertisement is issued under the authority of the Board in terms of the resolution passed by the Board on Thursday, July 18, 2024 and by the Buyback Committee on Monday, August 19, 2024.

For and on behalf of the Board of Directors of **Aurobindo Pharma Limited**

Sd/-	Sd/-	Sd/-
K. Nityananda Reddy	**Mettu Madan Mohan Reddy**	**B. Adi Reddy**
Managing Director	Whole-time Director	Company Secretary and Compliance Officer
DIN: 01284195	DIN: 01284266	Membership No.: ACS 13709

Date: August 20, 2024
Place: Hyderabad

దర్యాప్తుపై నివేదిక ఇవ్వండి



(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తం చేసింది. ఇందుకు బెంగాల్ ప్రభుత్వాన్ని, ఆస్పత్రి యాజమాన్యాన్ని తప్పుపట్టింది. మరో అత్యాచార ఘటన జరిగే వరకూ దేశం ఎదురు చూడలేదని ఘాటుగా వ్యాఖ్యానించింది. 'ఘటన జరిగినప్పుడు బాధితురాలి తల్లిదండ్రులు ఆస్పత్రిలో లేరు. కేసు నమోదు చేయాల్సిన బాధ్యత ఆస్పత్రిదే' అని ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. గురువారం తెల్లవారుజామున ఆస్పత్రిపై వందలాది మంది దాడి చేయడం, ఘటనా స్థలం నుండి కోల్‌కతా పోలీసులు పారిపోయారంటూ ఆరోపణలు రావడంపై న్యాయస్థానం స్పందిస్తూ ఆస్పత్రి ప్రాంగణంలో సీఐఎస్‌ఎఫ్ సిబ్బందిని నియమించాలని ఆదేశించింది. 'ఈ ఘటన దేశంలోని వైద్య సిబ్బంది భద్రతపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతోంది. వైద్య సిబ్బంది చాలా తేలికగా హింసకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళా వైద్యులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నారు. చాలా మంది మహిళలు ఉద్యోగులుగా చేరుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో క్షేత్ర స్థాయిలో పరిస్థితులు మారడానికి మరో అత్యాచారం జరిగే వరకూ దేశం ఎదురు చూడలేదు' అని జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. మహిళలు సురక్షితంగా పనిచేసే పరిస్థితులు కల్పించలేకపోవడం అంటే వారికి సమానత్వం కల్పించడాన్ని నిరాకరించడమే అవుతుందని న్యాయస్థానం అభిప్రాయపడింది. ఏడు వేల మంది ప్రజలు ఆస్పత్రిలో ప్రవేశించడం, వారిలో 80-90 మంది విధ్వంసానికి పాల్పడడం, రెసిడెంట్ వైద్యులను బెదిరించడంపై న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది.

ఇదేం తీరు?

ఆస్పత్రి యాజమాన్యం, స్థానిక పోలీసుల తీరుపై సుప్రీంకోర్టు పలు ప్రశ్నలు సంధించింది. వేలాది మంది ప్రజలు వైద్య కళాశాల ఆస్పత్రిలో ప్రవేశిస్తుంటే వారిని అడ్డుకోవడంలో పోలీసుల వైఫల్యాన్ని నిలదీసింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ బెంగాల్‌లో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పారు. ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యంపై బెంగాల్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్‌ను ఉద్దేశించి 'బాధితురాలి మృతదేహాన్ని అంత్యక్రియల కోసం అప్పగించిన మూడు గంటల తర్వాత ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేశారు?' అని న్యాయస్థానం ప్రశ్నించింది. దీనిపై సిబల్ సమాధానమిస్తూ విచారణ ప్రారంభం కాగానే అసహజ మరణం కేసును నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఆస్పత్రి ప్రిన్సిపాల్ ప్రవర్తనపై పరిశీలన జరుగుతుండగానే ఆయనను మరో కళాశాలలో నియమించడాన్ని కూడా న్యాయస్థానం తప్పుపట్టింది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై బలప్రయోగం చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికింది.

టాస్క్‌ఫోర్స్ సభ్యులు వీరే

పని ప్రదేశంలో మహిళల భద్రత కోసం జాతీయ ప్రొటోకాల్ అవసరాన్ని సుప్రీంకోర్టు నొక్కి చెప్పింది. అందుకోసం సర్జన్ వైస్ అడ్మిరల్ ఆర్‌పీ సరిన్ నేతృత్వంలో పది మంది సభ్యులతో జాతీయ టాస్క్‌ఫోర్స్‌ను నియమించింది. ఈ కమిటీలో సరిన్‌తో పాటు డాక్టర్ డి.నాగేశ్వరరెడ్డి, డాక్టర్ ఎం.శ్రీనివాస్, డాక్టర్ ఎం.ప్రతిమామూర్తి, డాక్టర్ గోవర్ధన్ దత్ పూరి, డాక్టర్ సౌమిత్రా రావత్, ప్రొఫెసర్ అనితా సక్సేనా, ప్రొఫెసర్ పల్లవి సప్రే, డాక్టర్ పద్మ శ్రీవాత్సవ సభ్యులుగా ఉంటారు. మూడు వారాలలో మధ్యంతర నివేదిక ఇవ్వాలని కమిటీని కోర్టు కోరింది.

ఆస్పత్రిపై దాడి చేసి బీభత్సం సృష్టించిన వారిని అరెస్ట్ చేసి, వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. బాధితురాలి పోస్టుమార్టం నివేదికను కూడా న్యాయస్థానం కూలంకషంగా పరిశీలించింది.



హథ్రాస్ దళిత కుటుంబానికి దక్కని న్యాయం

నాలుగేండ్లైనా అందని పునరావాసం

ఇతర సాయం కోసం ఎదురుచూపులు

లక్నో : హథ్రాస్ బాధిత దళిత కుటుంబానికి నాలుగేండ్లయినా న్యాయం జరగలేదు. పునరావాసం, ఇతర సాయం కోసం ఆ కుటుంబం దీనంగా ఎదురుచూస్తోంది. ఇప్పటికీ ఓ చిన్న మట్టి కుండలో ఆశా చితాభస్మం ... ఆమె వేసుకునే దుస్తులు, ఎండిన నెయిల్ పాలిష్ బాటిళ్లు చూస్తూ.. ఆ తల్లిదండ్రులు కాలం గడుపుతున్నారు.. "మాకు న్యాయం జరిగే వరకూ ఆమె చితాభస్మాన్ని నదిలో కలపబోమని" అని ఆమె తల్లి అంటోంది..

అసలేం జరిగింది..?

హథ్రాస్‌లో సామూహిక లైంగికదాడి, హత్య కేసు జరిగి నాలుగేండ్లైంది. 2020 సెప్టెంబరు 14న ఆశా అనే 19 ఏండ్ల దళిత యువతి తన ఇంటికి కొన్ని మీటర్ల దూరంలో అర్ధనగ్నంగా, రక్తస్రావంతో సజీవంగా కనిపించింది. రెండు వారాల తర్వాత ఆమె చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆస్పత్రిలో మరణించింది. ఆమె మృతదేహాన్ని ఉత్తరప్రదేశ్ పోలీసులు యోగి కనుసన్నల్లో ఠాకూర్లు బలవంతంగా దహనం చేశారు. నాటి నుంచి నేటి వరకూ ఠాకుర్‌లు ఎక్కువగా ఉండే ఆ గ్రామంలో జరిగిన అకృత్యాలను యోగి సర్కార్ దాచిపెట్టాలని చూసింది. కానీ మీడియాలో ఆ కఠోర వాస్తవాలు వెలుగులోకి వచ్చాక.. దేశం యావత్తు విస్మయం చెందింది. బాధిత కుటుంబీకులను ప్రతిపక్షాలు కలవటానికి యూపీలోని బీజేపీ సర్కార్ అడ్డుకున్నది. ఆంక్షలు పెట్టింది.

ఆశా మరణించిన నాలుగేండ్ల తర్వాత, నిందితుల్లో ముగ్గురు తిరిగి గ్రామానికి వచ్చేశారు. కానీ ఆ దళిత కుటుంబ మాత్రం తమ ఇంట్లో పంజరంలో "బందీఖానా" లాంటి జీవితాన్ని కొనసాగిస్తోంది. 2024 జులైలో అలహాబాద్ హైకోర్టు ముందు ఆశా కుటుంబం నివేదించింది. తమను వేరే చోటికి తరలించి ఉద్యోగం ఇప్పించాలని ప్రాధేయపడింది. కానీ అది జరగలేదు. భద్రతా ఏర్పాట్ల వల్ల తాము తిరగడానికి ఇబ్బందిగా ఉందని కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని కోర్టు కోరింది. అక్కడ ఎనిమిది సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. రక్షణకు నియమించిన సిబ్బంది ఉన్నా.. ఠాకూర్ల దెబ్బకు భయపడుతూ.. ఆ దళిత కుటుంబం బిక్కుబిక్కుమంటూ బతుకుతోంది.

పాపం పసిమొగ్గలు



(మొదటిపేజీ తరువాయి)

రైల్వేస్టేషన్‌లో పట్టాలపై బైఠాయించి రైళ్ల రాకపోకల్ని అడ్డుకున్నారు. రైళ్ల రాకపోకల్ని అడ్డుకోవద్దంటూ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని సైతం లెక్క చేయకుండా తమ నిరసనను కొనసాగించారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి లాఠీలు ఝుళిపించారు. పలువురిని అదుపు లోకి తీసుకున్నారు. ఈ ఘటనలో స్వీపర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అసలేం జరిగింది..?

బద్లాపూర్‌లోని ఓ పాఠశాలలో ఇటీవల ఈ లైంగిక వేధింపుల ఘటన చోటుచేసుకుంది. నాలుగేండ్ల వయసున్న ఇద్దరు బాలికలు టాయిలెట్‌లో ఉన్న సమయంలో.. దానిని శుభ్రం చేసే వంకతో ఓ స్వీపర్ వారి వద్దకు వెళ్లి అనుచితంగా ప్రవర్తించాడు. ఒక బాలిక అంతర్గత అవయవాల వద్ద నొప్పిగా ఉందని తల్లిదండ్రులకు చెప్పడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. మరో బాలిక పాఠశాలకు వెళ్లాలంటే భయపడింది. వైద్యుల వద్దకు తీసుకెళ్లగా వారిపై వేధింపులు జరిగినట్టు తేలింది. దీనిపై పోలీసులను ఆశ్రయించగా.. వారిని నుంచి తొలుత స్పందన రాలేదు. చివరకు శుక్రవారం రాత్రి కేసు నమోదైంది. విచారణ అనంతరం నిందితుడిని అరెస్టు చేశారు. దర్యాప్తులో భాగంగా పాఠశాల నిర్వహణలో లొసుగులు బయటకు వచ్చాయి. బాలికల టాయిలెట్ నిర్వహణకు మహిళలను కేటాయించలేదని, పలు సీసీటీవీ కెమెరాలు పని చేయడం లేదని వెల్లడైంది.

ఈ పరిణామాలపై స్పందించిన బాలల హక్కుల జాతీయ కమిషన్.. దర్యాప్తు నిమిత్తం బద్లాపూర్‌కు ఒక బృందాన్ని పంపాలని నిర్ణయించింది. ఈ ఘటనపై పాఠశాల యాజ మాన్యం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. మరోసారి ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపింది. అంతేగాకుండా ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేసింది. ఆ పిల్లల క్లాస్ టీచర్, వారి బాధ్యతలు చూస్తున్న ఇద్దరు సిబ్బందిని తొలగించింది. సదరు స్వీపర్ కాంట్రాక్టు పద్ధతిన ఈ స్కూల్‌లో పని చేస్తున్నాడు. అతడిని పంపిన కంపెనీతో కాంట్రాక్ట్‌ను రద్దు చేసుకుంది. ఇక నిరసన చేస్తోన్న తల్లిదండ్రులకు మద్దతుగా మంగళవారం అన్ని పాఠశాలలను మూసివేశారు.

హ్యాంగ్.. హ్యాంగ్.. నినాదాలతో హోరు

మహారాష్ట్ర మంత్రి గిరీశ్ మహాజన్ ఈ మధ్యాహ్నం నిరసనకారుల్ని శాంతింప జేసేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించ లేదు. బాధిత బాలికలకు న్యాయం చేయాలని, అరెస్టు చేసిన నిందితుడిని ఉరి తీయాల్సిందేనంటూ ఆందోళన కారులు నినదించారు. రైల్వే ట్రాక్‌లను ఖాళీ చేయాలంటూ మంత్రి విజ్ఞప్తి చేసినా.. 'హ్యాంగ్.. హ్యాంగ్' అంటూ నినా దాలతో ఆ పరిసరాలను హోరె త్తించారు. డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌కు సన్నిహితుడైన మంత్రి గిరీశ్ మహాజన్.. బాలికల తల్లిదండ్రుల ఫిర్యాదుల్ని తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారుల్ని సస్పెండ్ చేసినట్టు తెలిపారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిందని.. నిందితుడిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆరు గంటలకుపైగా కొనసాగుతోన్న రైల్ రోకోతో పలు లోకల్ రైళ్లు రద్దయ్యాయి. నిరసనకారుల డిమాండ్లకనుగుణంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని చెప్పారు. అయినా ఆందోళనకారులు నిరసనల్ని విరమించలేదు.

మహిళా ఐపీఎస్‌తో దర్యాప్తు..: దేవేంద్ర ఫడ్నవీస్

ఈ ఘటనపై డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. ఇద్దరు చిన్నారులపై లైంగిక వేధింపుల ఘటనను మహిళా ఐపీఎస్ నేతృత్వంలో విచారణకు ఆదేశించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఐజీ ర్యాంకు కలిగిన ఐపీఎస్ అధికారిణి ఆర్తి సింగ్‌ను దర్యాప్తు అధికారిగా నియమించినట్టు తెలిపారు. ఈ ఘటనపై వీలైనంత త్వరగా విచారించాలని, చార్జిషీట్‌ను దాఖలు చేయాలని, విచారణ కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ముందు ఈ అంశాన్ని ఉంచా లనుకుంటున్నట్టు ఫడ్నవీస్ తెలిపారు.

మరోసారి వెనక్కి తగ్గిన కేంద్రం

(మొదటిపేజీ తరువాయి)

తాజా నిర్ణయంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందిస్తూ 'రాజ్యాంగానికి ఉన్న బలం నియంతృత్వ శక్తి గర్వాన్ని ఓడించగలదు. రాజ్యాంగమా...చిరకాలం వర్ధిల్లు. దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన, బలహీన వర్గాల వారి సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పోరాడుతోంది. రిజర్వేషన్ల ఎత్తివేతకు బీజేపీ పన్నిన కుట్రను భగ్నం చేసింది. కాంగ్రెస్, ఇండియా కూటమి పార్టీల నిరసన కారణంగానే ప్రభుత్వం వెనకడుగు వేసింది. అయితే బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ అధికారంలో ఉన్నంత వరకూ రిజర్వేషన్ల తొలగింపునకు కొత్త ఎత్తుగడలు పన్నుతూనే ఉంటాయి. మనం జాగరూకతతో ఉండాలి. మోడీ ప్రభుత్వం నుండి ప్రజాశక్తి, ప్రతిపక్షం ఈ దేశాన్ని మరోసారి కాపాడాయి' అని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రభుత్వ నిర్ణయంపై వ్యాఖ్యానించేందుకు బీజేపీ ప్రతినిధి సుధాన్షు త్రివేది నిరాకరించారు. ఈ అంశంపై ప్రభుత్వం ఇప్పటికే ఓ నిర్ణయం తీసుకున్నదని ఆయన చెప్పారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

22న మండల, నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు : కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నా కార్యక్రమానికి బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. రాష్ట్రంలో 40 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ అందలేదని కేటీఆర్ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ముఖ్యమంత్రి రుణ మాఫీ పూర్తయిందని మాటలు చెప్తుంటే మంత్రులు మనిషికో మాట చెబుతూ రైతులను అయోమ యానికి గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక ఆంక్షలు పెట్టి రైతులను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే రైతులందరికీ వ్యవసాయ రుణ మాఫీ చేస్తామని ప్రకటన చేయాలని కోరారు. ఆ ప్రకటన చేసేంత వరకు ప్రభుత్వంపై పోరా టం ఆగదని హెచ్చరించారు. అందులో భాగంగానే ఈనెల 22న రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేస్తున్నట్టు తెలిపారు.

ఎన్నికలకు ముందు రెండు లక్షల వరకు రుణమాఫీని అందరికీ వర్తింపజేస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఎన్నికలు కాగానే రైతు రుణమాఫీ కోసం రూ.40 వేల కోట్లు అవసరమని స్వయంగా ముఖ్యమంత్రే చెప్పారని, కానీ క్యాబినెట్ మాత్రం కేవలం రూ.31 వేల కోట్లకు మాత్రమే అనుమతిచ్చిందని తెలిపారు. బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లకు మాత్రమే ఆమోదం తెలిపి రైతులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో కేటాయించిన రూ.26 వేల కోట్లలో నుంచి కేవలం రూ.18 వేల కోట్లే ఖర్చు చేసి రైతులను నిలువునా ముంచారని విమర్శించారు. దీంతో లక్షలాది మంది రైతులు ప్రతి రోజు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు. రూ.రెండు లక్షల వరకు రుణమాఫీని వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఆంక్షలు పెట్టి రైతులకు రుణమాఫీ అందకుండా చేసిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని కేటీఆర్ హెచ్చరించారు. లక్షలాది మంది రైతన్నలకు అండగా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకే ఈనెల 22వ తేదీన అన్ని మండల కేంద్రాలతో పాటు నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు తెలిపారు. రైతన్నలకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందే వరకు భారత రాష్ట్ర సమితి తరఫున ప్రభుత్వంపై పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

కేజ్రీవాల్ కస్టడీ పొడిగింపు

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో



ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఈ నెల 27 వరకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కస్టడీ పొడిగించారు. ఆయన కస్టడీని ముగియడంతో సీబీఐ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయ మూర్తి ఎదుట హాజరుపరిచింది. కస్టడీని ఈ నెల 27 వరకు పొడిగిస్తూ ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా ఉత్తర్వులు వెలువరించారు. ఈ నెల 14న కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించిన విషయం తెలిసిందే. అరెస్టు సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై సీబీఐ స్పందన కోరింది. కేజ్రీవాల్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. సీబీఐ కేసులో ట్రయల్ కోర్టు నుంచి రెగ్యులర్ బెయిల్ కోసం ఆశ్రయించాలని సూచించింది.

కవితకు దక్కని ఊరట

మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం నో

తదుపరి విచారణ 27 కు వాయిదా



నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్‌స్కాంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె.కవితకు సర్వోన్నత న్యాయ స్థానంలో ఊరట దక్కలేదు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆమెకు మధ్యంతర బెయిల్ ఇవ్వలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసులో ఈడీ, సీబీఐలు కౌంటర్ దాఖలు చేయాల్సిన అవసరం ఉందని సూచించింది. ఆ తర్వాతే మధ్యంతర బెయిల్‌పై నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది. లిక్కర్ స్కాంలో ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను రౌస్‌ఎవెన్యూ కోర్టు (ట్రయల్), ఢిల్లీ హైకోర్టులు తిరస్కరించాయి. దీంతో ఈ కేసుల్లో మధ్యంతర బెయిల్ కోరుతూ ఈ నెల 8న ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ సోమవారం జస్టిస్ బీఆర్. గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. కవిత తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గి, విక్రమ్ చౌదరి, ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు, జోహెబ్ హుస్సేన్ లు హాజరయ్యారు. ముకుల్ రోహిత్గి జోక్యం చేసుకొని, ఇదే కేసులో సహ నిందితులుగా ఉన్న మనీష్ సిసోడియా, కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మంజూరు చేసిందన్నారు. మహిళ అయిన కవితకు పీఎంఎల్‌ఏలోని సెక్షన్45 వర్తించదని వాదించారు. అయితే కవితకు తాత్కాలిక బెయిల్ ఇవ్వాలన్న రిక్వెస్ట్‌ను ద్విసభ్య ధర్మాసనం నిరాకరించింది. గురువారం లోపు కౌంటర్ దాఖలు చేయాలని ఈడీ తరఫు న్యాయవాదికి ఆదేశాలు జారీచేసింది. అలాగే ఈ కౌంటర్‌పై శుక్రవారంలోపు రిజాయిండర్ దాఖలు చేయాలని కవిత తరఫు న్యాయవాదికి స్పష్టం చేశారు. తదుపరి విచారణ ఈ నెల 27కు వాయిదా వేస్తున్నట్టు వెల్లడించింది.

ఫోన్ ట్యాపింగ్ కేసు 11కి వాయిదా

నవతెలంగాణ -హైదరాబాద్



గత బీఆర్ఎస్ సర్కార్ చేయించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేర్వేరుగా హైకోర్టులో కౌంటర్ పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ వ్యవహారంలో తమ గురించి లేదని కేంద్రం చెప్పింది. ఫోన్ ట్యాపింగ్ చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికే కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఉందని పేర్కొంది. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఫోన్ ట్యాపింగ్‌కు ప్రభుత్వాలు ఆదేశించవచ్చుననీ, ఇందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి అవసరం లేదని వివరించింది. ఏండ్లుగా సేకరించిన కీలక సమాచారాన్ని ధ్వంసం చేశారని రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్‌లో ఆందోళన వ్యక్తం చేసింది. లాఅండ్ ఆర్డర్, ప్రజాశాంతికి, ప్రజా రక్షణకు భంగం కలిగించే విధంగా చేశారని చెప్పింది. రాష్ట్ర హోంశాఖ తరఫున ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా దాఖలు చేసిన కౌంటర్‌లో ప్రణీత్‌రావుతో సహా నిందితులు చట్ట నిబంధనలకు తిలోదకాలిచ్చారు. గత అధికార పార్టీకి అను కూలంగా వ్యవహరించే క్రమంలో అనేక అక్రమా లకు తెరతీశారు. చట్ట విరుద్ధంగా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. ఎస్ఐబీలోనే ఫోన్ ట్యాపింగ్ కార్యకలాపాలను నిర్వహించారు. పలు కంప్యూటర్లు, ఇంటర్ నెట్ వంటివి ఏర్పాటు చేసుకున్నారు. వ్యక్తిగత అజెండాలతో అధికార పార్టీకి అండగా నిలిచారు. ఎలక్ట్రానిక్ రికార్డులు ఎస్ఐబీలో కనిపించకుండా పోయాయి. దీనిపై రమేష్ విచారణ చేపడితే ప్రణీత్ రావు బాగోతాలు బట్టబయలు అయ్యాయి. వ్యక్తిగత పరికరాల్లో సమాచారాన్ని కాపీ చేసుకున్నట్లు కూడా తేలింది. అత్యవసర పరిస్థితుల్లో కీలక విషయాల సేకరణకు శాంతిభద్రత సమస్య కోణంలో ఫోన్ ట్యాపింగ్‌కు వీలుంది. రాష్ట్ర ప్రభుత్వం 2019లో జారీ చేసిన జీవో 88 ప్రకారం ఇంటిలిజెన్స్ చీఫ్ నవీన్‌చంద్, ఐజీపీ టి.ప్రభాకర్‌రావు (ఎస్ఐబీ), ఐజీపీ రాజేశ్‌కుమార్ (కౌంటర్ ఇంటిలిజెన్స్)లకు గత సర్కార్ అనుమతిచ్చింది. ఆ తర్వాత ఏడాది ప్రభాకర్‌రావు రిటైర్ అయినప్పటికీ రెండుసార్లు గత ప్రభుత్వం అతని సర్వీస్ పొడిగించింది. ఎస్ఐబీ తీవ్రవాదానికి సంబంధించిన సమాచారాన్ని సేక రించాలి. దశాబ్దాలుగా సేకరించిన కీలక సమాచారాన్ని నిందితులు ధ్వంసం చేశారు. ఇది తీవ్రమైన కేసు.. అని కౌంటర్‌లో పేర్కొంది. రాజకీయ ప్రత్యర్థులు, ప్రయివేటు వ్యక్తులతోపాటు హైకోర్టు న్యాయ మూర్తుల ఫోన్‌లను ట్యాప్ చేస్తున్నట్టు పత్రికల్లో వార్తలను సుమోటో పిటిషన్‌గా తీసుకున్న హైకోర్టు, మంగళవారం చీఫ్ జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ టి.వినోద్‌కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ విచారణ జరిపింది. కౌంటర్లు పరిశీలించింది. తదుపరి విచారణను వచ్చే నెల 11కి వాయిదా వేసింది.

ఎల్‌ఆర్‌ఎస్‌పై వివరణ ఇవ్వండి : హైకోర్టు

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్(ఎల్‌ఆర్‌ఎస్)పై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్ మెంట్ ముఖ్య కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. అక్రమ లేఅవుట్ రెగ్యులరైజేషన్ ప్రాసె సింగ్ కోసం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ జూలై 30 న జారీ చేసిన మెమో చెల్లదంటూ కరీం నగర్ జిల్లాకు చెందిన జువ్వాడి సాగర్ రావు వేసిన పిల్‌ను చీఫ్ జస్టిస్ ఆలోక్ అరాధే బెంచ్ మంగళవారం విచారిం చింది. సేల్‌డీడ్‌తో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు కూడా ఎల్‌ఆర్‌ఎస్ చెల్లించాలని ఆఫీసర్లు కోరడం చట్టవ్యతిరేకమని ప్రకటించాలని పిటిషనర్ వాదన. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

రిలయన్స్, డిస్నీ విలీనానికి బ్రేక్..!

- పోటీ వాతావరణానికి దెబ్బ
- సీసీఐ ఆందోళన
- దర్యాప్తు ఎందుకు చేయకూడదు..?



న్యూఢిల్లీ : రిలయన్స్ అనుబంధ సంస్థ, వాల్ట్ డిస్నీ విలీనానికి బ్రేక్ పడే అవకాశాలు కనబడుతున్నాయి. వీటి విలీనంపై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) సందేహాలు వ్యక్తం చేసినట్లు రాయిటర్స్ మంగళవారం ఓ కథనం వెలువరించింది. ఇప్పటికే క్రికెట్ మ్యాచ్ ప్రసార హక్కులు పొందిన రిలయన్స్ అనుబంధ వయాకాం సంస్థలో వాల్ట్ డిస్నీ స్టార్ ఇండియా విలీనం వల్ల ఇతర సంస్థల మధ్య పోటీ వాతావరణాన్ని దెబ్బ తీస్తుందని సీసీఐ అనుమానాలు వ్యక్తం చేసిందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇరు సంస్థల విలీన ప్రక్రియపై ఎందుకు దర్యాప్తునకు ఆదేశించకూడదో తెలుపాలని రిలయన్స్, డిస్నీ యాజమాన్యాలను సిసిఐ అధికారులు ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ఈ వ్యవహారం చాలా రహస్యమని సీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఒప్పందంలో క్రికెట్ ప్రసార హక్కులే అతిపెద్ద సమస్య అని తెలుస్తోంది. దీనివల్ల కోట్ల డాలర్ల విలువైన క్రికెట్ ప్రసార హక్కులు గల రిలయన్స్.. ప్రకటనదారులపై ఆధిపత్యం, ధరల మీద నియంత్రణ సాధిస్తుందన్న అనుమానాలు ఉన్నాయని సమాచారం. ఏకచత్రాదిపత్యం నెలకొంటే ఎంటర్‌టైన్‌మెంట్ పరిశ్రమ దెబ్బతింటుందనేది ప్రధాన ఆందోళన.

వీటి విలీనంపై ఇది వరకు రహస్యంగా ఇరు సంస్థలపై 100 ప్రశ్నలు లేవనెత్తినట్టు సమాచారం. వీటిపై ఇప్పటికీ ఆయా సంస్థలు వివరణలు ఇస్తున్నాయని తెలుస్తోంది. గత ఫిబ్రవరిలో రిలయన్స్, స్టార్ ఇండియా విలీన ఒప్పందం ప్రకటించాయి. రిలయన్స్ సంస్థలో స్టార్ ఇండియా విలీనం తర్వాత ఏర్పాటయ్యే సంస్థలో మెజారిటీ వాటా ముకేశ్ అంబానీకే ఉంటుంది. విలీనంతో కొత్తగా ఏర్పాటయ్యే అతిపెద్ద వినోద సంస్థ 120 టీవీ చానెళ్లు, రెండు స్ట్రీమింగ్ సర్వీసులను అందించనున్నాయి. దీంతో సోనీ, జీ ఎంటర్ టైన్‌మెంట్, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వంటి సంస్థలకు తీవ్ర పోటీని ఇవ్వనుంది. దీన్ని సునిశితంగా పరిశీలించాల్సి ఉందని సిసిఐ నిపుణులు చెప్పినట్టు తెలుస్తుంది. తమ తాజా ప్రశ్నలకు నెల రోజుల్లో వివరణ ఇవ్వాలని ఇరు సంస్థలను సీసీఐ ఆదేశించినట్టు సమాచారం. ఈ విషయమై రిలయన్స్, డిస్నీ స్టార్ ఇండియా, సీసీఐ అధికారికంగా స్పందించాల్సి ఉంది.

రిలయన్స్ ఇండస్ట్రీస్ టెలికం రంగంలోకి ప్రవేశించిన తర్వాత ఈ రంగంలోని అనేక కంపెనీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అనేక టెల్కోలు తమ కార్యకలాపాలను రద్దు చేసుకున్నాయి. దీంతో ఈ రంగంలో భారీగా ఉద్యోగాలు ఊడాయి. తొలుత చౌక ధరల్లో మొబైల్ సేవలందించిన రిలయన్స్ జియో ఇప్పుడు భారీగా పెంచేసింది. దీంతో వినియోగదారులపైనా భారం పెరిగింది. డిస్నీ, రిలయన్స్ విలీనం తర్వాత టెలికం తరహాలోనే మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో భారీగా కుదపు చోటు చేసుకునే ప్రమాదాలు లేకపోలేదని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదానీ, అంబానీల గ్రూపులు వేరు వేరుగా.. పోటాపోటీగా చేపడుతున్న మీడియా కొనుగోళ్లు, విలీనాల వల్ల ఆయా రంగాల్లో ఉపాధి తగ్గిపోతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి పెరుగుతున్న వేళ స్టార్ ఇండియా, వయోకాం విలీన ప్రతిపాదన ప్రక్రియ ఎలా ఉండొచ్చు వేచి చూడాలి.

భయం, అజ్ఞానం మనిషికి రెండు మహా శత్రువులు. అవి ఒకదానినొకటి సృష్టిస్తాయి - విల్ రోగర్స్

సంపాదకీయం

సడేమియాలు



అక్కడ సందడైతే చాలా ఉంది గాని ఇప్పుడు చర్చించేది చిల్లర సడేమియాల గురించి కాదు. వీరు అసామాన్యులు. ఘటనాఘటన సమర్థులు. మన ప్రజల స్వేదం, రక్తం పీల్చింది చాలక ఖండాంతరాలకు విస్తరించారు. ప్రస్తుతం మన ఉప ఖండ దేశం బంగ్లాదేశ్ గురించే ఈ ముచ్చట!

ఆ దేశంలో జనం లక్షల్లో రోడ్లపైకొచ్చారు. శ్రీలంకలోలాగా తిండి కోసం కాదు. ప్రజాస్వామ్యం కోసం. పాకిస్థాన్ సైనిక నియంతృత్వంపై తిరగబడ్డ షేక్ ముజిబూర్ రెహమాన్ 'ఖాస్' వారసురాలిపై జరిగిన తిరుగుబాటు ఇది. ఆ తిరుగుబాటు కారణాల్లో ఒకానొక కారణం ఆమె భారతదేశ కొమ్ము కాస్తున్నారని! మాస్టర్ జీగా పేరు పొందిన సూర్యసేన్, కల్పనా దత్తా వంటి వారి నాయకత్వంలో చిట్టగాంగ్ తిరుగుబాటు జరిగిన నేల బంగ్లాదేశ్. బ్రిటిష్ బట్టల మిల్లుల వల్ల ధ్వంసమైన ఢాకా చుట్టుపక్కలుండే లక్షల మంది 'మస్లిన్' బట్టనేసే కార్మికులు తిరగబడ్డ నేల బంగ్లాదేశ్. 1905లో బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా తూర్పునున్న ముస్లింలు, పశ్చిమానున్న హిందువులు ఏకమై పోరాడి ఆ నిర్ణయాన్నుండి బ్రిటన్ వెనక్కి తగ్గేలా చేసిన సీమ అది. వీటన్నిటి పరాకాష్టగా క్విట్ ఇండియా ఉద్యమంలో ఉవ్వెత్తున ఎగిసిపడిన ప్రాంతం నాటి కలకత్తా ప్రెసిడెన్సీలో అంతర్భాగమైన నేటి బంగ్లాదేశ్. ఆ ప్రాంతంలో నేడు పెట్టుబడిదారులు, ముఖ్యంగా వంటనూనెలు, విద్యుత్, ఎఫ్ఎంసీజీలు (వాషింగ్ మెషీన్లు, టీవీలు గట్రా), ఆటోమొబైల్స్, ఫార్మాస్యూటికల్స్ వంటి రంగాల్లో భారతీయ పెట్టుబడి బంగ్లాదేశ్‌లో వేళ్లూనుకుంది. ఆ దేశంలో ఎంత వ్యతిరేకత ఉన్నా షేక్ హసీనా వాటికి ఎర్రతివాచీ పరవడం వల్ల 1942 ఆగస్టులో 'క్విట్ ఇండియా' అంటూ మార్మోగిన 82 ఏండ్లకూ నేడు అదానీ వంటి భారతీయ కార్పొరేట్ల పుణ్యాన "ఇండియా ఔట్" నినాదం మారుమోగుతోంది అక్కడ. భారతదేశ పరువు అలీనోద్యమ కాలం నుండి నేడేదశకు చేరిందో పరిశీలిస్తే కడుపు తరుక్కుపోతుంది.

> ఇటు మోడీ సర్కార్ షేక్ హసీనాకు ఆశ్రయం కల్పిస్తూనే ఆ దేశంలో దారి తప్పిన మూక ఆ దేశ మైనారిటీలపై (ముఖ్యంగా హిందువులపై) దాడి చేస్తోందని అక్కడక్కడా దేవాలయాలపై దాడి ఘటనలను చూపి మన దేశంలో ముస్లింలపై దాడికి పిలుపివ్వడం వెంటవెంటనే జరిగిపోయాయి. ఢిల్లీ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ అపూర్వానంద్ ఝా బంగ్లాదేశ్‌లో ముస్లిం మత పెద్దలు ఏరకంగా హిందూ దేవాలయాలకు, హిందువులకు రక్షణగా నిలిచారో ప్రపంచానికి వెల్లడించేదాకా బీజేపీ ప్రచారం సాగిపోయింది.

సామ్రాజ్యవాద దాష్టీకానికి లొంగిపోయే దేశాలకు మద్దతుగా నిలిచిన భారతదేశం యొక్క స్థితి ఏ స్థాయికి దిగజారిందంటే పారిస్‌లో నివశిస్తున్న బంగ్లాదేశ్ సోషల్ మీడియా యాక్టివిస్టు పినాకి భట్టాచార్య భారతీయ సరుకుల్ని బహిష్కరించాలని పిలుపిస్తే జనం వాటికి ప్రత్యామ్నాయాలు వెతుక్కుంటున్నట్టు సూచనలు కన్పడుతున్నాయి. ఇంతలోతైన సంబంధాలున్న ఇరు దేశాల మధ్య అది అంత తేలికగా జరగకపోయినా, బంగ్లాదేశీయుల నిజమైన వేదనలను, ఆ దేశ రాజకీయాలలో ఆ వేదన పాత్రను భారతదేశం పట్టించుకోక పోవడంపై వెల్లువెత్తుతున్న అసంతృప్తిని ఇది తెలియజేస్తుందని అమెరికాలోని ఇల్లినాయిస్ ప్రొఫెసర్ అలీ రియాజ్ చెప్పారు. షేక్ హసీనా నియంతృత్వ పోకడలను, చివరికి 2014, 2018 ఎన్నికల్లో ఓట్ల రిగ్గింగుకు భారతదేశం తోడ్పడిందనే ఆరోపణలు కూడా ప్రొ॥ రియాజ్ చేశారు.

వెరసి, వీటన్నిటి ఫలితమే విద్యార్థుల ఉద్యమంగా ప్రారంభమై, అనేక వర్గాల ప్రజల్ని ఆకర్షించిన నేటి బంగ్లా ఉద్యమం. మోడీ సర్కార్ షేక్ హసీనాకు ఆశ్రయం కల్పిస్తూనే ఆ దేశంలో దారి తప్పిన మూక ఆ దేశ మైనారిటీలపై (ముఖ్యంగా హిందువులపై) దాడి చేస్తోందని అక్కడక్కడా దేవాలయాలపై దాడి ఘటనలను చూపి మన దేశంలో ముస్లింలపై దాడికి పిలుపివ్వడం వెంటవెంటనే జరిగిపోయాయి. ఢిల్లీ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ అపూర్వానంద్ ఝా బంగ్లాదేశ్‌లో ముస్లిం మత పెద్దలు ఏ రకంగా హిందూ దేవాలయాలకు, హిందువులకు రక్షణగా నిలిచారో ప్రపంచానికి వెల్లడించేదాకా బీజేపీ ప్రచారం నిరాఘాటంగా సాగిపోయింది.

దక్షిణాసియా అమెరికా గుప్పెట్లో ఉండాలంటే పాకిస్థాన్ ఒకటే చాలదు. మోడీని లోబరుచుకుంటే కూడా చాలదు. ఈ ప్రాంతంలో ప్రజాతంత్ర ఉద్యమాన్ని నామరూపాల్లేకుండా చేయాలంటే దానికి కంట్లో నలుసులా ఉంది బంగ్లాదేశ్. అక్కడ పాదం మోపే సందు దొరికించుకోవాలని అమెరికా ప్రయత్నం.

చివరగా మరో సాంస్కృతిక అంశం మన గమనంలో ఉండాలి. పెద్దఎత్తున ప్రజా ఉద్యమాల సారథుల్ని, వారి చిహ్నాలను ధ్వంసం చేయడం చూస్తున్నాం. 1991లో మాజీ సోవియట్‌లో లెనిన్ విగ్రహాల్ని ధ్వంసం చేసి పైశాచికానందం పొందారు కొందరు. పాకిస్థాన్ దుర్మార్గాలను, దానికి వ్యతిరేకంగా షేక్ ముజిబూర్ రెహ్మాన్ చేసిన పోరాటాన్ని చూడని, అనుభవించని కుర్రకారు 2024లో ముజీబ్ విగ్రహాల్ని ధ్వంసం చేశారు. ఎప్పట్నించో ఆ దేశంలో పట్టుకోసం ప్రయత్నిస్తున్న అమెరికా కోరిక ఈ విధంగా తీరింది.

భారతదేశంలో గాంధీ వారసత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు బీజేపీ ఎప్పట్నించో సాగిస్తోంది. ఇప్పటికే 'స్వచ్ఛ అభియాన్' పేర గాంధీ కళ్ల జోడును డస్ట్ బిన్‌లపై చేర్చేశారు. కేవలం సోషల్ పుస్తకాల్లో తుడిపేసినంత తేలిగ్గా గాంధీని, ఆయన వారసత్వాన్ని తుడపలేరు. గాంధీజీ కొన్ని విలువలకు నిలబడ్డారు. ఆ విలువలకే నేలకొరిగారు. అందులో హిందూ ముస్లిం ఐక్యత ఒకటి. మతం ఆధారంగా దేశం చీలిపోవడం సరైనది కాదన్నారు. చివరికి 1947 ఆగస్టు 15 సంబురాల్లో కూడా పాలుపంచుకోలేదు. తననితాను సనాతన హిందువుగా చెప్పుకుంటూనే దళితుల అభ్యున్నతి కోసం ఆయన నిలబడ్డారు. వీటన్నిటినీ కూల్చేస్తేనే మహాత్ముని కూల్చడం సాధ్యం.

ఖాళీలను మరిచిన 'జాబ్ క్యాలెండర్'

'దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది' అంటారు ప్రముఖ విద్యావేత్త దౌలత్సింగ్ కొఠారి. తరగతిగదిలో దేశ భవిష్యత్తును నిర్మాణం చేసే కథానాయకుడు ఉపాధ్యాయుడు. అటువంటి ఉపాధ్యాయుడిని తయారు చేసే విద్య కేంద్రాలు డైట్, బీ.ఎడ్, ఐఏఎస్ఈ కళాశాలలు. అటువంటి కళాశాలల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యధోరణిని అనుసరిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జాబ్ క్యాలెండర్‌లో ఈ ఖాళీల ప్రస్తావన లేకపోవడం శోచనీయాంశం. ఈ కళాశాలల్లో వందకు వంద శాతం అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో పది ప్రభుత్వ డైట్ కళాశాలలుండగా, వీటిలో ప్రతీ కళాశాలకు పద్దెనిమిది మంది సగటున ఉపాధ్యాయులు ఉండాలి. కానీ ఒక్క ఆదిలాబాద్ డైట్ కాలేజ్‌లో ఇద్దరు అధ్యాపకులు మాత్రమే డిప్యుటేషన్‌లో ఉన్నట్టు సమాచారం. రాష్ట్రంలో ఉన్న మిగతా అన్ని డైట్‌లలో వందకు వంద శాతం అధ్యాపకులు లేరు. వీటితో పాటు వరంగల్, మహబూబ్‌నగర్,



నాగార్జునసాగర్ ప్రభుత్వ బీఈడీ కళాశాలలు (కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్-సీటీఈ), హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ స్టడీ ఇన్ ఎడ్యుకేషన్ (ఐఏఎస్ఈ-ప్రభుత్వ ఎంఈడీ కళాశాల)లలో వందకు వంద శాతం అధ్యాపకులు లేకపోవడం బాధాకరం. అయినా వీటిలో ప్రతీ సంవత్సరం వంద శాతం విద్యార్థులు ప్రవేశం పొందుతున్నారు, ఉత్తీర్ణత సాధిస్తున్నారు. అంటే ఆ కళాశాలల్లో తయారవుతున్న విద్యార్థి ఉపాధ్యాయుల ప్రామాణికత ఎంతో మనం అర్థం చేసుకోవచ్చు.

ఎంత గమ్మత్తైన విషయం అంటే 'బోధించే అధ్యాపకులు లేకపోయినా, ఏ విధమైన బోధన అభ్యాసన జరగకుండానే విద్యార్థులు ఉపాధ్యాయులుగా పట్టా పొంది బయటికి వస్తున్నారు. వైద్యం గురించి ఏమాత్రం అభ్యసించకుండా డాక్టర్‌గా పట్టా పొంది వైద్యం చేస్తే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో మనం ఊహించవచ్చు. ఏవిధంగా బోధించాలనే కనీస శిక్షణ కూడా పొందకుండా వృత్తిలోకి ప్రవేశించి భావిపౌరుల భవిష్యత్తును తయారు చేసేస్థానంలో ఉపాధ్యాయులుగా కొనసాగడం కూడా అంతే ప్రమాదం. ప్రభుత్వ ఉపాధ్యా యుల పదోన్నతుల విషయంలో ఏకీకృత సర్వీస్ నిబంధనల కేసు గత దశాబ్దన్నర కాలంగా ఎటూ తేలడం లేదు. దీంతో రాష్ట్రంలోని ఈ కళాశాలల్లో పదోన్నతుల ప్రక్రియ నిలిచి పోయింది. ప్రత్యక్ష నియామకాల ద్వారా డైట్‌లలో 23 సీనియర్ అధ్యాపకులు, 65 అధ్యాపకుల ఖాళీలు, ఎస్సీఈఆర్టీ/ సీటీఈ/ ఐఏఎస్ఈలలో మరో 22 పోస్టులు కలిపి మొత్తం 110 ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది. వీటికి 2022 నవంబరులో గత ప్రభుత్వం ఆర్థిక శాఖ అనుమతి కూడా ఇచ్చింది. వీటితోపాటు జిల్లా విద్యా పర్యవేక్షణ అధికారులు డిప్యూటీ ఈవో పోస్టులు 24, మండల విద్యా పర్యవేక్షణ అధికారులు ఎంఈఓ పోస్టులు దాదాపుగా 78 వరకు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటివరకు వీటికి సంబంధించిన నోటిఫికేషన్ వెలువడలేదు. ఈ కారణంగానే గత పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం విద్యలో దేశంలోనే అట్టడుగు స్థానానికి చేరింది. విద్యావ్యవస్థలో ఉద్యోగాలను భర్తీ చేయడం, వసతులు కల్పించడం, నాణ్యతను పాటించడంలో గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించు కోలేదు. కనీసం విద్యశాఖపై వాస్తవ మైన సమీక్షలు జరిగిన దాఖలాలు కూడా లేవు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. అవి అమలు కావాలంటే ముందు విద్యా రంగంలో ఉన్న ఖాళీలను గుర్తించాలి. నోటిఫికేషన్లు వేసి పోస్టుల్ని భర్తీ చేయాలి. గత సర్కార్‌కంటే భిన్నంగా కొత్త ప్రభుత్వం విద్యపట్ల శ్రద్ధ తీసుకోవడం మంచి పరిణామం. అయితే యువత ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశల్ని వమ్ము చేయద్దు. అలాగే విద్యావ్యవస్థకు మూలస్తంభాలైన ఉపాధ్యాయులను తయారు చేసే ఉపాధ్యాయ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నది. పాఠశాల విద్యావ్యవస్థ పునాది బలంగా ఉంటేనే కళాశాల భవనం నాణ్యంగా ఉంటుంది. విద్యలో బలహీనత కొనసాగితే విద్యార్థులకే కాదు, సమాజానికి కూడా నష్టమే వాటిల్లుతుంది. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా విద్యారంగంలోని ఖాళీలను గుర్తించి జాబ్ క్యాలెండర్ ద్వారా ఈ పోస్టుల్ని భర్తీ చేయాలి. ఉపాధ్యాయ విద్యను బలోపేతం చేసి, విద్యలో ప్రామాణికతను పెంచడం ద్వారా మాత్రమే అభివృద్ధిని సాధించగలమన్న విషయాన్ని పాలకులు గమనంలో పెట్టుకోవాలి.

- డాక్టర్ భూక్యా రాజారాం నాయక్,
9949219961

అమెరికా అధ్యక్ష ఎన్నికలు : ముందంజలో కమలాహారిస్!



ఎం కోటేశ్వరరావు
8331013288

చికాగో నగరంలో జరిగిన డెమొక్రటిక్ పార్టీ సమావేశం తన అధ్యక్ష అభ్యర్థిగా కమలాదేవి హారిస్‌ను ప్రకటించింది. తనకు ఎదురులేదని విర్రవీగుతున్న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్‌కు ఆమె చుక్కలు చూపిస్తున్నది. దీంతో ముదిమది తప్పినట్లుగా 79 ఏండ్ల ట్రంప్ 59 సంవత్సరాల కమలతో పోల్చితే తానే అందంగా ఉంటానంటూ దిగజారుడు ప్రచారానికి పూనుకున్నాడు. పిరికి వారే అలాంటి ప్రచారం చేస్తారంటూ ఆమె తిప్పికొట్టింది. ప్రచారంలో తొలుత అభ్యర్థిగా ఉన్న జోబైడెన్ తడబడటం, పొంతన లేకుండా మాట్లాడటం వంటి పరిణామాల పూర్వరంగంలో కమల రంగంలోకి వచ్చింది. నవంబరు ఐదవ తేదీన జరిగే ఎన్నికలకు ముందు సెప్టెంబరు పదవ తేదీన, తరువాత జరిగే చర్చల్లో ఆమెను ఎదుర్కొనేందుకు మాజీ ఎంపీ తులసీ గబ్బార్డ్ సాయం తీసుకోవాలని ట్రంప్ నిర్ణయించాడు. పార్టీలకు వేసే ఓట్లను బట్టిగాక ఎలక్టరల్ కాలేజీలో తెచ్చుకొనే ఓట్లే అధ్యక్ష పదవిలో కూర్చునే వారిని నిర్ణయిస్తాయి. అలాంటి ఓట్లు 538 కాగా, గెలవాలంటే 270 కావాలి. ఆగస్టు నెల 18వ తేదీన ఉన్న పరిస్థితిని బట్టి కమలా హారిస్ 225, డోనాల్డ్ ట్రంప్ 219 ఓట్లతో పోటీ పడుతున్నట్లు ఒక సర్వే వెల్లడించింది. మరికొన్ని కూడా అదే విధమైన వివరాలను ఇస్తున్నాయి. ఎన్నికల నాటికి ఈ అంకెలన్నీ మారిపోతుంటాయి. రెండు పార్టీలకు సాంప్రదాయంగా బలమైన కొన్ని రాష్ట్రాలు ఉన్నాయి. ఎటూ మొగ్గని చోట పలుకుబడి పెంచుకొనేందుకు అభ్యర్థులు పోటీ పడతారు. ఈ క్రమంలో ప్రచారంలో ఎన్నో అవాస్తవాలు, దిగజారుడు పదవిన్యాసాలు, వినిపిస్తాయి, కనిపిస్తాయి. అమెరికాలో ట్రంపు నోరు ఎంతో కంపును వెదజల్లుతోంది. ఏం మాట్లాడతాడో తెలియదు. గతంలో బైడెన్ ఒక దొంగ, మోసగాడు, అబద్దాల కోరు, చరిత్రలో చెత్త అధ్యక్షుడు అంటూ నోరుపారవేసుకున్న పెద్ద మనిషి ఇప్పుడు కమలా హారిస్ మీద కూడా అదే మాదిరి దాడి చేస్తున్నాడు. ఆమె కూడా దొంగ, అబద్దాల కోరు, ఆమె నిజంగా నల్లజాతీయురాలు కాదు కానీ ఇప్పుడు అలా చెప్పుకుంటున్నది. ఆమె తన పేరును కూడా సరిగా ఉచ్చరించలేదు, ఆమె అసమర్థురాలు, చిత్తకార్తె కుక్క అని మాట్లాడాడు. ఆమె సభలకు జనం రావటం లేదు, కృత్రిమ మేథ ద్వారా పెద్ద ఎత్తున జనం ఉన్నట్లు చిత్రిస్తున్నారు అన్నాడు. అమెరికా ఎన్నికల్లో పోటీ పడుతున్న రెండు ప్రధాన పార్టీలూ వర్గరీత్యా బహుళజాతి గుత్త సంస్థలు, ఆయుధతయారీదార్లకు అనుకూలమైనవే. ఎవరి హయాంలో ఎక్కడ చిచ్చుపెట్టినా అధికార మార్పిడితో నిమిత్తం లేకుండా ఎవరు గెలిచినా దాన్ని ఆరకుండా చూడటంలో దొందూ దొందే. అమెరికా ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను పరిష్కరించటంలో రెండు పార్టీలూ విఫలమయ్యాయి. ఈ కారణంగానే పెట్టుబడిదారీ విధానం విఫలమైందనే భావన అక్కడ రోజు రోజుకూ పెరుగుతోంది. కొన్ని సామాజిక సమస్యల్లోనే రెండు పార్టీల మధ్య తేడాలు ఉన్నాయి. అక్కడి వామపక్ష శక్తులు, ఉదారవాదులు ఏ రాక్షసుడితో తక్కువ ముప్పు అని చూసి చిన్న రాక్షసుడిగా ఉండే డెమొక్రటిక్ పార్టీకి మద్దతు ఇస్తుంటారు.

కీలకమైన రాష్ట్రాలలో కమలాహారిస్‌ది పైచేయిగా కనిపించటంతో ట్రంప్ రెచ్చిపోతున్నాడు. పెన్సిల్వేనియా రాష్ట్రంలో జరిగిన సభల్లో మాట్లాడుతూ సలహాదారులు రాసి ఇచ్చిన ప్రసంగాన్ని పక్కన పెట్టి కమలాహారిస్ కమ్యూనిస్టు, ఫాసిస్టు అజెండా లను పాటిస్తున్నారని ఆరోపించాడు. ట్రంప్ ప్రసంగం విసుగు పుట్టించి సభికులు మధ్యలోనే లేచిపోతుండటంతో కమలా హారిస్ మీద వ్యక్తిగత దూషణలతో ఆకర్షించేందుకు చూశాడు. జో బైడెన్ పాలనలో ధరలు పెరిగాయని, కుటుంబాల మీద పెరిగిన భారాన్ని "కమలా హారిస్ ద్రవ్యోల్బణ పన్ను" అని, కామ్రేడ్ కమల ముందు రోజు చేసిన ప్రసంగంలో ఒక కమ్యూనిస్టు మాదిరి మాట్లాడారని, సోషలిస్టు వ్యవస్థలో మాదిరి ధరల నియంత్రణ కోరుతున్నారని, అంటే సరకుల కొరత, ఆకలి, ధరల పెరుగుదల అని ఆరోపించాడు. ఆమెను బైడెన్ ద్వేషిస్తాడు, అతగాడి మీద కుట్ర చేసి ఆమె అభ్యర్థిగా నిలిచారన్నాడు. మీరు ఎప్పుడైనా ఆమె నవ్వటాన్ని చూశారా ? ఒక పిచ్చిదానిలా నవ్వుతుంది అంటూ నోరుపారవేసుకున్నాడు. ఇంకా అనేక అవాస్తవాలను ప్రస్తావించాడు. పెన్సిల్వేనియా గవర్నర్‌గా ఉన్న జోష్ షాపిరోను ఉపాధ్యక్ష పదవికి ఎందుకు అభ్యర్థిగా ఎంచుకోలేదో తెలుసా అని ప్రశ్నిస్తూ అతను ఒక యూదుడు గనుక, యూదులెవరైనా కమల లేదా డెమొక్రాట్లకు ఓటు వేస్తే వారి బుర్రలను ఆసుపత్రిలో పరీక్ష చేయించాలని రెచ్చగొట్టాడు. పోటీ నుంచి తప్పుకున్న జోబైడెన్ గురించి ఎక్కువగా మాట్లాడవద్దని వారిస్తున్నా ట్రంప్ ఆగలేదు. నేను అతన్ని దెబ్బతీశాను గనుక, ఇప్పుడు ఆమెను కూడా అదే చేయకపోవటం అన్యాయం అంటూ కేకలతో వీరంగం వేశాడు. కమల వయసులో ఉండగా ఆమెతో సహజీవనం చేసిన కాలిఫోర్నియా అసెంబ్లీ మాజీ స్పీకర్ విలీ బ్రౌన్ ఆమె గురించి భయంకరమైన అంశాలు చెప్పాడంటూ వ్యక్తిగత అంశాలను ప్రస్తావించాడు. ముగ్గుర్ని వివాహాలు చేసుకొన్న డోనాల్డ్ ట్రంప్ ఎలాంటి తిరుగుబోతో కేసులను ఎలా ఎదుర్కొన్నాడో అందరికీ తెలిసిందే, అలాంటి వ్యక్తి ప్రత్యర్థుల మీద దాడి చేస్తున్నాడు. ప్రతికూల ప్రచారం చేసేందుకు పూనుకున్న ట్రంప్ చివరికి బ్రిటన్ చరిత్రలో తనను తాను గొప్పగా ఊహించుకొని పరిపాలనకే అర్హత లేని పిచ్చి రాజుగా ప్రఖ్యాతి గాంచిన మూడవ జార్జి మాదిరి ఉన్నాడని కొందరు వ్యాఖ్యాతలు పేర్కొన్నారు. ఆ రాజు రెచ్చిపోకుండా పక్కనున్నవారు అదుపుచేయటంలో జయప్రదమయ్యారని, కానీ ట్రంప్ అనుచరులు ప్రయత్నించి విఫలమైనట్లు వ్యాఖ్యానించారు. ప్రత్యర్థులను ఇరుకున పెట్టబోయి తానే ఇరుక్కునట్లు పేర్కొంటున్నారు.

ఎన్నికల్లో ఒకవేళ ఓడిపోతే ఓటమిని అంగీకరించకుండా ఉండేందుకు ఇప్పటినుంచే పూర్వరంగాన్ని సిద్ధం చేసుకుంటున్నాడని డెమొక్రటిక్ సోషలిస్టు నేత బెర్నీ శాండర్స్ తాజాగా ట్రంప్ గురించి ఓటర్లను హెచ్చరించాడు. మిచిగన్ విమానాశ్రయంలో పెద్ద ఎత్తున కమలా హారిస్ ఆమె ఉపాధ్యక్ష అభ్యర్థి, మినెసోటా గవర్నర్ వాల్జ్‌కు వేలాది మంది స్వాగతం పలికారు. మీడియా దాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసింది. అదంతా కృత్రిమ సృష్టి అని



> అమెరికాలో ట్రంపు నోరు ఎంతో కంపును వెదజల్లుతోంది. ఏం మాట్లాడతాడో తెలియదు. గతంలో బైడెన్ ఒక దొంగ, మోసగాడు, అబద్దాల కోరు, చరిత్రలో చెత్త అధ్యక్షుడు అంటూ నోరుపారవేసుకున్న పెద్ద మనిషి ఇప్పుడు కమలా హారిస్ మీద కూడా అదే మాదిరి దాడి చేస్తున్నాడు. ఆమె కూడా దొంగ, అబద్దాల కోరు, ఆమె నిజంగా నల్లజాతీయురాలు కాదు కానీ ఇప్పుడు అలా చెప్పుకుంటున్నది. ఆమె తన పేరును కూడా సరిగా ఉచ్చరించలేదు, ఆమె అసమర్థురాలు, చిత్తకార్తె కుక్క అని మాట్లాడాడు. ఆమె సభలకు జనం రావటం లేదు, కృత్రిమ మేథ ద్వారా పెద్ద ఎత్తున జనం ఉన్నట్లు చిత్రిస్తున్నారు అన్నాడు. అమెరికా ఎన్నికల్లో పోటీ పడుతున్న రెండు ప్రధాన పార్టీలూ వర్గరీత్యా బహుళ జాతి గుత్త సంస్థలు, ఆయుధతయారీదార్లకు అనుకూలమైనవే. ఎవరి హయాంలో ఎక్కడ చిచ్చుపెట్టినా అధికార మార్పిడితో నిమిత్తం లేకుండా ఎవరు గెలిచినా దాన్ని ఆరకుండా చూడటంలో దొందూ దొందే.

వర్ణించిన ట్రంప్ వెర్రి వాడిలా కనిపించవచ్చు గాని బుద్ధి హీనుడు కాదని, తెలివిగా ఓటమిని తిరస్కరించేందుకు పథకం వేస్తున్నాడని శాండర్స్ అన్నాడు. ప్రజాస్వామ్యాన్ని తక్కువచేయటం ఫాసిజం తప్ప మరొకటి కాదని అందుకే ట్రంప్‌ను ఓడించేందుకు చేయాల్సిందంతా చేయాలని శాండర్స్ అన్నాడు. గత ఎన్నికలలో ఓడిన తరువాత ఓటమిని అంగీకరించని ట్రంప్ 2021జనవరి ఆరవ తేదీన అమెరికా అధికార కేంద్రంపైకి తన అనుచరులను ఉసిగొల్పిన సంగతి తెలిసిందే. ఇప్పటికీ ఆ కేసుల విచారణ కొనసాగుతున్నది. కమల-వాల్జ్ రంగంలోకి దిగటంతో అంతకు ముందు బైడెన్ మీద ఉన్న వ్యతిరేకత, హత్యాప్రయత్నంతో వచ్చిన ఆధిక్యత ఆవిరైపోతుండటంతో గతాన్ని పునరావృతం కావించేందుకు పూనుకున్నాడని అనేక మంది భావిస్తున్నారు. గత ఎన్నికను వమ్ము చేసేందుకు చూసిన దేశమంతటా ఉన్న గాంగులో 35 మంది ఇప్పటికీ ప్రభుత్వంలో వివిధ బాధ్యతల్లో ఉన్నారు, వారు తిరిగి రెచ్చిపోవచ్చు. అయితే గత అనుభవాలను గమనంలో ఉంచుకొని సరికొత్త పద్ధతుల్లో వారు ప్రవర్తించవచ్చని కూడా హెచ్చరికలు వెలువడ్డాయి.

జో బైడెన్‌తో జరిపిన తొలి సంవాదం సందర్భంగా ట్రంప్ ఇతరుల సాయం తీసుకున్నాడు. మారిన పరిస్థితుల్లో కమలా హారిస్‌తో ఎన్నికల సంవాదానికి డోనాల్డ్ ట్రంప్‌కు మాజీ మిలిటరీ అధికారిణి, డెమొక్రటిక్ పార్టీ మాజీ పార్లమెంటు సభ్యురాలు, తరువాత రిపబ్లికన్ పార్టీకి ఫిరాయించిన తులసీ గబ్బార్డ్ సాయం కావాల్సి వచ్చింది. డెమొక్రటిక్ పార్టీలో ఉండగా కమలా హారిస్ మంచి చెడ్డలు, ఆమె రాజకీయ, ఇతర అంశాల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి తులసి. 2020లో అధ్యక్ష పదవి అభ్యర్థిత్వం కోసం కమలాహారిస్‌తో పాటు పార్టీలో పోటీ పడింది. 2022లో ఆమె రిపబ్లికన్ పార్టీలో చేరింది. అందుకే ట్రంప్ ఆమెను ఎంచుకున్నాడు. తులసి తిరోగమన భావాలు ట్రంప్‌కు ప్రతిరూపంగా ఉంటాయి. అమెరికా ఎన్నికల్లో పోటీకి దిగిన వారు ఎంత సీనియర్లు అయినా ఓటర్లను ఆకర్షించేందుకు అనుసరించాల్సిన అంశాలు, చర్చ సందర్భంగా ప్రదర్శించాల్సి హావభావాలు తదితర అంశాలన్నింటి మీద ఆయా రంగాలలో నిపుణులుగా పేరుపొందిన వ్యక్తులు, సంస్థల ప్రతినిధుల వద్ద శిక్షణ తీసుకుంటారు. కమలా హారిస్ కూడా నాలుగుదశాబ్దాల క్రితం తాను చదివిన వాషింగ్టన్‌లోని హెూవార్డ్ విశ్వవిద్యాలయంలో శిక్షణా తరగతులకు హాజరైంది. డోనాల్డ్ ట్రంప్ గతం, అతను ఎలాంటి వాడు, బలం, బలహీనతలు తదితర అంశాలపై అవగాహన పెంచుకొనేందుకే ఈ కసరత్తు.

తులసీ గబ్బార్డ్‌ను ఎంచుకోవటంలో తనకూ కమలతో సమానమైన మహిళ తులసి మద్దతు ఉందని చెప్పుకొనేందుకు, అమెరికాలో స్థిరపడిన హిందువుల ఓట్ల వేట కూడా ఇమిడి ఉంది. కమలా హారిస్ భారతీయ మూలాలు ఉన్న ఆఫ్రికన్. ఆమె తల్లి శ్యామలా గోపాలన్, భారతీయురాలు. తండ్రి డోనాల్డ్ జె హారిస్ జమైకా నుంచి అమెరికా వచ్చాడు. వారి సంతానమే కమలా హారిస్. సోదరి పేరు మాయా హారిస్. తలిదండ్రులు విడిపోవటంతో తల్లిదగ్గరే పెరిగారు, ఆఫ్రికన్లే వారిని ఆదరించారు. అదే వాతావరణంలో ఎదిగారు. తులసీ గబ్బార్డ్ తల్లి కరోల్ అమెరికా ఇండియానా రాష్ట్ర పౌరురాలు కాగా తండ్రి మైక్ గబ్బార్డ్ ఐరోపా మూలాలున్న వలస కుటుంబానికి చెందిన వ్యక్తి. అమెరికాకు చెందినప్పటికీ దానిలో విలీనం కాని దక్షిణ పసిఫిక్ సముద్రంలోని సమోవా దీవుల్లో జన్మించాడు. వారు హవాయి చేరిన తరువాత కరోల్ హిందూమతం పట్ల ఆకర్షితురాలు కావటమే గాన తన ఐదుగురు బిడ్డలకు హిందువుల పేర్లు పెట్టింది. వారిలో తులసి ఒకరు. ఆమె తాను చైతన్య వైష్ణవ సంప్రదాయాన్ని అనుసరిస్తున్నట్లు చెప్పుకుంటుంది. డెమొక్రటిక్ పార్టీలో ఉన్నపుడు 2020 ఎన్నికల్లో పార్టీలో కమలతో పోటీపడి ఒకరి మీద ఒకరు దుమ్మెత్తి పోసుకున్నారు. అయితే కమల కంటే తులసికి తక్కువ ఓట్లు వచ్చాయి. తరువాత ఇద్దరూ పోటీ నుంచి తప్పుకొన్నారు. జో బైడెన్ తన ఉపాధ్యక్ష అభ్యర్థిగా కమలను ఎంచుకోవటంతో సహించలేక తరువాత తులసీ పార్టీ ఫిరాయించారు. మన దేశంలో ఉన్నట్లే అమెరికాలో కూడా జ్యోతిష్కులకు కొదవ లేదు. ఈ ఎన్నికల్లో ఎవరు గెలిచేదీ, ఓడేదీ జోశ్యాలు మొదలయ్యాయి. డోనాల్డ్ ట్రంప్‌కు పరిస్థితి నల్లేరు మీద బండిలా లేకపోయినప్పటికీ వచ్చే ఎన్నికల్లో గెలుస్తాడని ఆమీ ట్రిప్ అనే జ్యోతిష్కురాలు ఇండియా టుడేతో చెప్పింది. జో బైడెన్ బరినుంచి తప్పుకుంటాడని తాను సరిగానే చెప్పానని ఆమె చెప్పుకుంది. మీడియా సర్వేలు ఇప్పటి వరకు ఇచ్చిన విశ్లేషణల ప్రకారం కమలా హారిస్ ముందంజలో ఉన్నారు. ■

యుద్ధాలతో ప్రాణాంతక రోగాల విజృంభణ

యుద్ధాల వల్ల, ఒకవైపు ఆయుధ పరిశ్రమలు బాగుపడుతున్నాయి. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో రాజ్యం పట్టు పెంచుకుంటోంది. మరోవైపున పౌర జనాభాకు..యుద్ధ ప్రాంతంలో ఉండేవారికే కాకుండా, బయటఉండే వారికి కూడా తీవ్ర నష్టం వాటిల్లుతోంది. యుద్ధాల వల్ల అంటువ్యాధులు, మహమ్మారులు ప్రబలుతాయి. ఆరోగ్య సంక్షోభాలు వస్తాయి. ఏ యుద్ధ చరిత్ర చూసినా ఇదే కనిపిస్తుంది. గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం, ఊచకోత, పోలియో ప్రబలడానికి కారణమవుతున్నది. టీకాల కార్యక్రమం ఆగిపోవడం వల్ల, మురుగు నీటి వ్యవస్థ విచ్ఛిన్నం కావడం వల్లా యుద్ధానికి ముందు నియంత్రణలో ఉన్న పోలియో, మళ్లీ విజృంభిస్తున్నదని డబ్ల్యు.హెచ్.ఓ చెబుతున్నది. కిక్కిరిసిపోయిన శరణార్థుల గుడారాల శిబిరాల్లో ఇది మరింత ఎక్కువ.

ఇజ్రాయిల్ విచక్షణారహితంగా చేస్తున్న బాంబుల దాడి వల్ల, వ్యాక్సిన్లతో సహా ఇతర అత్యవసర వైద్య సరఫరాలు ఆగిపోయాయి. తొమ్మిది నెలలుగా వ్యాక్సిన్లు లేకపోవడంతో వారికి-పోలియో పెరిగే ప్రమాదం తీవ్రమౌతోంది. వ్యాక్సిన్ సక్రమంగా ఇవ్వకపోతే వచ్చే 'వ్యాక్సిన్ పోలియో' కూడా కనిపిస్తోంది. తక్షణం ఈ సంక్షోభంలో జోక్యం చేసుకోవడం అంతర్జాతీయ సమాజం బాధ్యత. సురక్షిత నీరు, శానిటేషన్ లేకపోవడం వల్ల ఇతర అంటువ్యాధులూ పెరుగుతున్నాయి. హెపటైటిస్-ఎ కేసులు బాగా పెరుగుతున్నాయి. ఈ విషయం ఐక్యరాజ్యసమితే చెప్పింది. అక్టోబర్ నుండి 4వేల కేసులు రిపోర్టు అయ్యాయి.

ఈ పరిస్థితులలో ప్రపంచ ఆరోగ్య సంస్థ పది లక్షల పోలియో వ్యాక్సిన్లను గాజాకు పంపుతున్నట్లు తెలిపింది. పసిపిల్లలను రక్షించి జబ్బు వ్యాప్తిని నిరోధించటానికి ఉద్దేశించినది ఇది. యుద్ధం, అస్థిరతలు ఉన్న పరిస్థితుల్లో ఇదంతా సాధ్యమవుతుందా అనే సందేహం ఉండనే ఉంది. వ్యాక్సిన్లను ఇజ్రాయిల్ సైన్యం వరకు ఇస్తే చాలానే సంకుచిత అభిప్రాయంతో ఇజ్రాయిల్ ఆరోగ్య అధికారులు ఉన్నారు. కానీ వైరస్‌లు మనుషులు పెట్టుకొన్న సరిహద్దులను లెక్కచేయవు. అవి అన్ని వైపులా వ్యాపిస్తాయి. వెంటనే తగిన చర్యలు తీసుకొని వైద్య సేవలు పునరుద్ధరించక పోయినట్లయితే, గాజాకే కాదు..పాలస్తీనా పౌరులకే కాదు.. ఆ ప్రాంతమంతటా.. ఒక ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. గాజాలో ఉన్న బాధిత ప్రజల ఆరోగ్యానికి, భద్రతకూ, మానవీయ సహాయానికి అంతర్జాతీయ సమాజం ప్రాధాన్యతనివ్వాలి. ఇప్పటి వరకు, ఇజ్రాయిల్ పాలస్తీనాపై మొదలెట్టిన ఈ యుద్ధం, ఊచకోతలో, 18 లక్షల అంటువ్యాధుల కేసులు రిపోర్ట్ అయ్యాయి.



యాంటీబయాటిక్ రెసిస్టెన్స్-సూపర్ బగ్‌లు

యాంటీబయాటిక్స్‌ను సక్రమంగా వాడకపోతే, యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ వస్తుంది. అంటే సూక్ష్మజీవులు యాంటీబయాటిక్స్ వల్ల నశించకుండా, వాటికి అలవాటు పడి, తట్టుకొని మరింత శక్తివంతంగా తయారవుతాయి. ఇటువంటి బ్యాక్టీరియాలనే సూపర్ బగ్స్ అంటారు. యుద్ధాలు ఇటువంటి సూపర్‌బగ్స్ తీవ్రతను, వ్యాప్తిని పెంచుతాయి. 2003లో అమెరికా ఇరాక్‌ను ఆక్రమించిన యుద్ధం తరువాత, సైనికుల్లో ఇవి కనిపించాయి. పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉన్నప్పుడు ఇవి విజృంభిస్తాయి. ఉక్రెయిన్, గాజా ప్రాంతాలలో, దెబ్బతిన్న ఆసుపత్రులలో ఇవి సులభంగా సైనికుల నుంచి పౌరులకు ప్రబలుతాయి. మందుపాతరల శకలాలు, మిస్సైల్ శకలాలలో, భార లోహ శకలాలలో కూడా ఈ బ్యాక్టీరియా ఉండి, పరిస్థితిని దిగజారుస్తాయి.

అమెరికా, నాటో వత్తాసుతో జరుగుతున్న ఈ యుద్ధాలు.. ప్రజారోగ్య సంక్షోభాలకు యాంటీబయాటిక్ రెసిస్టెంట్ బ్యాక్టీరియాల ఆవిర్భావానికి కారణమవుతున్నాయి. యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ తగ్గించాలని ప్రపంచవ్యాప్తంగా ఒక సాధారణ ప్రచారం జరుగుతోంది. కానీ రెండు దశాబ్దాలుగా, యుద్ధాల వల్ల, ఇటువంటి రెసిస్టెన్స్ పరిస్థితి ఏర్పడితే దాన్ని, పట్టించుకోవడం లేదు. వాతావరణ మార్పు లాగా ఇది కూడా ఎప్పుడో, నిదానంగా వచ్చే సమస్యగా భావిస్తున్నారు. రాజకీయ నిర్లక్ష్యం, ఆర్థిక వనరుల కేటాయింపులలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో కొత్త యాంటిబయాటిక్స్‌ను కనుగొనాలన్నా, ప్రత్యామ్నాయ వైద్యాలు ఆవిష్కరిం చాలన్నా, అంతర్జాతీయ సహకారం అవసరమని గ్రహించాలి. హార్వర్డ్ మెడికల్ స్కూల్ లాంటి చోట్ల సూపర్ బగ్స్‌ను ఎదుర్కొనే పరిశోధనలు చేస్తున్నారు. 'జోసురాబాల్ పిన్' అనే మందుపై మొదటి దశ ప్రయోగాలు జరుగుతున్నాయి. కానీ ఇది ఒక మానవీయ సమస్య అనీ, రాజకీయ సమస్య అనీ గుర్తించాలి. దీనికి దీర్ఘకాలిక, రాజకీయ పరిష్కారాలు ఉంటాయి కానీ, శాస్త్ర సాంకేతిక పరిష్కారాలు ఒకటే చాలవు.

చరిత్రలో యుద్ధాలు, వ్యాధులు

యుద్ధాలు మనుషుల్ని నిలువ నీడ లేకుండా చేసి తరిమివేస్తాయి. ఆరోగ్య వ్యవస్థలను దెబ్బతీస్తాయి. అయితే మహా మ్మారులు యుద్ధాలను కూడా తీవ్రతరం చేస్తాయి. అవి జాతీయ వాదాన్ని, జాత్యహంకారాన్ని రంగంలోకి తీసుకొ స్తాయి. ఉదాహరణకు, కోవిడ్-19 యూరప్‌లో 'నగార్నో-కారబాఖ్' సంఘ ర్షణలను తీవ్రతరం చేసింది. అక్కడ 30 ఏండ్లలో ఏనాడూ జరగనంత మరణహెూమం చోటుచేసుకుంది.

రెండో ప్రపంచ యుద్ధంలో సైన్యం తరలింపులు, మిలిటరీ క్యాంపులు అంటువ్యాధుల వ్యాప్తికి కావాల్సిన పరిస్థితులు సృష్టించాయి. ఆనాడు, తట్టు (మీజిల్స్), క్షయ (టి.బి) లాంటివి సైనికుల్లో మామూలైపోయాయి. విజృంభిస్తున్న జబ్బుల్ని నియంత్రించడం వీలు కాలేదు. యుద్ధం వల్ల ఆరోగ్య వ్యవస్థలు దెబ్బతినడం ఇందుకు కారణం. వియత్నాం యుద్ధంలో (1955-75) కూడా ఇదే జరిగింది. మలేరియా, ఇతర ఉష్ణ మండల జబ్బులు చెలరేగాయి. సైన్యం తరలింపులు, జనాభా స్థానభ్రంశాలు ఇందుకు కారణం.

మొదటి ప్రపంచ యుద్ధం (1918-19)లో ఇన్‌ఫ్లుయంజా పాండమిక్ వచ్చింది. యుద్ధాలలో మహమ్మారులు ప్రబలుతాయనటానికి ఇదో ఉదాహరణ. మొదట అమెరికన్ మిలిటరీ క్యాంపులలో ఇది కనిపించింది. కిక్కిరిసిన ప్రయాణాలతో వైరస్ వ్యాప్తి చెందింది. ఆనాడు అక్కడ ఉన్న దుర్భర పరిస్థితులు, పౌష్టికాహార లోపం, అపరిశుభ్రత ఇన్‌ఫ్లుయంజా వ్యాప్తిని ఎగదోశాయి. రోగనిరోధక శక్తి తగ్గి సెకండరీ ఇన్ఫెక్షన్లూ తయారయ్యాయి. ఈ యుద్ధంలో మొత్తం మీద ఐదు కోట్ల మంది ప్రపంచ వ్యాప్తంగా చనిపోయి ఉంటారని ఒక అంచనా. చరిత్రలో సైనిక దళాలు ఎక్కడ ఉంటే, వాటి వెంటే జబ్బులు వచ్చాయి. యుద్ధాలలో చనిపోయే వారి కంటే జబ్బులతో చనిపోయే వారే ఎక్కువ. ఇది రుజువైన విషయం. మరో ఉదాహరణ ఏమంటే, అమెరికన్ సివిల్ వార్ (1861-1865)లో మీజిల్స్, డీసెంట్రీ,

> మొదటి ప్రపంచ యుద్ధం (1918-19)లో ఇన్‌ఫ్లుయంజా పాండమిక్ వచ్చింది. యుద్ధాలలో మహమ్మారులు ప్రబలుతాయనటానికి ఇదో ఉదాహరణ. మొదట అమెరికన్ మిలిటరీ క్యాంపులలో ఇది కనిపించింది. కిక్కిరిసిన ప్రయాణాలతో వైరస్ వ్యాప్తి చెందింది. ఆనాడు అక్కడ ఉన్న దుర్భర పరిస్థితులు, పౌష్టికాహార లోపం, అపరిశుభ్రత ఇన్‌ఫ్లుయంజా వ్యాప్తిని ఎగదోశాయి. రోగనిరోధక శక్తి తగ్గి సెకండరీ ఇన్ఫెక్షన్లూ తయారయ్యాయి. ఈ యుద్ధంలో మొత్తం మీద ఐదు కోట్ల మంది ప్రపంచ వ్యాప్తంగా చనిపోయి ఉంటారని ఒక అంచనా. చరిత్రలో సైనిక దళాలు ఎక్కడ ఉంటే, వాటి వెంటే జబ్బులు వచ్చాయి. యుద్ధాలలో చనిపోయే వారి కంటే జబ్బులతో చనిపోయే వారే ఎక్కువ. ఇది రుజువైన విషయం.

స్మాల్‌పాక్స్ వల్ల యుద్ధాలలో కంటే ఎక్కువ మంది చనిపోయారు. కారణం దుర్భరమైన పారిశుధ్య పరిస్థితులే. క్రిమియన్ యుద్ధం (1853-1856)లో, యుద్ధ గాయాల కంటే ఎక్కువగా కలరా, టైఫస్‌ల వల్ల చనిపోయారు. నిజానికి ఈ అంటువ్యాధులను నిరోధించవచ్చు. కానీ యుద్ధాల వల్ల దెబ్బతినే పారిశుధ్య పరిస్థితులు దానికి అడ్డంకిగా ఉంటాయి. క్రిమియన్ యుద్ధం తర్వాత ఫ్లోరెన్స్ నైటింగేల్ గణాంకాలతో ఇటువంటి మరణాలను నిర్ధారించడం, చాలామందిని ఆలోచిం చేలా చేసింది. ఆమె రూపొందించిన 'యుద్ధ పరిస్థితుల సవివరణాత్మక కథనాల' పద్ధతి ఆ తరువాత ప్రజారోగ్య అడ్వొకసీలో ఒక భాగంగా మారింది.

అయితే యుద్ధానికి శాంతియుత పరిష్కారాల చర్చల్లో ప్రజారోగ్య వ్యవస్థల పునరుద్ధరణ కూడా ఒక భాగం కావాలి. ప్రపంచంలో ఆరోగ్య పరిస్థితులు మెరుగు పడాలన్నా, ఒక సామాజిక సమన్యాయం సాధిం చాలన్నా, యుద్ధాలకు మహమ్మారులకూ రెండింటికి పరిష్కారం సాధించాలి. వ్యాక్సినేషన్లు కూడా శాంతి సాధన ప్రయత్నాలలో భాగమవుతాయి. యుద్ధాల వల్ల మానవ ఆరోగ్యం ఛిన్నాభిన్న మవుతుందనేది స్పష్టం. యుద్ధ ప్రాంతాలలో బాధితులకు భద్రతను, ఆరోగ్యాన్ని మానవ సహాయాన్ని అందించే బాధ్యత అంతర్జాతీయ సమాజానికి ఉంటుంది.

-ఎస్.కృష్ణస్వామి ■

రుణమాఫీకి.. దరఖాస్తుల స్వీకరణ

జిల్లా, మండల నోడల్ అధికారులకు బాధ్యత

- కుటుంబ సభ్యుల రేషన్‌కార్డు, ఆధార్‌కార్డుల వివరాలు తప్పని సరి
- కొర్రీలతో మాఫీ వర్తించని రైతులకు మరో ఛాన్స్
- దరఖాస్తులో అడిగిన వివరాల్లేక తిప్పలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రూ.2 లక్షల పంట రుణమాఫీ ప్రక్రియ సవ్యంగా సాగలేదనే చెప్పాలి. రాష్ట్రంలో ఆయా బ్యాంకుల్లో రైతులు తీసుకున్న పంట రుణ మొత్తం, రైతుల సంఖ్యను పరిశీలిస్తే మాఫీ వర్తించని వాళ్లు అధిక మొత్తంలో ఉన్నారు. దాంతో రుణమాఫీ వర్తించని రైతుల నుంచి ఫిర్యాదులు, సూచనల కోసం దరఖాస్తుల్ని స్వీకరించాలని ప్రభుత్వం భావించింది. రుణమాఫీ కాని రైతుల నుంచి సమాచార పత్రాన్ని అధికారులు స్వీకరిస్తున్నారు. ఇందు కోసం జిల్లా, మండలాలకు ప్రత్యేకంగా నోడల్ అధికారుల్ని నియమించారు.కాగా, ప్రభుత్వం రూపొందించిన ఫారంలో అడిగిన వివరాలు పొందుపర్చేందుకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుటుంబ సభ్యుల ఆధార్, రేషన్‌కార్డు వివరాలు విధిగా పేర్కొనాలి. అలాగే పంట రుణం ఎంత అనేది కూడా నమోదు చేయాలి. అయితే అప్పు ఎంత తీసుకున్నదనేది రైతుకు తెలుసు కానీ.. వడ్డీ ఎంత అయ్యిందనేది తెలియక తిప్పలు పడుతున్నారు.

ఎస్ఎల్‌బీసీ నివేదిక ప్రకారం రాష్ట్రంలోని వివిధ బ్యాంకులు 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.64,940 కోట్ల పంట రుణాలిచ్చాయి. ఆ ఏడాది డిసెంబర్ వరకే లెక్కలోకి తీసుకుంటే రూ.49,506 కోట్ల పంట రుణాలిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు విడతల్లో కలిపి 22,22,067 మంది రైతులకు రూ.17,869.26 కోట్ల పంట రుణాల్ని మాఫీ చేసింది. గత ప్రభుత్వంలో కూడా రూ.1 లక్ష వరకు రుణమాఫీ చేసిన లెక్కల్ని పరిశీలిస్తే రూ.36.68 లక్షల మంది రైతులకు రూ.19,198 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. ఈ లెక్కల్ని బట్టి రాష్ట్రంలో లక్షలాది మంది రైతులకు రుణమాఫీ కాలేదని తేలింది. దాంతో రైతులు బ్యాంకులు, వ్యవసాయ అధికారులు చుట్టూ తిరిగారు. రైతులు, రైతు సంఘాలు ప్రతిపక్ష పార్టీల ఆందోళనలతో రైతుల నుంచి ప్రభుత్వం ఫిర్యాదులు, సూచనలు స్వీకరించడానికి సిద్ధమయింది. రుణమాఫీ కాని రైతులకు న్యాయం చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.



ఉమ్మడి మెదక్‌లో 2,85,493 మందికే మాఫీ

ఉమ్మడి మెదక్ జిల్లాలో మూడు విడతల్లో కలిపి 2,85,493 మంది రైతులకు రూ.2306.30 కోట్ల పంట రుణాలు మాఫీ అయ్యాయి. సిద్దిపేట జిల్లాలో 1,00,792 మందికి రూ.829.52 కోట్లు, సంగారెడ్డి జిల్లాలో 98,053 మంది రైతులకు రూ.845.65 కోట్లు, మెదక్ జిల్లాలో 86,648 మందికి రూ.631.13 కోట్లు మాఫీ అయ్యాయి. మూడు జిల్లాలోని 73 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో లక్ష మంది రైతుల వరకు పంట రుణాలు పొందారు. వీరిలో వివిధ కారణాల రీత్యా పటాన్‌చెరు, హుస్నాబాద్, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, చేర్యాల వంటి సొసైటీల్లో 40 శాతం మందికి మాఫీ కాలేదు. టెక్నికల్, రేషన్‌కార్డు, ఆధార్ తప్పుల వంటి కారణాల వల్ల కూడా కమర్షియల్ బ్యాంకుల్లో రుణాలు పొందిన రైతులకు మాఫీ కాలేదు. మూడు జిల్లాల్లో కలిపి 1.75 లక్షల మంది వరకు రుణమాఫీ వర్తించలేదంటున్నారు. రూ.2 లక్షలకు పైన అప్పు ఉన్న రైతులెవ్వరికీ మాఫీ కాలేదు. ఒక కుటుంబంలో ఎంత మంది రుణం తీసు కున్నా రూ.2 లక్షల వరకే మాఫీ చేస్తామనే షరతు వల్ల ఆ కుటుంబంలో ఎవరికీ మాఫీకాలేదు. అదే కుటుంబంలో తక్కువ రుణం తీసుకున్న వారిని చూసి మొత్తంగా రూ.2 లక్షల వరకు లెక్కలు తీసి మాఫీ చేయాల్సిన ప్రభుత్వం ఆ కుటుంబాన్ని పక్కన పెట్టింది. ఒక కుటుంబం రూ.2 లక్షలపైన రుణం ఉంటే అదనపు డబ్బులు క్లియర్ చేస్తేనే ఆ కుటుంబానికి రెండు లక్షల మాఫీ వర్తిస్తుందని చెప్పింది. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు వంటి విషయాలను లింక్ పెట్టడంతో బ్యాంకర్లు అనేక కొర్రీలు పెట్టి 40 శాతం వరకు రైతుల్ని రుణమాఫీకి అర్హులు కాకుండా చేశారు.

దరఖాస్తుల స్వీకరణకు ఆదేశాలు

రాష్ట్రంలో పంటరుణాలు మాఫీ కాని రైతులు ఆందోళన చెందొద్దని చెబుతూ వస్తున్న ప్రభుత్వం రైతు సమాచార పత్రాన్ని తీసుకోవాలనుకుంది. ఫిర్యాదులు, సూచనల కోసం సర్క్యులర్ జారీ చేసింది. జిల్లా, మండలానికి ప్రత్యేక నోడల్ అధికారుల్ని నియమించింది. ఈ మేరకు ఒక ప్రొఫార్మాను కూడా రూపొందించింది. అందులో కోరిన వివరాలు, జిరాక్స్ పత్రాలతో స్థానిక రైతు వేదికల్లో వ్యవసాయాధికారులకు రైతులు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొంది. రెండు లక్షలలోపు రుణముండి నిధులందని రైతులు రుణమాఫీ దరఖాస్తు పత్రాన్ని నింపి సంబంధిత ధృవపత్రాలతో రైతుల వేదికల్లో ఏఈఓలకు ఇవ్వాలని తెలిపారు. రేషన్‌కార్డు లేని వాళ్లు కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం కుటుంబంలోని అందరి ఆధార్ కార్డులను ఇవ్వాలన్నది. మండలాల్లోని అన్ని బ్యాంకు లు ప్యాక్స్‌ల్లో ఫిర్యాదుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదు చేసేలా వ్యవసాయ అధికారులు చూడాలని ఆదేశించింది. ఆధార్ తప్పుగా ఉన్న సందర్భాల్లో ఏఈఓ తప్పుని సరిగా పోర్టల్‌లో సరైన ఆధార్ కీని కాపీ చేసి అప్‌లోడ్ చేయాలి. ఓటరు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, రేషన్‌కార్డు వంటి ప్రత్యామ్నాయ గుర్తింపు పత్రాలను అప్‌లోడ్ చేయాలి.

సమాచార పత్రంలోని వివరాల కోసం రైతుల తిప్పలు

ప్రభుత్వం కోరిన సమాచార పత్రంలో పొందు పర్చాల్సిన సమాచారం కోసం రైతులు తిప్పలు పడుతున్నారు. డిసెంబర్ 9 వరకు కుటుంబం రుణ బకాయి మొత్తం వివరాలు పేర్కొనాలని ఉంది. అయితే కుటుంబంలోని ఇద్దరు, ముగ్గురు సభ్యులు పంట రుణాలు తీసుకున్నారు. వారికి బ్యాంకులో తీసుకున్న అప్పు అసలు ఎంతో తెలుసుకాని, డిసెంబర్ 9 నాటికి వడ్డీ ఎంత అయ్యిం దనే విషయం తెల్వదు. దీని కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ఫ్యామిలీ ఐడీ, రుణం ఉన్న కుటుంబ సభ్యుల సంఖ్య అడిగారు. చాలా మందికి వివిధ గుర్తింపు కార్డులూ లేవు. ఉన్నా అందులో ఉన్న పేర్లు, ఆధార్‌లో ఉన్న పేర్లు, బ్యాంకు రుణ ఖాతాలో ఉన్న పేర్లలో చిన్న చిన్న తేడాలున్నాయి. ఆధార్ కార్డును బట్టి చిరునామా అడిగారు. కొందరు రైతులు పుట్టిన ఊర్లో ఆధార్ ఉండగా కొందరికి ప్రస్తుతం నివాసం ఉన్న చోట ఆధార్ ఉంది. భూమి ఉన్న ఏరియా ఆధార్‌లో ఉన్న అడ్రస్‌లోనూ తేడాలున్నాయి. ఏ సమాచారం ఇవ్వాలనేది గందరగోళ పడుతున్నారు. అదే విధంగా జతపర్చాల్సిన పత్రాల విషయంలోనూ కొత్త ఆన్‌లైన్ రేషన్‌కార్డు అడిగారు. చాలా మందికి రేషన్‌కార్డులు లేవు. వారసత్వంగా లేదంటే కొను గోలు చేయడంతో భూమికి పట్టాదారు బుక్ ఉన్నప్పటికీ పదేండ్లుగా రేషన్ కార్డులు ఇవ్వనందున ఆ రైతు ఏ పత్రాన్ని జత చేయట్లేదు.



వర్మ కమిషన్ సిఫారసులను అమలు చేయాలి

- కొవ్వొత్తుల ప్రదర్శనలో మల్లు లక్ష్మి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహిళలపై అఘాయిత్యాల నివారణకు వర్మ కమిషన్ చేసిన సిఫారసులను అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. మూఢ నమ్మకాల నిర్మూలన చట్ట సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ నిర్భయ, ఉన్నావ్, హత్రాస్, కోల్‌కతా వరసగా మహిళలపై లైంగిక దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కోల్‌కతా ఘటనలో సామూహిక లైంగికదాడి జరిగిందని సహచర వైద్యులు అనుమానం వ్యక్తం చేస్తుంటే స్థానిక పోలీసులు సాక్ష్యాలను తారుమారు చేసే ప్రయత్నం చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితురాలికి న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ ప్రదర్శనలో విజ్ఞాన దర్శినీ రమేశ్‌తో పాటు మానవ వికాస వేదిక నాయకులు సాంబశివరావు, దళిత బహుజన ఫ్రంట్ కార్యదర్శి పి.శంకర్, హేతువాది ఎం.మురళీధర్ రెడ్డి, కార్టూనిస్ట్ ప్రసిద్ధ వరప్రసాద్, జన విజ్ఞాన వేదిక జాతీయ నాయకురాలు స్వరాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



వాస్తవికతతో గొప్ప ఛాయాచిత్రం

- మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఫొటో అనేది వాస్తవికతతో లోతైన అర్థంలో ఉంటేనే గొప్ప ఛాయాచిత్రం అవుతుందని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫొటోజర్నలిస్టుల సంఘం హైదరాబాద్, బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శన 2024ను మంగళవారం ఆయన వీక్షించారు. శక్తివంతమైన వార్త చిత్రాన్ని రూపొందించటంలో న్యూస్ ఫొటోగ్రాఫర్ పాత్ర కీలకమని తెలిపారు. ఫొటోజర్నలిస్టులు తమ పత్రికల్లో పక్షపాతం లేని ఛాయాచిత్రాల ద్వారా వాస్తవికతను బహిర్గతం చేయాలనీ, అలాగే ఫొటోగ్రఫీ మాధ్యమం ద్వారా సామాజిక సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఫొటోజర్నలిస్టుల సంఘం ప్రతి ఏటా నిర్వహించే న్యూస్ ఫొటో పోటీల, ఉత్తమ ఫొటోజర్నలిస్టుల పురస్కార అందజేత నిర్వహణ బాధ్యతను పొన్నాల ఫౌండేషన్ తీసుకుంటుందనీ, అందుకవసరమైన పూర్తి సహాయసహకారాలు ఫౌండేషన్ అందజేస్తుందని పొన్నాల ప్రకటించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి వరకల యాదగిరి, తెలంగాణ రాష్ట్ర ఫొటోజర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్. హరి, కోశాధికారి అనిల్ కుమార్ కర్ణకోటి, కార్యవర్గ సభ్యులు నక్క శ్రీనివాస్, పి. మోహన చారి, సభ్యులు ఎస్. శ్రీధర్, వెంకటేష్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాల నిర్మూలన చట్టం తేవాలి

- మూఢనమ్మకాల నిర్మూలన చట్ట సాధన సమితి సమావేశంలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మూఢ నమ్మకాల నిర్మూలన చట్టం తేవాలని పలువురు వక్తలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మూఢ నమ్మకాల నిర్మూలన చట్ట సాధకుడు, మతోన్మాదులచే హత్యకు గురైన డాక్టర్ నరేంద్ర దభోల్కర్ వర్ధంతిని పురస్కరించుకుని మూఢనమ్మకాల నిర్మూలన చట్ట సాధన సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో చర్చా వేదికను నిర్వహించారు. ఈ సమావేశానికి విజ్ఞానదర్శినీ రమేశ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు ఇప్పటికే మూఢ నమ్మకాల నిర్మూలనా చట్టాలను తెచ్చాయనీ, తెలంగాణలోనూ అలాంటి చట్టం తేవాలని తేవాల్సిన అవసరముందని తెలిపారు. ప్రతి రోజు రాష్ట్రంలో ఏదో ఒక చోట మూఢ నమ్మకాలకు ప్రజలు హింసకు గురవుతున్నారనీ, బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వాన్ని ఇలాంటి చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీయే రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున ఇక్కడ అలాంటి చట్టం తేవాలని తాము కోరుతున్నట్టు తెలిపారు. ఇదే విషయంపై త్వరలో ముఖ్యమంత్రిని కలిసి విన్నవించనున్నట్టు తెలిపారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, చట్ట సాధనతో పాటు దాని అమలు కోసమూ పోరాడాల్సిందేనని తెలిపారు. ఇప్పటికే చట్టం ముసాయిదాను సమితి రూపొందించిందని తెలిపారు. ఒత్తిడి తెస్తే ప్రభుత్వాలు చట్టాలు చేస్తాయని సూచించారు. రేవంత్ రెడ్డి సర్కారు వంద రోజుల్లో కొన్ని అమలు చేసినందున వెంటబడితే ఆమోదించే అవకాశముందని తెలిపారు. ఈ సమావేశంలో మానవ వికాస వేదిక నాయకులు సాంబశివరావు, దళిత బహుజన ఫ్రంట్ కార్యదర్శి పి.శంకర్, హేతువాది ఎం.మురళీధర్ రెడ్డి, కార్టూనిస్ట్ ప్రసిద్ధ వరప్రసాద్, జన విజ్ఞాన వేదిక జాతీయ నాయకురాలు స్వరాజ్యలక్ష్మి పాల్గొన్నారు. ప్రసిద్ధ వరప్రసాద్ హేతవాదిగా వేసిన కార్టూన్ల పుస్తకాన్ని విడుదల చేశారు.



రూల్‌ఆఫ్ రిజర్వేషన్ పాటించేలా అధికారులను ఆదేశించాలి

- డిప్యూటీ సీఎంతో మంద కృష్ణ మాదిగ భేటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉద్యోగ నియామక పోటీ పరీక్షల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించేలా అధికారులను ఆదేశించాలని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో పోటీ పరీక్షల అభ్యర్థులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఆయన కలిశారు. మందకృష్ణ విజ్ఞప్తిని పరిశీలించిన డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులతో మాట్లాడి రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు.



రక్షణ చట్టాలు చేయాలి

- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాలత
- ఎర్రగడ్డ ఈఎస్ఐ వద్ద డాక్టర్ల ర్యాలీ

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

మహిళలు, వైద్యులకు రక్షణ కల్పించే విధంగా చట్టాలు చేయాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాలత ప్రభుత్వాలను కోరారు. కోల్‌కతాలో డాక్టర్‌పై లైంగికదాడి, హత్య ఘటనను నిరసిస్తూ మంగళవారం హైదరాబాద్ ఎర్రగడ్డలోని ఈఎస్ఐ ఆస్పత్రి వద్ద నుంచి మైత్రివనం వరకు డాక్టర్లు ర్యాలీ నిర్వహించారు. వారికి మద్దతుగా ఆమె పాల్గొని మాట్లాడారు. నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే, వైద్యురాలిది ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేసిన ఆ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపల్‌ను ఎందుకు విచారించలేదని ప్రశ్నించారు. ప్రజలకు సేవ చేసే వైద్యులకు రక్షణ కల్పించే విధంగా చట్టాలు చేసి వాటిని అమలు చేయాలని కోరారు. ఉన్న చట్టాలను నీరుగార్చే చర్యలను మానుకోవాలన్నారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడాలని, పోరాటాలకు మహిళా సంఘం మద్దతిస్తుందని తెలిపారు.

చిత్రపురి కాలనీలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

- ఏడు విల్లాలు నేలమట్టం
- అడ్డుకున్న సొసైటీ సభ్యులు
- అధికారులతో వాగ్వివాదం
- భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు



నవతెలంగాణ-గండిపేట్

రంగారెడ్డి జిల్లా మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురి కాలనీలోని అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. అనుమతి లేకుండా నిర్మించిన ఏడు విల్లాలను మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం జేసీబీల సాయంతో కూల్చివేశారు. అయితే ఈ కూల్చివేతలను చిత్రపురి కాలనీ సొసైటీ సభ్యులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో అధికారులు, సొసైటీ సభ్యులకు మధ్య వాగ్వివాదం జరిగింది. దాంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి సొసైటీ సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రాయదుర్గం పోలీసుల భద్రత నడుమ కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు మాట్లాడుతూ.. మణికొండ చిత్రపురి కాలనీలో రెండు వందల విల్లాలకే అనుమతి ఉందన్నారు. కానీ అదనంగా మరో ఏడు విల్లాలను నిర్మించారని తెలిపారు. అనుమతులు లేకుండా జీ ప్లస్ టూ నిర్మాణాలు చేపట్టారని, అందుకే వాటిని కూల్చివేసినట్టు చెప్పారు. అక్రమ నిర్మాణాలను గుర్తించి నోటీసులు అందజేసి త్వరలో పెద్ద ఎత్తున కూల్చివేతలు చేపడతామని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ హెచ్చరించారు. అయితే ఈ కూల్చివేతలను చిత్రపురి కాలనీ సొసైటీ సభ్యులు ఖండించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రజకులపై సాంఘిక బహిష్కరణ ఎత్తేయాలి

- జక్రాన్‌పల్లిని అధికారులు సందర్శించాలి : తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య
- సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ - ముషీరాబాద్

నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో రజకులపై పెత్తందారులు విధించిన సాంఘిక బహిష్కరణను ఎత్తేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య డిమాండ్ చేశారు. జక్రాన్‌పల్లిని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు సందర్శించాలన్నారు. మంగళవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద జక్రాన్‌పల్లి పెత్తందారుల దిష్టిబొమ్మని దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జక్రాన్‌పల్లి గ్రామంలో రజకుల భూమిని కబ్జా చేయాలనుకున్న గ్రామాభివృద్ధి కమిటీ దౌర్జన్యాన్ని అడ్డుకున్నందుకు 8 నెలల నుంచి పెత్తందారులు రజకులను సాంఘిక బహిష్కరణ విధించారని తెలిపారు. రజకులకు వృత్తి పనులు కల్పించకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం కూలి పనులకు రానివ్వడం లేదని, ఊరు నుంచి బయటికి వెళ్లడానికి ఆటోలో కూడా ఎక్కనియ్యడం లేదని అన్నారు. మహారాష్ట్ర నుంచి పోటీగా రజకులను తీసుకొచ్చి కులవృత్తి చేయిస్తున్నారని తెలిపారు. రజకుల భూమిని దున్నుకోవడానికి ట్రాక్టర్లు రాకుండా ఆపేశారన్నారు. ఇంత జరుగుతున్నా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం స్పందించడం లేదని, ప్రజాప్రతినిధులు కూడా పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి కమిటీ ముసుగులో పెత్తందారులు సాగిస్తున్న ఆగడాలను అరికట్టడానికి రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. రజకులకు రక్షణ కల్పించి, సాంఘిక బహిష్కరణ తొలగించి పెత్తందారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రజకులకు తగు న్యాయం చేయాలన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్, మాట్లాడుతూ.. రాష్ట్రంలో రజకులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం వెంటనే రక్షణ చట్టం చేసి రజకులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సి.వెంకటస్వామి, మర్యాల గోపాల్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి ఉపేందర్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సి.మల్లేష్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పెద్దాపురం భాస్కర్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా నాయకులు ఆర్.ప్రభాకర్, ఏ.బాబు, పి.వెంకన్న, టి.రాజు, ఆర్.తిరుపతి, హనుమంతు పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన జలమండలి మేనేజర్ స్ఫూర్తిరెడ్డి



- మణికొండ జలమండలి కార్యాలయంలో ఏసీబీ దాడులు
- రూ.30 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన మేనేజర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి

నవతెలంగాణ-గండిపేట్

నల్లా కలెక్షన్స్ ఇవ్వడానికి లంచం డిమాండ్ చేసిన రంగారెడ్డి జిల్లా మణికొండ జలమండలి మేనేజర్ స్ఫూర్తిరెడ్డి, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి నవీన్‌గౌడ్.. ఏసీబీ అధికారులకు పట్టుపడ్డారు. కొత్త నల్లా కనెక్షన్ల విషయంలో రూ.30వేలు లంచం తీసుకుంటుండగా మంగళవారం అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గండిపేట మండలం మణికొండ మున్సిపాలిటీ నెక్నాంపూర్ గ్రామం వెంకటేశ్వర కాలనీకి చెందిన బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి.. రెండు నల్లా కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకోగా.. మేనేజర్ స్ఫూర్తిరెడ్డి లంచం డిమాండ్ చేశారు. ఆ డబ్బులను ఆమె కార్యాలయంలో పనిచేసే నవీన్‌గౌడ్‌కు ఇవ్వాలని చెప్పారు. దాంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. అనంతరం పథకం ప్రకారం నవీన్‌గౌడ్‌కు బాధితుడు రూ.30వేల ఇచ్చాడు. తనకు డబ్బులు ముట్టినట్టు నవీన్‌గౌడ్ మేనేజర్ స్ఫూర్తిరెడ్డికి సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలోనే నవీన్‌గౌడ్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అతని చేతి ముద్రలు కెమికల్ టెస్టులో నిర్ధారణ అయినట్టు అధికారులు గుర్తించారు. నిందితులను అరెస్టు చేసి ఏసీబీ కోర్టులో హాజరుపరిచినట్టు అధికారులు తెలిపారు. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు సూచించారు. ఈ దాడుల్లో ఏసీబీ డీఎస్పీ శ్రీధర్, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్ఐ పాల్గొన్నారు.

లెక్కలే కాదు..మానవీయతా ఉండాలి

- రుణమాఫీ కింద రూ.18 వేల కోట్లు జమ
- అయినా కొత్త రుణాలివ్వడంలో జాప్యం సరికాదు : బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క



రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వినతిపత్రం సమర్పిస్తున్న ఎఫ్ఎస్ఎమ్ఈ జాతీయ అధ్యక్షులు ఏపీకే రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లెక్కలు మాత్రమే ఉంటే సరిపోదనీ.. మానవీయత కూడా ఉండాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఆయన బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడారు. రైతు రుణమాఫీ కింద బ్యాంకులకు ప్రభుత్వం రూ.18 వేల కోట్లు జమ చేసింది..అయినప్పటికీ రైతులకు కొత్తగా రుణాలు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారు. సీజన్ ప్రారంభమైనప్పటికీ ఇంకా రైతులకు కొత్తగా రుణాలు రూ.7,500 కోట్లు మాత్రమే ఇవ్వడం సరైనది కాదనీ, బ్యాంకర్లు మానవీయ కోణంలో చొరవ చూపాలని డిప్యూటీ సీఎం బ్యాంకర్లను కోరారు. రాష్ట్రానికి వ్యవసాయాన్ని కీలకంగా భావిస్తూ రుణమాఫీ, రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం, భారీ, మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి నిధులు, 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా, కేటాయిస్తున్నట్టు తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలను సైతం బలోపేతం చేస్తున్నట్టు భట్టి వివరించారు. వ్యవసాయం రంగంతో పాటు పారిశ్రామిక రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్య రంగంగా గుర్తించి ఇన్నోవేటివ్ పాలసీలతో ముందుకెళు తున్నట్టు చెప్పారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అమెరికా, కొరియా దేశాల్లో పర్యటించి రూ.36 వేల కోట్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు తెలిపారు. సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి కలుగుతుంది. వారికి విరివిగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని బ్యాంకర్లను కోరారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు రూ.లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు రూపంలో ఇవ్వనున్నాం. వారికి సహకరించాలని సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్‌లో ప్రాధాన్యతా రంగాల అడ్వాన్సుల విషయంలో వివిధ విభాగాల్లో బ్యాంకులు సానుకూల పనితీరును కనబరచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మొదటి క్వార్టర్‌లోనే ప్రాథమిక రంగం కింద బ్యాంకులో ఇప్పటివరకు 40.62 శాతం వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా లక్ష్యాన్ని సాధించినందుకు అభినందించారు. రాష్ట్రం నగదు నిల్వల నిష్పత్తి మొదటి క్వార్టర్లో 127. 29 శాతానికి మెరుగుపడిందని తెలిపారు. ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ ముందంజలో ఉండేలా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నదని తెలిపారు. వరి ఉత్పత్తి ఎఫ్‌సీఐకి వరిని సరఫరా చేసే రాష్ట్రాల్లో తెలంగాణను ప్రధాన రాష్ట్రంగా ఎదగడానికి వీలు కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో ఆయిల్‌ఫామ్ సాగుకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తుందని స్పష్టం చేశారు. రాబోయే క్వార్టర్లో నిర్దేశించిన రుణ ప్రణాళికను అధిగమించేందుకు బ్యాంకర్లు కృషి చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అపహరించి.. లైంగికదాడి

(మొదటిపేజీ తరువాయి)

నిందితులు బెదిరించడంతో ప్రాణాపాయంతో తనపై లైంగిక దాడి జరిగిన విషయాన్ని ఫిర్యాదులో రాయలేదు. పోలీసులకు మాత్రం అసలు విషయాన్ని వివరించింది. కానీ వారి నుంచి సరైన స్పందన రాలేదు. ఈలోగా తీవ్ర రక్తస్రావంతో బాధితురాలి ఆరోగ్య పరిస్థితి విషమించింది. ఆమె కూతురి సహాయంతో ఖమ్మం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో మంగళవారం చేరడంతో విషయం మీడియా దృష్టికి రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

బాధితురాలి ఫిర్యాదు..

ఖమ్మం రూరల్ మండలానికి చెందిన ఓ మహిళ తన భర్తకు దూరంగా ముగ్గురు కూతుళ్లతో కలిసి ఖమ్మం నగరంలో అద్దెకుంటోంది. అదే ఇంట్లో మరో పోర్షన్‌లో అద్దెకుండే మహిళ అంజమ్మ ఆ గృహిణిని మభ్య పెట్టి, పని ఉందని చెప్పి ఈనెల 12వ తేదీన తీసుకెళ్లింది. గుర్తు తెలియని వ్యక్తితో కలిసి ఖమ్మం జడ్పీ సెంటర్ నుంచి అతని మోటారు బైక్‌పై ముదిగొండ మండలం పెద్దమండవ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లింది. మార్గమధ్యలో కొనుగోలు చేసిన మద్యాన్ని అంజమ్మ, గుర్తుతెలియని వ్యక్తి ఇద్దరూ తాగారు. బాధితురాలినీ తాగమన్నా అలవాటు లేదని నిరాకరించింది. ఆ తర్వాత అంజమ్మ, గుర్తు తెలియని వ్యక్తి తాము చెప్పినట్టు వినకపోతే చంపేస్తామని బెదిరించారు. అయినప్పటికీ నిరాకరించడంతో ఇద్దరూ కలిసి బాధితురాలిపై దాడి చేశారు. అంజమ్మ సహకారంతో గుర్తుతెలియని వ్యక్తి ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డాడు. కాగా, ఈ విషయాన్ని పోలీసులకు చెబితే నీతో పాటు నీకూతురునూ చంపుతామని బాధితురాలిని హెచ్చరించారు. ప్రాణభయంతో ఆమె ఈ విషయాన్ని మనసులోనే పెట్టుకుంది. 13వ తేదీ సాయంత్రం కూతురితో విషయాన్ని చెబుతుండగా పక్కింట్లోనే ఉండే అంజమ్మ, ఆమె భర్త రామకృష్ణ విని.. వారిపై దుర్భాషలాడుతూ దాడికి పాల్పడ్డారు. దాంతో దాడి జరిగిన విషయమై 16వ తేదీన బాధితురాలు, ఆమె కూతురు సహాయంతో ఖమ్మం అర్బన్ (ఖానాపురం) పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ప్రాణాపాయంతో లైంగికదాడి జరిగిన విషయాన్ని మాత్రం ఫిర్యాదులో పేర్కొనలేదు. కానీ పోలీసులకు మాటమాత్రంగా చెప్పింది. 12వ తేదీ ఉదయం 11.30 గంటల సమయంలో ఘటన జరిగితే 16వ తేదీన పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు.

రక్తస్రావంతో ఆస్పత్రికి..

వారంరోజులుగా రక్తస్రావం అవుతుండటంతో బాధితురాలు మంగళవారం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చింది. స్థానిక వార్డులో పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆమె చాతీపై బలంగా కొరికిన గాయాలున్నాయని, మర్మాంగం నుంచి రక్తస్రావం అవుతున్నట్టు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఉండటంతో ఘటన జరిగిన ప్రాంతం ముదిగొండ మండలానికి చెందినది కావడంతో అక్కడి ఎస్ఐ జి.నరేష్‌కు సమాచారం ఇచ్చారు. ఆయన బాధితురాలి వద్దకు వచ్చి వివరాలు సేకరించారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యసేవలందిస్తున్నారు.

బాధితురాలికి న్యాయం చేయాలి : ఐద్వా

ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న బాధితురాలిని ఐద్వా ఖమ్మం జిల్లా కమిటీ నేతలు పరామర్శించారు. బాధితురాలికి న్యాయం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల భారతి డిమాండ్ చేశారు. ఆమె వెంట ఉపాధ్యక్షులు మెరుగు రమణ, మెహరున్నీసా బేగం, బీబీ, వన్‌టౌన్ సెక్రెటరీ బాగం అజిత ఉన్నారు. మహిళాసంఘం నాయకులు పోటు కళావతి, సీతామహాలక్ష్మి కూడా పరామర్శించారు.

విద్యుత్ సంస్థలను కాపాడుకోవాలి

- ప్రజలకు మెరుగైన సేవలందించాలి : విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క
- మంత్రికి ధన్యవాదాలు తెలిపిన టీఎస్ఈఈ-327 ఐఎన్‌టీయూసీ యూనియన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యుత్ సంస్థలను కాపాడుకోవాలని.. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ ఉద్యోగులకు సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిం చొద్దన్నారు. టీఎస్ ఈఈ- 327 ఐఎన్ టీయూసీ యూని యన్ స్టేట్ జనరల్ సెక్రటరీ శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం మంగళవారం ప్రజా భవన్‌లో ఉపముఖ్యమంత్రిని కలిశారు. విద్యుత్ సంస్థలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్ల సమస్యను పరిష్కరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. అందరూ కష్టపడి పనిచేయాలని, సంస్థ బలోపేతానికి, నష్టాలను అధిగమించేందుకు కార్మిక సంఘాలు సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. త్వరలో ఆర్టిజన్స్ సమస్యలతో పాటు మిగిలిపోయిన అన్‌మ్యాన్డ్ వర్కర్స్ సమస్యను పరిష్కరిస్తామని హామీచ్చారు. అలాగే, ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్ తొందరగా పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేష్, టీఎస్ఎన్‌పీడీసీఎల్ కంపెనీ ప్రెసిడెంట్ మహేందర్‌రెడ్డి, సెక్రటరీ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ టి.తులసి శ్రీమతి, స్టేట్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ పి.రమేష్, హన్మకొండ జిల్లా సెక్రటరీ బుచ్చయ్యగౌడ్, నాయకులు గంగాధర్, మోసం రమేష్ పాల్గొన్నారు.

ప్రపంచ స్థాయి బ్యాంకింగ్‌ను అందిస్తున్నాం

- ఎస్‌బిఐ సిఎండి శ్రీనివాసులు శెట్టి
- ఒకే రోజు ఐదు ఆఫీసులు ప్రారంభం



హైదరాబాద్ : దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ, రుణదాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్‌లో ఐదు కార్యాలయాలను తెరిచింది. ఎస్‌బిఐ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ చల్లా శ్రీనివాసులు శెట్టి ముఖ్య అతిథిగా హాజరై వీటిని వర్చువల్‌గా ప్రారంభించారు. వీటిలో రామచంద్రపురంలోని రీజినల్ బిజినెస్ ఆఫీసు, గచ్చిబౌలిలోని స్పెషలైజ్డ్ కరెన్సీ అడ్మినిస్ట్రేషన్ బ్రాంచ్, జినోమ్ వ్యాలీ బ్రాంచ్, మల్లంపేట్ బ్రాంచ్, మలేషియన్ టౌన్‌షిప్ బ్రాంచీలున్నాయి. అదే విధంగా హైదరాబాద్ లోకల్ హెడ్ ఆఫీసులోని పునర్‌నిర్మించిన ప్రవేశ లాబీని ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ పర్యటనలో అధికారులతో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు శెట్టి మాట్లాడుతూ.. తమ సంస్థ ఖాతాదారులకు ప్రపంచ స్థాయి బ్యాంకింగ్, సౌకర్యాలను అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. లోకల్ హెడ్ ఆఫీసులో ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమావేశంలోనూ మాట్లాడుతూ.. స్టేట్ బ్యాంక్ గ్రూపులో బోర్డులో ఉన్నందుకు గొప్ప గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. ఇక్కడి ఆఫీసులో 3-4 ఏళ్లు పని చేసినందుకు గర్వపడుతున్నానని అన్నారు. ఇది తనకు ఎప్పటికీ సొంత ఇళ్లు లాంటిదని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్దది, ప్రపంచంలోని టాప్ 20 బ్యాంక్‌ల్లో ఒక్కటైన ఎస్‌బిఐలో తనకు దక్కిన అవకాశానికి సంతోషిస్తున్నానని పేర్కొన్నారు.

ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలను అందించడానికి సాంకేతికను ఉపయోగించుకోవడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సమావేశంలో ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్‌కుమార్, ఉన్నతాధికారులు ప్రకాష్ చంద్ర బారోర్, రవి కుమార్ వర్మ, శ్రీనివాసు రాచపల్లి సహా ఇతర డిప్యూటీ జనరలు మేనేజర్లు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు : మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క

- పార్లమెంట్‌లో కొట్లాడి నిధులు తీసుకొస్తా : వరంగల్ ఎంపీ కడియం కావ్య
- భూపాలపల్లిలో మంత్రుల పర్యటన



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పనతో పాటు రాష్ట్రానికి ఆదాయం సమకూరుస్తామని మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి రూ.12.15కోట్లతో చేపట్టనున్న పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం శ్రీ బుగులోని వెంకటేశ్వరస్వామి గుట్టలను పరిశీలించారు. అనంతరం పాండవుల గుట్టకి చేరుకుని అక్కడ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఏర్పాటు చేసిన వన మహోత్సవంలో మంత్రి పాల్గొని మొక్క నాటారు. గణపురం మండలం మైలారం గ్రామంలో పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన సున్నపు గుహల ఛాయా చిత్రాలను మంత్రి పరిశీలించారు. గణపసముద్రం చెరువు కట్టను పరిశీలించి దాని అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి చేయాలని అధికారులను కోరారు. అనంతరం కోటగుళ్లకు చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి మంత్రులు ములుగు జిల్లా పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా కోటగుళ్ల వద్ద భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి జూపల్లి మాట్లాడారు.

రాష్ట్రంలో గోల్కొండ, నాగార్జునసాగర్, ఏకశిలా పార్కు, వేయి స్తంభాలు గుడి, టైగర్ ప్రాజెక్టు కిన్నెరసాని లాంటి ఎన్నో పురాతన కట్టడాలు, అద్భుతమైన కళా సంపద, ప్రాజెక్టులు మన రాష్ట్రంలో ఉన్నాయని అన్నారు. రాష్ట్రాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఒక్కొక్క జిల్లాలో పర్యటిస్తూ పర్యాటక ప్రాంతాలను గుర్తిస్తున్నట్టు చెప్పారు. జిల్లాలో 17వ శతాబ్దపు నిర్మాణమైన కోటగుళ్ల ఆలయం కళా సంపదకు నిలయమని, రాతి కట్టడాలతో సుందరంగా నిర్మించారని, దీన్ని పర్యాటక ప్రాంతంగా మలిచేందుకు నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. పాండవుల గుట్టకు వేల సంవత్సరాల చరిత్ర ఉన్నదని, పర్యాటకులను ఆకర్షించడానికి వసతి, కాటేజీ సౌకర్యాలు, హరిత హోటల్, ట్రెక్కింగ్, రోప్ వే నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు. మైలారం గుహలనూ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇలా ఎన్నో అపురూపమైన పర్యాటక ప్రాంతాలున్న భూపాలపల్లిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తే, ఈ ప్రాంత యువతకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. జిల్లాలోని దర్శనీయ ప్రదేశాలకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ఆర్టీసీ అధికారులతో చర్చలు జరుపుతున్నట్టు చెప్పారు. టూరిజం అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుందని, ఇది రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.

మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ.. రాష్ట్రంలో పల్లెలన్నింటినీ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్నారు. భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో విభిన్నమైన ప్రకృతి అందాలు ఉన్నాయని తెలిపారు. కోటగుళ్లు, రామప్పలోని శిల్పాలపై.. నిజ జీవిత సత్యాలను 900 సంవత్సరాల క్రితమే చెక్కడం జరిగిందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. జిల్లాలో వారసత్వ సంపద అభివృద్ధికి పార్లమెంటులో కొట్లాడి నిధులు తీసుకొస్తానని తెలిపారు. ఇక్కడ ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమన్నారు. నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు ద్వారా సుమారు 200 పరిశ్రమలు రానున్నట్టు తెలిపారు దీని ద్వారా ఇక్కడి ప్రజలకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మెన్ రమేష్ రెడ్డి, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మెన్ ప్రకాష్ రెడ్డి, టూరిజం ఎండీ ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మెన్ గుమ్మడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిజన్లకూ ప్రమోషన్లు ఇవ్వాలి

- ఆరేండ్లుగా కన్వర్షన్లూ లేవు
- మింట్‌కాంపౌండ్‌లో టీజీఎస్‌యూఈఈయూ నిరసన ప్రదర్శన
- సెప్టెంబర్ 15 తర్వాత వారికీ పదోన్నతులు : సీఎండీ ముషారఫ్ ఫరూఖీ హామీ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్లకూ పదోన్నతులు కల్పించి, కన్వర్షన్లు ఇవ్వాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీజీఎస్‌యూఈఈయూ) రాష్ట్ర అధ్యక్షులు కే ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వీ గోవర్ధన్ డిమాండ్ చేశారు. ఇటీవల రెండు డిస్కంల పరిధిలోని విద్యుత్ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిన విషయం తెలిసిందే. కానీ ఆర్టిజన్ల ప్రమోషన్లు, కన్వర్షన్లను యాజమాన్యాలు పట్టించుకోలేదు. దీనితో పై యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారంనాడిక్కడి మింట్ కాంపౌండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఎస్ఈ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు జరిగాయి. యాజమాన్యాలు తక్షణం ఆర్టిజన్లకు పదోన్నతులు కల్పించని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఆర్టిజన్ల స్టాండింగ్ ఆర్డర్ల ప్రకారం ఐదేండ్లు పూర్తయిన వారికి పైగ్రేడ్ ప్రమోషన్లు ఇవ్వాల్సి ఉందనీ, ఆరేండ్లుగా వీటిని ఇవ్వట్లేదని తెలిపారు. అలాగే ఆర్టిజన్లకు కన్వర్షన్లు కూడా ఇవ్వట్లేదన్నారు. 2016 డిసెంబర్ 6వ తేదీవరకు ఉన్న కాంట్రాక్ట్ కార్మికులందర్నీ ఆర్టిజన్లుగా గుర్తించేందుకు గడువు ప్రకటించారనీ, ఆ మేరకు 23,667 మందికి ఆర్డర్లు ఇచ్చారని తెలిపారు. ఈ ఆరేండ్లలో కొందరు రిటైర్ అయ్యారనీ, మరికొందరు విద్యుత్ ప్రమాదాల్లో మరణించారనీ, ఇంకొందరు ఇతర ఉద్యోగాల్లోకి వెళ్లారని చెప్పారు. ఇప్పుడు విద్యుత్ సంస్థల్లో 2023 డిసెంబర్ 31 నాటికి 19,587 మంది మాత్రమే మిగిలారని వివరించారు. కార్మికులకు ఉన్న అర్హతల్ని బట్టి వారందరికీ కన్వర్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం యూనియన్ ప్రతినిధి బృందం టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీకి వినతిపత్రం సమర్పించింది. సమస్యను ఆయనతో చర్చించారు. ప్రస్తుతం శాశ్వత ఉద్యోగుల పదోన్నతుల్ని పూర్తిచేసే పనిలో ఉన్నామనీ, అవి కాగానే సెప్టెంబర్ 15వ తేదీ తర్వాత ఆర్టిజన్లకు కూడా పదోన్నతులు, కన్వర్షన్లు ఇస్తామని సీఎమ్‌డీ హామీ ఇచ్చారు. నిరసన ప్రదర్శనలో టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు ఎస్ చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి కే సత్యం, కోశాధికారి బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బస్సులో పుట్టిన ఆడబిడ్డకు జీవితకాలం ఉచిత బస్‌పాస్

- సాయం చేసిన నర్సుకూ ఏడాదిపాటు ఉచిత ప్రయాణం
- బస్‌భవన్‌లో ఆర్టీసీ సిబ్బందిని సన్మానించిన ఎమ్‌డీ సజ్జనార్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాఖీ పౌర్ణమి నాడు గద్వాల డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సులో జన్మించిన చిన్నారికి జీవితకాలంపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్ ప్రయాణం వర్తింపచేస్తూ బస్‌పాస్‌ను అందించినట్టు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్‌ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. ఆర్టీసీ బస్సులు, బస్టేషన్లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్‌పాస్ ఇవ్వాలని గతంలో నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. బస్సులో మహిళకు సాధారణ డెలివరీ అయ్యేలా సహకరించిన కండక్టర్‌ను అభినందించారు. ఆమెకు సాయం చేసిన వనపర్తిలోని మదర్ అండ్ చైల్డ్ గవర్నమెంట్ హాస్పటల్ స్టాఫ్ నర్స్ అలివేలు మంగమ్మకు ఏడాదిపాటు డీలక్స్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పిస్తూ బస్‌పాస్ అందచేశారు. హైదరాబాద్ బస్‌బవన్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో గర్భిణికి కాన్పు చేసి మానవత్వం చాటుకున్న గద్వాల్ డిపోనకు చెందిన కండక్టర్ భారతి, డ్రైవర్ అంజిలతో పాటు నర్సు అలివేలు మంగమ్మను ఘనంగా సన్మానించారు. ఆర్టీసీ సిబ్బందికి నగదు పురస్కారాలు ఇచ్చారు. చిన్నారి ఉచిత బస్ పాస్‌ను గద్వాల డిపో మేనేజర్ మురళీకృష్ణకు అందజేశారు. గద్వాల-వనపర్తి రూట్ పల్లె వెలుగు బస్సులో రాఖీ పండుగ సందర్భంగా సోమవారం ఉదయం సంధ్య అనే గర్భిణి రక్షాబంధన్ సందర్భంగా తన సోదరులకు రాఖీ కట్టేందుకు వనపర్తికి వెళ్తున్నారు. బస్సు నాచహల్లి సమీపంలోకి రాగానే ఆమెకు ఒక్కసారిగా పురిటినొప్పులు వచ్చాయి. వెంటనే అప్రమత్తమైన మహిళా కండక్టర్ జీ భారతి బస్సును ఆపించారు. అదే బస్సులో ప్రయాణిస్తోన్న నర్సు అలివేలు మంగమ్మ సాయంతో గర్భిణికి పురుడు పోశారు. పండంటి ఆడబిడ్డకు మహిళ జన్మనిచ్చారు. అనంతరం 108 సాయంతో తల్లీబిడ్డను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా వారు చేసిన పనిని ఎమ్‌డీ అభినందించారు.

కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ రవీందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ శ్రీదేవి, డిప్యూటీ సీటీఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీకి రికార్డు ఆదాయం

- రాఖీ పౌర్ణమి ఒక్కరోజే 63.86 లక్షల మంది ప్రయాణం
- ఫ్రీ బస్ జర్నీ స్కీం వినియోగించుకున్న 41.74 లక్షలమంది మహిళలు
- ఆర్టీసీ సిబ్బందికి రవాణామంత్రి పొన్నం, ఎమ్‌డీ సజ్జనార్ అభినందనలు

రాఖీ పండుగ రోజు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ)కి రికార్డు స్థాయి ఆదాయం వచ్చింది. ఆ ఒక్కరోజే ఆర్టీసీ బస్సుల్లో 63.86 లక్షలమంది ప్రయాణం చేయడం ద్వారా రూ.32 కోట్ల ఆదాయం వచ్చినట్టు అధికారులు తెలిపారు. వారిలో మహాలక్ష్మి స్కీం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణాన్ని 41.74 లక్షల మంది వినియోగించుకోగా, వారి టిక్కెట్ల విలువ రూ.17 కోట్లుగా ఉన్నదని రవాణాశాఖ అధికారులు తెలిపారు. 21.12 లక్షల మంది నగదు చెల్లింపు టికెట్ల ద్వారా ప్రయాణం చేశారనీ, వీరి ద్వారా మరో రూ. 15 కోట్ల వరకు ఆదాయం వచ్చిందని వివరించారు. మహాలక్ష్మి సొమ్మును ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ చేస్తుందనీ, అందువల్ల దాన్నీ కూడా ఆదాయంగానే పరిగణిస్తున్నామని స్పష్టం చేశారు. ఆర్టీసీ చరిత్రలో ఒక్కరోజులో ఇంత మొత్తంలో ఆదాయం ఎప్పుడు రాలేదన్నారు. ఆర్టీసీ చరిత్రలో రికార్డు స్థాయి ఆదాయం రావడం పట్ల రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు, అధికారుల సమిష్టి కృషి ఫలితంగా ఈ ఘనతను సాధించామంటూ వారికి అభినందనలు తెలిపారు. భారీ వర్షంలోనూ ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చారని కొనియాడారు. ఆర్టీసీ సిబ్బంది నిబద్ధత, ప్రయాణికుల ఆదరాభిమానాలే ఈ ఘనతకు కారణమని టీజీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు.

నిత్యం ఆర్టీసీ బస్సులు సగటున 33 లక్షల కిలోమీటర్లు తిరుగుతాయనీ, రాఖీ పండుగ రోజు 38 లక్షల కిలోమీటర్లు తిరిగాయని వివరించారు. రీజియన్ల వారీగా హైదరాబాద్ 12.91 లక్షలు, సికింద్రాబాద్ 11.68 లక్షలు, కరీంనగర్ 6.37 లక్షలు, మహబూబ్‌నగర్ 5.84 లక్షలు, వరంగల్ 5.82 లక్షల మందిని గమ్యస్థానాలకు చేరవేశాయని చెప్పారు. 97 డిపోలకు గాను 92 డిపోలు వంద శాతానికి పైగా ఆక్యూపెన్సీ రేషియో(ఓఆర్)ను నమోదు చేశాయన్నారు. రాఖీ పండుగ సందర్భంగా మూడు రోజుల్లో 2,587 ప్రత్యేక బస్సులను నడిపామన్నారు.

రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- మాజీ మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైతు రుణమాఫీపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు రోజుకో తీరుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. సీఎం రూ.18 వేల కోట్లు రుణమాఫీ చేసినట్టు చెబితే, డిప్యూటీ సీఎం రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేసినట్టు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. రుణమాఫీ జరిగి ఉంటే రైతులు బ్యాంకుల చుట్టూ, వ్యవసాయ కార్యాలయాల చుట్టూ, కలెక్టరేట్ల చుట్టూ ఎందుకు తిరుగుతు న్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా రైతు రుణమాఫీ పూర్తి కాలేదన్న వాస్తవాన్ని ముఖ్యమంత్రి ఒప్పుకొని రైతులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

సీఎం పీఠంపై మంత్రి పొంగులేటి కన్ను

- భట్టి కంటే ఆయనే పవర్‌ఫుల్ సెంటర్
- హైకమాండ్‌తో శ్రీనివాస్‌రెడ్డికి డైరెక్ట్ లింకు : బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి పీఠంపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కన్నుపడిందనీ, ఆ దిశగా ఆయన ప్రయత్నాలు మొదలుపెట్టారని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి బాంబుపేల్చారు. పొంగులేటి తో 20 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో అప్పుడే కుర్చీలాట మొదలైందనీ, ఈ విషయాన్ని ఓ మంత్రినే తనకు చెప్పాడని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీలో గల మీడియాహాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో కర్నాటకలో డీకే శివకుమార్ మాదిరిగా ఇక్కడ పొంగులేటి తయారయ్యారని చెప్పారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కంటే పొంగులేటి పవర్‌ఫుల్ సెంటర్‌గా మారారని విమర్శించారు. ఆయనకు కాంగ్రెస్ అధిష్టానంతో డైరెక్టు లింకులున్నాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ఆర్థికంగా అండగా నిలుస్తున్నారన్నారు. కాంగ్రెస్‌లో అందరికంటే పొంగులేటి మాటనే నెగ్గుతున్నదనీ, సీఎం సొంత ప్రాంతంలోని పాలమూరు ప్రాజెక్టులో సగం వర్క్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కంపెనీకి దక్కిందని చెప్పారు. కొడంగల్ ప్రాజెక్టు కూడా సీఎం చెప్పిన కంపెనీకి కాకుండా పొంగులేటి కంపెనీకి ఇచ్చారని తెలిపారు. ఏఐసీసీ పెద్దల ఒత్తిడితోనే పొంగులేటి కంపెనీకి సీఎం రేవంత్‌రెడ్డి అనివార్యంగా కాంట్రాక్టు ఇచ్చారని ఆరోపించారు. మంత్రిగా ఉన్న వ్యక్తి కంపెనీకి కాంట్రాక్ట్ రావడం తానెప్పుడూ చూడలేదన్నారు. ప్రాజెక్టు ఎస్టిమేషన్, నిర్మాణ వ్యయం పెంపుపై తనకు అనుమానం ఉందనీ, దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైడ్రా పేరుతో హల్ చల్ చేస్తున్న సర్కార్, కాంగ్రెస్ పెద్దల కబ్జాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అందులో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూములు కూడా ఉన్నాయని మీడియాలో కథనాలు వస్తున్నాయనీ, వాటిని ఎందుకు కూల్చడం లేదని నిలదీశారు. సుంకిశాల ఘటనలో మేఘాకు షోకాజ్ ఇవ్వడం బీజేపీ విజయమన్నారు. తప్పు జరిగింది కాబట్టే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశామన్నారు.

24 నుంచి ఎడ్‌సెట్ వెబ్‌ఆప్షన్ల నమోదు

- 30న సీట్ల కేటాయింపు
- 31 నుంచి బీఎడ్ తరగతులు ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఎడ్ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎడ్‌సెట్ కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా ఈనెల 23 వరకు రిజిస్ట్రేషన్‌తోపాటు ఆన్‌లైన్‌లో ధ్రువపత్రాల పరిశీలన జరగనుంది. ఈ మేరకు ఎడ్‌సెట్ ప్రవేశాల కన్వీనర్ పి రమేష్‌బాబు మంగళవారం ఒక సవరణ షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈనెల 23న ధ్రువపత్రాల పరిశీలన పూర్తయిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. అదేనెల 24 నుంచి 26 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదుకు అవకాశముందని వివరించారు. ఈనెల 27న ఆప్షన్ల సవరణ చేసుకోవచ్చని సూచించారు. అదేనెల 30న మొదటి విడత సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. ఈనెల 31 నుంచి వచ్చేనెల నాలుగో తేదీ వరకు కేటాయించిన కాలేజీల్లో రిపోర్టు చేయాలని కోరారు. ఈనెల 31 నుంచి బీఎడ్ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

గురుకుల టీచర్ల సమస్యలను పరిష్కరించండి

- సీఎస్ శాంతికుమారికి పీఆర్‌జీటీఏ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పీఆర్‌జీటీఏ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని మంగళవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేమిరెడ్డి దిలీప్‌కుమార్‌రెడ్డి, పీఆర్టీయూటీఎస్ అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను ఆర్థిక, ఆర్థికేతర అంశాలుగా విడదీసి చూడాలని కోరారు. గురుకుల ఉద్యోగుల నుంచి ఒక శాతం కాంట్రిబ్యూషన్‌తో నగదు రహిత ఆరోగ్య పథకం అమలవుతున్నదని తెలిపారు. యూనియన్ ఆఫీసు బేరర్ల సభ్యులతో ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవిత బీమా (టీఎస్‌జీఎల్ఐ) పథకాన్ని గురుకుల ఉపాధ్యాయులకు వర్తింపచేయాలని కోరారు. గురుకులాల్లో కేర్ టేకర్లు, ట్యూటర్లు, డిప్యూటీ వార్డెన్లు, సైకాలజిస్టులను నియమించాలని తెలిపారు. అన్ని గురుకులాల్లో కామన్ బైలాస్, కామన్ స్టాఫ్ ప్యాటర్న్ పదోన్నతుల చానెలతో ప్రత్యేక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు. గురుకులాల సమయపాలనను సవరించాలని తెలిపారు. గురుకుల ఉద్యోగుల జీతాలను 010 పద్దు ద్వారా ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, రాష్ట్ర బాధ్యులు శ్రీనివాస్‌రెడ్డి, పీఆర్‌జీటీఏ కార్యదర్శి వేముల స్వప్న, టీఎంఆర్ఈఐఎస్ అధ్యక్షులు పానుగంటి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ ప్రాథమిక కీపై 28 వేలకుపైగా అభ్యంతరాలు

- నెలాఖరులోగా ఫలితాలు విడుదల
- పాఠశాల విద్యాశాఖ కసరత్తు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి జిల్లా నియామక కమిటీ (డీఎస్సీ) రాతపరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీపై 28 వేలకుపైగా అభ్యంతరాలు వచ్చాయి. స్కూల్ అసిస్టెంట్, లాంగ్వేజ్ పండితులు, సెకండరీ గ్రేడ్ టీచర్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులకు సంబంధించిన ప్రశ్నాపత్రాలకు వేర్వేరుగా ప్రాథమిక కీ, రెస్పాన్స్ షీట్లను ఈనెల 13న పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రాథమిక కీపై మంగళవారం సాయంత్రం ఐదు గంటల వరకు ఆన్‌లైన్ ద్వారా అభ్యంతరాలను స్వీకరించారు. సాయంత్రం నాలుగు గంటల వరకు 28 వేల అభ్యంతరాలు వచ్చినట్టు తెలిసింది. ఆ తర్వాత గంటపాటు మరిన్ని అభ్యంతరాలు వచ్చాయి. అయితే ఒకే అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ ప్రశ్నలకు అభ్యంతరాలు పంపించొచ్చు. ఇంకోవైపు ఒకే ప్రశ్నపై ఎక్కువ మంది అభ్యర్థులు అభ్యంతరాలు తెలుపొచ్చు. అందుకే 28 వేలకుపైగా అభ్యంతరాలు వచ్చాయి. వాటిని సబ్జెక్టు నిపుణులు పరిశీలిస్తారు. ప్రశ్న లేదా అందుకు సంబంధించిన ఆప్షన్లలో ఏమైనా తప్పులను గుర్తిస్తే వాటికి మార్కులను కలుపుతారు. లేదంటే ఆ ప్రశ్నలను తొలగిస్తారు. ఏదైనా సబ్జెక్టు నిపుణుల సలహా మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. దాని ఆధారంగా ఫలితాల విడుదలపై కసరత్తు ప్రారంభమవుతుంది. ఈ నెలాఖరులోగా డీఎస్సీ రాతపరీక్షల ఫలితాలను విడుదల చేయాలని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. అందుకనుగుణంగా కసరత్తు చేస్తున్నారు. గతనెల 18 నుంచి ఈనెల ఐదో తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా కంప్యూటర్ ఆధారిత విధానం (సీబీఆర్టీ)లో డీఎస్సీ రాతపరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 2,79,957 మంది దరఖాస్తు చేయగా, 2,45,263 (87.61 శాతం) మంది అభ్యర్థులు రాత పరీక్షలకు హాజరయ్యారు. 34,694 (12.39 శాతం) మంది గైర్హాజరయ్యారు. రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 29న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే.

ఎరయ లైఫ్‌స్పేస్‌కు రూ.240 కోట్ల నిధులు

హైదరాబాద్ : ఎరయా లైఫ్‌స్పేస్ లిమిటెడ్ విజయవంతంగా క్వాలిఫైడ్ ఇన్స్‌స్టూషనల్ ప్లేస్‌మెంట్ (క్యూఐపి) ద్వారా రూ.248.50 కోట్ల నిధులు సమీకరించినట్లు తెలిపింది. ఈ మూలధనానిన్ని ఎబిక్స్ ఐఎన్‌సిలోని 100 శాతం ఈక్విటీ స్వాధీనానికి ఉపయోగించుకోనున్నట్లు ఆ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. ఎబిక్స్ స్వాధీనానికి ఇప్పటికే యుఎస్ డల్లాస్‌లోని దివాలా కోర్టు అనుమతులు ఇచ్చిందని గుర్తు చేసింది. తాజా క్యూఐపిలో ఎబిసు గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్, నెక్స్‌పాక్ట్, యునికో గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్ తదితర సంస్థలు పాల్గొన్నట్లు వెల్లడించింది.

సిల్వర్ డ్రాప్ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ - మీర్ పేట్

సిల్వర్ డ్రాప్ పాఠశాల 1998-99 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కలుసుకున్నట్లు నిర్వాహకులు పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిల్వర్ డ్రాప్ పాఠశాల చైర్మెన్ జె శ్రీనివాస్ రావు, రాకేష్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ తమ జీవిత విషయాలను పంచుకున్నారు. అనంతరం చదువులు చెప్పిన గురువులను శాలువాలతో సత్కరించారు. పూర్వ విద్యార్థులు మీర్ పేట్ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్, నవీన్ బండారి, శ్రీను నాయక్, ప్రవీణ్, మనోజ్, రమేష్, శివ, శ్రీనివాస్ రెడ్డి, వంశీ, రాం ప్రసాద్, రూపారేఖ, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఆర్కేపురంలో ఘనంగా తీజ్ పండుగ



నవతెలంగాణ -ఎల్బీనగర్

ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ బంజారా కాలనీలో తీజ్ పండుగా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యం గోపినాయక్ మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ బంజారా కాలనీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దండి మేరమా యాడి దేవాలయం నుంచి ఊరేగింపులో ఆట, పాటతో గిరిజనులు తీజ్ పండుగను జరుపుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు నేనావత్ హరిశంకర్, రామావత్ శిరి నాయక్, దల్య నాయక్, యం జానకి, అంగోత్ నీలా బాయి తదితరులు పాల్గొన్నారు.

బై రామల్‌గూడ గ్రామకంఠ వాసులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ - ఎల్బీనగర్

బైరామల్‌గూడ గ్రామ కంఠంలో నివాసం ఉంటున్న కుటుంబాలను రక్షించాలని సరూర్ నగర్ తహసీల్దార్‌కు సీపీఐ(ఎం) నాయకులు కిసర నర్సిరెడ్డి, ఎల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బై రామల్‌గూడ గ్రామంలో ప్రజలు 50 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని తెలిపారు. ఇక్కడ 15 కుటుంబాలు ఉన్నాయని, గత ప్రభుత్వం 58 జీవో కింద దరఖాస్తు పెట్టుకోగా ఇద్దరికి అనుమతులు మంజూరు చేశారని తెలిపారు. మిగతా వారికి సర్వే చేసి ఇస్తామని చెప్పి ఇవ్వలేదని పేర్కొన్నారు. ఆర్డీఓ, ఎమ్మార్వో అధికారులు కూడా సర్వే చేయడం జరిగిందని ఇంతలో ఎన్నికలు రావడం వలన దాన్ని ఎవరు పట్టించుకోలేదని చెప్పారు. ప్రభుత్వం కొత్తగా హైడ్రాను ఏర్పాటు చేసి చెరువుల ఆక్రమణకు పాల్పడే వారి నిర్మాణాలను తొలగిస్తూ చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు. గ్రామ ఖండంలో ఉన్న గుడిసెలను, స్థలాలను, పేదలను కాపాడాలని కోరారు. 2022 సంవత్సరంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 15 జీవో కింద గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు మంజూరు చేసిందని గుర్తు చేశారు. దీనిపై సవివరంగా విచారించి న్యాయం చేయాలని కోరారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పట్టాలు మంజూరు చేయాలని కోరారు. వినతి అందజేసిన వారిలో బాధితులు కందాడ గణేష్, సునీత, ఆలేటి నాగమ్మ, లలిత, అలివేలు, సునీత పలువురు ఉన్నారు.

ఎల్బీనగర్ జోనల్ సిటీ ప్లానర్‌గా శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ - ఎల్బీనగర్

మల్కాజిగిరి సర్కిల్‌లో టౌన్ ప్లానింగ్ విభాగంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ యాదవ్‌ను జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోన్ టౌన్ ప్లానింగ్ విభాగానికి సిటీ ప్లానర్‌గా నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న సిటీ ప్లానర్ ప్రసాదరావును నెల రోజుల క్రితం హెచ్ఎండీఏ కు బదిలీ చేశారు. కొత్త అధికారిని నియమించడంలో జాప్యం జరుగుతున్న వేళ నవతెలంగాణ పత్రికలో ఎల్బీనగర్ జోనల్ కు సిటీ ప్లానర్ కావాలనే స్టోరీ రావడంతో వెంటనే జీహెచ్ఎంసీ ఎల్బీనగర్‌కు జోనల్ సిటీ ప్లానర్‌గా శ్రీనివాస్ యాదవ్ నియమించారు. బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ యాదవ్ నవతెలంగాణ తో మాట్లాడుతూ కాప్రా, ఉప్పల్, ఎల్బీనగర్, హయత్ నగర్, సరూర్ నగర్, సర్కిల్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి.. రోడ్లపైన ఫుట్ పాతులను ఆక్రమిస్తే తొలగిస్తామని తెలిపారు. ప్రభుత్వ పార్కులను కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపడితే వెంటనే కూల్చివేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజలు ఎఫ్ టి ఎల్, భఫర్ జోన్ పరిధిలో ఇంటి నిర్మాణాలు చేపడితే కూల్చి వేస్తామని హెచ్చరించారు. షాపు యజమానులు రోడ్ల పైన తమ వస్తువులను పెడితే తొలగిస్తామని తెలిపారు. రోడ్లను ఆక్రమించితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం కొత్తగా ఎల్ఆర్ఎస్ ను పరిశీలించి అనుమతులు ఇవ్వాలని, ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయని ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్ జోనల్ పరిధిలో 39 వేల మంది ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు లు చేసుకున్నారని, ఆ దరఖాస్తులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. డాక్యుమెంట్ తక్కువగా ఉంటే అధికారులు షాట్ ఫాల్ పెడుతున్నారని, వెంటనే సంబంధిత డాక్యుమెంట్లను అప్ లోడ్ చేస్తే వెంటనే ఎల్ఆర్ఎస్ దరఖాస్తు లను క్లియర్ చేస్తామని తెలిపారు. తాను లాగిన్‌లో పేరుకుపోయిన ఇంటి నిర్మాణ అనుమతులను దరఖాస్తులను డిజిటల్ కీ రాగానే వెంటనే అనుమతులు ఇస్తామని తెలిపారు. తాను రాక ముందే సీపీ లాగిన్ లో ఫైలు ఉన్నాయని డిజిటల్ కీ రాగానే వెంటనే వాటిని పరిశీలించి జోనల్ కమిషనర్‌కు పంపుతానని వెల్లడించారు. అక్రమంగా సెల్లార్ తీస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి అధికారులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి, సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. శ్రీనివాస్ యాదవ్ గతంలో ఎల్బీనగర్ లో అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా పనిచేశారు. శ్రీనివాస్ యాదవ్ కు మంచి అధికారిగా గుర్తింపు ఉన్నది. గతంలో ఎల్బీనగర్‌లో పనిచేసినప్పుడు మంచి అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రభుత్వం సిటీ ప్లానర్ గా శ్రీనివాస్ యాదవ్ ను నియమించినందుకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

'సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి'



నవతెలంగాణ - వనస్థలిపురం

పరిసరాల పరిశుభ్రతే మన ఆరోగ్యం అని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా బీఎస్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బీఎస్ రెడ్డి నగర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన దోమల నియంత్రణ అవగాహన కార్యక్రమానికి కార్పొరేటర్ హాజరై మాట్లాడారు. ఆడ ఎనాఫిలిటీస్ దోమ వలన మానవులకు మలేరియా వ్యాధి వ్యాపిస్తుందనే విషయాన్ని సర్ రోనాల్డ్ రాస్ 1897 ఆగస్టు 20న కనుగొన్న సందర్భంగా ఈ రోజును గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం ఈ రోజున ప్రపంచ దోమల దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. దోమలను నివారించాలంటే ఇంటి చుట్టూ నిలిచిపోయిన నీటిని శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్ నగర్



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి సూచించారు. మంగళవారం ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించే కరపత్రాలను, పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన వెంట ఎంటమాలజీ సిబ్బంది, జనార్దన్ ఉన్నారు.

'అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోండి'



నవతెలంగాణ - మీర్ పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనుమతి లేకుండా చాలా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12,14వ డివిజన్ల కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, ముత్తంగి కరుణానిధి కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారి మంజు భార్గవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చాలా కాలనీల్లో ఎలాంటి పర్మిషన్ లేకుండా తమ ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అధికారులు అక్రమ నిర్మాణాల యజమానులతో కుమ్మక్కై చర్యలు తీసుకోకుండా కేవలం నోటీసు అందజేస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. బాలాపూర్ చౌరస్తాలో మున్సిపల్ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా దర్జాగా పెద్ద షెడ్డు వేసి హోటల్ నడిపిస్తున్నారని చెప్పారు. దానిపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలని కోరారు. ఈ అక్రమ నిర్మాణాలపై హైడ్రా, కలెక్టర్ కూడా ఫిర్యాదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వివేరా హాస్పిటల్ మొదటి వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-హయత్‌నగర్

హయత్‌నగర్‌లో వివేరా హాస్పిటల్ మొదటి వార్షికోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించినట్టు వివేరా హాస్పిటల్ చైర్మెన్ వీరా చౌదరి తెలిపారు. అనతికాలంలోనే ప్రజల మనసులను చురగొన్న వివేరా హాస్పిటల్స్, ప్రజలకు మరింత చేరువై నాణ్యమైన వైద్యం అందించే లక్ష్యంగా వివేరా యజమాన్యం కృషి చేస్తుందని చైర్మెన్ తెలిపారు. స్థాపించిన సంవత్సరం కాలంలో 800 ఇన్ పేషంట్స్‌ను సాధించిన ఘనత వివేరాకే దక్కుతుందని అన్నారు. సిబ్బంది కోఆర్డినేషన్ తోటి పని చేసుకోగలుగుతున్నాని, సంవత్సర కాలంలో జీరో డెత్ రేట్ ఘనత సాధించిన హాస్పిటల్ వివేరా అని ఈ సందర్భంగా తెలియజేశారు. వివేరా సంస్థలను ముందుకు నడిపిస్తున్న యజమాన్యానికి సిబ్బందికి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఉపేందర్ గౌడ్, నాగబాబు, మార్కెటింగ్ మేనేజర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షానికి జలమయమైన రోడ్లు





నవతెలంగాణ-వనస్థలిపురం

తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి హయత్ నగర్ డివిజన్లోని పలు కాలనీలో రోడ్లన్నీ జలమయం అవ్వడంతో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్‌లోని హై కోర్ట్ కాలనీలో అధికారులతో కలసి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరో నాలుగు రోజులపాటు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ సమాచారం ఇవ్వడంతో డివిజన్ వాసులందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇళ్లలో నుంచి బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు. సహాయక చర్యల్లో డీఈ దామోదర్ రావు, వర్క్ ఇన్స్‌పెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో ఈ క్రింది నంబర్లను సంప్రదించాలి...

డిఆర్ ఎఫ్ కంట్రోల్ రూమ్ - 90001 13667
ఏఈ చంద్ర శేఖర్ 91 73373 64225
వర్క్ ఇన్‌స్పెక్టర్ - 99899 77533
కరెంట్ ఆఫీస్ హయత్ నగర్ సెక్షన్ - 94901 53577, భాగ్య లత సెక్షన్ 94901 53588
సివరేజ్ సూపర్‌వైజర్ - 79894 63445

వర్షాల పట్ల ప్రలు అప్రమత్తంగా ఉండాలి - కళ్లెం నవజీవన్ రెడ్డి

హయత్ నగర్ డివిజన్ పరిధి కమలా నగర్ కాలనీలో భారీ వర్షానికి చెట్టు కూలిందనే సమాచారం రావడంతో కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి ఘటన స్థలాన్ని సందర్శించారు. వెంటనే డీఆర్ ఎఫ్ సిబ్బందితో సహాయక చర్యలు ఏర్పాటు చేశారు. ఈ పర్యవేక్షణలో కాలనీ అధ్యక్షులు టీవీ రావు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సుబ్బారావు, మల్లికార్జున్, దివాకర్, గణేష్, భగత్ సింగ్, మదన్ రెడ్డి, కిష్ట రావు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -వనస్థలిపురం



బీఎస్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని రోడ్లు, ఇండ్లల్లోకి నీరు చేరింది. వెంటనే కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సంబంధిత జీహెచ్ఎంసీ డీఈ దామోదర్ రావు, ఏఈ నరేందర్ తేజాలతో కలిసి కాలనీలో పర్యటించారు. తర్వాత వర్షపు నీరు కిందికి పోయే విధంగా జేసీబీ సహాయంతో అడ్డుగా కట్టిన గోడను తొలగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు సంతోష్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు యాదయ్య, రాజు, శ్రీదేవి, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - ఎల్బీనగర్

గడ్డి అన్నారం డివిజన్‌లో కార్పొరేటర్ బద్దం ప్రేమ్ కుమార్ వర్షంలో కాలనీలో తిరుగుతూ వర్షం నీరు రోడ్లపై నిలిచి పోకుండా చూస్తున్న దృశ్యం.

నవతెలంగాణ - మీర్ పేట్

వర్షపు నీటితో నిండిన మిథుల నగర్





మలక్‌పేటలో..





కాలనీని పరిశీలిస్తున్న 39వ డివిజన్ కార్పొరేటర్ మాదరి సురేఖ రమేష్, అధికారులు, నాయకులు..

'ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి'



నవతెలంగాణ - చంపాపేట్

ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాచకొండ డీసీపీ శ్రీనివాసులు, ఎల్బీనగర్ ట్రాఫిక్ ఏసీపీ నవీన్ రెడ్డి ఆదేశం మేరకు ట్రాఫిక్ సీఐ సర్వర్ అహ్మద్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని సాగర్ రింగ్ రోడ్డు సమీపంలో హైదరాబాద్ సికింద్రాబాద్ వేస్ట్ మారేడిపల్లి పుష్పగిరి కంటి ఆస్పత్రి మొబైల్ క్లినిక్ వైద్యుల ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో లైట్ మోటార్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ డ్రైవర్లు 100 మందికి కంటి పరీక్ష, బీపీ, షుగర్, నియంత్రణకు ఆహార అలవాట్లు ఎలా ఉండాలి, రోడ్డు భద్రత జీబ్రా క్రాసింగ్ అవగాహన కల్పించినట్టు తెలిపారు. సమాజ సేవలో భాగంగా ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, సిబ్బంది వైద్యులు డాక్టర్ అస్లాం షేక్, డాక్టర్ గణేష్, డాక్టర్ నవీన్, ట్రాఫిక్ పోలీసులు సిబ్బంది, యువకులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం

జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా సక్రు నాయక్



నవతెలంగాణ-హయత్ నగర్

రంగారెడ్డి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశాన్ని రాజేందర్ నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా హయత్ నగర్ మండల సమితి నుండి రంగారెడ్డి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా రామావత్ సక్రు నాయక్, B,& C.W.U రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శిగా చెంది వెంకట్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా మందుల కృష్ణ సల్వాది రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. అనంతరం వారు ఎన్నికకు సహకరించిన రంగారెడ్డి జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

పార్కు అభివృద్ధికి కాలనీ వాసులు సహకరించాలి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

కాలనీల్లో ప్రజల అవసరాల కోసం నిర్మాణం చేస్తున్న పార్కు అభివృద్ధికి కాలనీ వాసులు సహకారం అందించాలని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి కోరారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ ఆర్వీఆర్ కాలనీలో హెచ్ఎండీఏ నిధులతో చేపట్టిన పార్క్ పనులను కమిషనర్ రఘు, కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డితో కలసి మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పార్కు ను కాలనీ వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కాలనీ వాసులతో సరదాగా కాసేపు పార్క్ లో వాకింగ్ చేసి, ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈఈ లు వినీల్ గౌడ్, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీకి ఘన నివాళులు



నవతెలంగాణ - ఎల్బీనగర్ / హయత్‌నగర్

మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఎల్బీనగర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, దాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డి, వేణు యాదవ్, సుజాత రెడ్డి, మతిన్ షరీఫ్, పన్యాల జైపాల్ రెడ్డి, మక్సూద్ అలీ, భీమిడి రామకృష్ణా రెడ్డి, గాంధీ నాయక్, అరుణ్ అంబేద్కర్, ఈపూరి బద్రినాథ్, తోకటి కిరణ్, కారుకొండ శివ, వెంకటేశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి, అశోక్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భానుచంద్, జేబీ గౌడ్, రవీందర్, శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఎల్బీనగర్



మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఎల్బీ నగర్‌లో ఉన్న రాజీవ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

అనాథలను మానవతా హృదయంతో ఆదుకోవాలి

నవతెలంగాణ- బడంగ్‌పేట్



నేటి సమాజంలో మానవ సేవే మాధవ సేవగా భావించి.. అనాథలను మానవతా హృదయంతో ఆదుకోవాలని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలోని మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డితో కలసి మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నేటి సమాజంలో ఎంతో మంది అనాథలను మాతృ దేవోభవ అనాథ ఆశ్రమం నిర్వాహకులు గట్టు గిరి చేరదీసి, ఆశ్రయం కల్పిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, రాష్ట్ర నాయకులు బంగారి బాబు, నాయకులు ఎర్ర జైహింద్, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, మర్రి హనుమంత రెడ్డి, కందాడి శ్రీరాం రెడ్డి, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, సుభాన్ యాదవ్, పేతుల్ల ఆనంద రెడ్డి, పుట్టగళ్ల జగన్, బంగారి అశోక్, గట్టు బాలక్రిష్ణ, సుర్జగంటి విజయ్, గుర్రం లక్ష్మారెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, గుడ్ల శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, పెద్దబావి బాబు, టేకుల సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

జవహర్ నగర్‌లో వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ - జవహర్‌నగర్

ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దమ్మాయిగూడ భవానీ నగర్‌కు చెందిన శివరాత్రి మల్లేష్ జమున దంపతులు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. భార్యాభర్తల మధ్య ఫోన్ విషయంలో గొడవ జరిగింది. దీంతో ఈ నెల 11న ఇంటి నుండి బయటకు వెళ్లిన మల్లేష్ ఇంతవరకు తిరిగి రాలేదు. మల్లేష్ భార్య జమున చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో మంగళవారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఇంట్లో ఉన్న రూ. 1,20,000 నగదు, రెండు తులాల బంగారం తన భర్త ద్విచక్ర వాహనం కూడా కనిపించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఎవరైనా మల్లేష్ ఆచూకీ లభిస్తే సమాచారం ఇవ్వాలని జవహర్ నగర్ పోలీసులు తెలిపారు.

పదో తరగతి ఫస్ట్, సెకండ్ సెట్లు వేలం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి విజయకుమారి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాకు సంబంధించి పదో తరగతి మార్చి/జూన్ 2022-23 ప్రభుత్వ పరీక్ష పత్రాలు ఫస్ట్, సెకండ్ సెట్ పత్రాలు వేలం వేయనున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి విజయకుమారి తెలిపారు. ఈ వేలంలో పాల్గొనే వారు జిల్లాలోని రద్దీ వ్యాపారులు రూ.10వేలు జిల్లా విద్యాశాఖాధికారి, మేడ్చల్-మల్కాజిగిరి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ తీసి వారి వారి రేట్ల వివరాలతో పాటు సీల్డ్ కొటేషన్‌ను డీఈఓ కార్యాలయంలో ఈ నెల 24వ తేదీన ఉదయం 11 నుంచి సాయంత్రం 3 గంటల్లోపు సమర్పించాలని తెలిపారు. అదేరోజు సాయంత్రం 4 గంటలకు టెండర్స్ ఓపెన్ చేయనున్నట్టు పేర్కొన్నారు.

వినాయకుడి నిమజ్జనానికి చెరువు పరిశీలన



నవతెలంగాణ-ఘట్కేసర్ రూరల్

ఘట్కేసర్ రూరల్‌లోని ఏర్పాటు చేసిన వినాయకులను నిమజ్జనం చేసే చెరువులను డీసీపీ పీవీ పద్మజ, మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, పోచారం కమిషనర్ వేమ రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సైదులు మంగళవారం ఎదులాబాద్‌లోని చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. వినాయకుల నిమజ్జనానికి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మున్సిపాలిటీ నుంచి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

క్రమశిక్షణతో సాధన చేస్తే లక్ష్యాలను సాధించవచ్చు



- ప్రిన్సిపాల్ డాక్టర్ స్నేహలత
- రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో మహేంద్రహిల్స్ గురుకుల విద్యార్థుల ప్రభంజనం
- మూడు స్వర్ణం, మూడు రజతం, ఒకటి కాంస్య పతకం కైవసం

నవతెలంగాణ-ఘట్కేసర్

క్రమశిక్షణతో సాధన చేస్తే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని టీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీ మహేంద్ర హిల్స్ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్నేహలత అన్నారు. ఈనెల 17, 18 తేదీలలో మెదక్ జిల్లాలోని ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ 10వ తెలంగాణ స్టేట్ సీనియర్ మెన్, ఉమెన్, అండర్ 23, అండర్ 12 పోటీలలో మహేంద్ర హిల్స్ డిగ్రీ కళాశాల క్రీడా అకాడమీ బాలికలు అత్యంత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్టు తెలిపారు. ఎస్.బుచ్చమ్మ (అండర్ 23) షాట్ పుట్ స్వర్ణ పతకం, (డిస్కస్ త్రో) స్వర్ణ పతకం, ఎస్.అనుష (ఉమెన్) 10000 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పతకం, 5000 మీటర్ల పరుగు పందెంలో రజతం, టాబు (అండర్ 23)1500 మీటర్ల పరుగు పందెంలో రజతం, జి. ఉషారాణి (అండర్ 23) 1500 మీటర్ల పరుగు పందెంలో కాంస్యం, పి.ఉషారాణి (అండర్ 23) 5000 మీటర్ల పరుగు పందెంలో రజత పతకాలు సాధించారు. మంగళవారం పతకాలు సాధించిన వారికి రుజువు (ప్రశంసా) పత్రాలను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడు తూ..అనుకున్న లక్ష్యాలను సాధించడం కోసం నిరంతరం శ్రమించాలన్నారు. లక్ష్యాన్ని పెట్టుకొని సాధన చేస్తేనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. క్రీడలు మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తే ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహిని అయ్యంగార్, ఎం.వైజయంతి, ఎం.విజయలక్ష్మి, సుప్రియ, స్వరూప, ఎస్.కవిత, పి.స్వప్న కళాశాల ఉపాధ్యాయ బృందం, అథ్లెటిక్స్ కోచ్ భిక్షపతి యాదవ్ పాల్గొన్నారు.

నీట మునిగిన పీర్జాదిగూడ



- లోతట్టు ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- కాలనీల్లో పర్యటించిన డిప్యూటీ మేయర్, కమిషనర్

నవతెలంగాణ-బోడుప్పల్

మంగళవారం తెల్లవారు జామున కురిసిన భారీ వర్షానికి పీర్జాదిగూడ నగరం నీట మునిగిపోయింది. కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీల్లో భారీగా వర్షం నీరు చేరడంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. అనేక కాలనీల్లో రోడ్లు చెరువులను తలపించాయి. ఉదయం నుండే కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కమిషనర్ త్రిలేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు తుంగతుర్తి రవి, కార్పొరేటర్లు లోతట్టు ప్రాంతాలలో పర్యటించి ప్రజల ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం కాలనీల్లో చేరిన వర్షం నీరు దిగువ ప్రాంతాల్లోకి వెళ్లేలా సహాయక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆమర్ సింగ్, బీం రెడ్డి నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి గ్రూప్‌లో నరేంద్ర దబోల్కర్ వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

ప్రముఖ హేతువాది నరేంద్ర దబోల్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్‌లోని ఆఫీసులో మంగళవారం సంస్మరణ సభ నిర్వహించారు. అదేవిధంగా మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా "సైంటిఫిక్ టెంపర్ డేను నిర్వహించారు. ఈ సభకు స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ముందుగా స్ఫూర్తి గ్రూపు నాయకులు శ్రీమన్నారాయణ నరేంద్ర దబోల్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రముఖ సామాజిక ఉద్యమ నాయకులు కోమటి రవి మాట్లాడుతూ.. నరేంద్ర దబోల్కర్ హేతువాది అని, సమాజం కోసం సంఘసంస్కర్తగా, వైద్యుడిగా ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాట సమితిని ఏర్పాటు చేసి అనేకమందిని చైతన్యం చేశారని పేర్కొన్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా చట్టం రూపొందించుట కోసం ప్రత్యేక ముసాయిదాన్ని తయారు చేశారని చెప్పారు. మహారాష్ట్ర అసెంబ్లీలో పెట్టి దాన్ని చట్టరూపంగా తీసుకొచ్చేందుకు కృషి చేశారని తెలిపారు. దీనిని సహించని మతోన్మాదులు ఆయనపై తుపాకితో కాల్చి హతమార్చారని గుర్తు చేశారు. ఆయన చనిపోయాక మహారాష్ట్ర అసెంబ్లీలో చట్టం చేశారని పేర్కొన్నారు. మూఢనమ్మకాలు వ్యతిరేకంగా పోరాడడంతో ఆయన మరణానంతరం ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించిందన్నారు. ఆయన మరణించినా ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రజాతంత్ర వాదుల మీద ఉందని చెప్పారు. తెలంగాణలో అటువంటి చట్టం తేవడానికి కృషి చేయాలన్నారు. అనంతరం శ్రీమన్నారాయణ, జై రాజు ప్రసంగించి నరేంద్ర దబోల్కర్ చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, విద్యార్థి నాయకుడు సంతోష్, ఉన్ని కృష్ణన్, శ్రీనివాస్, శ్రీనివాసరావు, గౌస్య, లక్ష్మయ్య, జి శివరామకృష్ణ, జయరాజ్, శ్రీమన్నారాయణ, కోమటి రవి తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో పర్యటించాలి!

- సహాయక చర్యల్లో ఈఆర్టీ, ఎస్పీటీ టీమ్స్
- మ్యాన్ హోల్స్ తెరవొద్దని పౌరులకు విజ్ఞప్తి
- జలమండలి ఉద్యోగులు, సిబ్బందికి సెలవులు రద్దు
- అధికారులకు జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మహానగరాన్ని మంగళవారం తెల్లవారుజాము నుంచే వర్షం ముంచెత్తింది. నగరంలోని పలు చోట్ల భారీ వర్షం కురిసింది. దీంతో జలమండలి అప్రమత్తమైంది. ఎండీ అశోక్ రెడ్డి జలమండలి ఉన్నతాధికారులతో పాటు జీఎం, డీజీఎం, మేనేజర్‌లతో అత్యవసరంగా జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో పలు కీలక సూచనలు, ఆదేశాలిచ్చారు. ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ అధికారులంతా తాగునీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు. ఇందుకోసం క్షేత్ర స్థాయిలో పర్యటించాలని చెప్పారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్, ఎస్పీటీ టీమ్స్ సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్ హోల్స్ గుర్తించాలని, మురుగు పొంగకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మ్యాన్ హోల్స్‌ను తెరవొద్దని నగర పౌరులకు విజ్ఞప్తి చేశారు. ఏవైనా సమస్యలుంటే జలమండలి కస్టమర్ కేర్ సెంటర్ నెంబర్ 155313కి ఫోన్ చేయాలని సూచించారు. జలమండలి అధికారులు, జీహెచ్‌ఎంసీతో పాటు పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ సేవలు అందించాలన్నారు. మరో రెండు రోజులు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో జలమండలి ఉద్యోగులు, సిబ్బందికి సెలవులు రద్దు చేశారు.

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు దరఖాస్తు చేసుకోండి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సంక్షేమాధికారి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన బాల బాలికలకు 2025వ సంవత్సరంలో అందించనున్న ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు ఈ నెల 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సంక్షేమాధి కారి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ అవార్డుకు గాను మెడల్, సర్టిఫికెట్, ఇతర గిఫ్టులు ఉంటాయని తెలిపారు. ఈ అవార్డుల కోసం 5-18 ఏండ్లలోపు వారు అర్హులని తెలిపారు. ఇన్నోవేషన్, సోషల్ సర్వీస్, ధైర్య సాహసాలు, పాండిత్యం, క్రీడలు, కళలు, సాంస్కృతిక కళలు వంటి సేవా రంగంలో ప్రావీణ్యం కలిగి ఉండాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో నేషనల్ అవార్డు పోర్టల్ (htpp://awards.gov.in/) దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత సంబంధిత ప్రతిని కలెక్టరేట్‌లోని జిల్లా సంక్షేమాధికారికి సమర్పించాలని తెలిపారు.

సాయిరాం నగర్‌లో ఎమ్మెల్యే పర్యటన



నవతెలంగాణ-కాప్రా

భారీ వర్షాల కారణంగా జలమయమైన కాప్రా డివిజన్ సాయి రామ్ నగర్ కాలనీలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని కోరారు. ప్రభుత్వ అధికారులు, యంత్రాంగం ప్రజాప్రతినిధులు అందరూ ఎప్పటికప్పుడు పరిస్థితులు గమనిస్తూ అలర్ట్‌గా ఉండాలని అధికారులను ఆదేశించారు. హెల్ప్‌లైన్ సెంటర్‌లు ఏర్పాటు చేసి పునరావాస కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శ నగర్ డంపింగ్ యార్డును ఎత్తేయాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

శ్వాసకోశ, చర్మ సంబంధిత వ్యాధులకు కారణం అవుతున్న ఆదర్శనగర్ డంపింగ్ యార్డును ఎత్తేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం కాప్రా మండల తహశీల్దార్ సుచరితతో కలిసి ఆదర్శనగర్ డంపింగ్ యార్డును సందర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా రామ్కీ సంస్థ ఆధ్వర్యంలో ఆదర్శనగర్‌లో కొనసాగుతున్న డంపింగ్ యార్డును ఎత్తేయాలని డిమాండ్ చేస్తూ 20 కాలనీల కుటుంబాలు చేస్తున్న ఆందోళనకు ఎమ్మెల్యే మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామ్కీ సంస్థ ప్రతిరోజు ఇష్టానుసారంగా లారీలకొద్దీ చెత్తను డంపు చేయడంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదర్శనగర్ డంపింగ్ యార్డుకు చెత్తను తీసుకురావడం తక్షణమే నిలిపివేయాలని రామ్కీ ప్రతినిధులను హెచ్చరించారు. చెత్త లారీలను నిలుపుదల చేయకపోతే ప్రజలతో కలిసి ఆందోళనను ముమ్మరం చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, జమ్మిగడ్డ, ఆదర్శనగర్, చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్, ప్రతినిధులు ఎంపల్లి పద్మారెడ్డి, కాసం మైపాల్ రెడ్డి, నేమూరి మహేష్ గౌడ్, బీఏ నవీన్ గౌడ్, బద్రుద్దీన్ ,రామకృష్ణ, నరేందర్ రెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఏ. రహీం, కొండూరి మురళి పంతులు, షేర్ మణెమ్మ, శోభారాణి, కల్పన, సుజాత, యాదగిరి, సింగిరెడ్డి దేవేందర్ రెడ్డి, నవీన్, గంప కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల జీవితాలతో పల్లవి స్కూల్ చెలగాటం



- క్యాంపస్ నిండా వర్షం నీరు.. అయినా స్కూల్ నడిపిన వైనం
- తడుస్తునే స్కూల్ కు వెళ్లిన విద్యార్థులు
- సర్కారు సెలవు ప్రకటించినా పట్టించుకోని యాజమాన్యం

నవతెలంగాణ-బోడుప్పల్

గ్రేటర్ హైదరాబాదుతో పాటు శివారు కార్పొరేషన్ల పరిధిలో మంగళవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి ప్రభుత్వం పాఠశాలకు సెలవు ప్రకటించింది. అయితే మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని పల్లవి మోడల్ స్కూల్ యాజమాన్యం మాత్రం అవేమి పట్టించుకోకుండా భారీ వర్షంలోనూ స్కూల్‌కు సెలవు ఇవ్వకుండా నడిపించారు. స్కూల్ క్యాంపస్‌లో పెద్దలకే మోకాళ్లపైకి నీరు ప్రవహిస్తున్నా తరగతులు అలాగే నిర్వహించారు. స్కూల్ వచ్చే సమయంలో ఎక్కడైనా మ్యాన్ హోల్ తెరుచుకుంటే పిల్లల పరిస్థితి ఎంటని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. స్కూల్ క్యాంపస్ పైనుండి హై టెన్షన్ విద్యుత్ సరఫరా చేసే కరెంటు లైన్ ఉండడంతో ఎదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

పల్లవి స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ. అన్వర్



పల్లవి మోడల్ స్కూల్ నిర్లక్ష్య వైఖరిపై విద్యా శాఖ అధికారులు దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని ఏస్టీఎల్ పరిధిలో నిర్మాణం చేపట్టిన బహుళ అంతస్తుల భవనంలో పూర్తిగా రెసిడెన్షియల్ ప్రాంతంలో ఉన్న ప్రాంతంలో వేలాది మంది విద్యార్థులతో పాఠశాల నడిపించడమే నిబంధనల కు విరుద్ధం. అందులోనూ నడుముల వరకు వర్షం నీరు నిండి ఉన్న సమయంలో పాఠశాలకు సెలవు ప్రకటించకుండా ఏకపక్షంగా వ్యవహరించి విద్యార్థుల జీవితాల తో ఆటలాడుకుంటున్న పల్లవి స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.

అకాల వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

- మేయర్ తోటకూర అజయ్ యాదవ్
- లోతట్టు కాలనీల్లో పర్యటన
- అందుబాటులో సహాయక బృందాలు



నవతెలంగాణ-బోడుప్పల్

అకాల వర్షాలతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ప్రజలను కోరారు. సోమవారం రాత్రి, మంగళవారం తెల్లవారు జామున కురిసిన అకాల వర్షం కారణంగా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో నీట మునిగిన కాలనీలో కమిషనర్ రామలింగం, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పర్యటించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. అకాల వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించారు. 3వ డివిజన్ వెంకటసాయి, ఎంఎల్ఆర్ కాలనీ, ఎస్వీఆర్ కాలనీ, అమ్మసాని వెంకట్ రెడ్డి కాలనీ, అంజయ్య ఎన్‌క్లేవ్, లక్ష్మారెడ్డి కాలనీల్లో కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, కొత్త దుర్గమ్మ, చీరాల నరసింహలతో కలిసి మేయర్ పర్యటించారు. వర్షం నీరు దిగువకు వెళ్ళేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అకాల వర్షాలు ఉన్న కారణంగా మానుసూన్ టీం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ పర్యటనలో నాయకులు కొత్త కిషోర్ గౌడ్, పులకండ్ల జంగారెడ్డి, కొత్త విక్రం గౌడ్,పోగుల దిలీప్ రెడ్డి,వెంకటసాయి నగర్ అసోసియేషన్ నాయకులు రాజిరెడ్డి, కార్పొరేషన్, డీఈఈలు, ఏఈఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంతోషిమాత ఆలయంలో కార్పొరేటర్ పూజలు

- పూజలో పాల్గొన్న మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ దంపతులు



నవతెలంగాణ-నేరేడ్ మెట్

సంతోషిమాత పుట్టినరోజు సందర్భంగా మౌలాలి డివిజన్ సంతోషిమానగర్‌లోని అమ్మవారి ఆలయంలో కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని ఆలయ కమిటీ చైర్మెన్ సెంతిల్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు వగ్గు శేఖర్, సంఘ సేవకులు మండల రాధాకృష్ణ, చంద్రయ్య రామెడీశంకర్, పలు కాలనీల అధ్యక్షులు పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-కాప్రా

భారీ వర్షానికి నాచారంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ మంగళవారం పర్యటించారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో సహాయ చర్యలు చేపట్టాలని అధికారులను అప్రమత్తం చేశారు. ఇందిరానగర్‌లో రెండున్నర కోట్లతో ఏర్పాటు చేసిన ట్రంక్ లైన్ ఇప్పటివరకు క్లీన్ చేయకపోవడంతో వర్షపు నీరు త్వరగా వెళ్లడం లేదని, తక్షణమే ట్రంక్ లైన్ మ్యాన్ హోల్ టూ మ్యాన్ హోల్ క్లీన్ చేసి సిల్ట్ తొలగించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఇందిరానగర్‌లోని సమస్యలను తెలుసుకుని సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. నాచారంలో భూ గర్భ డ్రయినేజీలు ఏర్పాటు చేయడంతో సమస్యను చాలా వరకు పరిష్కరించామని కార్పొరేటర్ తెలిపారు. వారి వెంట సాయి జన్ శేఖర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన కౌకుంట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి చౌరస్తా రోడ్డు, బీఎంఆర్ ఎన్‌క్లేవ్, రాంపల్లి, చర్లపల్లి రోడ్డు, శిల్ప నగర్, సాయి సంజీవని నగర్, బీబీసీ కాలనీలో కురిసిన భారీ వర్షాలకు నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్‌లు మంగళ వారం ముంపు ప్రాంతాలను పరిశీలించారు. భారీ వర్షాలకు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావడానికి 9640010053 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఆయన వెంట 18వ వార్డు కౌన్సిలర్ పంగ హరిబాబు, 19వ వార్డు కౌన్సిలర్ సుర్వి శ్రీనివాస్ గౌడ్, 20వ వార్డు కౌన్సిలర్ అన్నమరాజు సుమిత్ర, మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ పనులకు బడ్జెట్ మంజూరు చేయాలని వినతి



నవతెలంగాణ-నేరేడ్ మెట్

వినాయక్ నగర్ డివిజన్‌లో పెండింగ్ పనులకు బడ్జెట్ మంజూరు చేయాలని నూతనంగా వచ్చిన హెచ్‌ఎం డబ్ల్యూఎస్ఎస్‌బీ మేనేజింగ్ డైరెక్టర్ కే అశోక్‌రెడ్డి ఐఏఎస్‌ను ఖైరతాబాద్ ఆఫీసులో వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీ, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులు చాలా కాలంగా పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. వెంటనే పెండింగ్ పనులను బడ్జెట్‌ను మంజూరు చేసి డివిజన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య



నవతెలంగాణ-ఉప్పల్

ఆర్థిక ఇబ్బందులు తాళ లేక గృహిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం మాటూరు గ్రామానికి చెందిన రవితో అనిత (26)కు వివాహం జరిగింది. వీరు చిల్కానగర్ నివసిస్తున్నారు. రవి ఆర్టీసీ ఎక్స్ రోడ్డులో టీ స్టాల్ నడిపిస్తు జీవనం కొనసాగిస్తున్నారు. కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో అనిత సోమవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీస్ లు తెలిపారు.

మృతుడి కుటుంబానికి జయప్రకాశ్ నారాయణ పరామర్శ



నవతెలంగాణ-కాప్రా

లోక్ సత్తా పార్టీ యువసత్తా రాష్ట్ర అధ్యక్షులు బొర్ర శివరామ కృష్ణ తండ్రి బొర్ర వెంకటేశ్వరరావు సోమవారం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మౌలాలి వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో మరణించారు. విషయం తెలుసుకున్న లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు జయప్రకాశ్‌నారాయణ గాంధీనగర్‌లోని వారి స్వగృహానికి వెళ్లి బొర్ర వెంకటేశ్వరరావు పార్థివ దేశానికి నివాళుర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
బుధవారం | ఆగస్టు 21, 2024 | www.navatelangana.com

కలెక్టరేట్‌లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయండి



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు మార్గనిర్దేశం చేయడానికి కలెక్టరేట్‌లోని ఎంఎస్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధికా గుప్తా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లో, ఎంపీడీఈఓ, మున్సిపాల్టీ కార్యాలయాల్లో కూడా హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ప్రజలకు ఎలాంటి సందేహాలున్నా ఈ హెల్ప్ డెస్క్‌లలో సంప్రదించి సందేహా లను నివృత్తి చేసుకోవాలని సూచించారు. గతంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు అవసరమైన మేరకు డాక్యుమెంట్లు ఇవ్వని పక్షంలో ఇప్పుడు తీసుకుని ఎల్ఆర్ఎస్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆప్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. అవసరమైన మేరకు రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రాజీవ్ గాంధీని యువత ఆదర్శంగా తీసుకోవాలి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

దివంగత భారత ప్రధాని రాజీవ్ గాంధీని యువత ఆదర్శంగా తీసుకోవాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, బండి రమేష్ అన్నారు. దివంగత భారత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరొందిన కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ ఫోరమ్ మాల్ చౌరస్తాలో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ, బండి రమేష్ మాట్లాడుతూ ఈ దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన మహోన్నత యోధుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ తన పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి భారత దేశ సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి



- ఎమ్మెల్యే అరెకెపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాలనీకి చెందిన భూలక్ష్మికి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసూకోగా... సీఎం ఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.60,000లు ఆర్థిక సహాయానికి, సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని పేర్కొన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆస్పత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా.. సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకి సహకారం అందించిన ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు బాధితుల కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోగిపేట భాస్కర్, గణపతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: శేరిలింగంపల్లి నియోజక వర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ నివాసి, శిరీష అనారోగ్యంతో భాదపడుతూ.. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని రెమెడీ హాస్పిటల్‌లో చికిత్స పొందారు. చికిత్స అనంతరం శేరిలింగపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్, ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. అనంతరం మంజూరు అయిన చెక్కును జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా.. గొట్టుముక్కల వెంకటేశ్వర రావు అందజేశారు, శిరీష సత్తూర్‌ల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మారెల్ల శ్రీనివాస్, ప్రభాకర్, లింగం, రమేష్ పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్: ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మంజూరు చేయించిన రూ.95.30 లక్షల రూపాయల విలువ గల 235 "సీఎం సహాయ నిధి" చెక్కులను మంగళవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, సిద్ధిక్, ఇబ్రహీం ఖాన్ పాల్గొన్నారు.



అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ ఆమ్రపాలి కాటా
- బహుళ అంతస్తుల నిర్మాణాలు, నాలాల వద్ద జాగ్రత్త

నవతెలంగాణ-సిటీబ్యూరో

రహదారులపై నీరు నిలవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశముందని, క్షేత్ర స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ ఆమ్రపాలి కాటా అధికారులను ఆదేశించారు. మంగళవారం వారు మెహదిపట్నం, హఫీజ్ నగర్, అత్తాపూర్, గుడి మల్కాపూర్, విజయ నగర్ కాలనీ, మాసబ్ ట్యాంక్ తదితర ప్రాంతాల్లో పర్యటించి వాటర్ లాగింగ్ పాయింట్లను పరిశీలించారు. వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రధాన రహదారిపై ప్రాజెక్టు సైట్ వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రహదారుల పై మరమ్మతులు చేస్తున్న స్థలం వద్ద ప్రమాదం సంభవించకుండా భద్రతా చర్యల్లో భాగంగా బారికేడ్లు, హెచ్చరిక బోర్డు లతో పాటు రాత్రి సమయంలో లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. బహుళ అంతస్థుల నిర్మాణాలు, నాలాలు, నీటి వనరుల వద్ద కూడా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.

పిల్లలు, వృద్ధులు బయటకు రావొద్దు..

నగరంలో భారీ వర్షాల నేపథ్యంలో పిల్లలు, వృద్ధులు బయటకు రావొద్దని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ ఆమ్రపాలీ తెలిపారు. వారు మాట్లాడుతూ... నగరంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. వర్షాల నేపథ్యంలో ప్రజలకు కొన్ని జాగ్రత్తలు సూచనలు ఇచ్చారు. పిల్లలను బయటకు పంపించవద్దని, వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద వాకింగ్, డ్రైవింగ్ చేయవద్దని, పాదచారులు, ద్విచక్ర వాహనాల వారు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏదైనా సహాయం కావాలంటే జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లోని హెల్ప్ లైన్‌ను సంప్రదించవచ్చని సూచించారు. మ్యాన్ హెూల్స్ ఓపెన్ చేయ వద్దని, ఓపెన్ చేసి తిరిగి మూసి వేయకుండా ఉన్న నేపథ్యంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.

వరద, ముంపు ప్రాంతాన్ని సందర్శించిన సీపీఐ(ఎం)



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ డివిజన్‌లోని కళ్యాణ్ నగర్ వరద ముప్పు ప్రాంతాన్ని సీపీఐ(ఎం) బాలానగర్ మండల కమిటీ సభ్యులు పి.శంకర్ సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసీలతో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముప్పు ప్రాంత ప్రజలను అలర్ట్ చేయాల తెలిపారు. మంగళవారం కూడా వర్షం పడుతున్న కారణంగా అధికారులు అందుబాటులో ఉండాలని, ముంపు ప్రాంత ప్రజలకు నిత్యవసర వస్తువులు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సభ్యులు చైతన్య రెడ్డి, నగేష్ సతీష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 5 సెం.మీ. వర్షం



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో సోమవారం నుంచి 5 సెం.మీ. వర్షం కురిసిందనీ, జిల్లా యంత్రాంగం ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన చర్యలు తీసుకున్నారని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. రాష్ట్రంలో విస్తతంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ పరిధిలోని 13 మున్సిపాల్టీల్లో భారీ వర్షం కురిసిందని తెలిపారు. వర్షపు నీరు ఎక్కడా నిలువకుండా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. నూతన రెవెన్యూ చట్టం-2024 ముసాయిదా, ధరణి దరఖాస్తులు, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై విధులు నిర్వహించడానికి డిప్యూటేషన్‌పై ఉన్న సిబ్బందిని జిల్లాలో విధులు నిర్వహించడానికి కేటాయించాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, రాధిక గుప్తా, డీఆర్ఓ హరిప్రియ, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అన్యాయం జరిగితే సహించబోం



- కార్మిక నాయకుడు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్ గౌడ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కార్మికులకు అన్యాయం జరిగితే సహించబోమని కార్మిక నాయకుడు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్ గౌడ్ అన్నారు. జీడిమెట్ల పారిశ్రామిక వాడలో గల బాలాజీ స్పోర్ట్స్ డ్రెస్సెస్ కంపెనీలో 22 మంది మహిళా కార్మికులు వర్క్ చేశారు. యాజమాన్యానికి నష్టాలు రావడంతో కంపెనీని బంద్ చేయడం జరిగింది. అప్పటికే మహిళా కార్మికులకు రావలసిన మూడు నెలల జీతం పెండింగ్‌లో ఉంది. యజమాన్యం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడంతో కార్మికులందరూ కలిసి కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్ గౌడ్ కలసి తమ బాధను తెలియపరచుకున్నారు. ముద్దాపురం మదన్ గౌడ్ వెంటనే కంపెనీని పరిశీలించి, యజమాన్యాన్ని పిలిపించి కార్మికురాళ్ళకి రావాల్సినటువంటి జీతాన్ని ఇవ్వాలని యజమాన్యానికి గట్టిగా వార్నింగ్ ఇవ్వడం జరిగింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో జీతాలు ఇచ్చే పరిస్థితులలో లేమని యజమాన్యం చెప్పి, రెండు నెలలు ముద్దాపురం మదన్ గౌడ్ దగ్గర గడువు తీసుకున్నారు. మంగళవారం హెచ్ఎంటి సొసైటీ యూనియన్ ఆఫీస్ దగ్గర ఆ కార్మికురాళ్లకు 60శాతం ఇచ్చి, మిగిలినటువంటి జీతం వచ్చే అక్టోబర్ 20కి ఇస్తానని మదన్ గౌడ్ చెప్పి ఒప్పుకోవటం జరిగింది. తమకు అండగా నిలిచిన మదన్ గౌడ్‌కు కార్మికులందరూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకుడు కె.శుభాష్, కె.రాంబాబు, కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుంతల మయమైన రోడ్డు



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపల్ పరిధిలో అధిక వర్షపాతానికి అనేక ప్రాంతాలలో రోడ్డులు గుంతలు ఏర్పడి.. ప్రయానికులకు ఇబ్బంది కరంగా మారాయి. ఈ మేరకు అధికారులు ఎప్పడికప్పుడు చర్యలు చేపట్టాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణ తెలిపారు. అనంతరం మంగళవారం గండి మైసమ్మ చౌరస్తా మియాపూర్ రోడ్ నందు, బహదూర్‌పల్లి చౌరస్తా వైన్స్ ఎదురుగా నిలిచిన వర్షపు నీటిని మున్సిపల్ కమిషనర్ కె. సత్యనారాయణ రావు పరీక్షించి, జెసిపితో నిలిచిన నీటిని తొలగించినారు. అదే విధంగా ముమ్ముందు ఈ విధంగా కాకుండా ప్రణాళిక సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.సత్యనారాయణ రావు, ఇంజనీరింగ్ సిబ్బంది, మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి



- ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భారతదేశ మాజీ ప్రధాని కీర్తిశేషులు రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని,దేశం కోసం బలిదానమైన అమరుడని ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ అన్నారు.ఈ మేరకు మంగళవారం రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకుని జగద్గిరిగుట్ట డివిజన్ గుట్ట డివిజన్ మగ్దూం నగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఆధ్వర్యం లో వేడుకలు నిర్వహించారు రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని 21 శతాబ్దంలో అధునాతన, ఆధునిక టెక్నాలజీని ఏర్పాటు చేసి ఐటీ రంగంలో లక్షల మంది యువకులకు ఉపాధి కల్పించిన మహనీయుడని కొనియాడారు. దేశంలో యువకుల ప్రధాన పాత్ర ఉండాలని 18 సంవత్సరాలకు ఓటు హక్కును కల్పించా రన్నారు. ఉగ్రవాద ముష్కరుల చేతిలో బలై దేశం కోసం తన ప్రాణాలను కోల్పోయారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ ఆశయాలను సాధించాల ని రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం స్థాపించబడుతుందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు. సి. నియోజకవర్గ అధ్యక్షులు ఎం.జనార్ధన్, రేవంత్ రెడ్డి యువసేన నాయకులు గూడ సాయి ప్రవీణ్ గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు బండి యాదగిరి, శివరాత్రి, శరత్ పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం: కూన శ్రీశైలం గౌడ్..

దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకొని

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధానిగా స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చేందుకు ఆయన ఎంతగానో కృషి చేసారని, వయోజన ఓటు హక్కును 21ఏండ్ల నుంచి 18 ఏండ్లకి తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీదని అన్నారు. టెలికాం, కంప్యూటరైజన్ రంగాలలో ఆయన విశేష కృషి చేసారని,సాంకేతిక రంగ అభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగానే ఉందని, ఆ మహనీయుని ఆశయాల సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ లక్ష్మారెడ్డి, నిజాంపేట్ కార్పొరేటర్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పాల కిష్ణ, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రషీద్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు లాయక్, నాయకులు పండరి, బేకు శ్రీనివాస్, దమ్మని శ్రవణ్ కుమార్, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జలమయమైన లోతట్టు ప్రాంతాలు



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో నగరంలో కురుస్తున్న భారీ వర్షాల సందర్భంగా.. మంగళవారం లోతట్టు ప్రాంతాలను కూకట్‌పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పరిశీలించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు, జలమయమైన లోతట్టు ప్రాంతమైన ఫతేనగర్ డివిజన్ పరిధిలోని దీనదయాళ్ నగర్‌ను పరిశీలించారు. ఎమ్మెల్యే, కార్పొరేటర్, డీఈ శ్రీదేవి, ఏఈ పవన్, బస్తీ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో చిన్న పాటి వర్షానికే బస్తీ జలమయం అవుతుందని, రోడ్డును ఎత్తు లేపడం వల్ల అదే విధంగా మెయిన్ రోడ్డులో క్యాచ్ పీట్లు కట్టడం వల్ల ముంపు సమస్య పూర్తిగా పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా నాలా రిటర్నింగ్ వాల్ పనులకు కూడా నిధులు మంజూరై టెండర్ దశలో ఉందని, పనులు కూడా పూర్తి అయితే జలదిగ్బంధం నుండి దీనదయాల్ నగర్ బస్తీ పూర్తిగా విముక్తి లభిస్తుందని కార్పొరేటర్ తెలిపారు.

ఫలారం బండి ఊరేగింపు..



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామంలో శ్రావణ మాస బోనాల సందర్భంగా పలు యువజన సంఘాలు వారు ఏర్పాటు చేసిన ఫలారం బండి ఊరేగింపును కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఫలారం బండి ఊరేగింపు వేడుకల్లో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని భక్తి శ్రద్ధతో నిర్వహించాలని యువజన సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు భైరి ప్రశాంత్ గౌడ్, ఎత్తు రాజులు,సీనియర్ నాయకులు జెమ్మి దేవేందర్‌లు పాల్గొని, రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

నవతెలంగాణ-దుండిగల్

అధికారులు అప్రమత్తంగా ఉండాలి



- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి
- వరద ప్రాంతాల పరిశీలన

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న ఒక మోస్తరు భారీ వర్షాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ పరిధిలోని భవాని నగర్, సుందరయ్య నగర్,జయశంకర్ కాలనీ తో పాటు పలు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి.ఈ మేరకు మంగళవారం పలు ప్రాంతాలను సంబంధిత అధికారులు, ఆయా ప్రాంతాల వాసులతో కలిసి పరిశీలించారు. అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైతే తప్ప ప్రజలు, పిల్లలు, వృద్ధులు, బయటికి రాకూడదని తెలిపారు. భవాని నగర్ అధ్యక్షులు గోపాలకృష్ణ, సుందరయ్య కాలనీ కొండల్ పాస్టర్, జయశంకర్ నగర్ కాలనీ శివ పాల్గొన్నారు.

ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలి



- అధికారులకు ఎంపీ ఈటల ఆదేశం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వర్షాకాలం సమయంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కురిసిన వర్షానికి షాపూర్ నుండి జగద్గిరిగుట్ట కు వెళ్లే రోడ్‌లో రాంకీ కంపెనీకి ముందు ఉండే కల్వర్టు మీదుగా భారీ వర్షం వరద నీళ్ల ప్రవహిస్తూ రాకపోకలకు చాలా ఇబ్బందులు పడుతున్నారని కుత్బుల్లాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ జెకె.శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానికులతో ఆ ప్రాంతాన్ని సందర్శించి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల మాట్లాడుతూ తక్షణమే జగద్గిరిగుట్ట రోడ్‌లో ఉన్న కల్వర్టు నాలా విషయమై కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ తో ఫోన్లో మాట్లాడారు.వెంటనే కల్వర్టు బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని ఆదేశించినారు. జోనల్ కమిషనర్ ఒక కోటి 20 లక్షల ప్రతిపాదనలు తయారుచేసి హెచ్ఎండిఏ కమిషనర్‌కు పంపించామని ఎంపీకి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, బీజేపీ జిల్లా నాయకులు భరత సింహారెడ్డి, బీజేవైఎం కో కన్వీనర్ శ్యామ్ కిరణ్, మైపాల్ రెడ్డి, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ కమిషనర్‌గా అమ్రపాలికి పూర్తి బాధ్యతలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ కమిషనర్‌గా అమ్రపాలికి పూర్తి బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హెచ్ఎండీఏ, మూసీ అభివృద్ధి, హెచ్‌జీసీఎల్ అదనపు బాధ్యతల నుంచి ఆమ్రపాలిని రిలీవ్ చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా పూర్తిస్థాయిలో బాధ్యతలు అప్పగించింది.

హుస్సేన్ సాగర్‌ను పరిశీలించిన డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

నగరంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మంగళవారం హుస్సేన్ సాగర్‌ను డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పరిశీలించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ నగరంలో నాలాలు, లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగరంలో రానున్న కొన్ని రోజులు భారీ వర్షాలు కురవనున్నాయని తెలిపారు. ఎస్ఎన్‌డీపీ ఎస్ఈ శంకర్ రావు, డీఈ జగదీష్, ఏ ఈ జ్యోతిర్మయి, శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ప్రో.కోదండరాంకు సత్కారం..



నవతెలంగాణ-ఓయూ

నిరుద్యోగ జేఏసీ వ్యవస్థాపకులు,ఓయూ జేఏసీ చైర్మన్ ఓరుగంటి కష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్సీ ప్రో.కోదండ రాంను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కష్ణ మాట్లా డుతూ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ ఉద్యమ నేత ప్రో.కోదండరాంకు ఎమ్మెల్సీ ఇవ్వడం హర్షణీయం అన్నారు. ఇది ఉద్యమ కారులకు దక్కిన గౌరవం అన్నారు. రాష్ట్రం ఏర్పాటు కోసం అన్ని పార్టీలు, ప్రజా ,విద్యార్థి ,సంఘాలను ఒక తాటి పై నడిపించిన ఘనత ఉద్యమ సారథి ప్రో.కోదండరాంకే దక్కిందన్నారు. అన్ని వర్గాలనూ అక్కున చేర్చుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు.

హామీలు అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్

- బీఆర్ఎస్ నాయకులు తుంగబాలు



నవతెలంగాణ-ఓయూ

హామీలు అమలు చేయలేక సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారనిబీఆర్ఎస్ నాయకులు తుంగబాలు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సీఎం హెూదాలో ఉన్నప్పుడు ఎంత హుందాగా ప్రవర్తించాలో తెలియని వ్యక్తి రేవం త్‌రెడ్డి అన్నారు. అజ్ఞాని అధినేతగా మారితే విజ్ఞాని వీధుల్లో తిరగాల్సి వస్తుందన్నారు. తన సామర్థ్యం తెలుసు కోలేని వాడు తనని నాయకుడిగా భావించే వారందరినీ తెలియకుండానే నాశనం చేస్తాడని రేవంత్ రెడ్డిని చూస్తేనే అర్థమవుతుందని ప్రజలు భావిస్తున్నారన్నారు. తెలంగాణ తల్లిని గౌరవించుకోవడం మన భారతీయ సంప్రదాయమని.. అలాగే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం ముందు పెట్టాలని కోరుకోవడంలో తప్పేముందని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సచివాలయం ముందు ఆవిష్కరించడం నిజంగా సీఎం అధిపత్య ధోరణికి, అహంకారానికి నిదర్శనం అన్నారు. పైగా కేసీఆర్‌పై చౌకబారు మాటలు మాట్లాడటం సరికాదన్నారు. రేవంత్‌ను ఐదేండ్లు తెలంగాణ ప్రజలు కాదు ఆయన పార్టీ కూడా భరించదని ఎద్దేవా చేశారు. అహంకారమే పతనానికి కారణమని తుంగ బాలు తెలిపారు

అప్రమత్తంగా ఉండండి

- భారీ వర్షాలతో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంతో పాటు నగరంలో మరో అయిదు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున హైదరాబాద్ జిల్లాలో వర్షాల వల్ల ఆస్తి, ప్రాణ నష్టం సంభవించకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో భారీ వర్షాలపై రెవెన్యూ, విద్యా, వైద్య, అగ్నిమాపక శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే అయిదు రోజులలో భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ తెలిపినందున అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. మండల వారీగా ఏఏ ప్రాంతాలలో వర్షం పడనుందో వాతావరణ శాఖ ద్వారా తెలుసుకొని ఆ ప్రాంతాలను ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రాంతాలవారీగా ఆస్తి నష్ట వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది జరగకుండా ప్రజలను పునరవాస కేంద్రాలు తరలించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తం చేయాలన్నారు. వర్షాలు అధికంగా పడే ప్రాంతాలను వాతావరణ శాఖ సహకారంతో ముందుగానే గుర్తించి ఆ ప్రాంతాలలోని పాఠశాలలకు ముందస్తుగా సెలవు ప్రకటించాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలీస్, రెవెన్యూ వైద్య అగ్నిమాపక, విద్యాశాఖలు సమన్వయంతో కలిసి పని చేయాలన్నారు. ఈ సమావేశంలో లా ఆఫీసర్ వీరబ్రహ్మాచారి, సీపీవో డాక్టర్ సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వడ్డెన్న, డీఈవో ఆర్.రోహిణి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి వెంకన్న, ఆర్డీవోలు మహిపాల్, దశరథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో జాతీయ అంతరిక్ష దినోత్సవం నిర్వహించాలి

- డీఈవో రోహిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలు, డైట్‌లలో ఈ నెల 22, 23వ తేదీల్లో జాతీయ అంతరిక్ష దినోత్సవం నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.రోహిణీ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం కార్యకలాపాలతో ఆకర్షణీయమైన, విద్యా కార్యక్రమాల ద్వారా దేశ యువతలో అంతరిక్ష పరిశోధనలపై లోతైన అవగాహనను పెంపొందించడమే లక్ష్యంగా చేపట్టాలని సూచించారు. అంతరిక్ష దినోత్సం సందర్భంగా ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. తమ పాఠశాలల్లో నిర్వహించిన కార్యకలాపాల సమాచారాన్ని ఫొటోలు, వీడియోలు, రీల్స్ తయారు చేసి నివేదిక రూపంలో ఎస్సీఈఆర్టీ టీజీ మెయిల్, nationalspaceday24@gmail.comకు ఈ నెల 24 లేదా అంతకుముందు పంపించాలని ఆమె పేర్కొన్నారు. ఇతర వివరాలకు జిల్లా సైన్స్ అధికారి ధర్మేందర్ రావ్‌ను(7799171277) సంప్రదించాలని డీఈవో తెలిపారు.

బొల్లారంలో పర్యటించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కంటోన్మెంట్

బొల్లారం అంబేద్కర్‌నగర్‌లోని సమస్యలు తెలుసుకునేందుకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ మంగళవారం అంబే ద్కర్ నగర్‌లో పర్యటించారు. బస్తీలోని డ్రయినేజీ సమస్యలను తెలుసుకొని వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. తాను నాయకుడిని కాదు సేవకుడినన్నారు.. త్వరలోనే డ్రయినేజీ సమస్యను పరిష్కరించి అంబేద్కర్ నగర్ కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ అధికారులు, శానిటరీ డిపార్ట్మెంట్ ఇన్‌చార్జి మహేందర్,కాంగ్రెస్ నాయకులు రామన్న, ప్రేమ్, మన్ను తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- మహంకాళి ఏసీపీ సర్దార్ సింగ్, ఇన్‌స్పెక్టర్ పరశురామ్‌లు



నవతెలంగాణ-బేగంపేట్

ప్రజలకు అసౌకర్యం కలగకుండా వినాయక మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మహంకాళి ఏసీపీ సర్దార్ సింగ్, ఇన్‌స్పెక్టర్ పరశురామ్‌లు సూచించారు. మంగళవారం సికింద్రాబాద్ లోని విశ్వకర్మ ఫంక్షన్ హాల్‌లో మహం కాళి పోలీసుల ఆధ్వర్యంలో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ, ఇన్స్ పెక్టర్‌లు మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద ప్రమాదాల నివారణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. దర్శనాలకు వచ్చే భక్తుల భద్రతకు పెద్దపేట వేయాలని సూచించారు. పోలీస్ శాఖ జారీ చేసిన ఆదేశాలను అనుగుణంగా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మండపాలలో ఎలాంటి డీజే సౌండ్లకు అనుమతి లేదని కేవలం సౌండ్ బాక్స్ లు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. శాంతియుత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలని కోరారు. అనుమానస్పద స్థితిలో ఎవరైనా కనబడిన వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. పోలీసులు ఇచ్చిన సూచనలను నిర్వాహకులు ఖచ్చితంగా పాటించాలని కోరారు.

బీసీ కులగణన జరిగి తీరాలి

- జాజుల లింగంగౌడ్



నవతెలంగాణ-ఓయూ

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణ మాదిగను హైదరాబా ద్ లోని వారి నివాసంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కలిసి అభినందించారు. సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ. 1931వ సంవత్సరం నుంచి ఈరోజు వరకు దేశవ్యాప్తంగా సమగ్ర కులగణను జరిపి బీసీ రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం పెంచాలని బీసీలు కూడా పోరాటం చేస్తున్నారనిఆయన గుర్తు చేశారు. బీసీల సుదీర్ఘ పోరాటాన్ని బీసీల ఆకాంక్షలను గౌరవించి కేంద్ర ప్రభుత్వం ఇకనైనా సమగ్ర కులగణను చేపట్టి బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో సమాన వాటా దక్కేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ వర్గీకరణ లాగా బీసీల కులగణన జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నాలా పరివాహక ప్రాంతంలో పర్యటించిన కార్పొరేటర్



నవతెలంగాణ-ఓయూ

సీతాఫల్ మండి కార్పోరేటర్ సామల హేమ మంగళవారం మహ్మద్ గూడలోని నాలా పరివాహక ప్రాంతంలో పర్యటించారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నాలా నుండి నీరు నివాసముంటున్న ఇండ్లలోకి నీరు ప్రవేశించిందని స్థానికులు ఫిర్యాదు చేయగా అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. నాలా గోడ పెంచడానికి ఇప్పటికే టెండర్ పెట్టామని ఇంటిలోనికి నీరు చేరకుండా తాత్కాలిక చర్యలు చేపట్టి టెండర్ ప్రాసేస్ అయ్యాక పనులు కూడా చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షానికి రామాలయం వీధిలోని చెట్టు కొమ్మలు విరిగి ఇంటిపై పడ్డాయి స్థానికుల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ స్పందించి డీఆర్ఎఫ్ టీంతో మాట్లాడి తొలగించారు. భారీ చెట్లు పడిపోతే వెంటనే తమ దష్టికి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే ఎప్పటికప్పుడు అధికారులతో పర్యవేక్షిస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని హేమ తెలిపారు. కార్పొరేటర్‌తో పాటు డీఆర్ఎఫ్ టీమ్ మెంబర్స్ అమర్, ఖాదర్ పాషా,పరుశురాం ఉన్నారు.

ఖగోళ శాస్త్ర విభాగంలో నూతనంగా కంప్యూటర్ ల్యాబ్



- చేయూతనిచ్చిన పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-ఓయూ

పూర్వ విద్యార్థులు అందజేసిన విరాళాలతో నూతన కంప్యూటర్ ల్యాబ్ ను ఓయూ ఖగోళశాస్త్ర విభాగంలో ఎన్జీఆర్ఐ ప్లానిటరీ సైన్సెస్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ సెంథిల్ కుమార్ చేతుల మీదుగా మంగళవారం ప్రిన్సిపాల్ ప్రో.బోయిళ్ళ వీరయ్యతో కలిసి ప్రారంభించారు. 1963 వ సంవత్సర బ్యాచ్ కు చెందిన శర్మ బ్రహ్మానంద మొదలి ఏడు పదమూడో తరం డెల్ కంప్యూటర్లతో పాటుగా, ఏసీని విరాళంగా అందజేశారు. మొత్తం రూ. 3.6 లక్షలతో విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా లాబోరేటరీని ఏర్పాటు చేశారు. శర్మ ఉస్మానియాలో పీజీ పూర్తి చేసి 1972 సంవత్సరంలో ఆస్టిన్‌లోని యూనివర్శిటీ ఆఫ్ టెక్సాస్ నుండి కీవ్ స్టీఫెన్ థోర్న్ మార్గదర్శనంలో "మోంటే కార్లో ట్రీట్‌మెంట్ ఆఫ్ లైమాన్ ఆల్ఫా-రేడియేషన్" అనే అంశంపై పరిశోధన చేశారు. తాను చదువుకున్న కళాశాలకు తిరిగి ఏదైనా చేయాలన్న ఉద్దేశంతో ఖగోళ శాస్త్ర బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మెన్ డాక్టర్ జె. రుక్మిణి చొరవతో 3.6 లక్షల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా శర్మకు విద్యార్థులు, అధ్యాపకులు కతజ్ఞతలు తెలిపారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. వీరయ్య, ఖగోళశాస్త్ర విభాగాధిపతి, నిజా మియా, జాపాల్-రంగాపూర్ అబ్జర్వేటరీ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ శాంతి ప్రియ,బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



జ్ఞాపకశక్తి పదిలం చేసుకోవాలి

నవతెలంగాణ - బంజారా హిల్స్...

జ్ఞాపకశక్తిని పదిలం చేసుకోవాలని దాని కోసం నిరంతర అధ్యయనం ఎంతో అవసరమని డాక్టర్ వెంకట నరసింహారెడ్డి తెలిపారు. జేఎన్టీయూహెచ్ పూర్వ విద్యార్థి ఇండియన్ మెమరీ స్పోర్ట్స్ కౌన్సిల్ చాంపియన్‌షిప్‌లకు చీఫ్ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన డాక్టర్ పి శ్రీనివాస్ కుమార్‌కు అభినందనలు తెలియజేశారు. మంగళవారం ఇండియన్ నేషనల్ మెమరీ ఛాంపియన్‌షిప్ 2024 సందర్భంగా,సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ, జేఎన్‌టీయూహెచ్‌లోని న్యూ ఐఎస్‌టీ సెమినార్ హాల్‌లో జ్ఞాపకశక్తిపై ప్రత్యేక సెమినార్‌ను నిర్వహించింది. ముఖ్యఅతిథి వెంకట నరసింహారెడ్డి మాట్లాడుతూ సమావేశాల సమయంలో ప్రతి శాఖలోని సిబ్బంది సంఖ్యను మరచిపోతూనే ఉన్నందు వల్ల తాను కూడా మెమరీకి సంబంధించి ఇటువంటి శాస్త్రీయ పద్ధతులను నేర్చుకోవల్సిన అవసరం ఉందన్నారు. గౌరవ అతిథి వైస్ ప్రిన్సిపాల్ , జేఎన్టీయూహెచ్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ... 2023లో బెంగళూరులో జరిగిన ఈ ఇండియన్ నేషనల్ మెమరీ చాంపియన్‌షిప్ ఈ సంవత్సరం హైదరాబాద్‌లో జరగడం తమ అదృష్టమన్నారు. విద్యార్థులు కూడా చాంపియన్‌షిప్‌లో పాల్గొని తమ జ్ఞాపకశక్తిని ప్రదర్శించాలని ఆమె కోరారు. అనంతరం బయోటెక్నాలజీలో పీహెచ్డీ చేసిన తనకు ఈ మెమొరీ జ్ఞాపకశక్తి అవార్డు రావడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అవార్డు గ్రహీత డాక్టర్ పి శ్రీనివాస్ కుమార్ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ జాతీయస్థాయిలో ఈ మెమరీ స్పోర్ట్స్‌ను ప్రోత్సహించడానికి, ఈ సంవత్సరం చాంపియన్‌షిప్ కోసం నమోదు చేసుకున్న వారికి వ్యక్తిగతంగా ఉచిత శిక్షణ ఇస్తున్నానీ తెలిపారు.బయోటెక్నాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ డిప్యూటీ డైరెక్టర్,జేఎన్‌టీయూహెచ్ పి ఉమా,అమెరికాలోని న్యూజెర్సీకి టి శ్రీకాంత్, డాక్టర్ అర్చన, డాక్టర్ సైదా తదితరులు పాల్గొన్నారు.

ప్రొ.జి.మల్లేశంకు ఉద్యోగుల సత్కారం



నవతెలంగాణ-ఓయూ

యూజీసీ డీన్ ప్రొ.గడ్డం.మల్లేశం, ఔట ఉపాధ్యక్షులు మల్లేశం పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మూడు ఉద్యోగ సంఘాల నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. బి.జ్ఞానేశ్వర్, నాగరాజు రావు, అక్బర్ బేగ్, భీమయ్య, అశోక్ కుమార్, శంకర్ నాయక్, రాకేష్, జలీల్, సాంబయ్య, క్రిష్ణయ్య, రాజేశ్వరరావు, మెహతాబ్ రాజేష్ పాల్గొన్నారు. పలువురు విద్యార్థులు విద్యార్థి సంఘాల ప్రతినిధులు ప్రొ.మల్లేశంను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ నేత వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో సత్కారం చేశారు.

కూలిన ఎల్బీ స్టేడియం ప్రహరీ ..



నవతెలంగాణ-హైదరాబాద్ డెస్క్

నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఎల్బీ స్టేడియం ప్రహరీ కూలిపోయింది. బషీర్ బాగ్ సీసీఎస్ పాత కార్యాలయానికి అనుకోని ఉన్న గోడ కూలడంతో అక్కడే పార్క్ చేసిన పోలీస్ వాహనాలు ధ్వంసమయ్యాయి. గోడ కూలే సమయంలో ఎవరూ లేకపోవడం పెను ప్రమాదం తప్పింది.

కోల్‌కతా ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలి

- ఆపీ (ఏఏపీఐ) అధ్యక్షులు డాక్టర్ సతీష్ కత్తుల...



నవతెలంగాణ-బంజారా హిల్స్

కోల్‌కతా ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ విద్యార్థినిపై ఇటీవల జరిగిన హత్యాచార ఘటనను ఎ.ఎ.పి.ఐ. (అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా ఆరిజన్) ప్రెసిడెంట్ డాక్టర్ సతీష్ కత్తుల ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానన్నారు.బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి అమానవీయ ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, కేసు దర్యాప్తును వేగవంతం చేసి దోషులను శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆస్పత్రుల్లో డాక్టర్లకు తగినంత భద్రతా చర్యలను ఏర్పాటు చేయాలని కోరారు. పీజీ మెడికల్ విద్యార్థినిపై క్రూరమైన ఘటనలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

రాజీవ్ గాంధీని యువత ఆదర్శంగా తీసుకోవాలి



నవతెలంగాణ-కంటోన్మెంట్

రాజీవ్ గాంధీని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ పిలుపునిచ్చారు. దివంగత రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే నాయకులు, కార్యకర్తలతో కలిసి భాలం రాయి చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక, సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారిందని, స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్, యువతకు 18ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు కూడా రాజీవ్ హయాంలో తీసుకున్నవే అని గుర్తుచేశారు. శ్యామ్సు న్ రాజు, ముప్పిడి గోపాల్, మురళి,సదానంద గౌడ్, బద్రీనాథ్ యాదవ్,సంతోష్ యాదవ్, నయీమ్, బల్వంత్ రెడ్డి, ఆశ్రఫ్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో..



ఓయూ : డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డిలు తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం లో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ప్రగాఢ నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ. రాజీవ్ గాంధీ ఒక శక్తివంతమైన దార్శనికుడని, దేశాభివద్ధికి నూతన దిశా నిర్దేశకులు అని అన్నారు. ఆధునిక భారత నిర్మాణంలో ఆయన కలలు కనిన ఆలోచనలు మరియు చర్యలు భారతదేశ ప్రగతికి ఎంతో దోహదపడ్డాయి అన్నారు. ఆశయాలను గౌరవిస్తూ, భారతదేశం సామరస్యత, శాంతి కోసం కృషి చేయాలని కోరారు. ఆయన చూపిన మార్గంలో నడిచి, భారతదేశం ఉన్నత స్థాయిలో నిలవాలని సంకల్పిద్దామని చెప్పారు. నాయకులు పాల్గొన్నారు.



రాజీవ్ గాంధీ విగ్రహం పున: ప్రతిష్ఠ

నవతెలంగాణ-బేగంపేట

అమీర్‌పేట్ డివిజన్‌లోని బుద్ధ నగర్‌లో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పున: ప్రతిష్టించారు. సనత్ నగర ఇన్‌చార్జి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ డాక్టర్ కోట నీలిమ ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు ఎవరూ మరువలేనివని, సాంకేతిక రంగాల్లో అనేక మార్పులు తీసుకొచ్చి దేశానికి అనేక సేవలు చేశాడని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కృష్ణ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు ఎస్. ఎస్.రావు, ఎస్.ఎస్.రెడ్డి, విశాల్ సుదం, గౌస్, హనీఫ్, కృష్ణ, దుర్గా ప్రసాద్, గొలుసు సత్యానా రాయణ, మల్లం రమేష్, పాండు గౌడ్, ఇవాన్, డాక్టర్ రవీందర్, కమల్ రాజ్, జి ఎల్ రమేష్, మనోజ్ త్రికాల, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు



డిప్యూటీ మేయర్‌కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారులు

నవతెలంగాణ-ఓయూ

తార్నాక బ్రహ్మకుమారీలు సోదరీమణులు మంగళవారం డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డికి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి కి తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో రాఖీ కట్టారు.బ్రహ్మకుమారుల సోదరీమణులు మాట్లాడుతూ. రాఖీ పండుగ ఆధారంగా పరస్పర విశ్వాసం, ఆత్మీయతను పెంపొందించే సాంప్రదాయంగా నిలిచిందన్నారు. సోదరీమణులకు డిప్యూటీ మేయర్ ధన్యవాదాలు తెలిపారు. బ్రహ్మకుమారుల ప్రతినిధులు, ప్రముఖులు హాజరయ్యారు.

పంజాగుట్టలో పిడుగుపాటు



నవతెలంగాణ-బంజారా హిల్స్

పంజాగుట్టలోని సుఖ్ నివాస్ అపార్టుమెంటు వద్ద పిడుగుపడింది. అపార్ట్‌మెంట్ ముందున్న భారీ వృక్షంపై పిడుగు పడి షెడ్డు కూలి అందులో ఉన్న కార్లు చిన్నపాటిగా ధ్వంసం అయ్యాయి. వెంటనే 100కు ఫోన్ చేయడంతో రంగంలోకి దిగిన పంజాగుట్ట పోలీసులు డీఆర్ఎఫ్ జీహెచ్ఎంసీ ఆ ప్రాంతానికి చేరుకొని వృక్షాలను నరికేసి ఆ ప్రాంతంలో పూర్తిగా పరిస్థితిని చెక్క దిద్దారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే పడింది పిడుగేనా.. అక్కడే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మం వల్ల ఏదైనా జరిగిందా అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం.

సీఎం రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు

నవతెలంగాణ - సిటీబ్యూరో

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు మంగళవారం పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసారంటూ బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదులో పేర్కొన్నారు. చేశారు. ఒక ముఖ్యమంత్రి స్థాయికి తగ్గ మాటలు ఇవి కాదని, ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్పందించాలని కోరారు. రాజీవ్ గాంధీ జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అధికారం పోయినా బలుపు మాత్రం తగ్గలేదు అనే వ్యాఖ్యలు చేశారు. రాజీవ్ గాంధీ విగ్రహం స్థానంలో కేసీఆర్ పోయాక ఆయన విగ్రహం పెట్టాలని కేటీఆర్ అనుకుంటున్నాడని, ఆయన పోయేది ఎపుడు.. పెట్టేది ఎపుడు అని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడిన ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు బాల్క సుమన్, దాసోజు శ్రవణ్, ముఠా గోపాల్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రేవంత్ మాటలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.



షాయినాథ్ గంజ్ సౌత్, వెస్ట్ జోన్ మహిళా పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న ఇన్ స్పెక్టర్ వి.శ్రీనివాసరావు, మహిళా ఎస్ఐ లు ,మహిళా కానిస్టేబుల్ లు తదితరులు.
నవతెలంగాణ -సుల్తాన్ బజార్

కారు ఢీకొట్టడంతో విద్యార్థి మృతి

నవతెలంగాణ - ముషీరాబాద్



వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో హెూటల్ మేనేజ్మెంట్ కోర్సు చదువుతున్న విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బిహార్ రాష్ట్రానికి చెందిన నిఖిల్ కుమార్ (22) రాంనగర్ లోని పయనీర్ హెూటల్ మేనేజ్మెంట్ కోర్సు ఫైనలియర్ చదువుతున్నాడు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో పని నిమిత్తం బయటకు వెళ్లి వి ఎస్ టి నుంచి రాంనగర్ వైపు వస్తుండగా రాంనగర్ చౌరస్తా నుంచి వి ఎస్టి వెళ్లే రోడ్డులో ఎదురుగా వేగంగా వచ్చిన స్విఫ్ట్ డిజైర్ కార్ పల్సర్ వాహనంపై వెళ్తున్న నిఖిల్ కుమర్ ను ఢీకొట్టడంతో అక్కడికి అక్కడే మృతి చెందాడు. కారు డ్రైవరు తన వాహనాన్ని అక్కడే వదిలేసి అక్కడి నుంచి పారిపోయాడు.సంఘటన స్థలానికి చేరుకున్న చిక్కడపల్లి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించి దర్యాప్తు చేపట్టారు.

కేటీఆర్ వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-అంబర్‌పేట

దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు గాంధీభవన్‌లో ఆ పార్టీ యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి కోటం అనిల్ కుమార్ మీడియాతో మాట్లాడారు. తెలుగు తల్లి విగ్రహ ఏర్పాటుపై గతంలో కేటీఆర్ ఏమీ మాట్లాడారో ఒకసారి గమనించాలని హితవు పలికారు. రాజీవ్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు మాట్లాడి వారి అభిమానుల మనోభావాలు దెబ్బ తీసావ్ అన్నారు. అధికారం దూరం కావడంతో మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నావని హెచ్చరించారు. రాష్ట్రంలో విధ్వంసం సృష్టించాలనుకుంటున్నావు... మొన్నటికి మొన్న మహిళల పై అనుచిత వ్యాఖ్యలు చేసి క్షమాపణ కోరినావు.. ఇప్పుడు రాజీవ్ గాంధీ మీద చేసిన వ్యాఖ్యలకు కూడా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చీపిరి మనోజ్ కుమార్ యాదవ్, పీసీసీ కార్యదర్శి బోడ రామచందర్, నాయకులు పునీత్ కుమార్ శ్యామల, మాజీద్ భాయ్, అమ్రోజ్ శ్రీకాంత్, కమల్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీకి నివాళ్లర్పించిన కొప్పిశెట్టి దినేష్ కుమార్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ నెక్సస్ మాల్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచారం, కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకోవడంలో కీలక పాత్ర పోషించినటువంటి వ్యక్తి రాజీవ్ గాంధీ అని, దేశ ప్రగతి కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనుక్షణం దేశ ప్రగతి కోసం పాకులాడిన మహెూన్నతమైన వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. కేపీహెచ్‌బీ డివిజన్ నాయకులు గంధం రాజు, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు అరవింద్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు, సుబ్బు, మహిళా నాయకురాళ్లు వనజ, వరలక్ష్మి, రోజా, వీణ, సరోజలి తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడిలో పాతబస్తీ విద్యార్థినికి ప్రశంసలు..



నవతెలంగాణ - ధూల్ పేట్

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా భాషా సాంస్కృతిక శాఖ, మంజుల డాన్స్ అకాడమీల సంయుక్త ధ్వర్యంలో సోమవారం రాత్రి హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాత బస్తీ ఉప్పుగూడ అశోక్ నగర్ ప్రాంతానికి చెందిన పార్వతి అక్షయ, గండి గీతికా శ్రీ లకు ముఖ్య అతిథిగా హాజరైన సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞ శర్మ మెమెంటో ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఈ సందర్భంగా పాతబస్తీ లో మంజుల డాన్స్ అకాడమీ ప్రతినిధులు ప్రశంసించారు.



రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న సంజయ్ కుమార్

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

గాంధీభవన్ నిర్వహించిన మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న పిసిసి రాష్ట్ర కార్యదర్శి సంజయ్ కుమార్ యాదవ్, కన్నయ్య లాల్, నిర్మల్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, కృష్ణ కుమార్, సంజయ్ బాల తదితరులు

పద్య పౌరాణిక నాటకాలు తెలుగువారి సంపద



- ప్రముఖ సాహితవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం

నవతెలంగాణ-కల్చరల్

పద్య పౌరాణిక నాటకాలు తెలుగువారి సంపద అని ప్రముఖ సాహితవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం అన్నారు. భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో త్యాగరాయ గానసభ సహకారంతో శారద కళా నికేతన్ నిర్వహణ లో శ్రీ త్యాగరాయ గానసభ లోని గుండవరపు హనుమంత రావు కళా వేదిక పై జానపద శాస్త్రీయ కళా వేదిక నిత్య వేడుక లో భాగంగా శ్రీ కృష్ణ రాయబారం పద్య పౌరాణిక నాటకం ప్రదర్శించారు. కృష్ణునిగా టీ సత్యనారాయణ, సంజీవ రావు దుర్యోధనునిగా నటన ఆహార్యం పద్య పఠనం ప్రశంసనీయం.ఇతర పాత్రల్లో జంధ్యాల సుబ్బ లక్ష్మి,తెనాలి పంతులు రామ్మోహన్, లింగమయ్య, నరసింగ రావు రాము లు పాత్రోచితం గా నటించి నాటకాన్ని రక్తి కట్టించారు పాడుతా తీయగా ఫేం రాజా బాబు సంగీతం మధురం గా ఉంది అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ వోలేటి పార్వతీశం పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సుదీర్ఘ రాగాలాపన ప్రేక్షకుల ఒన్స్మోర్ లతో పౌరాణిక నాటకం ప్రదర్శన వుండేదని నేడు అది గుర్తు చేశారు అన్నారు. అధ్యక్షత వహించిన సీనియర్ జర్నలిస్ట్ శంకర నారాయణ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ జన్మ దినం నిర్వాహకుడు రాజ బాబు నాటక ప్రదర్శన అవార్డ్స్ ప్రదానం తో జరుపుకోవటం అభినందనీయం అన్నారు. యువ కళా వాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణకు రాజీవ్ వ్యాఖ్యాన రత్నకవి నాగభైరవ అరుణ కుమార్,నటులు సత్యనారాయణ, మామిడి సంజీవ రావు లకు రాజీవ్ స్మారక పురస్కారం తో సత్కరించారు. సంస్థ కార్యదర్శి అనిల్ చక్రవర్తి స్వాగతం పలికారు

ఎమ్మెల్యే.. బడా బాబుల పక్షమా లేక బడుగుల పక్షమా

- కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, గురు బ్రహ్మ నగర్ వాసులు..

నవతెలంగాణ-బంజారా హిల్స్.



ఎమ్మెల్యే దానం సార్ మీరు బడా బాబుల పక్షమా లేక బడుగుల పక్షమా అంటూ గురు బ్రహ్మనగర్ వాసులు, స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ ప్రశ్నించారు. మంగళవారం జూబ్లీహిల్స్ డివిజన్ గురు బ్రహ్మనగర్‌లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు తరాలుగా ఇక్కడ నివసిస్తున్న తమను బలవంతంగా పంపించే కుట్రల ను ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని గురు బ్రహ్మ నగర్‌కు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వలస కూలీలు సుమారు 40 ఏళ్ల క్రితం నగరానికి వచ్చి తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపార్చు. 2009లో అప్పటి ప్రభుత్వం పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తూ పట్టాల సైతం జారీ చేసిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన స్థలాలలో నివాసం ఉంటున్న తమకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం బెదిరింపులకు పాల్పడుతున్నారని స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ మండి పడ్డారు. అత్యధిక కాలం ఎమ్మెల్యేగా పనిచేశానని చెబుతున్న దానం ఆయన నియోజకవర్గంలోని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించలేకపోయారని మండి పడ్డారు. దానం స్వార్థ ప్రయోజనాల కోసం పేదల ఉసురు తీసుకుంటున్నారని విమర్శించారు.ఇటీవల తమ కాలనీలో పర్యటించిన దానం త్వరలో మీ ఇల్లు కూల్చే స్తారు తన దగ్గరికి వచ్చినా ప్రయోజనం ఉండదంటూ భయపెడు తున్నారని వాపోయారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యాయం చేయాలని కోరారు. తమను బలవంతంగా తరలించే ప్రయత్నం చేస్తే ఆత్మహత్యల కైనా వెనుకాడ బొమ్మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత మహిళలు లక్ష్మీనరసమ్మ,కృష్ణవేణి, గురుబ్రహ్మ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

కోఠి ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఘనంగా బోనాలు



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

కోఠి ఉస్మానియా మెడికల్ కళాశాల లోని శ్రీ కనకదుర్గ మాత దేవాలయం (పంట మైసమ్మ) యూనిట్ అధ్యక్షుడు ఎం.బ్రహ్మానందం ఆధ్వర్యంలో మంగళవారం బోనాల నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ శంకర్ వెంకటేష్, డాక్టర్ ఎం.పద్మావతి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస చారి, ఎన్జీవో హైదరాబాద్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఏ రాజకుమార్, ఈ నరేష్ కుమార్‌లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా మెడికల్ కాలేజ్ టీఎన్‌జీవీ యూనిట్ అధ్యక్షుడు ఎం.బ్రహ్మానందం, కోశాధికారి రామ్ రాజ్, హైదరాబాద్ జిల్లా జాయింట్ సెక్రెటరీ బి సుజాత, ఉపాధ్యక్షులు ఏ.అనిల్ కుమార్, జి .శ్రీనివాస్, ఏ సత్యనారాయణ రావు, ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గో సంరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి



నవతెలంగాణ-అంబర్‌పేట

గో సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్ర గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ పిలుపునిచ్చారు. గో ప్రేమి మనోకామ్నా గోశాలలో పశువుల దాణా కోసం గోశాల నిర్వహకురాలు అన్నపూర్ణకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం కాచిగూడలోని గోశాల ఫెడరేషన్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్ కోశాధికారి ప్రేమ్ చంద్ మునోద్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ గోవుల రక్షణ కోసం ఎన్ని చట్టాలు చేసినా అమలు చేయడంలో అధికారులు, ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతుండటంతో గోవులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. గోవులను రక్షించుకోవడం కోసం ప్రజలే ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. గో రక్షణ కోసం ప్రజా ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్ అధ్యక్షురాలు నిర్మలా సంఘీ, దీపక్ సాద్, మహేందర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాల నిర్మూలన చట్టం వెంటనే తేవాలి

- మూఢనమ్మకాల వ్యతిరేక చట్ట సాధన కమిటీ



నవతెలంగాణ-ముషీరాబాద్

మూఢనమ్మకాల నిర్మూలన చట్టం వెంటనే తేవాలని మూఢనమ్మకాల వ్యతిరేక చట్ట సాధన కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం చర్చా వేదిక జరిగింది. ఈ చర్చలో 23 సైన్స్ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అంద విశ్వాసాల నిరోధక చట్టం కోసం అలుపెరుగని పోరాటం నడిపిన డాక్టర్ నరేంద్ర డబోల్కర్ 11వ వర్ధంతి సందర్భంగా ఆయనకు మూఢనమ్మకాల వ్యతిరేక చట్ట సాధన కమిటీ అభ్యుదయ కాముకులు హేతువాదులు.. ప్రజలలో సైన్సు ఆలోచనల పెంపొందించాలనుకొనేవారు ఘనంగా నివాళు అర్పించారు. ఈ సందర్భంగా సంస్థ కన్వీనర్ టి.రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాజ్యసభలో మూఢనమ్మకాల వ్యతిరేక చట్ట వెంటనే తేవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు ఈ చట్టం ఎందుకు చేయట్లేదని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్రం మహారాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ కర్ణాటకలో మూఢనమ్మకాల వ్యతిరేక చట్ట తెచ్చారన్నారు. రాష్ట్రంలో వెంటనే మూఢనమ్మకాల వ్యతిరేక చట్టం తేవాలని డిమాండ్ సెప్టెంబర్ మాసంలో అన్ని యూనివర్సిటీలు మూఢనమ్మకాల వ్యతిరేక చట్ట సాధన కమిటీ ఆధ్వర్యంలో సైన్స్ యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి ఈ విషయంలో తక్షణమే స్పందించాలని కోరారు. చట్టం సాదించుకునేదాకా పోరాటం చేస్తామని తెలిపారు. తదనంతరం కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్యాచార ఘటన కు నిరసన గా కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు మల్లు లక్ష్మి స్వరాజ్యలక్ష్మి , కుల నిర్మూలన సంఘం కృష్ణ చందు, దళిత బహుజన ఫ్రంట్ పి శంకర్, సైంటిఫిక్ స్టూడెంట్స్ యూనియన్ వేదాంత మౌర్య హేతువాద సంఘం హరిశంకర్, మానవ వికాస వేదిక తుమ్మ భాస్కర్, మానవ వికాస వేదిక సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖాన ఉద్యోగులకు పెండింగ్ వేతనం చెల్లించాలి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్‌లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన బస్తీ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న డాక్టర్లకు, స్టాఫ్ నర్స్ లకు, సపోర్టింగ్ స్టాఫ్‌కు గత మూడు నెలలుగా జీతాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. మంగళవారం కోఠిలోని ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బస్తీ దవాఖానాలలో పనిచేస్తున్న డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, సపోర్టింగ్ స్టాఫ్ ఉద్యోగులకు గత మూడు నెలలుగా జీతాలు రావడం లేదన్నారు. జీతాలు రాక తమ కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. వెంటనే ప్రభుత్వం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తమకు ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయడం లేదన్నారు. 2019 నుంచి పనిచేస్తున్న అందరిని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఈ సందర్భంగా ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కర్ణన్‌ను కలిసి సమస్యలు వివరించారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ కర్ణన్ రెండు మూడు రోజుల్లో జీతాలు చెల్లిసామని హామీ ఇచ్చారు. కమిషనర్ హామీతో నిరసన విరమించారు. వారు మాట్లాడుతూ.. రెండు మూడు రోజుల్లో జీతాలు చెల్లించకుంటే పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిఖిల్ కుమార్, డాక్టర్ అరవింద్ కుమార్ ,డాక్టర్ శివకుమార్, డాక్టర్ సుబశ్రీ, డాక్టర్ దీపిక, స్టాఫ్ నర్సులు మైకేల్ ,ప్రవీణ్, స్వప్న, మీనా, శైలజ, సపోర్టింగ్ స్టాఫ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తే బీఆర్ఎస్‌కు నష్టం ఏంటి..?

- కాంగ్రెస్ అధికార ప్రతినిధి గౌరీ సతీష్



నవ తెలంగాణ-ముషీరాబాద్

భారతదేశానికి ఏదైతే సాంకేతిక పరిజ్ఞానాన్ని మూడం చల ప్రభుత్వాన్ని అందించిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సచివాలయం ముందు ఏర్పాటు చేస్తే బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన నష్టం ఏంటి అని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ ప్రశ్నించారు. ఈ మేరకు మంగళ వారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ భారతదేశానికి సాంకేతిక పరిజ్ఞానా న్ని అందించారని తెలిపారు. 18 సంవత్సరాల నిండిన యువతి, యువకులకు ఓటు హక్కును కల్పించి నటువంటి ఘనత రాజీవ్ గాంధీకి చెందిందనీ గుర్తు చేశా రు. భారత దేశంలో ఎన్నో విప్లవాలకు ఎన్నో మార్పులకు నాంది పలికిన రావు గాంధీ యొక్క విగ్రహం తెలంగాణ సచివాలయం ముందు ప్రతిష్టాపిస్తే తప్పేంటి అని కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రశ్నించారు. సామాజిక న్యాయాన్ని ఆమడ దూరంలో ఉంచిన మీరు నేడు తెలంగాణ తల్లి గురించి సామాజిక న్యాయం గురించి మాట్లాడడం ఎంత వరకు సమంజసం ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని ఆమె భర్త విగ్రహాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తే మీకైనా బాధేంటో యావత్ తెలంగాణ ప్రజానీకానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని మీరు టచ్ చేసినట్లయితే తెలంగాణ సమాజమంతా మిమ్మల్ని తరిమి కొట్టే రోజులు ఇంకా దగ్గరలో ఉన్నాయని హెచ్చరిస్తున్నాం.

లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

- బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు నిరసన..



నవతెలంగాణ-ధూల్‌పేట్

జూనియర్ డాక్టర్‌పై అఘాయిత్యానికి పాల్పడిన నిదితుని కఠినంగా శిక్షించాలనీ బీఎస్ఎన్ఎల్ డబ్ల్యూ డబ్ల్యూసీసీ నాయకురాలు పద్మావతి, ఎస్ఎన్టీఈ నాయకురాలు సునీతలు అన్నారు. లిబర్టీ బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు మహిళ ఉద్యగులు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూనియర్ డాక్టర్ పై పాశవికంగా లైంగిక దాడి చేసి హత్య చేయడం సర్వ సమాజం తలదించుకునేలా చేసిందన్నారు. మహిళలకు రక్షణ కల్పించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను రూపొందించాలన్నారు. కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని మహిళ ఉద్యోగులకు రక్షణ కల్పించాలన్నారు. ఈ నిరసనలో జిల్లా కార్యదర్శి సుశీల్ కుమార్, రామ చంద్రుడు, పెన్షనర్ సంఘం నాయకులు జూనియర్ డాక్టర్ ఆత్మకు శాంతి చేకూరాలని క్యాండిల్స్ వెలిగించి ప్రదర్శించారు. ఈ నిరసన ప్రదర్శనలో మహిళ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వరద నీరు రాకుండా శాశ్వత బాక్స్ నాలా ఏర్పాటు చేయిస్తాను



- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట

భారీ వర్షానికి సైతం పాత రామాలయం, అనేక ఇండ్లలోకి వరద నీరు రాకుండా శాశ్వత పరిష్కారంగా బాక్స్ నాలాను కెనరా బ్యాంకు నుండి పాత రామాలయం వరకు ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. మంగళవారం భారీ వర్షానికి నల్లకుంట పాత రామాలయం, స్ట్రీట్ నెంబర్ 14లలో అనేక ఇండ్లలోకి వరద నీరు వచ్చిన ప్రాంతాలను ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ అమృత, జీహెచ్ఎంసీ ఏంహెచ్‌వో డాక్టర్ హేమలత, జీహెచ్ఎంసీ డిఈ ప్రవీణ్ పర్యటించి, పరిశీలించారు. ఉదయం భారీ వర్షానికి నల్లకుంట పాత రామాలయం, స్ట్రీట్ నెంబర్ 14 లలో అనేక ఇండ్లలోకి వరద నీరు వచ్చింది. స్ట్రీట్ నెంబర్ 15 రామాలయం వీధిలో నాలా భారీ వర్షానికి పొంగింది. పాత రామాలయం నుండి కెనరా బ్యాంక్ వరకు మూడు చోట్ల రోడ్డు దెబ్బతిని గుంతలు పడ్డాయి. 2020 అక్టోబర్‌లో భారీ వర్షానికి కెనరా బ్యాంకు వద్ద పాతనాల కూలిపోగా తాత్కాలిక మరమ్మత్తులలో భాగంగా నాలాలో చిన్న పైపులు వేశారు. ఆ చిన్న పైపులలో వరద నీరు పట్టక నాలా పొంగుతున్నది. చిన్న పైపులు తీసి పెద్ద బాక్స్‌లైను ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే, కార్పొరేటర్ హామీ ఇచ్చారు. స్ట్రీట్ నెంబర్ 14లో వర్షపు నాలాలను కూడా మరమ్మతులు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట సిటిజన్ అసోసియేషన్ ఎన్‌సీ ఏ అడ్వైజర్ రిటైర్డ్ సీఈ రామకృష్ణారావు, రమేష్ బాబు, ఎన్‌సీఏ ప్రధాన కార్యదర్శి మోహన్ నాయుడు, నాయకులు వేణుగోపాల్, బాలకృష్ణారెడ్డి, శ్రీనివాసరావు, అశ్విన్, హర్ష, వీరయ్య, మధు యాదవ్, కిరణ్, గోపాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ గా నరసయ్య ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోనే ప్రదీప్ రావు తదితరులు



నవతెలంగాణ-అంబర్‌పేట

సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపిన కోఠి ఈఎన్‌టీ ప్రభుత్వ ఆస్పత్రి ఆడియాలజిస్ట్ డాక్టర్ వీణ..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నగరంలో వర్షబీభత్సం


- హైదరాబాద్‌లో లోతట్టు ప్రాంతాలు జలమయం
- చెరువులను తలపిస్తున్న కాలనీలు
- పలుచోట్ల ట్రాఫిక్‌జామ్.. వాహనదారుల ఇక్కట్లు
- నగరానికి ఎల్లో అలర్ట్














భారీ వర్షాలకు వరదల్లో కొట్టుకుపోయి వ్యక్తి మృతి

నవతెలంగాణ-ముషీరాబాద్



తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి భారీ స్థాయిలో వరద నీరు రావడంతో వరద తాకిడికి కొట్టుకుపోయి వ్యక్తి మృతి చెందిన ఘటన వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి వచ్చిన వరద నీటిలో ముషీరాబాద్ ప్రేయర్ పవర్ చర్చి వద్ద నివాసముండే అరుణ్ కుమార్(45) అనే వ్యక్తి వరద నీటిలో కొట్టుకుపోయి మృతి చెందాడు. ఇతనికి మతిస్థిమితం సరిగా లేదని సమాచారం.. విషయం తెలుసుకున్న పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు అక్కడికి పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

'చిన్నతనం నుంచే సోదర, సోదరీ ప్రేమానురాగాలను అలవర్చాలి'

- కోల్‌కతా పీజీ డాక్టర్‌ను హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి
- తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ డిమాండ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనం నుండే సోదర సోదరీ ప్రేమానురాగాల ప్రాముఖ్యతను వివరిస్తూ చదువు తో పాటు సామాజిక బాధ్యతను నేర్పాలని తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్ సూచించారు. నేచర్ లెర్నింగ్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం కలకత్తాలో పీజీ డాక్టర్ మోనితపై జరిగిన లైంగిక దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తూ అసోసియేషన్ నేతలు ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మోతుకూరి రాంచందర్ మాట్లాడుతూ కలకత్తాలో పీజీ డాక్టర్‌పై జరిగిన లైంగిక దాడి ఘటనకు బాధ్యులైన నిందితులకు ఉరిశిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు దేశంలో మరెక్కడ జరగకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్న ఈ ఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కోర్టులు హంతకుల కు మరణ శిక్షలు విధించి, ఫోక్స్ చట్టం తీసుకొచ్చిన ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడం శోచనీయమన్నారు. నేటి రోజుల్లో ఆడ పిల్లలకు యుద్ధ విద్యల్లో శిక్షణ ఇప్పిం చాలని, మగ పిల్లలకు స్త్రీల పట్ల గౌరవ, మర్యాదలతో ఉండేట్లుగా నేర్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు టి.హిమాబిందు తదితరులు పాల్గొన్నారు.

'కులాల మధ్య ఐక్యతను దెబ్బతీస్తున్న బీజేపీ'

- మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

బీజేపీ దేశంలోని అంటరాని కులాల మధ్య ఐక్యతను దెబ్బ తీస్తూ మనువాదాన్ని నింపుతూ ఎన్నటికీ ఈ కులాలు కలవకుండా సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఎదగనీయకుండా చేస్తుందని మాల మహా నాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఈ నెల 21న అంబేద్కర్ వాద పార్టీలు నిర్వహిస్తున్న 'భారత్ బంద్'కు మాల మహానాడు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆయన తెలిపారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం దేశ సంస్థలను తన నియంత్రణలో పెట్టుకుంద న్నారు. అణగారిన కులాలు రాజకీయంగా ఎదగనీయకుండా ఒక పద్ధతి ప్రకారం వర్గీకరణకు అనుకూలమైన తీర్పును బీజేపీ చెప్పిన విధంగా దుర్మార్గంగా జడ్జిల చేత చెప్పించారని ఆయన విమర్శించారు. 2023లో ఇదే న్యాయ వ్యవస్థ ఎస్సీలలో ఏదైనా కులాన్ని చేర్చాలన్నా, తొలగించాలన్నా అది రాజ్యాంగ సవరణ ప్రక్రియ ద్వారానే సాధ్యమని తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. కానీ నేడు ఆ జడ్జిలే ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అంశాన్ని రాష్ట్రాలకు ఎందుకిచ్చారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మాయావతి, మల్లికార్జున ఖర్గే, వివేక్, మల్లు భట్టి విక్రమార్క కుటుంబాలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

డాక్టర్ విజయవీర్ విద్యాలంకర్‌కు సత్కారం



నవతెలంగాణ-అంబర్‌పేట

స్వాతంత్ర్య సమరయోధుడు పండిట్ గంగారామ్ స్మారక్ మంచ్ ఆధ్వర్యంలో శ్రావణి వేద ప్రచార్ వారోత్సవాల ముగింపు సందర్భంగా కాచిగూడలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో డాక్టర్ విజయవీర్ విద్యాలంక ర్‌ను అభినందించి ఘనంగా సత్కరించారు. వేద పండితుడు, వేదాలకు కవితారూపం ఇవ్వడంలో తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి డాక్టర్ విజయవీర్ విద్యాలంకర్ అని పలువురు వక్తలు అన్నారు. కార్యక్రమంలో ఆచార్య స్వామి విజయదేవ్ నైష్టిక్ జీ, శ్రుతికాంత్, భారతి, ప్రదీప్ జాజు, ప్రేమచంద్ మునోద్, రామచంద్రరాజు, శివాజీ, కామే ష్ ఆర్య, నరేంద్ర ఆర్య, ప్రతాప్, సంగీత, జి.రాజేశ్వర్, డాక్టర్ ప్రతాప్ రుద్ర, విఠల్ రావు, హరికిషన్ వేదాలంకర్, అశోక్ కుమార్ శ్రీవాస్తవ, శృతికాంత్ భారతి, డాక్టర్ ధరమ్ తేజ, భరత్ ముని, మీరా గార్గి, సుచిత్ర తదితరులు పాల్గొన్నారు.

'లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు కుట్టు మెషిన్, ఇస్త్రీ పెట్టెల పంపిణీ'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత ఆదివారం జరిగిన డిస్ట్రిక్ట్ 9వ జిల్లా సంస్థాపన వేడుకల సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ జిల్లా స్థాయి సేవా కార్యక్రమం నిర్వహించింది. లయన్ జి.మాణిక్య రెడ్డి (క్లబ్ సర్వీస్ చైర్‌పర్సన్) 25 కుట్టు యంత్రాలు, 10 ఇస్త్రీ పెట్టెలు అందజేశారు. అంతర్జాతీయ, జీఎటీ, సీఏ, ఎండీలకు చెందిన ప్రముఖ నాయకులతో పాటు అనేక ఇతర ప్రముఖుల సమక్షంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.వృద్ధాశ్రమం కోసం లయన్ జి.మాణిక్య రెడ్డి ఒక ఎకరం భూమిని విరాళంగా ప్రకటించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ స్పందన రెండు పుస్తకాల ఆల్మారాలను స్పాన్సర్ చేసి సంబంధిత ప్రభుత్వ పాఠశాలలకు అందజేసింది. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, క్లబ్ ప్రెసిడెంట్ లయన్ డా.సి.కృష్ణవేణి ఈ అవకాశాన్ని కల్పించిన ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ డా.జి.బాబురావు, జిల్లా గవర్నర్ లయన్ వి.కృష్ణ ప్రసాద్, సభ్యులందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

'పక్షపాతం లేని ఛాయాచిత్రాల ద్వారా వాస్తవికతను బహిర్గతం చేయాలి'

- మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఫోటో జర్నలిస్టులు తమ పత్రికల్లో పక్షపాతం లేని ఛాయాచిత్రాల ద్వారా వాస్తవికతను బహిర్గతం చేయాలని, అదే విధంగా ఫోటోగ్రఫీ మాధ్యమం ద్వారా సామాజిక సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య కోరారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్టుల సంఘం మంగళ వారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శన-2024ను పొన్నాల లక్ష్మయ్య వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శక్తివంతమైన వార్త చిత్రాన్ని రూపొందించడంలో న్యూస్ ఫోటోగ్రాఫర్ పాత్ర కీలకమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్టుల సంఘం ప్రతి ఏటా నిర్వహించే న్యూస్ ఫోటో పోటీల, ఉత్తమ ఫోటో జర్నలిస్టుల పురస్కారం అందజేత నిర్వహణ బాధ్యతను పొన్నాల ఫౌండేషన్ తీసుకుంటుందని, అందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు ఫౌండేషన్ అందజేస్తుందని ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి వరకల యాదగిరి, తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.హరి, కోశాధికారి కర్ణకోటి అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులు నక్క శ్రీనివాస్, పి.మోహన చారి, సభ్యులు ఎస్.శ్రీధర్, వెంకటేష్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



ఏఐతో విప్లవాత్మక ప్రయాణం

భారతదేశంలో AIలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళలు ప్రస్తుతం 22శాతం మాత్రమే ఉన్నారు. అయితే మహిళలు నాయకత్వం వహిస్తున్న పరిశ్రమల్లో ఈ సంఖ్య పెంచేందుకు కృషి జరుగుతోంది. ఈ వెంచర్లు ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా దోహదపడటమే కాకుండా ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, సాంకేతిక రంగంలో చేరికను ప్రోత్సహించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. అలాంటి అసాధారణమైన మహిళా నాయకులే ప్రియా సింగ్, రిత్విక చౌదరి, కౌసంబి మంజిత... వారి సంచలనాత్మక ఆవిష్కరణలు పరిశ్రమలను మార్చివేస్తున్నాయి. మిలియన్ల మందికి స్ఫూర్తినిస్తున్న వారి గురించి మరిన్ని విశేషాలు...

ఛలో సహ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ ప్రియా సింగ్, అన్‌స్క్రిప్ట్ వ్యవస్థాపకురాలు, సీఈఓ రిత్విక చౌదరి, మాసన్ సహ వ్యవస్థాపకురాలు, సీపీఓ కౌసంబి మంజిత. వీరు తమ కొత్త ఆవిష్కరణలతో ఏఐ పరిశ్రమలో తమ కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. భారతదేశంలోని మహిళా పారిశ్రామికవేత్తల అపారమైన సామర్థ్యానికి వారి ప్రయాణం ఓ నిదర్శనం. తమ కెరీర్ పథాలు, వారి నిర్ణయాలను నడిపించే విలువలు, టెక్‌లో లింగ సమానత్వాన్ని పెంపొందించే వారి వ్యూహాలపై స్పష్టమైన దృక్కోణాలను అందిస్తున్నారు. తమ ఆవిష్కరణలను పెంపొందించడంలో పరిశోధనలు చేస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల పరివర్తన సామర్థ్యాన్ని అన్వేషిస్తున్నారు.

ప్రయాణాన్ని సులభం చేస్తూ...




ప్రియా సింగ్... విజయవంతమైన వెంచర్‌లను నిర్మించడంలో గొప్ప అనుభవమున్న వ్యాపరవేత్త ఈమె. స్టార్టప్‌లు, ఇంటర్నెట్ పరిశ్రమ, అభివృద్ధి రంగంలో ఆమె నైపుణ్యం క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కోవడంలోనూ కీలకంగా ఉంది. భారతదేశ ప్రజా రవాణా వ్యవస్థలోని అంతరాలను గుర్తించి, ఆ సమస్యల పరిష్కారమే తన లక్ష్యంగా ఛలో మొబిలిటీని స్థాపించారు.

'వివిధ సంస్థలతో నా వృత్తిని ప్రారంభించాను. భారతదేశంలోని ప్రముఖ ఆటోమోటివ్ పోర్టల్‌య CarWaleలో పనిచేసినపుడు మన రోడ్లు, పర్యావరణంపై ప్రైవేట్ వాహనాల ప్రభావం ఎలా ఉందో చూశాను. ఛలో ప్రారంభించడానికి ఇదే నా స్ఫూర్తి. ఛలోతో ప్రజా రవాణాలోని సమస్యను పరిష్కరించడానికి, లక్షలాది మంది బస్సు ప్రయాణాన్ని మెరుగుపరచడానికి సిద్ధమయ్యాం. బస్సు లైవ్ లొకేషన్, క్రౌడ్ లెవెల్ చూపించడానికి అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నాం. బస్సులలో డిజిటల్ చెల్లింపులను కూడా అందిస్తాం. ఫలితంగా ప్రయాణికులకు మెరుగైన సేవ లభిస్తుంది. రవాణా రంగంలో ప్రధానంగా పురుషుల ఆధిపత్యం ఎక్కువ. నేనూ ఆ సమస్యలను ఎదుర్కొన్నాను. ఓ మహిళగా నేను ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నా. అయితే ఈ సమస్యల పట్ల విభిన్నమైన, సమగ్ర దృక్పథం అవసరం. అయితే నాకు స్త్రీ పురుష బేధం కంటే సాంకేతికత ప్రధాన సవాలుగా మారింది. ఎందుకంటే ప్రజా రవాణా అనేది డిజిటల్ కేంద్రీకృతమైనది కాదు. ప్రయాణి కులు పాత ప్రయాణ పద్ధతులకు అలవాటు పడివున్నారు. లైవ్ బస్ ట్రాకింగ్, డిజిటల్ టికెటింగ్‌ను పరిచయం చేసిన తర్వాత కొంత ఇబ్బంది ఎదుర్కొన్నాం. తర్వాత ప్రజలు అర్థం చేసుకొని ప్రతిఘటన తగ్గింది. దాంతో మేము మరిన్ని ఆవిష్కరణలవైపు ఆలోచిస్తున్నాం. ఏఐ విప్లవాత్మక మార్పులు చేయగలదు. రైడర్‌ల కోసం రాక సమయాలు, సరైన మార్గాలు, వేగవంతమైన రవాణా ఎంపికలను అందించడం ద్వారా ప్రయాణాన్ని ఆప్టిమైజ్ చేయవచ్చు. ఏఐలో ఆవిష్కరణలు వేగంగా జరుగుతున్నాయి. మేము ప్రజా రవాణాను మెరుగుపరచడంపై దృష్టి పెట్టాం. కనుక సాంకేతిక పురోగతిలో ముందంజలో ఉండటం చాలా ముఖ్యం. దీనికోసం నిపుణులు, క్లయింట్లు, పెట్టుబడిదారులతో పటిష్టమైన సంబంధాలను ఏర్పరచుకుంటున్నాం. అలాగే కాన్ఫరెన్స్‌లు, వెబ్‌నార్లు, వర్క్‌షాప్‌లలో చురుగ్గా పాల్గొంటాం. మా జ్ఞానం, నైపుణ్యాలను మరింతగా పెంచుకోవడానికి సంబంధిత ఆన్‌లైన్ కోర్సులను అన్వేషిస్తాం' అంటూ ఆమె పంచుకున్నారు. ■

షాపింగ్ సొల్యూషన్...



కౌసంబి... ఈమె మాసన్ విజయానికి ఓ చోదక శక్తి. ఎన్నో టీమ్‌లకు నాయకత్వం వహిస్తున్నారు. భావోద్వేగ మేధస్సు కోసం విశేషంగా కృషి చేస్తున్నారు. అటు టొరంటోతో పాటు ఇటు బెంగుళూరులోనూ తన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 'నా చిన్న నాటి కొన్ని అనుభవాలు ఏఐపై పని చేసే ఆసక్తిని పెంచాయి. గత 18 ఏండ్లుగా, Paytm, Myntraతో డైనమిక్ ఇండియన్ స్టార్టప్ ఎకోసిస్టమ్‌లోకి ప్రవేశించడానికి ముందు ఆమె IBM కామర్స్, NCR Corp వంటి 500 కంపెనీలను కలిసి తన నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నారు. ఈ కార్పొరేట్ అనుభవం, వ్యవస్థాపక స్ఫూర్తి మాసన్‌తో వ్యవస్థాపించడానికి నన్ను సిద్ధం చేసింది. ఏఐ ఆధారిత షాపింగ్ సొల్యూషన్‌లను అభివృద్ధి చేయడంపై మాసన్ దృష్టి సారిస్తుంది. సాంకేతికత కస్టమర్ డిమాండ్‌ను సమర్థవంతంగా అర్థం చేసుకుంటాం. ఏఐ వంటి కొత్త రంగంలో లింగంతో సంబంధం లేకుండా అందరికీ ప్రత్యేకమైన సవాళ్లు ఉంటాయి. వాటిని ఎప్పటికప్పుడు అధిగమిస్తూ ఉండాలి. స్త్రీల నైపుణ్యాలపై మొదటి నుండి కొంత చిన్నచూపు ఉంది. అయితే సాంకేతికత మహిళలకు కొత్త అవకాశాలను అందిస్తోంది. దీని గురించి ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన కల్పించడం, విభిన్న దృక్కోణాలను ప్రభావితం చేయడం, ఏఐ పరిష్కారాలను ఎలా సృష్టించడం అనేది ఇక్కడ క్లిష్టమైన ప్రశ్నలు. వీటి సమాధానంపై దృష్టి పెడుతున్నాను. ఏఐ వంటి రంగంలో నిరంతర అభ్యాసం అవసరం. అందుకే మేము మాసన్‌లో పని చేసే బృంద సభ్యులో అభ్యాస సంస్కృతిని ప్రోత్సహిస్తాం. వ్యక్తిగత వృద్ధిని పెంచడానికి ఓపెన్ సోర్స్ కమ్యూనిటీలు, సంబంధిత ప్రోగ్రామ్‌లను ద్వారా వారిని శక్తివంతం చేస్తాం. పర్సనలైజ్డ్ షాపింగ్ అనుభవాలను సృష్టించడం నుండి డిజిటల్ కంటెంట్‌తో మనం ఎలా ఇంటరాక్ట్ అవుతామో విప్లవాత్మకంగా మార్చడం వరకు అనేక రంగాలకు ఏఐ సామర్థ్యాన్ని కలిగి ఉంది. 2030 నాటికి 72 బిలియన్ల పరిశ్రమగా మారుతుందని భావిస్తున్నారు' అంటూ ఆమె పంచుకున్నారు. ■



ఏఐ ఆధారిత వీడియోలు



రిత్విక... ఐఐటి ఖరగ్‌పూర్‌లో చదువుకున్న ఈమెకు కృత్రిమ మేధస్సు శక్తిని ఉపయోగించుకోవాలనే అభిరుచి అప్పుడే మొదలయింది. అక్కడ ఆమె ఏఐపై అనేక పరిశోధనలు చేశారు. అనేక పత్ర సమర్పణలు చేశారు. గ్రాడ్యుయేషన్ తర్వాత ఇంటెల్ ల్యాబ్స్‌లో రీసెర్చ్ సైంటిస్ట్‌గా చేరారు. అత్యంత సంక్లిష్టమైన పనులను సులభంగా చేయడంతో పాటు ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో ఏఐ నిజమైన శక్తిని ఆమె అర్థం చేసుకున్నారు. ఆ అనుభవంతోనే అన్‌స్క్రిప్ట్‌ని స్థాపించారు. అన్‌స్క్రిప్ట్‌లో కస్టమర్ సముపార్జన, కస్టమర్ సక్సెస్, ప్రోడక్ట్ మార్కెటింగ్, స్టాక్‌హోల్డర్ మేనేజ్‌మెంట్‌తో పాటు మరెన్నో అప్లికేషన్‌లతో ఏఐ సహాయంతో అధిక-నాణ్యత, అనుకూలీకరించిన వీడియోలను సునాయాసంగా రూపొందిస్తున్నారు. గ్లోబల్ దిగ్గజాలతో పాటు అనేక స్టార్టప్‌ల కోసం 18 ఏండ్లకుపైగా పని చేసిన అనుభవం ఉంది. 'ఈరోజు సాంకేతిక నైపుణ్యంతో సంబంధం లేకుండా వృత్తిపరమైన నాణ్యతతో కూడిన వీడియోలను సమర్థవంతంగా, తక్కువ ఖర్చుతో రూపొందించడానికి అన్‌స్క్రిప్ట్ కీలక పాత్ర పోషిస్తుంది. ఒక మహిళగా ఏఐ ఫీల్డ్‌ను నావిగేట్ చేయడం సవాళ్లతో కూడుకున్నది. కెరీర్ ప్రారంభంలో మా బృందాల్లో నేను ఏకైక మహిళను. నాయకత్వ స్థాయిలో మహిళల కొరత నన్ను నిరుత్సాహపరిచింది. ఏదేమైనప్పటికీ పెరుగుతున్న సపోర్ట్ గ్రూపులు, మెంటర్‌షిప్ ప్రోగ్రామ్‌లతో టెక్‌లో మహిళల కోసం సానుకూల మార్పు జరుగుతోంది. అన్‌స్క్రిప్ట్‌లో మేము ఇదే లక్ష్యం పెట్టుకున్నాం. సాంకేతిక రంగంలో మహిళలను నియమించుకోవడంలో సవాళ్లు కొనసాగుతున్నప్పటికీ మేము మహిళలనే ప్రోత్సహించాలని నిర్ణయించుకున్నాం. ఇది అచంచలమైన అంకితభావం అవసరమయ్యే డైనమిక్ ఫీల్డ్. దీనికి మహిళలు కచ్చితంగా సరిపోతారని నా నమ్మకం. మా అప్‌స్కిల్లింగ్ మొదటి అడుగు నాలెడ్జ్ గ్యాప్‌ను గుర్తించడం. అవసరమైన నైపుణ్యాలను గుర్తించడం. అలాగే స్థిరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి క్రమశిక్షణ చాలా ముఖ్యం. ఈ రంగానికి చాలా భవిష్యత్ ఉంది. ప్రత్యేకించి కళ, సంగీతం, వీడియో వంటి సృజనాత్మక రంగాలలో అవసరమైన అప్లికేషన్‌లను అందజేస్తున్నాం. ఏఐ పవర్డ్ వీడియో ప్రొడక్షన్‌లో అన్‌స్క్రిప్ట్ ముందంజలో ఉంది. ఖరీదైన, ఎక్కువ సమయం తీసుకునే సవాళ్లను పరిష్కరించడం ద్వారా పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది' అని ఆమె అంటున్నారు. ■

జోరువాన



నవతెలంగాణ-సిటీబ్యూరో/విలేకరులు

హైదరాబాద్ జంట నగరాల్లో సోమవారం రాత్రి నుంచి కురుస్తున్న వానతో బస్తీలు, కాలనీలు రోడ్లను వరద ముంచెత్తింది. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ నగరానికి వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పాఠశాలలకు మంగళవారం విద్యాశాఖ సెలవు ప్రకటించింది. భారీ వర్షాలకు మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి-బీబీనగర్ మండలాల మధ్య జూలూరు రుద్రవెల్లి బ్రిడ్జి పై నుంచి వరద ప్రవహిస్తుండటంతో అధికారులు, పోలీసులు ప్రజల రాకపోకలను బంద్ చేశారు. వాహనాలను కపురాయిపల్లి, పెద్దరావులపల్లి మీదుగా బీబీనగర్‌కు మళ్లించారు. బ్రిడ్జి వద్ద భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మోస్తరు వర్షం కురిసింది. శేరిలింగంపల్లి జోన్‌లోని మాదాపూర్ గచ్చిబౌలి, మియాపూర్, లింగంపల్లి ప్రాంతాల్లో వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయం కావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పలుచోట్ల డ్రయినేజీలు పొంగిపొర్లాయి. శేరి లింగంపల్లి జోన్ పరిధిలో జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి పర్యటించి, పరిస్థితిని సమీక్షించారు. గండిపేట, శంషాబాద్ ప్రాంతాల్లో రోడ్లపై గుంతల్లో నీరు నిల్వడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలంలో వాగులు పొంగాయి. కడిచర్ల గ్రామంలో వాగు పొంగి పొర్లడంతో పంట పొలాల్లోకి భారీగా వరద నీరు చేరింది. కొన్నిచోట్ల పైర్లు కొట్టుకుపోగా, పొలాలలో మట్టిదిబ్బలు ఏర్పడ్డాయి. సుమారు 50 ఎకరాలకు పైగా పత్తి, కంది, మొక్కజొన్న, కూరగాయ పంటలు నీటమునిగాయి.

గ్రామాల్లో నిలిచిన రాకపోకలు

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలంలో భారీ వర్షాలు కురిశాయి. వాగులూ వంకలు పొంగిపొర్లి గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయి. ఉత్తనూర్ గ్రామ సమీపంలో వాగు పొంగిపొర్లుతుండటంతో గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. భూంపూర్, టీటీదొడ్డి, సిందనూరు ప్రజలు ఇతర గ్రామాలకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. మంత్రాలయ రహదారి పనులు అసంపూర్తిగా ఉండటం.. కోలోని వాగు పొంగిపొర్లడంతో వాహనాలు నిలిచిపోయాయి. ఐజ సమీపంలో పెదబాబు వాగు ఉధృతంగా ప్రవహిస్తోం డటంతో కర్నూలు-రైచూర్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఐజ లోతట్టు ప్రాంతాలన్నీ జలమయ మయ్యాయి. ప్రభుత్వాస్పత్రి జలదిగ్బంధంలో ఉండిపోయింది. మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని కిష్టాపూర్ హల్దీ డ్యాం నిండి పొంగి పొర్లుతోంది. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని గొట్టి ముక్కుల గ్రామంలో అలిగే కిష్టమ్మ పెంకుటిల్లు సోమవారం రాత్రి వర్షానికి కూలిపోయింది.

జీహెచ్ఎంసీ అధికారుల అప్రమత్తం

భారీ వర్షాల నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని కావాల్సిన అన్ని చర్యలూ తీసుకుంటు న్నారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ ఆమ్రపాలి మంగళవారం ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలకు భరోసా కల్పించారు. అనంతరం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సందర్శించారు. రెండ్రోజులుగా కురుస్తున్న వర్షపాత వివరాలు, ఆయా బృందాల పనితీరును, కంట్రోల్ రూమ్ నుంచి నగరంలో వర్షాభావ పరిస్థితులపై ఆరా తీశారు. హుస్సేన్ సాగర్ నీటి మట్టం, లోతట్టు ప్రాంతాలు, నగరంలో గల చెరువుల పరిస్థితిని పరిశీలించారు. 24 గంటలు క్షేత్ర పరిధిలో అధికారులు, డీఆర్ఎఫ్, మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలను రంగంలోకి దించారు. జోనల్ కమిషనర్లతో వర్షాలపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

నిండుకుండలా హుస్సేన్‌సాగర్

హుస్సేన్‌సాగర్ నిండుకుండలా మారడం, కనీస నీటి మట్టం కంటే ఎక్కువగా వరద వచ్చిన నేపథ్యంలో స్లూస్ గేటును ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. ముసారాంబాగ్ వద్ద మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. దిగువ ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. అవసరమైతే జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయాలని నగర మేయర్, కమిషనర్ సూచించారు. చిన్నపిల్లలు, వృద్ధులు వర్షంలో బయటకు రాకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. హుస్సేన్ సాగర్ ఇన్‌ఫ్లో 1850 క్యూసెక్కులు కాగా, ఔట్ ఫ్లో 2100 క్యూసెక్కుల నీరును దిగువకు విడుదల చేస్తున్నారు.

వరదలో కొట్టుకుపోయి..

ముషీరాబాద్ ప్రేయర్ పవర్ చర్చి వద్ద నివాసముండే అరుణ్ కుమార్(45) రాత్రి ఆరు బయట అరుగుపై నిద్రిస్తుండగా భారీగా వరద ప్రవాహంలో ఆదర్శనగర్ వరకు కొట్టుకుపోయి మృతిచెందాడు. పంజాగుట్టలో సుఖ్‌నివాస్ అపార్ట్‌మెంట్ వద్ద షెడ్డుపై పిడుగు పడటంతో ఓ కారు ధ్వంసమైంది. మలక్‌పేట ప్రధాన రహదారి రైల్వే వంతెన కిందకు భారీగా వరదనీరు చేరింది. డబీర్‌పురా వద్ద వరద ప్రవాహంతో రాకపోకలు నిలిచిపోయాయి.

రాత్రంతా వాన.. పొద్దుగాల ఎండ

- ఇటు వర్షంతో.. అటు ఉక్కపోతతో జనం విలవిల
- వచ్చే మూడ్రోజులకూ వర్ష సూచన
- అక్కడక్కడా భారీ వర్షం కురిసే అవకాశం
- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో సోమవారం రాత్రి వర్షం దంచికొట్టింది. పొద్దస్తమానం ఎండ కూడా అదేస్థాయిలో తన ప్రతాపాన్ని చూపింది. యాదాద్రి భువనగిరి, జోగులాంబ గద్వాల, నారాయణపేట, హైదరాబాద్, మల్కాజిగిరి, వనపర్తి, హనుమకొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్లగొండ, నిజామాబాద్, రంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. ఇటు వర్షంతోనూ, అటు ఉక్కపోతనూ జనం విలవిలలాడిపోయారు. తెలంగాణ మీదుగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కొనసాగు తున్నాయి. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు వానలు, అక్కడక్కడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందనీ, ఆయా జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు కూడా వీస్తాయని వాతావరణ శాఖ ప్రధాన అధికారి డాక్టర్ నాగరత్న హెచ్చరించారు. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఆ జాబితాలో ఆదిలాబాద్, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, జనగాం, సిద్దిపేట, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలున్నాయి. 24న పై జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయి. జీహెచ్ఎంసీ పరిధిలో వచ్చే 48 గంటల పాటు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వాన పడొచ్చు. గరిష్ట ఉష్ణోగ్రతలు 31 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశముంది. మంగళవారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు రాష్ట్రంలో 306 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. మెదక్ జిల్లా శంకరంపేట మండల కేంద్రంలో అత్యధికంగా 7.9 సెంటీమీటర్ల వాన పడింది.

ఎంహెచ్ 23వ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డుల ప్రదానోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

ఈ అవార్డును అందుకున్నారని తెలిపారు. ఈసారి ఉభయ రాష్ట్రాల నుంచి దాదాపు 15 ఎంట్రీలు వచ్చాయన్నారు. వాటిలో ఆంధ్రజ్యోతి దినపత్రిక ఫీచర్స్ విభాగంలో సీనియర్ పాత్రికేయులుగా పనిచేస్తున్న కె.వెంకటేష్‌కు ఈ అవార్డు దక్కిందన్నారు. కె.వెంకటేష్ అనేక ఇంటర్వ్యూలు చేశారన్నారు. ముఖ్యంగా గ్రామీణ మహిళల సమస్యలు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల నుంచి కొందరిని ఇంటర్వ్యూలు చేశారన్నారు. ఏపీలో కుల నిర్మూలనా సంస్థ నేతలను ఇంటర్వ్యూలు చేశారన్నారు. ఒక జర్నలిస్టుగా కేవలం ఉపాధి కోసం కాకుండా సామాజిక చైతన్యంతో రచనలు, ప్రత్యేక ఆసక్తిని చూపారని.. కె.వెంకటేష్‌ను ఉత్తమ జర్నలిస్టుగా ఎంపిక చేశామని వివరించారు.

సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాని మోడీ, మలేషియా ప్రధాని డాటో సేరి అన్వర్ బిన్ ఇబ్రహం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. 'నేను మూడోసారి ప్రధానినయ్యాక మీకు స్వాగతం పలికే అవకాశం లభించినందుకు సంతోషిస్తున్నా. భారతదేశం, మలేషియా ఒక దశాబ్దపు భాగస్వామ్యాన్ని పూర్తి చేసుకున్నాయి. మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం మద్దతుతో ఇరు దేశాల భాగస్వామ్యంలో కొత్త శక్తి ఊపందు కుంటున్నది. ఐదేండ్లలో మలేషియా నుంచి భారత్‌కు పెట్టుబడులు ఐదు బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. మేము మా భాగస్వామ్యాన్ని సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి పెంచాలని నిర్ణయించు కున్నాము' అని ఆయన అన్నారు. 'మా సంబంధంలో మాకు మరింత సంభావ్యత ఉంది. ఫిన్‌టెక్, సెమీ కండక్టర్, ఏఐ, క్వాంటమ్ వంటి కొత్త సాంకేతిక రంగాలలో మేం మా సహకారాన్ని పెంచుకోవాలి. భారత దేశం యూపీఐ, మలేషియన్ పేనెట్‌లను లింక్ చేయడంపై మేం కృషి చేస్తాం' అని మోడీ అన్నారు.

మేం అధికారంలోకి రాగానే సచివాలయం చుట్టూ ఉన్న చెత్తనుఎత్తేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

అంటూ రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తొలిరోజే బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయం పరిసరాల్లోని చెత్తను తొలగిస్తామని స్పష్టం చేశారు. నీలాంటి ఢిల్లీ గులాం (బానిస)లకు తెలంగాణ ఆత్మగౌరవం అర్థం కాదని పేర్కొన్నారు. చిన్నపిల్లల ముందు చెత్త మాటలు మాట్లాడిన రేవంత్ నైజం, వ్యక్తిత్వం, ఆయన పెంపకాన్ని సూచిస్తున్నదని తెలిపారు. ఆయన ఇలాంటి మానసిక రుగ్మత నుంచి త్వరగా కోలుకోవాలంటూ ఎద్దేవా చేశారు.

సిద్దిపేటలో టెన్షన్... టెన్షన్

కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల పోటాపోటీ ర్యాలీలు

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలో కాంగ్రెస్ ర్యాలీ, బీఆర్ఎస్ సమావేశం సందర్భంగా టెన్షన్ వాతావరణం చోటుచేసుకుంది. రైతు రుణమాఫీ సందర్భంగా రైతు రుణమాఫీ అభినందన ర్యాలీని మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో పొన్నాల చౌరస్తా నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించాలనుకున్నారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంప్ కార్యాలయంలో రైతు రుణమాఫీ కాని వారిని గ్రామ స్థాయిలో సందర్శించేందుకు పర్యటనపై కార్యాచరణ సమావేశం బీఆర్ఎస్ నాయకులు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు. కాగా, కొన్ని రోజుల కిందట హరీష్ రావు రాజీనామా చేయాలని ఫ్లెక్సీలు వెలవడం, వాటిని తొలగించాలని బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకొని, ఇరు గ్రూపులపై కేసులు నమోదయ్యాయి. ఈ సమయంలో మైనంపల్లి ర్యాలీ, బీఆర్ఎస్ నాయకుల సమావేశం సిద్దిపేటలో టెన్షన్ వాతావరణాన్ని నెలకొల్పింది. 2000 మంది పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

రియాల్టీకి రియల్ సపోర్ట్

రాష్ట్రాభివృద్ధిలో మీరంతా భాగస్వాములే
క్రెడాయ్ స్టేట్‌కాన్-2024లో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి భరోసా

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వపరంగా పూర్తి సహాయ, సౌకర్యాలు అందిస్తామని మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి భరోసా ఇచ్చారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) ఆధ్వర్యంలో మంగళవారంనాడిక్కడి హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లో 'తెలంగాణ గోయింగ్ గ్లోబల్' అంశంపై స్టేట్‌కాన్-2024 పేరుతో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో క్రెడాయ్ సభ్యులు హాజరైన ఈ సదస్సును మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక అభివృద్ధి పథకాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ, మూసీ రివర్ ఫ్రంట్ వంటి అనేక ప్రాజెక్టులు దీనిలో ఉన్నాయని వివరించారు. గతంలో ఔటర్ రింగ్‌రోడ్డును మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నిర్ణీత గడువులో నిర్మించారనీ, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు చేపట్టిన పనుల్ని కొనసాగిస్తూ, మరో స్టేజ్‌కు తీసుకెళ్లారని గుర్తుచేశారు. ముచ్చెర్లలో ఫోర్త్ సిటీ నిర్మాణం చేపడుతున్నామనీ, రాజధానికి దక్షిణభాగంలోనూ అభివృద్ధి జరగాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో తెలంగాణ బిల్డర్లు భాగస్వాములేననీ, వారికి తామంతా 24 గంటలు అందుబాటులో ఉంటామని చెప్పారు. అభివృద్ధిని ఒకే ప్రాంతంలో కేంద్రీకృతం చేయబోమన్నారు. రియల్టర్ల సమస్యల్ని తప్పకుండా ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రానికి పెద్ద సంఖ్యలో విదేశీ పెట్టుబడులు వస్తున్నాయనీ, వాటి విస్తరణలో రాష్ట్ర బిల్డర్ల పాత్ర ప్రముఖంగా ఉంటుందని చెప్పారు. పరిశ్రమలు, శిక్షణా సంస్థలు వస్తే, దాని చుట్టూ నివాస గృహాలు వస్తాయనీ, వాటిని నిర్మించి, ప్రజలకు అందించాల్సిన బాధ్యత క్రెడాయ్ వంటి సంస్థలపై ఉంటుందని అన్నారు. కార్యక్రమానికి క్రెడాయ్ తెలంగాణ శాఖ చైర్మెన్ మురళీకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఆ సంస్థ అధ్యక్షులు ఈ ప్రేంసాగర్‌రెడ్డి, ఎలక్టెడ్ ప్రెసిడెంట్ కే ఇంద్రసేనారెడ్డి, కార్యదర్శి జీ అజయ్ కుమార్, ఉపాధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, బీ పాండురంగారెడ్డి, యూత్‌వింగ్ కోఆర్డినేటర్లు సీ సంకీర్త్, ఆదిత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు ఐఏఎస్‌లు బదిలీ

(మొదటిపేజీ తరువాయి)

ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్, అర్బన్ డెవలప్ మెంట్ ముఖ్య కార్యదర్శి దానకిషోర్‌కు, మూసీ అభివృద్ధి కార్పొరేషన్ ఎమ్‌డీగా, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఎమ్‌డీగా సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) జాయింట్ కమిషనర్‌గా కోట శ్రీ వాస్తవ, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా చహత్ బాజ్‌పాయ్, హైదరాబాద్ జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా మయాంక్ మిత్తల్‌ను బదిలీ చేసింది.

తిట్లే పరమావధా?

(మొదటిపేజీ తరువాయి)

వివాదాస్పదమయ్యాయి. ప్రతిగా రేవంత్ చేసిన వ్యాఖ్యలు మరింత వేడి రాజేశాయి. అట్నుంచి కేటీఆర్...'మేం అధికారంలోకి రాగానే సచివాలయం చుట్టుపక్కలున్న చెత్తను ఏరిపారేస్తాం...' అంటూ వ్యాఖ్యానించటంపై ముఖ్యమంత్రి భగ్గుమన్నారు. 'రాజీవ్ విగ్రహంపై చెయ్యి వెయ్యండి చూస్తాం...' అంటూ ఆయన హెచ్చరించారు.

మొత్తం మీద సీఎం రేవంత్, ఆయన మంత్రివర్గ సహచరులు చేస్తున్న వ్యాఖ్యలు, ప్రతిగా మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్, ఇతర బీఆర్ఎస్ నేతలు చేస్తున్న కామెంట్లు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. ఇలాంటి చర్చల ద్వారా రైతు రుణమాఫీ, రైతు భరోసా తదితర వైఫల్యాల నుంచి బయటపడేందుకు అధికార పార్టీ ప్రయత్నిస్తుండగా, అన్ని ఎన్నికల్లో ఓడిపోయి తీవ్ర నైరాశ్యంలో ఉన్న క్యాడర్‌ను కాపాడుకునేందుకే బీఆర్ఎస్ నేతలు ఈ రకమైన పద్ధతులను అనుసరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అర్థవంతమైన చర్చలు, సహేతుకమైన సూచనలైతే ఫరవాలేదుగానీ... అవి దూషణ భాషణల స్థాయి నుంచి వ్యక్తిగత విమర్శలు, బూతుపురాణాల వరకూ వెళ్లటం శోచనీయం. ప్రజలు తమకిచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని పరిపాలన సాగించాల్సిన కాంగ్రెస్, ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టటం ద్వారా నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్రను పోషించాల్సిన బీఆర్ఎస్...'ఇలా మాటల గారడీ'లతో జనాన్ని ఏమార్చటం తగదని పలువురు సూచిస్తున్నారు. ఈ సూచనలు, సలహాలను ఆ రెండు పార్టీలు పాటిస్తాయా? లేదా? అన్నది వేచి చూడాలి.

రాజీవ్ విగ్రహాన్ని టచ్ చేయండి చూస్తా

అధికారం పోయినా బీఆర్ఎస్ నేతలకు అహంకారం తగ్గలే

- తాగుబోతులు, దొంగల విగ్రహాలకు సచివాలయం వద్ద స్థానం లేదు
- దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన ఘనత ఆయనదే : రాజీవ్‌గాంధీ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర సచివాలయం వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తే తాము అధికారంలోకి రాగానే తొలగిస్తామంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని నిర్మిస్తున్నామనీ దమ్ముంటే టచ్ చేయండి చూస్తా అని హెచ్చరించారు. అధికారం పోయినా బీఆర్ఎస్ నేతలకు అహంకారం తగ్గలేదని విమర్శించారు. మంగళవారం హైదరాబాద్ పంజాగుట్టలో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి సీఎం రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. మాజీ ఎంపీ వి హనుమంతరావు అధ్యక్షతన రాజీవ్‌గాంధీ జయంతి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. 'ఎవడికైనా చేతనైతే రాజీవ్ గాంధీ విగ్రహం ముట్టుకోండి. ముడితే చెప్పు తెగే దాకా కొడుతాం. రాజీవ్ విగ్రహం ఎవరు ముడుతారో, ఎప్పుడు ముడుతారో చెబితే మా జగ్గారెడ్డిని పంపిస్తాం. తాగుబోతులు, దొంగల విగ్రహాలకు సచివాలయం ముందు స్థానం లేదు. తొందరలోనే రాజీవ్ విగ్రహాన్ని ఆవిష్కరించుకుందాం. పండగ వాతావరణంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందాం. ఆయన విగ్రహాన్ని పెడతామంటే తొలగిస్తామని కొందరు సన్నాసులు అంటున్నారు. అధికారం పోయినా బలుపు తగ్గలేదు. బలుపును తగ్గించే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటారు. వాళ్లయ్య విగ్రహం పెట్టుకోవాలని కేటీఆర్ అనుకుంటున్నారు. ఆయన పోయేదెప్పుడు? విగ్రహాన్ని పెట్టేదెప్పుడు. ఉద్యమం ముసుగులో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారు. తాగుబోతు సన్నాసి విగ్రహం సెక్రెటేరియట్ ముందు పెడతారా?. తెలంగాణను దోచుకున్న దొంగ విగ్రహం పెట్టాలా' అని ప్రశ్నించారు. దేశంలో విప్లవాత్మక మార్పులకు మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. పొద్దున లేస్తే తాగేవాడి విగ్రహాన్ని సెక్రెటేరియట్ ముందు పెడుతారా? అని ప్రశ్నించారు. నీ అయ్య విగ్రహం కోసం రాజీవ్ విగ్రహాన్ని తొలగించాలని అంటావా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అధికారంలోకి వస్తే అని మాట్లాడుతు న్నారు. బిడ్డా.. మీకు అధికారం ఇక కలే. ఇక మీరు చింతమడకకే పరిమితం' అని హెచ్చరించారు. పదేండ్లు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టని వాళ్లు ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. డిసెంబర్ 9న సచివాలయం లోపల తెలంగాణ విగ్రహం ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. మా చిత్తశుద్ధిని ఏ సన్నాసి శంకించనవసరం లేదన్నారు. విచక్షణ కోల్పోయి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం బీఆర్ఎస్ నేతలను సామాజిక బహిష్కరణ చేస్తుందని హెచ్చరించారు. పంచాయతీరాజ్ వ్యవస్థలు రాజీవ్‌గాంధీ హయాంలోనే బలోపేతమయ్యాయని తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని రాష్ట్రంలో ప్రారంభిస్తామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను యంగ్ ఇండియా రెసిడెన్షియల్ అకాడమీలుగా మారుస్తామని ప్రకటించారు. దేశ యువతకు రాజీవ్‌గాంధీ స్ఫూర్తి అన్నారు. విప్లవాత్మక చైతన్యానికి కారణమని తెలిపారు. ఇండియా ప్రపంచంతో పోటీ పడుతుందని గుర్తించింది మొదట రాజీవ్ గాంధీయేనన్నారు. టెక్నాలజీ మాత్రమే కాక సామాజిక చైతన్యం ఉన్న వ్యక్తి రాజీవ్‌గాంధీ అన్నారు. దేశ సమగ్రత కోసం రాజీవ్ ప్రాణత్యాగం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒలింపిక్స్‌లో చిన్న దేశం సౌత్ కొరియా కంటే ఇండియా ప్రదర్శన పేలవంగా ఉందని తెలిపారు.


సెక్రెటేరియట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

- స్థల పరిశీలన చేసిన సీఎం

సచివాలయం ఆవరణలోడిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం స్థల పరిశీలన చేశారు. ఆ విగ్రహానికి తెలంగాణ అధికార పీఠమైన సెక్రటేరియట్ సముచితమైన స్థానమని ఆయన స్పష్టం చేశారు. రాజీవ్ గాంధీ జయంతి వేడుకల సందర్భంగా మరోసారి తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు అంశాన్ని ఆయన ప్రస్తావించారు. విగ్రహ ఏర్పాటు, స్థలం, ఏరియా డిజైన్ ప్రణాళికలపై అధికారులతో సీఎం చర్చించారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా విగ్రహం ఉండాలని సూచించారు. పూర్తి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

వినేశ్‌కు రూ.4కోట్లు

- మను భాకర్, నీరజ్ చోప్రాకు కూడా..
- హర్యానా ప్రభుత్వం భారీ నజరానా





ఛత్తీస్‌గడ్: పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ విభాగంలో పతకం చేజారిన వినేశ్ ఫోగాట్‌తోపాటు పతకాలు సాధించిన అథ్లెట్లందరికీ హర్యానా ప్రభుత్వం భారీ నజరానా ప్రకటించింది. ఈమేరకు హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ ఎక్స్‌లో అథ్లెట్లకు అందజేయనున్న నగదు పురస్కారాల వివరాలను మంగళవారం వెల్లడించారు. ఇందులో భాగంగా షూటర్ మను భాకర్‌కు రూ.5కోట్లు, జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాకు రూ.4కోట్లు అందజేయనున్నట్లు, వినేశ్ ఫోగాట్‌కు రూ.4కోట్లు అందజేయనున్నట్లు వెల్లడించారు. అలాగే కాంస్య పతకాలు సాధించిన అమన్ సెహ్రావత్, సరబ్‌జ్యోత్ సింగ్‌లకు రూ.2.5కోట్లు చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. పారిస్ ఒలింపిక్స్‌కు ముందు హర్యానా ప్రభుత్వం స్వర్ణ పతకం సాధించిన అథ్లెట్లకు రూ.6కోట్లు, రజత పతకం సాధించిన వారికి రూ.4కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి రూ.2.5కోట్లు అందజేయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. పారిస్ ఒలింపిక్స్‌కు 117మంది అథ్లెట్లతో వెళ్లిన భారత బృందం ఒక రజత పతకం సహా ఐదు కాంస్యాలతో ఆరు పతకాలు సాధించిన సంగతి తెలిసిందే.

విస్సేర్ ఒక్క ఓవర్‌లో 39 పరుగులు

యువరాజ్ సింగ్ రికార్డు బ్రేక్



దుబాయ్: టి20 క్రికెట్‌లో 17ఏళ్ల క్రితం యువరాజ్ సింగ్ నెలకొల్పిన ప్రపంచ రికార్డును తాజాగా సమోవా క్రికెటర్ బ్రేక్ చేశాడు. వనాటుతో మంగళవారం జరిగిన ఈ మ్యాచ్‌లో సమోవా బ్యాటర్ డారియస్ విస్సేర్.. ఒక ఓవర్‌లో ఏకంగా 39పరుగులు కొట్టి యువరాజ్ రికార్డును బ్రేక్ చేశాడు. దీంతో టి20లో ఒక్క ఓవర్‌లోనే అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా విస్సేర్ రికార్డుపుటల్లోకెక్కాడు. తొలి మూడు బంతుల్లో మూడు సిక్సర్లు కొట్టిన విస్సేర్.. ఆ తర్వాత రెండు నోబాల్స్ పడ్డాయి. ఇక నాలుగో లీగల్ డెలివరీలికి మరో సిక్సర్ కొట్టాడు. అయిదో బంతిని డాట్ బాల్‌గా వేశాడు. కానీ ఆ తర్వాత మూడో నో బాల్‌ను మరో సిక్సర్‌గా మలిచాడు విస్సేర్. ఆ తర్వాత చివరి బంతిని కూడా సిక్సర్‌గా కొట్టాడు. దీంతో అంతర్జాతీయ టి20 క్రికెట్‌లో సెంచరీ కొట్టిన తొలి సమోవా క్రికెటర్‌గా విస్సేర్ నిలిచాడు. విస్సేర్ ఇన్నింగ్స్‌లో మొత్తం 14 సిక్సర్లు ఉన్నాయి. 62 బంతుల్లో అతను 132 రన్స్ చేశాడు. దీంతో ఈ టోర్నీలో సమోవా జట్టు రెండో విజయాన్ని నమోదు చేసింది. ఐసిసి పురుషుల టి20 ప్రపంచకప్ సబ్ రీజినల్ ఈస్ట్ ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. 2026లో టీ20 వరల్డ్‌కప్ కోసం క్వాలిఫై అయ్యేందుకు ఆ జట్టు ప్రయత్నిస్తోంది. 2007 ఐసిసి టి20 ప్రపంచకప్‌లో ఇంగ్లండ్ పేసర్ స్టువార్ట్ బ్రాడ్ బౌలింగ్‌లో యువరాజ్ సింగ్ ఆరు సిక్సర్లు కొట్టి తొలుత రికార్డు పుటల్లోకెక్కగా.. ఆ రికార్డును 2021లో కీరన్ పోలార్డ్, 2024లో నికోలస్ పూరన్, దీపేంద్ర సింగ్ సమం చేశారు.

యుఎఇ వేదికగా మహిళల టి20 ప్రపంచకప్ : ఐసిసి



దుబాయ్: 2024 మహిళల టి20 ప్రపంచకప్ టోర్నమెంట్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యుఎఇ) వేదికగా జరగనుంది. ఈ విషయాన్ని అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. 'బంగ్లాదేశ్ క్రికెట్‌బోర్డు(బిసిబి) మెగా ఈవెంట్‌కు ఆతిథ్యమివ్వాల్సి ఉండగా.. ఆతిథ్యంపై వెనక్కి తగ్గడం సిగ్గుచేటని ఐసిసి ఎగ్జిక్యూటివ్ జియోఫ్ అల్లార్డిస్ ఆ ప్రకటనలో వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం 9వ ఎడిషన్ టి20 మహిళల ప్రపంచకప్ బంగ్లాదేశ్‌లో జరగాల్సి ఉండగా.. అక్కడ నిర్వహించడం సాధ్యం కాకపోవడంతో ఐసిసి తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. టి20 మహిళల ప్రపంచకప్ మార్పుకు తొలుత శ్రీలంక, భారత్‌లను నిర్వహించమని కోరినా.. ఆ రెండు దేశాలు సుముఖంగా లేకపోవడంతో ఐసిసి తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 3నుంచి 20వరకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా ఈ టోర్నమెంట్ జరగనుంది.

ఐపిఎల్ ఒక్క సీజన్ లాభం రూ.5 వేల కోట్లు

ముంబయి : ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్) 2023 సీజన్ లాభం 5వేల కోట్లు. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బిసిసిఐ) మంగళవారం ఎక్స్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. 16వ సీజన్‌తో బిసిసిఐకి రికార్డు స్థాయిలో రూ.5,120 కోట్ల లాభం వచ్చిందని, పదిహేనో సీజన్ ఆదాయంలో పోల్చి చూస్తే సుమారు 116 శాతం పెంపుదల కనిపించినట్లు బిసిసిఐ పేర్కొంది. బిసిసిఐ తాజాగా 2022-23 వార్షిక నివేదిక విడుదల చేసింది. అందులో ఐపిఎల్ నిర్వహణ వ్యయం ఎంత మేర పెరిగింది? అనేది కూడా పేర్కొంది. గతంతో పోల్చితే మెగా టోర్నీ జరిపేందుకు 66 శాతం అదనంగా ఖర్చు పెడుతున్నట్లు బిసిసిఐ తెలిపింది. 16వ సీజన్ కోసం సుమారు రూ.6,648 కోట్లు వెచ్చించినట్లు బోర్డు వెల్లడించింది. ప్రపంచంలోనే సంపన్న క్రికెట్ బోర్డు అయిన బిసిసిఐ పాలిట ఐపిఎల్ బంగారు బాతులా మారింది. 2008లో తొలి సీజన్‌తో ఆరంభం.. టీవీ ప్రసార, మీడియా హక్కులు, ప్రకటనలు, ఫ్రాంచైజీలు చెల్లించే సొమ్ము.. ఇలా ప్రతి సీజన్‌లో బిసిసిఐకి కోట్లాది రూపాయలు వస్తున్నాయి. సీజన్ సీజన్‌కు ఐపిఎల్ క్రేజ్ పెరగడం కూడా బిసిసిఐ ఖజానాను నింపుతోంది. 2024 18వ సీజన్‌కు ముందు ఐపిఎల్ మెగా వేలం జరుగనుంది.

నవచిత్రం


ఆయ్ ఫన్ ఫెస్టివల్‌లో తండేల్ టీమ్ సందడి



నార్నే నితిన్, నయన్ సారిక హీరో, హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'ఆయ్'. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ చిత్రం ఈనెల 15న రిలీజైంది. తొలి ఆట నుంచే ఈ ఫన్ ఎంటర్‌టైనర్ ప్రేక్షకాదరణతో పాజిటివ్ టాక్ తెచ్చుకుని థియేటర్స్‌లో సందడి చేస్తోంది. ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలతో పాటు సినీ సెలబ్రిటీలు సైతం 'ఆయ్' సినిమాను చూసి అద్భుతమంటూ చిత్ర యూనిట్‌ను అభినందిస్తున్నారు. ఇప్పటికే హీరో ఎన్టీఆర్ చిత్ర యూనిట్‌ను ప్రత్యేకంగా కలిసి. విషెష్ అందించారు. ఇప్పుడు 'ఆయ్' ఫన్ ఫెస్టివల్‌లో మరో క్రేజీ టీమ్ కూడా జాయిన్ అయ్యింది. అదే 'తండేల్' టీమ్. అక్కినేని నాగ చైతన్య, సాయి పల్లవి ఈ సినిమాను ప్రత్యేకంగా వీక్షించి, చిత్ర యూనిట్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగ చైతన్య, సాయి పల్లవి, నిర్మాత బన్నీ వాస్, దర్శకుడు అంజి కె.మణిపుత్ర, అంకిత్ కొయ్య, రాజ్ కుమార్ కసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తొలి ఆట నుంచి మంచి మౌత్ టాక్‌తో వరుసగా షోలు, స్క్రీన్లు పెరుగుతూ వస్తున్నాయి. ఈ సినిమా చూసి ఓ చక్కని సినిమాను చూశామనే ఫీలింగ్‌తో ప్రేక్షకులు బయటకు వస్తున్నారు. ప్రేక్షకుల నుంచి వస్తున్న ఈ అద్భుత ఆదరణపై చిత్రయూనిట్ ఆనందం వ్యక్తం చేస్తోంది. మొదటి రోజు అరవై లక్షల గ్రాస్ వస్తే.. నాలుగో రోజుకి 2.2కోట్ల గ్రాస్ వచ్చింది. తొలిరోజుతో పోల్చితే మూడు వందల రెట్లు ఎక్కువగా వసూళ్లు వచ్చాయి. ఇలా రోజు రోజుకి సినిమా కలెక్షన్స్ పెరుగుతుందంటే సినిమాకు ఉన్న ఆదరణేంటో అర్థం చేసుకోవచ్చు.

అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మాతలుగా గోదావరి బ్యాక్‌డ్రాప్‌లో ఫన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపొందింది. అంజి కె.మణిపుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అయ్యారు.



దీపావళి కానుకగా లక్కీ భాస్కర్ విడుదల

'మహానటి', 'సీతారామం' వంటి ఘన విజయాలను సొంతం చేసుకున్న తర్వాత హీరో దుల్కర్ సల్మాన్ 'లక్కీ భాస్కర్' అనే మరో వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు.

ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.

దుల్కర్ సల్మాన్ అభిమానులు మాత్రమే కాకుండా సినీ ప్రేమికులు సైతం ఈ సినిమా విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దానికి తోడు ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన 'శ్రీమతి గారు' గీతం, టైటిల్ ట్రాక్‌తో పాటు, టీజర్ విశేషంగా ఆకట్టుకోవడంతో ప్రేక్షకులలో సినిమా మీద అంచనాలు మరింత పెరిగాయి. ఇక ఈ చిత్రాన్ని మొదట సెప్టెంబర్ 7వ తేదీన విడుదల చేయాలని నిర్మాతలు భావించారు. అయితే ఇప్పుడు దీపావళి పండుగ కానుకగా విడుదల చేయాలని డిసైడ్ అయ్యారు. దీపావళి సందర్భంగా ఈ చిత్రం అక్టోబర్ 31న థియేటర్లలోకి వస్తుందని నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు.

వెండితెరపై ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందించడం కోసం, డబ్బింగ్ సహ అన్ని సాంకేతిక విభాగాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పని చేస్తున్నట్లు తెలిపింది. పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతున్న ఈ చిత్రాన్ని ప్రతి భాషలో మాతృ భాష అనుభూతిని అందించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

కళా దర్శకుడు బంగ్లాన్ ఈ చిత్రం కోసం 80ల నాటి ముంబయిని పునర్నిర్మించారు. ఈ చిత్రంలో ఆయన అద్భుత పనికి అవార్డులు అందుతాయని నిర్మాతలు నమ్మకంగా ఉన్నారు. ఛాయాగ్రాహకుడు నిమిష్ రవి కెమెరా పనితనం దర్శకుని ఊహకు ప్రాణం పోసింది. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ చిత్రానికి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. మరో జాతీయ అవార్డు గ్రహీత జీవీ ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

అల్లు అర్జున్, సుకుమార్ ముఖ్య అతిథులుగా..



సుకుమార్



అలు అర్జున్

ఎటువంటి పాత్రలోనైనా జీవించగల విలక్షణ నటుడు రావు రమేష్. ఆయన హీరోగా రూపొందిన సినిమా 'మారుతి నగర్ సుబ్రమణ్యం'. లక్ష్మణ్ కార్య దర్శకత్వంలో పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ పతాకాలపై బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మించారు. దర్శకుడు సుకుమార్ సతీమణి తబిత సమర్పణలో ఈనెల 23న థియేటర్లలో విడుదల అవుతోంది.

ఈ సినిమా శుక్రవారం విడుదల కానున్న సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహిస్తున్నారు. అభిమానులు, ప్రేక్షకుల సమక్షంలో భారీ ఎత్తున నిర్వహించనున్న ఆ కార్యక్రమానికి హీరో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. అల్లు అరవింద్ కుమారుడినని, అల్లు అర్జున్ తన అన్నయ్య అని భావించే యువకుడిలా 'మారుతి నగర్ సుబ్రమణ్యం'లో రావు రమేష్ తనయుడి పాత్ర ఉంటుందని, అందులో అంకిత్ కొయ్య నటించారని దర్శకుడు లక్ష్మణ్ కార్య తెలిపారు. అల్లు అర్జున్ బ్లాక్ బస్టర్ సినిమాల్లో సన్నివేశాలను రీ క్రియేట్ చేస్తూ 'మేడం సార్ మేడం అంతే' పాటను తెరకెక్కించామని ఆయన చెప్పారు.

రావు రమేష్, ఇంద్రజ, అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, హర్షవర్ధన్, అజయ్, అన్నపూర్ణమ్మ ప్రవీణ్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి సాహిత్యం: చంద్రబోస్, భాస్కరభట్ల, కళ్యాణ్ చక్రవర్తి, ఆర్ట్ డైరెక్షన్: సురేష్ భీమంగని, ఎడిటర్: బొంతల నాగేశ్వర్ రెడ్డి, సినిమాటోగ్రఫీ: ఎంఎన్ బాల్ రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్: శ్రీహరి ఉదయగిరి, క్రియేటివ్ హెడ్: గోపాల్ అడుసుమల్లి, సహ నిర్మాతలు: రుషి మర్ల, శివప్రసాద్ మర్ల, నిర్మాతలు: బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య, కథ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్, డైరెక్షన్: లక్ష్మణ్ కార్య.

దసరా బరిలో శ్రీ శ్రీ శ్రీ రాజావారు



నార్నే నితిన్, సంపద

'మ్యాడ్, ఆయ్' లాంటి యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రాల హిట్స్‌తో హీరో నార్నే నితిన్ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ప్రస్తుతం ఆయన 'శతమానం భవతి' దర్శకులు సతీష్ వేగేశ్న దర్శకత్వంలో 'శ్రీ శ్రీ శ్రీ రాజావారు' చిత్రంలో నటిస్తున్నారు. ఆయన సరసన సంపద హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ వేధాక్షర మూవీస్ పతాకంపై చింతపల్లి రామారావు నిర్మించారు. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం దసరా కానుకగా ప్రేక్షకులకు ముందుకు రానుంది.

ఈ సందర్భంగా నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ, 'మా చిత్ర హీరో నార్నే నితిన్ ఇటీవల మంచి ఫీల్ గుడ్, యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ మూవీస్‌తో వరుస విజయాలు అందుకుంటున్నారు. వీటికి భిన్నంగా మా సినిమా ఉంటుంది. పూర్తి కమర్షియల్ ఫార్మాట్‌లో భారీ తారాగణంతో దర్శకుడు సతీష్ వేగేశ్న తెరకెక్కించారు. ఎన్టీఆర్ ఎంతో మెచ్చి... ఈ కథను ఎంపిక చేశారు. ఆయన అంచనాల మేరకు దర్శకుడు ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీపడకుండా తెరకెక్కించారు. కచ్చితంగా ఈ దసరాకి నార్నే నితిన్ ఖాతాలో 'ఆయ్, మ్యాడ్' తరహాలో హ్యాట్రిక్ హిట్ పడుతుందని నమ్ముతున్నాం' అని అన్నారు.

భిన్న కథతో ఉత్సవం



రెజీనా కసాండ్రా, దిలీప్ ప్రకాష్

దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఇంపాక్ట్ ఫుల్ తెలుగు డ్రామా 'ఉత్సవం'. అర్జున్ సాయి దర్శకత్వం వహిస్తున్నారు. హార్న్‌బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

మంగళవారం ఈ సినిమా నుంచి మ్యారేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్ సాంగ్‌ని రిలీజ్ చేశారు. అనూప్ రూబెన్స్ ఈ పాటని బ్యూటీఫుల్ సిగ్నేచర్ మెలోడీగా కంపోజ్ చేశారు. ట్యూన్ విన్నవెంటనే కనెక్ట్ అయ్యేలా ఉండటం విశేషం. సాంగ్ టైటిల్‌కి తగ్గటే మ్యారేజ్ వైబ్‌తో ఆర్కెస్ట్రారైజేషన్ అద్భుతంగా ఉంది.

అనంత శ్రీరామ్ రాసిన లిరిక్స్ ఈ పాటకు మరింత ఆకర్షణ తీసుకొచ్చాయి. అర్మాన్ మాలిక్ తన వోకల్స్‌తో మెస్మరైజ్ చేశాడు. ఈ సాంగ్‌లో లీడ్ పెయిర్ దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా కెమిస్ట్రీ బ్యూటీఫుల్‌గా ఉంది.

ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, నాజర్, రాజేంద్ర ప్రసాద్, బ్రహ్మానందం, అలీ, ప్రేమ, ఎల్.బి. శ్రీరామ్, అనీష్ కురువిల్లా, ప్రియదర్శి, ఆమని, సుధ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఇప్పటివరకు వచ్చిన సినిమాలతో పోలిస్తే పూర్తి భిన్నమైన కథతో ఈ చిత్రం రూపొందింది. సెప్టెంబర్ 13న ఈ సినిమా విడుదల కానుంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఏపీ, తెలంగాణలో గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: అర్జున్ సాయి, నిర్మాత: సురేష్ పాటిల్, సంగీతం: అనూప్ రూబెన్స్, సాహిత్యం: వనమాలి, భాస్కరభట్ల, అనంత శ్రీరామ్, గాయకులు: అనురాగ్ కులకర్ణి, కైలాష్ ఖేర్, అర్మాన్ మాలిక్, విజయ్ ప్రకాష్, పెంచల్ దాస్, రామ్ మిరియాల, ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు, డీఓపీ: రసూల్ ఎల్లోర్, డైలాగ్స్:రమణ గోపిశెట్టి, మ్యూజిక్ లేబుల్: లహరి మ్యూజిక్.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

ఒఎన్‌జిసికి మేఘా అత్యాధునిక డ్రిల్లింగ్ రిగ్ సరఫరా



హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని ఒఎన్‌జిసికి మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) అత్యాధునిక ఆయిల్ డ్రిల్లింగ్ రిగ్‌ను అందించింది. రెండువేల అశ్వశక్తి సామర్థ్యంతో హైడ్రాలిక్ ఆయిల్ డ్రిల్లింగ్ రిగ్ (సి3బిఆర్1 ఎన్‌జి 2000-5)ను రాజమండ్రిలోని ఒఎన్‌జిసి చమురు క్షేత్రంలో విజయవంతంగా ఏర్పాటు చేసినట్లు ఎంఇఐఎల్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. "ఇది రాజమండ్రి అసెట్‌లో ఒఎన్‌జిసి కోసం తాము ఏర్పాటు చేసిన మూడవ రిగ్ అని పేర్కొంది. ఈ అత్యాధునిక రిగ్ 6000 మీటర్ల లోతువరకు తవ్వగగుతుంది. అధిక పీడనాలు, ఉష్ణోగ్రతలు ఉన్న సందర్భాలలో కూడా సమర్థవంతంగా, ప్రమాద రహితంగా పనిచేస్తుంది. ఐదు వేల పిఎస్‌ఐ వరకు పీడనాన్ని తట్టుకునే ఈ రిగ్ బ్లో ఔట్ ప్రివెంటర్ తో కూడి ఉండడం దీని ప్రత్యేకత. ఇది సంప్రదాయ రిగ్‌లతో పోలిస్తే ఎక్కువ భద్రత, తక్కువ నిర్వహణ ఖర్చుతో కూడినది. ఈ రిగ్ పూర్తిగా ఆటోమేటెడ్‌గా, అధునాతన సాంకేతికతతో మానవ జోక్యం లేకుండా అత్యంత భద్రతతో పనిచేసే విధంగా రూపొందించబడింది. రాబోయే రోజుల్లో ఎంఇఐఎల్ డ్రిల్లింగ్ టెక్నాలజీలో విప్లవాత్మక మార్పులను తీసుకురావడంలో కీలక పాత్ర పోషించనుంది." అని ఎంఇఐఎల్ పేర్కొంది. ఈ రిగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఒఎన్‌జిసి డైరెక్టర్ ఓం ప్రకాశ్ సింగ్, ఎంఇఐఎల్ వైస్ ప్రెసిడెంట్- కాంట్రాక్ట్స్, డ్రిల్‌మెక్ డిప్యూటీ సిఇఒ మార్కో టోజ్జి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ లైఫ్ పాలసీల విక్రయాల్లో 131% వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో 131 శాతం వృద్ధితో 1.27 లక్షల వ్యక్తిగత పాలసీలను విక్రయించినట్లు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఓ ప్రకటనలో తెలిపింది. రిటైల్ పాలసీల్లో 7.3 శాతం మార్కెట్ వాటాను చేరుకున్నట్లు పేర్కొంది. నూతన వ్యాపార ప్రీమియం వసూళ్లు 57 శాతం పెరిగి రూ.212 కోట్లుగా నమోదయ్యినట్లు వెల్లడించింది. జూన్ ముగింపు నాటికి కంపెనీ అసెట్ అండర్ మేనేజ్‌మెంట్ (ఎయుఎం) రూ.11,841 కోట్లకు చేరింది.

ఏడాదికి రూ.12 లక్షల వేతన ప్యాకేజీ : ట్రైడెంట్ గ్రూపు

న్యూఢిల్లీ : ప్రముఖ టెక్స్‌టైల్, ఫ్యాబ్రిక్ ఉత్పత్తుల తయారీదారు ట్రైడెంట్ గ్రూపు ఏడాదికి రూ.12 లక్షల వేతన ప్యాకేజీతో, 2 వేల మంది యువతని నియమించుకోనున్నట్లు తెలిపింది. ఇందుకోసం తక్షశిల కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొంది. ప్రధానంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుంచి కొత్త ఉద్యోగుల్ని ఎంపిక చేయనున్నట్లు వెల్లడించింది. ఐటిఐ, డిప్లొమా, ఇంటర్ విద్యను అభ్యసించిన యువతకు ఒక అద్భుతమైనన వేదికను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ట్రైడెంట్ గ్రూప్ ఛైర్మన్ రాజిందర్ గుప్తా తెలిపారు.

క్యూఐపితో రూ.200 కోట్ల నిధుల సమీకరణ

- శ్రేష్ట ఫిన్‌వెస్ట్ వెల్లడి

హైదరాబాద్ : ఫైనాన్సియల్ సొల్యూషన్స్ సంస్థ శ్రేష్ట ఫిన్‌వెస్ట్ క్యూఐపి ఇష్యూ ద్వారా రూ.200 కోట్ల నిధులను సమీకరించాలని నిర్ణయించింది. ఇందుకోసం ఆగస్ట్ 19న జరిగిన ఆ కంపెనీ బోర్డు భేటీలో ఆమోదం తెలిపింది. దీనికి పలు రెగ్యూలేటరీ సంస్థల ఆమోదం లభించాల్సి ఉంది. ఇందుకోసం రూ.1 ముఖ విలువ కలిగిన షేర్లను జారీ చేయనుంది. 2024 జూన్ త్రైమాసికంలో శ్రేష్ట ఫిన్‌వెస్ట్ 1634 శాతం వృద్ధితో రూ.39.50 కోట్ల రెవెన్యూ నమోదు చేసినట్లు ఇటీవల వెల్లడించింది.

ఒప్పో నుంచి ఎఫ్27 5జి ఆవిష్కరణ



న్యూఢిల్లీ : స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తుల కంపెనీ ఒప్పో మంగళవారం ఒప్పో ఎఫ్27 5జిని విడుదల చేసింది. మీడియా టెక్ డైమెన్సిటీ6300 చిప్‌సెట్, 5000 ఎంఎహెచ్ బ్యాటరీలో ఆవిష్కరించింది. 8జిబి ర్యామ్, 128 జిబి వేరియంట్ ధరను రూ.22,999గా, 256జిబి వేరియంట్ ధరను రూ.24,999గా నిర్ణయించింది. 50 ఎంపి ఒమ్నివిజన్ ఒవి50డి ప్రైమరీ కెమెరా, 32 ఎంపి సెల్ఫీ కెమెరాతో ఆవిష్కరించింది.

హైటెక్ పైప్స్‌కు రూ.105 కోట్ల ఆర్డర్

హైదరాబాద్ : పలువురు కీలక ఖాతాదారుల నుంచి రూ.105 కోట్ల ఆర్డర్ దక్కినట్లు స్టీల్ ట్యూబ్స్, పైప్స్ కంపెనీ హైటెక్ పైప్స్ వెల్లడించింది. పునరుత్పాన ఇంధన రంగం నుంచి ఇఆర్‌డబ్ల్యు స్టీల్ పైపుల కోసం ఆర్డర్లు వచ్చాయని పేర్కొంది. ఈ కీలక ఒప్పందాలు స్థిరమైన ఇంధన పరిష్కారాల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను ప్రతిబింబిస్తాయని ఆ కంపెనీ పేర్కొంది. పునరుత్పాదన ఇంధన పరిశ్రమకు మద్దతు ఇవ్వడానికి తమ నిబద్ధతను నొక్కి చెబుతున్నాయని హైటెక్ పైప్స్ ఛైర్మన్ అజయ్ కుమార్ బన్సల్ పేర్కొన్నారు. తమ క్లయింట్లు హైటెక్ పైప్స్‌పై ఉంచిన విశ్వాసానికి నిదర్శనమన్నారు.

మార్గదర్శి కేసులో పత్రికల్లో నోటీసులివ్వాలి : హైకోర్టు

నవతెలంగాణ-హైదరాబాద్

మార్గదర్శి ఫైనాన్షియర్లు చందాదారులకు నగదు ఇచ్చిందో? లేదో? వినియోగదారుల నుంచి తెలుసుకునే నిమిత్తం మూడు పత్రికల్లో నోటీసులివ్వాలని హైకోర్టు ఆదేశించింది. తెలుగు, హిందీ, ఆంగ్ల పత్రికల్లో బాగా ప్రచారం జరిగేలా నోటీసులివ్వాలని ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రీకి మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ధర్మాసనం ఆదేశించింది. విచారణ సెప్టెంబర్ 11కు వాయిదా వేసింది. మార్గదర్శిపై కేసును ఉమ్మడి హైకోర్టు 2018 డిసెంబర్ 31న కొట్టివేస్తూ ఇచ్చిన తీర్పును మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం రద్దు చేసింది. ఈ కేసును తెలంగాణ హైకోర్టు విచారణ చేయాలంది. మార్గదర్శి డిపాజిట్ల సేకరణకు అధికారం లేదనీ, చట్ట వ్యతిరేకంగా చేసిందని ఇప్పటికే ఆర్‌బీఐ కౌంటర్ వేసింది. చట్టంలోని 45(ఎస్)ను ఉల్లంఘించినట్టు ఆర్‌బీఐ పేర్కొంది.

స్పాంజ్ ఐరెన్ యూనిట్స్ ఉన్నాయో లేదో చెప్పండి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వ్యవసాయ భూములు, నివాస ప్రాంతాల్లోని స్పాంజ్ ఐరన్ యూనిట్లు ఇంకా ఉన్నాయో లేదో, వాటి వల్ల కాలుష్యం వెలువడుతుందో లేదో చెప్పాలని రాష్ట్రానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కోడిచర్ల, తీగాపూర్, గుండ్లపట్లపల్లి, రంగారెడ్డిగూడ అప్పాజీపల్లి తాండా గ్రామాల్లోని స్పాంజ్ ఐరన్ పారిశ్రామిక యూనిట్ల వల ప్రజారోగ్యం దెబ్బతింటోందంటూ టి.రవీందర్‌రెడ్డి అనే వ్యక్తి 2005లో వేసిన పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన డివిజన్ బెంచ్ మంగళవారం విచారించింది. ఆ పరిశ్రమలు ఇంకా కొనసాగుతున్నాయో లేదో చెప్పాలని ఆదేశించిన ధర్మాసనం తదుపరి విచారణను సెప్టెంబరు రెండో తేదీకి వాయిదా వేసింది.

మెఘా ఇంజనీరింగ్ సంస్థపై ఔదార్యమెందుకు?

- మాజీ మంత్రి కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సుంకిశాల ప్రమాదానికి కారణమైన మెఘా ఇంజనీరింగ్ కంపెనీపై సీఎం రేవంత్‌రెడ్డి ఔదార్యాన్ని చూపుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఆ సంస్థను బ్లాక్ లిస్ట్ చేయాలనీ, సుంకిశాల ప్రమాదంపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు. ఆ కంపెనీపై చర్యలు తీసుకోకుండా రూ.4,350 కోట్ల కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును సీఎం అప్పజెప్పనున్నారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే మెఘా ఇంజనీరింగ్ కంపెనీని తెలంగాణ సంపద దోచుకుంటున్న ఈస్ట్ ఇండియా కంపెనీగా అభివర్ణించిన సీఎం ఈరోజు మేఘ సంస్థ పైన ఎందుకింత ప్రేమ చూపిస్తున్నారో ప్రజలకు తెలిపాలని డిమాండ్ చేశారు.

ఇక ఆర్డీసీ 'టోల్' వసూళ్లు ?

- వచ్చే ఆదాయంతో అప్పుల చెల్లింపు !
- బ్యాంకర్లకిదే హామీ
- రుణాల కోసం మార్గాలన్వేషణ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ(ఆర్డీసీ) వినూత్న ప్రయోగాలకు దిగేందుకు ప్రయత్నాలు చేస్తున్నది. అప్పులు పుట్టించి రోడ్లు వేసేందుకు అనేక మార్గాలను అన్వేషించే పనిలో పడింది. అందులో భాగంగా టోల్‌చార్జీల వసూలు ద్వారా వచ్చే ఆదాయాన్ని అప్పుల చెల్లింపునకు వినియోగించాలని భావిస్తున్నది. త్వరలో టోల్‌చార్జీల వసూళ్లపై స్పష్టత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) నిబంధన కారణంగా ఆర్డీసీ ఈ నిర్ణయానికి వచ్చింది. అప్పులతో వేసిన రోడ్ల ద్వారా ఆదాయ వనరులను సమకూర్చుకోవడంపైనే ప్రధానంగా ఆర్డీసీ వర్గాలు దృష్టి పెట్టినట్టు సమాచారం. అయితే, మరో బోర్డు సమావేశం జరిగితేనే అప్పుల సేకరణపై ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం లేదని తెలిసింది.



టోల్ ఆదాయం

రాష్ట్ర రహదారులపై టోల్ ద్వారా ఆదాయం సమకూరుతుందని తెలంగాణ స్టేట్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్(ఆర్డీసీ) అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర పరిధిలోని రహదారుల్లో కేవలం హైదరాబాద్-మంచిర్యాల రాజీవ్ రహదారి మాత్రమే పబ్లిక్, ప్రయివేటు పార్టనర్‌షిప్ కింద ఉన్నది. దాని పరిధిలో ఉన్న ఆరు టోల్ ప్లాజాల్లో నెలకు రూ.15 కోట్ల ఆదాయం వస్తున్నది. అయితే, ఈ రోడ్డు నిర్వహణను ఒక ప్రయివేటు వ్యక్తికి అప్పగించారు. ఆ కాలపరిమితి 2034 వరకు ఉన్నదని అధికారిక సమాచారం. ప్రస్తుతం అలా కాకుండా ప్రభుత్వమే రోడ్లను పూర్తిగా నిర్మించి, టోల్ కూడా వసూలు చేసుకోవాలనే భావనలో ఉంది. కొత్తగా రోడ్ల నిర్మాణం కోసమే కార్పొరేషన్ రుణం కోసం ప్రయత్నిస్తున్నది. అయితే, అప్పులు పుట్టాలంటే ఆర్‌బీఐ పెట్టిన నిబంధన ప్రకారం ఆదాయం సమకూర్చుకునేందుకు ఆర్డీసీ తంటాలు పడుతున్నది.

1.07 లక్షల కిలోమీటర్ల రోడ్లు

రాష్ట్రంలో ప్రస్తుతం అన్ని రకాల రహదారులు కలిపి 1,07,871.2 కిలోమీటర్ల మేర ఉన్నాయి. ఇందులో జాతీయ రహదారులు 3.6 శాతం ఉండగా, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ నిర్వహణలో 25.7 శాతం, పంచాయతీరాజ్ రహదారులు 62.4 శాతం, గ్రేటర్ హైదరాబాద్ రహదారులు 8.4 శాతం ఉన్నాయి. ఈ రహదారుల్లో 9.9 శాతం సిమెంట్ రోడ్లు కాగా, 52.6 శాతం థారు(డాంబర్) రోడ్లు, 8.5 శాతం కంకర రోడ్లు(మెటల్), 29.0 శాతం మట్టి (నాన్‌మెటల్) రోడ్లు ఉనికిలో ఉన్నాయి. కాగా రాష్ట్రంలోని ఆర్ అండ్ బీ పరిధిలో ఉన్న 25 వేల కిలో మీటర్లలో ఏ రోడ్లను విస్తరించాలన్న అంశంపై ఇప్పటికే అధికారుల మధ్య చర్చోపచర్చలు జరుగుతున్నాయి.

ఆర్‌అండ్‌బీ అధికారులు ఒక స్పష్టతకు వచ్చిన తర్వాత ఈ అంశాన్ని ప్రభుత్వానికి నివేదించి, అక్కడి నుంచి అనుమతి పొందిన తర్వాతే ముందుకు వెళ్లాలని ఆర్డీసీ అధికారుల ఆలోచనగా ఉంది. అయితే, ఈ ప్రక్రియ ముగిసేసరికి ఇంకో ఆరు నుంచి ఎనిమిది నెలల సమయం పట్టనుందని ఆర్‌అండ్‌బీ ఉన్నతాధికారులు చెబుతున్నారు.

బ్యాంకర్ల షరతులు

రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రంలోని మోడీ సర్కారు గత కొంతకాలంగా ఆర్థిక ఆంక్షలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ తరుణంలో అప్పులిచ్చేందుకు జాతీయ బ్యాంకులు వెనుకాడు తున్నాయి. అప్పులు ఎలా చెల్లిస్తారనే భయం సైతం బ్యాంకర్లను వేధిస్తున్నది. తాము రుణం ఇచ్చే నిధులతో చేసిన అభివద్ధి ద్వారా ఏ విధంగా ఆదాయాన్ని సమకూర్చుకుంటారన్న దానిపై స్పష్టత నివ్వాలని నిలదీస్తున్నాయి. అందుకు సంబంధించిన వివరాలు అందజేయాలని అడుగుతున్నాయి.

అయితే, ఇదివరకు ఇచ్చిన అప్పులే కాకుండా, కొత్త రుణాలు, తిరిగి చెల్లింపుల ఆదాయ వనరుల సేకరణపై బ్యాంకులకు వివరాలు అందించేందుకు ఆర్డీసీ మల్లాగుల్లాలు పడుతున్నది. కాగా, ఇది వరకే ఈ సంస్థ రోడ్ల అభివద్ధికి రెండు విడతలుగా రూ.2,600 కోట్ల రుణం తీసుకున్నది. వీటికి సంబంధించిన అసలు, వడ్డీ సక్రమంగా చెలిస్తున్న నేపథ్యంలో కొత్తగా మరో రూ. 800 కోట్ల మేర అప్పు కోసం ప్రయత్నిస్తున్నారు. కాగా టోల్ చార్జీల ప్రతిపాదనలను రేవంత్ సర్కారు అంగీకరిస్తుందా ? లేదా ? అనేది వేచి చూడాల్సిందే.

పేదలతో నాది పేగు బంధం

- వారి జీవితాల్లో మార్పు తేవడమే లక్ష్యం
- మెరుగైన శిక్షణ, సుస్థిర జీవనోపాధి కల్పిస్తాం : మంత్రి డాక్టర్ సీతక్క
- సెర్ప్ తో అవగాహన కుదుర్చుకున్న బ్రాక్ ఇంటర్నేషల్
- మూడేండ్ల పాటు నాలుగువేల పేద కుటుంబాలకు అండ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



పేదలతో తనది పేగుబంధమనీ, వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) స్పష్టం చేశారు. పేదరిక నిర్మూలన కోసం తమ ప్రభుత్వం చేస్తున్న పోరాటంలో పాలుపంచుకోవాలని స్వచ్ఛంద సంస్థలకు పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)తో పలు దేశాల్లో పేదరిక నిర్మూలన కోసం పనిచేస్తున్న బ్రాక్ ఇంటర్నేషనల్ అనే అంతర్జాతీయ సంస్థ అవగాహన కుదుర్చుకున్నది. తెలంగాణలోని కొమురం భీమ్ అసిఫాబాద్, ములుగు, నాగర్‌కర్నూల్, నారాయణపేట్, వికారాబాద్ జిల్లాల్లో ప్రయోగాత్మకంగా నాలుగు వేల అత్యంత పేద కుటుంబాలను గుర్తించి వారిని పేదరికం నుంచి బయటకి తెచ్చేలా బ్రాక్ పనిచేయనున్నది. మూడేండ్లపాటు ఆయా కుటుంబాలకు నైపుణ్య శిక్షణ ఇవ్వడంతో పాటు మెరుగైన జీవనోపాధి కల్పించి అన్ని రకాలుగా సహకారం అందించనున్నది. దానికి సంబంధిచిన విధివిధానాలపై చర్చ జరగ్గా మంత్రి సీతక్క పలు కీలక సూచనలు చేశారు. పేదరిక నిర్మూలన విధి విధానాలు నగరాల్లో రచిస్తే సరిపోదనీ, క్షేత్ర స్థాయిలో ప్రజలు ఆశిస్తున్నదానికి అనుగుణంగా కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా సమాజంలో ఇంకా అసమానతలు పెరగడం, పేదరికం ఉండటం బాధకరమన్నారు. ఆర్థిక రంగంలో దేశం దూసుకపోతున్నా నిరుపేదలకు, అట్టడుగు వర్గ ప్రజలు కనీస అవసరాలకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మారిన అవసరాల నేపథ్యంలో సామాన్యులు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని చెప్పారు. బహు రూపాల్లో ఉన్న పేదరికాన్ని అంతమొందించేందుకు తమ ప్రభుత్వంలో కలిసి పని చేయాలని స్వచ్ఛంధ సంస్థలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం, ప్రజా సంఘాలు, సేవా సంస్థలు అంకితభావంతో పని చేస్తే పేదరికం అనేది ఉండదన్నారు. పేదలకు నైపుణ్య శిక్షణ ఇచ్చి సుస్థిరమైన జీవనోపాధి కల్పించే దిశలో తమ ప్రభుత్వానికి చేయుతనివ్వాలని కోరారు. పేద కుటుంబాలకు అండగా ముందుకొచ్చిన బ్రాక్, ఇతర సంస్థల ప్రముఖులను మంత్రి అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, పలు జిల్లాల అడిషనల్ కలెక్టర్లు, డీఆర్డీఓలు, బ్రాక్ ఇంటర్నేషల్ సంస్థ ఇండియన్ హెడ్ శ్వేతా బెనర్జీ, ఆగాఖాన్ ఫౌండేషన్ సీఈఓ టిన్ని స్వహ్ని, ప్రధాన్, క్రిస్ప్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాఖీ రోజు ఉచిత ప్రయాణం ద్వారా మహిళలకు రూ.17 కోట్లు ఆదా : మంత్రి డాక్టర్ సీతక్క హర్షం

రాఖీ పండుగ రోజు రికార్డు స్థాయిలో ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలు వినియోగించుకోవడం పట్ల మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాఖీ పండుగ రోజు మొత్తం 41.74 లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయగా వారికి రూ. 17 కోట్లు ఆదా అయ్యిందని తెలిపారు. ఇది రాఖీ రోజు రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్ర మహిళలకు ఇచ్చిన కానుక అని పేర్కొన్నారు. మహాలక్ష్మి- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు.

అలయ్ బలయ్‌కి రండి

- ముఖ్యమంత్రికి గవర్నర్ దత్తాత్రేయ ఆహ్వానం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అక్టోబర్‌లో జరిగే అలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరు కావాలని సీఎం రేవంత్‌రెడ్డిని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కోరారు. ఈ మేరకు సీఎంను మంగళవారం కలిసి ఆహ్వానించారు. అక్టోబర్ 13న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు.

సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహమే ఉండాలి

- రాహుల్ గాంధీకి తెలంగాణ కవులు, కళాకారుల లేఖ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ అస్తిత్వ వైభవానికీ, స్వరాష్ట్ర ప్రతిపత్తికీ, స్వాభిమానానికీ ప్రతీక అయిన తెలంగాణ తల్లి విగ్రహం రాష్ట్ర సచివాలయం ముందుండడమే చారిత్రక న్యాయమని తెలంగాణ కవులు, కళాకారులు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రొఫెసర్ హరగోపాల్, టంకశాల అశోక్, అల్లం నారాయణ, గోరెటి వెంకన్న,మల్లేపల్లి లక్ష్మయ్య తదితరులు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మంగళవారం బహిరంగ లేఖ రాశారు. "సమైక్య రాష్ట్ర అస్తిత్వ ప్రతీకగా తెలుగుతల్లి విగ్రహం గతంలో సెక్రటేరియట్ ముందుండేది. తెలంగాణ స్వరాష్ట్రం సిద్ధించి నూతన సచివాలయ భవనం నిర్మాణం జరిగింది. ఈ నేపథ్యంలో నేడు సెక్రటేరియట్ ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఉండటమే చారిత్రక న్యాయం. సచివాలయానికీ, అమరవీరుల స్మారక కేంద్రానికి మధ్యనున్న స్థలంలో తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించాలని కవులు, కళాకారులు, పాత్రికేయుల పక్షాన రాహుల్ గాంధీకి విజ్ఞప్తి చేస్తున్నాం" అని లేఖలో పేర్కొన్నారు. సెక్రటేరియట్ ఎదురుగా తెలంగాణ తల్లిని పెట్టాల్సిన చోట భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టాలనే ప్రభుత్వ ఆలోచన పట్ల మాకు అభ్యంతరాలున్నాయని పేర్కొన్నారు."రాజీవ్ మీద మాకు గౌరవం ఉంది. నగరంలో ఆయన విగ్రహం పెట్టాలనే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన పట్ల మాకేమీ అభ్యంతరం లేదు. సెక్రటేరియట్ ముందు తెలంగాణ తల్లి ఉండవలసిన చోట కాకుండా మరెక్కడైనా ప్రతిష్ఠించండి" అని లేఖలో విజ్ఞప్తి చేశారు.

ఎస్సీ కన్వర్టెడ్ క్రిస్టియన్లకు న్యాయం చేయండి

- క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


ఎస్సీ కన్వర్టెడ్ క్రిస్టియన్లకు న్యాయం చేయాలని అణగారిన క్రైస్తవ జన సమాఖ్య కోరింది. ఈ మేరకు మంగళవారం సమాఖ్య జాతీయ కన్వీనర్ నాగళ్ల పోచయ్య ఇజ్రాయేల్, జాతీయ కో కన్వీనర్లు ఎం.వి.జాన్సన్, ఆంద్రూ జేవియర్‌లు హైదరాబాద్‌లోని క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ఎస్సీ హోదా తొలగించి బీసీ-సీ జాబితాలో చేర్చిన తర్వాత అన్ని విధాలుగా నష్టపోయినట్టు వారు తెలిపారు. ఎస్సీల నుంచి కన్వర్టెడ్ బుద్దిస్టులు, సిక్కులకు వారి హక్కులను పునరుద్ధరిస్తూ ఎస్సీ జాబితాలో చేర్చినప్పటికీ క్రైస్తవులైన ఎస్సీలను మాత్రం చేర్చలేదని చెప్పారు. బీసీ-సీ జాబితాలో ఉన్న దళిత క్రైస్తవులకు న్యాయం చేసేందుకు ప్రత్యేక మంత్రిత్వశాఖ, కార్పొరేషన్, అసెంబ్లీ, లోక్‌సభ సీట్లలో ప్రత్యేక నియోజకవర్గాల రిజర్వేషన్ కల్పించాలని కోరారు. వీటి సాధన కోసం కార్పొరేషన్ ఛైర్మెన్ దీపక్ జాన్ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

బాధ్యతలు చేపట్టిన ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షులు వెంకటస్వామి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎన్‌ఎస్‌యూఐ నూతన అధ్యక్షులు వెంకటస్వామి యాదవ్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ స్థానంలో ఇటీవల అధిష్టానం ఆయన్ను నియమించింది. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్‌ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

వెనిజులాపై అమెరికా అబద్ధాలకు ఎదురుదెబ్బ



వెనిజులా : వెనిజులాలో జూలై 28న జరిగిన 2024 అధ్యక్ష ఎన్నికలు అంతర్జాతీయంగా ఆందోళనను రేకెత్తించాయి. కరేబియన్ దేశంలో గతంలో జరిగిన ఎన్నికల మాదిరిగానే అమెరికా, దాని మిత్రదేశాలు ప్రతిపక్షానికి మద్దతు ఇవ్వడంతో స్పష్టమైన విభజన ఉద్భవించింది. అయితే బహుళ ధ్రువ ప్రపంచ క్రమంలో అభివృద్ధి చెందుతున్న దేశాలు అధ్యక్షుడు నికోలస్ మదురోకు మద్దతు ఇస్తున్నాయి. 2018 ఎన్నికల నుండి అమెరికా, దాని మిత్రదేశాలు మదురో అధ్యక్ష పదవి చట్టబద్ధతను వివాదాస్పదం చేస్తున్నాయి.

దేశంలోని చాలా పోలింగ్ కేంద్రాల నుండి పోల్ పరిశీలకులు సేకరించిన అధికారిక లెక్కల షీట్ల కాపీలను ప్రతిపక్షం విడుదల చేసింది. షీట్‌లు గొంజాలెజ్‌కు 80 శాతం భారీ విజయాన్ని చూపాయి. ఈ అబద్ధాన్ని ఇప్పుడు పాశ్చాత్య పత్రికలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. ఇంతలో నేషనల్ ఎలక్టోరల్ కౌన్సిల్ విడుదల చేసిన ఫలితాల్లో మదురో 52శాతంతో స్వల్ప విజయం సాధించాడు. ఫలితంగా ప్రతిపక్షాల నిరసనలు వ్యక్తమయ్యాయి. స్వతంత్ర మీడియా ప్లాట్‌ఫారమ్‌కు ఎన్నికలను కవర్ చేసిన ఎల్ సియుడాడానోతో ఒక రిపోర్టర్ డెనిస్ రోగాట్యుక్ ఇలా అన్నాడు: "అధ్యక్షుడు మదురో కోసం ముగింపు ర్యాలీలు గొంజాలెజ్, మచాడో కంటే ఆరు నుంచి ఏడు రెట్లు పెద్ద సమూహాలను ఆకర్షించాయి. మదురోకు 6,408,844 ఓట్లను చూపుతూ ఆగస్టు 2న సీఎన్‌ఈ విడుదల చేసిన రెండవ బులెటిన్ ఈ భావనతో సంపూర్ణంగా సరిపోయింది."

ఏది ఏమైనప్పటికీ, వెనిజులాలో పరిస్థితికి సంబంధించి మరింత ఆసక్తికరమైన వాస్తవం ఏమిటంటే, కారకాస్‌పై తనకు కావలసిన ఒత్తిడిని అనువర్తింపజేయడానికి అవసరమైన మద్దతును పొందడంలో అమెరికా విఫలమవుతోంది. ఇది ఒకప్పుడు అమెరికా సామ్రాజ్య పెరడుగా పరిగణించబడేది. ప్రస్తుత స్థితి అమెరికన్ సాఫ్ట్ పవర్ క్షీణతను చూపుతుంది. ఉదాహరణకు 2019లో బొలీవియాలో అంతర్జాతీయ జోక్యం తర్వాత పోలీసులు, సైన్యం నుంచి విస్తృతమైన ఒత్తిడి నేపథ్యంలో మాజీ అధ్యక్షుడు ఎవో మోరేల్స్ రాజీనామా చేయవలసి వచ్చింది. ఇలా జరగటం లాటిన్ అమెరికన్లకు మింగుడుపడలేదు. ఈ ప్రాంతంలోని మూడు ప్రముఖ దేశాలు - బ్రెజిల్, మెక్సికో, కొలంబియా - మదురోను ఖండించలేదు. వాస్తవానికి గతంలో 2019లో మోరేల్స్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించిన ఆర్గనైజేషన్ ఆఫ్ అమెరికన్ స్టేట్స్ (ఓఏఎస్) వెనిజులాలో పరిస్థితిపై తీర్మానాన్ని ఆమోదించడంలో విఫలమైంది. మదురోను ఖండిస్తూ 17 మంది సభ్యులు ఓటు వేయగా, బ్రెజిల్, కొలంబియాతో సహా 11 మంది గైర్హాజరయ్యారు. మెక్సికోతో సహా ఐదు ప్రతినిధులు సెషన్‌ను పూర్తిగా దాటవేశారు. దీన్ని ఆమోదించడానికి ఓఏఎస్ కి 18 ఓట్లు అవసరం.

ఎన్నికలలో "లోపాలను, అక్రమాలను" ఉదహరించే కూటమి ఉమ్మడి ప్రకటనను హంగేరీ నిరోధించిన తర్వాత యూరోపియన్ యూనియన్ కూడా మద్దతును కూడగట్టడంలో విఫలమైంది. అంతర్జాతీయ ఫోరమ్‌లు, మాఫియా దౌత్యం ద్వారా స్వతంత్ర ప్రభుత్వాలను అడ్డుకోవడానికి తన సాఫ్ట్ పవర్‌ను ఉపయోగించి లాటిన్ అమెరికాలో ప్రజాస్వామ్యం విచ్ఛిన్నమైందని అమెరికా ఆరోపించటం సర్వసాధారణం అయింది. ఇది తిరుగుబాటు తర్వాత తిరుగుబాటుకు దారితీసింది. దాని నేపథ్యంలో విధ్వంసం మరియు పేదరికం తప్ప మరేమీ మిగిల్చలేదు. ఏది ఏమైనప్పటికీ ప్రతిసారీ అమెరికా అబద్ధాలకోరుగా మిగిలిపోతోంది.

ప్రపంచ నమూనా

ఉక్రెయిన్ టాప్ జనరల్ నిరాశతో కుర్స్క్‌పై దాడి



ఎకనామిస్ట్

ఉక్రెయిన్ : ఉక్రెయిన్ టాప్ కమాండర్ అలెగ్జాండర్ సిర్‌స్కీ తన పదవిని రక్షించు కోవటానికి చివరి ప్రయత్నంగా రష్యాలోని కుర్స్క్ ప్రాంతంపై దాడికి ఆదేశించినట్టు ది ఎకనామిస్ట్ ఆదివారంనాడు రాసింది. సైనిక ఆపరేషన్‌ను రద్దు చేయమని ఆదేశిస్తారనే భయంతో లేదా వివరాలు లీక్ అవుతాయనే భయంతో కీవ్ తన పాశ్చాత్య మద్దతు దారులకు దాని ప్రణాళికల గురించి తెలియజేయలేదు. ఇప్పటి వరకు ఉక్రెయిన్ అతిపెద్ద సరిహద్దు చొరబాట్లకు సంబంధించిన ప్రణాళిక గురించి తెలిసిన మూలాల ప్రకారం, డాన్‌బాస్‌లో నాసిరకం ఫ్రంట్ కారణంగా ఆపరేషన్ ప్రారంభమయ్యే కొద్ది వారాల ముందు సిర్‌స్కీ ని తొలగించాలనే ఆలోచన పుంజుకుంది.

ఫిబ్రవరిలో తన పదవిని స్వీకరించిన సిర్‌స్కీ, అతనికి ముందున్న వాలెరీ జలుజ్నీ నుంచి "ఆదర్శ వారసత్వం కంటే తక్కువ వారసత్వంతో" పోరాడుతున్నాడని, అలాగే పాశ్చాత్య మద్దతులో జాప్యం ఉందని ద ఎకనామిస్ట్ పేర్కొన్నది. అదనంగా, అతను వ్లాదిమిర్ జెలెన్‌స్కీ ప్రభావ వంతమైన చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఆండ్రీ యెర్మాక్ నుంచి ఒత్తిడికి గురైనట్టు ద ఎకనామిస్టు రిపోర్ట్ చేసింది. ఉద్రిక్తతలు పెరిగేకొద్దీ "నిరాశతో పుట్టిన ఒక సాహసోపేతమైన జూదం"గా వర్ణించిన దానిని టేబుల్‌పై అనేక దృశ్యాలతో సిర్‌స్కీ రూపొందించాడు. వీటిలో కుర్స్క్ లేదా బ్రయాన్‌స్క్ సరిహద్దు ప్రాంతాలపై దాడులు లేదా రెండింటి కలయిక ఉన్నాయి. "ప్రధాన లక్ష్యం రష్యన్ దళాలను డాన్‌బాస్ స్ట్రాంగ్‌హోల్డ్ నుంచి దూరంగా ఉంచడం, భవిష్యత్తులో ఏదైనా చర్చల కోసం బేరసారాల చిప్‌లను సృష్టించడం" అని ద ఎకనామిస్ట్ కథనం పేర్కొంది. కమాండర్ కూడా అత్యంత గోప్యతకు కట్టుబడి ఉన్నట్టు నివేదించబడింది. ఎంపిక చేసిన అధికారుల బృందంతో మాత్రమే ప్రణాళికలను చర్చిస్తుంది. వ్లాదిమిర్ జెలెన్‌స్కీకి ఒకరిపై ఒకరు మాత్రమే పురోగతిని తెలియ జేస్తుంది. దీని అర్థం "పాశ్చాత్య మిత్రదేశాలు... ఉద్దేశపూర్వకంగా చీకటిలో ఉంచబడ్డాయి" అని ది ఎకనామిస్ట్ రాసింది.

ది ఎకనామిస్ట్ ఇలా పేర్కొంది "పశ్చిమ దేశాలు అభ్యంతరం చెప్పలేదు." అనేక మంది పాశ్చాత్య అధికారులు రష్యాపై దాడికి మద్దతు పలికారు. కీవ్‌కు "ఆత్మ రక్షణ హక్కు" ఉందని వాదించారు. కుర్స్క్ దండయాత్ర ప్రణాళికలో తమ ప్రమేయం లేదని అమెరికా నొక్కి చెప్పింది. అయితే, రష్యా భద్రతా మండలి మాజీ సెక్రటరీ నికోలాయ్ పట్రుషెవ్ వాషింగ్టన్ మద్దతు లేకుండా కీవ్ ఎప్పటికీ అలాంటి ఆపరేషన్ చేయడానికి సాహసించలేదని వాదించాడు. ఉక్రెయిన్‌కు ఆయుధాలు, సైనిక బోధకులు, గూఢచర్యాన్ని నాటో సరఫరా చేసిందని అన్నాడు. కీవ్ దళాలు సరిహద్దు ప్రాంతంలో రష్యాకు చెందిన కొంత భాగాన్ని ఆక్రమించే క్రమంలో తీవ్రంగా నష్టపోతోంది. ఇప్పటికే అనేక వందల మంది ఉక్రెయిన్ సైనికులు మరణించారు. ఎన్నెన్నో ఆయుధాలు నిర్వీర్యం అయ్యాయి.

నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించే కేసు విచారణ వాయిదా



నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

కృష్ణా నదీ పరీవాహ ప్రాంతంలో తెలుగు రాష్ట్రాల్లో నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) పరిధిలోకి తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సర్వోన్నత న్యాయస్థానం వాయిదా వేసింది. రెండు ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. అయినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఈ రెండు ప్రాజెక్టుల్లోని నీటిని విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగించేలా జీవో ఇచ్చింది. ఆ రకంగా విద్యుత్ ఉత్పత్తికి వాడుకుంటుంది. అయితే రాష్ట్ర పునర్విభజన చట్టం సెక్షన్ 87 ప్రకారం ఆ రెండు ప్రాజెక్టులు కెఆర్ఎంబి పరిధిలోనే ఉండాలి. ఆ రకంగా ఆ రెండు ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించాలని, అలాగే ఆ ప్రాజెక్టుల్లో నీటిని విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగించే విధంగా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవోపై స్టే విధించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అగస్టీన్ జార్జిలతో కూడిన ధర్మాసనం విచారించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది జయదీప్ గుప్తా వాదనలు వినిపిస్తూ రాష్ట్ర పునర్విభజన చట్టం సెక్షన్ 87 ప్రకారం ఆ రెండు ప్రాజెక్టులు కేఆర్ఎంబీ పరిధిలోకి తీసుకురావాలని కోరారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన విద్యుదుత్పత్తి జీవోపై స్టే విధించి మధ్యంతర ఉపశమనం కల్పించాలని కోరారు. రెండు ప్రాజెక్టుల పరిధిలో 59 అవుట్‌లైట్స్ ఉన్నాయని, అయితే మొదటి స్టేజ్‌లో 15 అవుట్‌లైట్స్ అప్పగించాల్సి ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ వాదనలు వినిపిస్తూ తమకు రిప్లై దాఖలు చేసేందుకు సమయం ఇవ్వాలని కోరారు. దీనికి అంగీకరించిన ధర్మాసనం సెప్టెంబర్ 9 వరకు సమయం ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం తరపున అడిషనల్ సొలిసిటర్ జనరల్ అశ్వర్య భాటి వాదనలు వినిపిస్తూ విభజన చట్టం ప్రకారమే తాము ఆ ప్రాజెక్టులను కేఆర్ఎంబీ పరిధిలోకి తీసుకొస్తూ గెజిట్ విడుదల చేశామని, అయితే దానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించిందని, తెలంగాణ ప్రభుత్వ వ్యతిరేకించిందని తెలిపారు. వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం తదుపరి విచారణను సెప్టెంబర్ 9కి వాయిదా వేసింది.

కోదండరామ్‌కు జాక్టో సన్మానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నూతనంగా ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన కోదండరామ్‌ను ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో కలిసి సన్మానించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సానుకూలంగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాక్టో చైర్మెన్ జి సదానందంగౌడ్, సెక్రెటరీ జనరల్ రాధాకృష్ణ, కోశాధికారి కె కృష్ణుడు, నాయకులు ఎం పర్వత్‌రెడ్డి, చైతన్య, జయబాబు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అప్పీళ్లను పరిష్కరించండి

- విద్యాశాఖ డైరెక్టర్‌కు టీఎస్‌జీహెచ్‌ఎంఏ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల అప్పీళ్లను పరిష్కరించాలని టీఎస్‌జీహెచ్‌ఎంఏ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రాజభాను చంద్రప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఆర్ రాజగంగారెడ్డి, కోశాధికారి బి తుకారాం మంగళవారం లేఖ రాశారు. 317 జీవో కేటాయింపుల తర్వాత బదిలీలు, పదోన్నతుల్లో సీనియార్టీ, స్పౌజ్ వంటి అంశాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రభుత్వానికి అప్పీళ్లను చేసుకున్నారని తెలిపారు. వాటిని పరిశీలించి పరిష్కరించాలని కోరారు. జీరో సర్వీసుతో ప్రధానోపాధ్యాయుల బదిలీలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఆ తర్వాత మిగిలిన అన్ని ఖాళీలనూ స్కూల్ అసిస్టెంట్లకు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులను ఇచ్చి భర్తీ చేయాలని కోరారు.

అత్తింటి వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

- రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో ఘటన


(ఫైల్)

నవతెలంగాణ-కందుకూరు

అత్తింటి వేధింపులు తాళలేక వివాహిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన రంగారెడ్డి జిల్లా కందుకూరు పోలీసుస్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంపట్నం మండలం ఆదిభట్ల గ్రామానికి చెందిన మంద సువర్ణ(33) కందుకూరు మండలం మాదాపురం గ్రామానికి చెందిన మంద శ్రీనివాస్‌తో 13 ఏండ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి మూడేండ్ల బాబు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. అయితే ఏడాది కాలంగా శ్రీనివాస్ గ్రామంలోని మరో మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ విషయంపై భార్యాభర్తల మధ్య పలుమార్లు గొడవలు జరిగాయి. 'నువ్వు చనిపో.. నేను వేరే మహిళను వివాహం చేసుకుంటా' అని శ్రీనివాస్ భార్యను వేధించేవాడు. భర్త శ్రీనివాస్, అత్త కళమ్మ, మామ పెంటయ్య, మరిది కిషన్ ప్రతిరోజూ సువర్ణను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేశారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి భర్త తాగి వచ్చి మళ్లీ భార్యతో గొడవ పడ్డారు. దాంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమె మరణానికి కుటుంబ సభ్యులే కారణమని గ్రామస్తులు సైతం ఆరోపించారు. తన చెల్లి మృతికి కారణమైన ఆమె భర్త, అత్తామామ, మరిదిపై కఠిన చర్యలు తీసుకోవాలని.. మృతురాలి అన్న ఆకస్‌పల్లి కృష్ణ చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సైదులు తెలిపారు.

భారీ భద్రత నడుమ 'ఉదయ్‌పూర్' బాలుడి అంత్యక్రియలు

జైపూర్ : రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో తోటి విద్యార్థి చేతిలో కత్తిపోట్లకు గురై మరణించిన బాలుడి అంత్యక్రియలు భారీ భద్రత నడుమ మంగళవారం నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజామును ముందుగా పోస్టుమార్టం అనంతరం బాలుడి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య బాలుడి నుంచి అశోక్ నగర్‌లో శశ్మానవాటిక వరకూ అంతిమ యాత్ర నిర్వహించారు. భారీ సంఖ్యలో ప్రజలు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. జిల్లా అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు ఊరేగింపు వెంట ఉన్నారు. ఊరేగింపు తరువాత బాలుడి తండ్రి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలు సమయంలో బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజలు నినాదాలు చేశారు. ఈ నెల 16న పాఠశాలలో కత్తిపోట్ల ఘటన జరిగిన తరువాత నుంచి ఉదయ్‌పూర్ పట్టణంలో మతపరమైన ఉద్రిక్తతలు నెలకున్నాయి. విద్యాసంస్థలను మూసివేశారు. మొబైల్ ఇంటర్నెట్‌పై నిషేధం కొనసాగుతోంది. కత్తిపోట్లకు గురైన బాలుడు నాలుగు రోజుల పాటు ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడి చివరికి సోమవారం మరణించాడు. కత్తిపోడిచిన విద్యార్థిన్ని జువైనల్ జస్టిస్ చట్టం కింద అదుపులోకి తీసుకున్నారు.

అది బూటకపు లేఖ !

- కోల్‌కతా కేసులో సీబీఐ వెల్లడి
- మాజీ ప్రిన్సిపల్ ఆర్థిక అవకతవకలపై పోలీసుల దర్యాప్తు



కోల్‌కతా : రాజకీయ ఒత్తిళ్ల కారణంగా కోల్‌కతా డాక్టర్ లైంగికదాడి, హత్య కేసు దర్యాప్తు నుంచి సీబీఐ వైదొలగుతున్నట్లు పేర్కొంటూ బయటకు వచ్చిన ఒక లేఖ నకిలీదని, నమ్మవద్దని సీబీఐ పేర్కొంది. ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఆ లేఖలోని విషయాలన్నీ అసత్యాలేనని సీబీఐ తెలిపింది. అందులోని సమాచారాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని స్పష్టం చేసింది. కోల్‌కతా క్రైమ్ బ్రాంచ్ డిఐజి, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఆకాష్ నాగ్ పేరుతో ఆ లేఖ వెలువడింది. సీబీఐ, డిఐజి కార్యాలయం, అవినీతినిరోధక శాఖ, కోల్‌కతా అనే లెటర్ హెడ్‌తో ఆ లేఖ సోషల్‌మీడియాలో సర్క్యులేట్ అవుతోంది. ఆ లేఖ, అందులోని సమాచారం పూర్తిగా బూటకమని, ఢిల్లీ సిబిఐ హెడ్‌క్వార్టర్స్ స్వయంగా ఈ కేసును దర్యాప్తు చేస్తోందని సీబీఐ విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. అసలు ఆకాష్ నాగ్ అనే పేరు గల వ్యక్తి సీబీఐలో లేరని స్పష్టం చేసింది.

ఆస్పత్రి, ప్రిన్సిపల్ ఆర్థిక అవకతవకలపై దర్యాప్తు

ఆర్‌జి కార్ మెడికల్ కాలేజీ, ఆస్పత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారంటూ వచ్చిన ఆరోపణలపై కోల్‌కతా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆస్పత్రిలో 2021 నుంచి జరిగిన ఆర్థిక అవకతవకలపై దర్యాప్తుకు నలుగురు సభ్యులతో బెంగాల్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది ఆ వెంటనే ఘోష్‌పై కూడా దర్యాప్తు ప్రారంభమైంది. ఈ విషయమై ఘోష్‌కు పోలీసులు సమన్లు జారీ చేసే అవకాశం వుంది.

ఐదు రోజుల పాటు బీజేపీ నిరసనలకు అనుమతి

డాక్టర్‌పై హత్యాచారానికి నిరసనగా బుధవారం నుండి ఐదు రోజుల పాటు కోల్‌కతా నరగంలోని శ్యామ్ బజార్ మెట్రోస్టేషన్ సమీపంలో ప్రదర్శన నిర్వహించడానికి బీజేపీని ఐదు రోజుల పాటు కలకత్తా హైకోర్టు అనుమతించింది. 300మంది కన్నా ఎక్కువమంది పాల్గొనరాదని, బుధవారం నుంచి ఆదివారం వరకు ఉదయం 12గంటల నుండి రాత్రి 9గంటల వరకు చేసుకోవచ్చని తెలిపింది. డాక్టర్‌పై జరిగిన అఘాయిత్యాన్ని ఖండిస్తూ ఏబీవీపీ కార్యకర్తలు బెంగాల్ ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్లారు. అక్కడ పోలీసులతో గొడవ పడగా పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి జరిపారు. 20మంది వరకు కార్యకర్తలను అరెస్టు చేశారు.

స్వాగతించిన బెంగాల్ గవర్నర్

కోల్‌కతా కేసులో సుప్రీంకోర్టు మంగళవారం జారీ చేసిన ఆదేశాలను బెంగాల్ గవర్నర్ ఆనంద్ బోస్ స్వాగతించారు. ఎంతో ఊరటతో యావత్ జాతి ఈ ఆదేశాలను విందని వ్యాఖ్యానించారు. కీలకమైన డిమాండ్లన్నీ నెరవేరినందున తమ సమ్మెను విరమిస్తున్నట్లు రామ్‌మనోహర్ లోహియా ఆస్పత్రికి చెందిన రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రకటించింది. సుప్రీం తీర్పును డాక్టర్స్‌ఫెడరేషన్ స్వాగతించింది.

ముంబయి టిస్‌లో పీఎస్ఎఫ్ నిషేధం అప్రజాస్వామ్యం

- నిషేధించే చర్యను ఖండించిన ఎస్ఎఫ్ఐ
- టిఐఎస్ విద్యార్థులకు అండగా ఉంటాం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ముంబయి టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్)లో ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫోరమ్ (పిఎస్ఎఫ్)ని నిషేధించడానికి బీజేపీ నేతత్వంలోని కేంద్ర ప్రభుత్వం, టిఐఎస్ అడ్మినిస్ట్రేషన్ తీసుకున్న చర్య అప్రజాస్వామికమని ఎస్ఎఫ్ఐ పేర్కొంది. ఈ సందర్భంగా పీఎస్ఎఫ్‌ని నిషేధించే చర్యను ఖండిస్తూ మంగళవారం ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విపి సాను, మయూక్ బిశ్వాస్ ప్రకటన విడుదల చేశారు. టిఐఎస్‌లోని ప్రగతిశీల, లౌకిక, ప్రజాస్వామ్య విద్యార్థుల సంస్థ అయిన ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫోరమ్ (పీఎస్ఎఫ్)ని నిషేధించాలని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిఐఎస్) అడ్మినిస్ట్రేషన్ తీసుకున్న నిర్ణయాన్ని ఎస్ఎఫ్ఐ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. పీఎస్ఎఫ్‌పై నిషేధం, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచేందుకు, విద్య, సామాజిక అంశాలకు సంబంధించిన సమస్యలను లేవనెత్తుతున్న విద్యార్థుల గొంతును అణచివేయ డానికి ఒక ప్రయత్నమని పేర్కొన్నారు. ఇది అప్రజాస్వామిక చర్య అని స్పష్టం చేశారు. పీఎస్ఎఫ్ విద్యార్థులలో ప్రజాస్వామ్య అవగాహనను కల్పించడం, వివిధ కార్యక్రమాలను నిర్వహించడం చేస్తూ, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఎస్‌సి, ఎస్‌టి, బీసీతో పాటు సమాజంలోని ఇతర అట్టడుగు వర్గాల విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేయడంలో చురుకైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. అధ్యయనాలు, నివేదికలు, విద్యాపరమైన ఉపన్యాసాలు, అడ్మిషన్స్ సమయంలో సహాయం వంటి వివిధ రూపాల్లో పీఎస్ఎఫ్ ప్రశంసనీయంగా విద్యార్థులకు సహాయపడుతోందని తెలిపారు.

ఎటువంటి సరైన కారణం లేకుండా టిఐఎస్ అడ్మినిస్ట్రేషన్ తీసుకున్న ఈ అప్రజాస్వామిక చర్యను చేపట్టడం ఆందోళనకరమని, కానీ కేవలం విద్యార్థి లోకాన్ని విభజించ డానికే చర్యను చేపట్టిందని ధ్వజమెత్తారు. పీఎస్ఎఫ్‌ని నిషేధించే నిర్ణయం ప్రజాస్వామ్య హక్కులు, భావప్రకటనా స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడిని పేర్కొన్నారు. అంతకుముందు, 2024 ఏప్రిల్‌లోని టిస్‌లో ఎస్-ఎస్ఎఫ్ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు, పీఎస్ఎఫ్ మాజీ ప్రధాన కార్యదర్శి, దళిత పీహెచ్‌డీ విద్యార్థి రామదాస్ ప్రిని శివానందన్‌ను కూడా చిన్న చిన్న కారణాలతో సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. బీజేపీ విద్యా విధానాలను విమర్శించినందుకు విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చైర్మెన్‌గా ఉన్న ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఆ విద్యార్థిని జాతీయ వ్యతిరేకిగా అభివర్ణించిందని ధ్వజమెత్తారు.

టిస్ అడ్మినిస్ట్రేషన్ నిరంకుశ వైఖరిని, టిఐఎస్ సొసైటీ చైర్మెన్‌గా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పాత్రను ఎస్ఎఫ్ఐ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. పీఎస్ఎఫ్‌పై నిషేధాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, రామదాస్‌ని తిరిగి పీహెచ్‌డీ నియమించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలు, విద్యాసంస్థల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విద్యా మంత్రిత్వ శాఖ విధానాలకు వ్యతిరేకంగా టిస్ అడ్మినిస్ట్రేషన్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు, ప్రజాస్వామ్య భావాలు కలిగిన పౌరులందరూ ఐక్యమై శక్తివంతమైన పోరాటాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను నిరసిస్తూ టిఐఎస్ విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు ఎస్ఎఫ్ఐ సంఘీభావంగా నిలుస్తుందని, ప్రజాస్వామ్య హక్కులు, సామాజిక న్యాయం కోసం వారి పోరాటానికి మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు.

స్వచ్ఛ్ బయో డీల్ పై సమగ్ర విచారణ చేపట్టండి

- ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ఫిర్యాదు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

అమెరికాకు చెందిన స్వచ్ఛ్ బయో కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న రూ.వెయ్యి కోట్ల డీల్ పై సమగ్ర విచారణ చేపట్టాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)ను బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలోని ఈడీ కేంద్ర కార్యాలయంలో ఆయన ఉన్నతాధికారులకు కంప్లైంట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి సోదరుడు జగదీశ్వర్ రెడ్డి పేరు మీద కార్పొరేట్ మంత్రిత్వ శాఖలో స్వచ్ఛ్ బయో కంపెనీ రిజిస్టర్ అయిందన్నారు. అమెరికాలోనూ జగదీశ్వర్ రెడ్డి అడ్రస్‌పై ఈ కంపెనీ ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం ఈడీ ఆఫీస్ ముందు క్రిశాంక్ మీడియాతో మాట్లాడారు. సీఎం అమెరికా పర్యటనకు కేవలం 15 రోజుల ముందు ఈ కంపెనీ రిజిస్టర్ అయిందన్నారు. ఇది క్విడ్ ప్రోకో లో భాగంగా ఉందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ అడ్రస్‌తో కంపెనీ రిజిస్టర్ చేశారని... అయితే యూఎస్ఏలో ఈ కంపెనీని ప్రకటించడం వెనక ఉద్దేశం ఏంటన్నారు. ఇందులో విదేశీ నిధుల ప్రమేయం ఉందా? మనీలాండరింగ్‌తో ఏదైనా సంబంధం ఉందా? అని సందేహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో కనీసం కంపెనీ బోర్డు కూడా లేదని, అలాగే రెసిడెంట్ అపార్ట్‌మెంట్ ఏరియాలో కంపెనీలు పెట్టడం కార్పొరేట్ చట్టాన్ని ఉల్లంఘించడమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూపై సంతకం చేసిన హర్ష పసునూరి, సీఎం సోదరుడి ఆర్థిక లావా దేవీలను బహిర్గతం చేయాలన్నారు. వీటితో పాటు ఏ విధంగా స్వచ్ఛ్ బయో డీల్ ద్వారా రూ. వెయ్యి కోట్లు పెడతారనేది వెల్లడించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన వ్యాపారానికి లబ్ధి చేకూర్చుకునేందుకు సోదరుడితో కలిసి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. ఈ అన్ని ఆధారాలతో ఈడీకి ఫిర్యాదు చేసినట్టు వెల్లడించారు. తన కంప్లైంట్‌ను ఈడీ స్వీకరించిందని...దీనిపై విచారణ చేపడతామని అధికారులు తెలిపార న్నారు.

రోడ్డు ప్రమాదంలో కవలలు మృతి


(ఫైల్)

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

కవలలుగా పుట్టిన వీరి బంధం.. మరణంలోనూ వీడలేదు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన ఖమ్మం జిల్లా రూరల్ మండలం మద్దులపల్లి వద్ద మంగళవారం జరిగింది. ఈ ఘటన పలువురిని కంటతడి పెట్టించింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నగరం 59వ డివిజన్ దానవాయిగూడెం కాలనీకి చెందిన అత్తులూరి నరసింహారావు, రమ దంపతులకు నవీన్ (22), మహేశ్ (22) కవలలు ఉన్నారు. దంపతులిద్దరూ కూలీ పనులు చేసుకుంటూ తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. నవీన్, మహేశ్ డిగ్రీ పూర్తి చేసి పోలీసు ఉద్యోగం కోసం ప్రిపేర్ అవుతూ ఖమ్మంలోని ఓ సెంటర్‌లో కోచింగ్ తీసుకుంటు న్నారు. కాగా, నవీన్, మహేశ్‌తో పాటు వారి స్నేహితుడు సుజాతనగర్‌కి చెందిన పవన్‌ను తీసుకొని ముగ్గురు కలిసి ద్విచక్రవాహనంపై కూసుమంచి మండలంలోని తమ బంధువుల ఇంటికి వెళ్తున్నారు. మార్గమధ్యలో మద్దులపల్లి వద్ద ఎదురుగా వస్తున్న టాటా ఏసీ ట్రాలీ ఆటో వీరు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దాంతో నవీన్, మహేశ్‌ల తలకు తీవ్రగాయాలై రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పవన్‌కి తీవ్ర గాయాలవడంతో చికిత్స కోసం ఖమ్మంలోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటనా స్థలాన్ని సీఐ రాజు, ఎస్ఐ రామారావు సందర్శించి పరిశీలించారు. మృతదేహాలను అన్నం శ్రీనివాసరావు సహకారంతో పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

డెంగ్యూతో చిన్నారి మృతి

- వార్డును సందర్శించిన మెడికల్ ఆఫీసర్

నవతెలంగాణ-తొర్రూరు



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని 12వ వార్డులో డెంగ్యూ ఫీవర్‌తో చిన్నారి (4) మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన గూడ అమల, అశోక్ దంపతుల చిన్న కూతురు హాద్విక (4) గత మూడు రోజుల నుంచి జ్వరం రావడంతో హన్మకొండలోని ఓ ప్రయివేట్ హాస్పటల్‌కు తీసుకెళ్లారు. ఇక్కడ వెంటనే డెంగ్యూ టెస్ట్ చేయలేదు. ఈక్రమంలో జ్వరం విపరీతంగా పెరగడంతో ఈనెల 18న డెంగ్యూ టెస్ట్ చేయగా పాజిటివ్ వచ్చింది. దాంతో ఎంజీఎంకు తీసుకెళ్లాలని చిన్నారి తల్లిదండ్రులకు హాస్పటల్ వైద్యులు తెలిపారు. వెంటనే ఎంజీఎంకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతిచెందింది. ఈ సంఘటనపై స్థానిక మెడికల్ ఆఫీసర్ జ్వలిత వార్డును సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డెంగ్యూ రిపోర్టులో క్షుణ్ణంగా పరిశీలించామని, పాజిటివ్ వచ్చినా.. ప్లేట్‌లెట్స్ తగ్గినట్టు ఏ రిపోర్టులో లేదన్నారు. హార్ట్‌లో చిన్న రంధ్రం ఉందని డెత్ రిపోర్టులో ఈ రెండు కారణాలు బయటికి వచ్చాయని స్పష్టం చేశారు. మున్సిపల్ పరిధిలో ప్రతిరోజు ఆశా వర్కర్లు జ్వరాలపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందొద్దని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించాలని కోరారు.

రెన్యూవల్ చేసుకున్నా మాఫీ కాలే..

- అధికారుల నిర్లక్ష్యం వల్లే తమకు నష్టం
- రుణమాఫీపై రైతుల ఆందోళనలు



నవతెలంగాణ- విలేకరులు

సకాలంలో లోన్ రెన్యూవల్ చేసుకున్నా బ్యాంకు సిబ్బంది నిర్లక్ష్యంతో తాము రుణమాఫీకి దూరమయ్యామని పలువురు రైతులు నిజామాబాద్ జిల్లా మోస్రాలోని కెనరా బ్యాంక్ ఎదుట ధర్నా చేపట్టారు. కామారెడ్డి జిల్లాలోని దోమకొండలో కెనరా బ్యాంక్ ఎదుట, సదాశివనగర్ మండలంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదుట నిరసన తెలిపారు. నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌ను రైతులు ముట్టడించారు. అనంతరం రాస్తారోకో చేపట్టారు. మూడు విడతల్లోనూ తమ పేర్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

> సకాలంలో క్రాప్‌లోన్ రెన్యూవల్ చేసుకున్నా.. కటాఫ్ తేదీ కంటే ముందే లోన్ తీసుకున్నా రుణమాఫీ కాలేదు.. అధికారుల నిర్లక్ష్యం.. ఆలస్యంగా నమోదు చేయడం వల్ల తాము నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీపై మంగళవారం బ్యాంకులు, సొసైటీల ఎదుట ఆందోళనలు చేశారు. అధికారుల తప్పిదాలతో తాము నష్టపోతున్నామని, అర్హులమైన తమకు సైతం రుణమాఫీ చేయాలని కోరారు.

ఖమ్మం జిల్లా వేంసూరు, కారేపల్లిలో తహసీల్దార్ కార్యాలయాల ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. అర్హులైన రైతులందరికీ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లి గ్రామస్తులు అర్హులైన తమకు రుణమాఫీ కాలేదని ఆగ్రహం వ్యక్తం చేసి రోడ్డుపై బైటాయించారు. కుభీర్ మండలంలోని మలేగాం గ్రామ రైతులు బైంసా వెళ్లే రహదారిపై రాస్తారోకో చేశారు.

కాగా, మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో రుణమాఫీ అందని రైతుల నుంచి రైతు వేదికలో దరఖాస్తులను మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ స్వీకరించారు. రుణమాఫీ కానీ రైతులు పట్టాదారు పాస్ బుక్ లేదా బ్యాంక్ స్టేట్‌మెంట్, బ్యాంక్ అకౌంట్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్‌లు అందించాలి సూచించారు. దరఖాస్తు చేసుకునే రైతులు తమకు సహకరించాలి కోరారు.



రుణమాఫీ చరిత్ర కాంగ్రెస్‌దే..!

- రైతులు ఆందోళన వద్దు.. అందరికీ వచ్చేలా చూస్తా
- ఈ పదేండ్లలో కేంద్రంలోని బీజేపీ రైతులకు చేసిందేంటి...?
- కేసీఆర్ ట్యూనింగ్.. కిషన్ రెడ్డి మ్యూజిక్..
- కాంగ్రెస్‌ను విమర్శిస్తే మీకు మీరే అవమానించుకున్నట్టే..!
- సెక్రెటేరియట్ ముందు బరాబర్ రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టి తీరుతాం : రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం 2005-06లో దేశం మొత్తం ప్రతి రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ అమలు చేసిందని, ఇప్పుడు చరిత్రలో దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసిన చరిత్ర తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిదేననిరవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతలతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతిపక్షాలు రైతాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని, రైతులు బీఆర్ఎస్, బీజేపీ చట్రంలో పడొద్దని సూచించారు. ప్రభుత్వం రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని, రుణమాఫీ కానీ రైతాంగం ఆందోళన చెందొద్దని మండల కార్యాలయాల్లో వ్యవసాయ అధికారులను కలిసి అప్లికేషన్ ఇవ్వాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణమాఫీ అమలు అయ్యేలా చూస్తారని స్పష్టంచేశారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిస్తామని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఆర్టీసీ చరిత్రలోనే గతంలో ఎప్పుడూ లేని విధంగా సోమవారం ఒక్కరోజే 64 లక్షల మంది ప్రయాణం చేశారని తెలిపారు. టికెట్ ద్వారా రూ.15 కోట్ల ఆదాయం వచ్చిందని, నిరంతరం శ్రమించిన ఆర్టీసీ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఆర్టీసీ నష్టాల నుంచి క్రమంగా గట్టెక్కుతున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో రూ. 1 లక్ష రుణమాఫీ చేయడానికి 5 సంవత్సరాలు పట్టిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే దశలో రైతు రుణమాఫీ పూర్తి చేసిందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులకు ఏం చేసిందనేది రైతులకు చెప్పాలన్నారు. పాపన్న విగ్రహం పెట్టాలని అంటున్న కేటీఆర్.. పదేండ్లు మీరు అధికారంలో ఉండి ఎందుకు పెట్టలేదని కేటీఆర్‌ను ప్రశ్నించారు. తప్పకుండా పాపన్న విగ్రహం పెడతామని హామీ ఇచ్చారు. కేసీఆర్ ట్యూనింగ్.. కిషన్ రెడ్డి మ్యూజిక్‌తో.. ఇద్దరూ కలిసి కాంగ్రెస్‌ని విమర్శిస్తే మీకు మీరే అవమానపర్చుకున్నట్లేనని అన్నారు. ఇద్దరూ కలిసి వచ్చినా పార్లమెంట్ ఎన్నికల్లో 8 సీట్లు దాటలేదని అన్నారు.

బరాబర్ రాజీవ్ గాంధీ విగ్రహం పెడతాం

సెక్రటేరియట్ ముందు బరా బర్ రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టి తీరుతామని మంత్రి పొన్నం తెలిపారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని టచ్ చేసే ధైర్యం ఉందా అని సవాలు విసిరారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని, ఆయన విగ్రహంపై మాట్లాడుతున్న కేటీఆర్.. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడా లన్నారు. సాంకేతిక టెక్నాలజీ విప్లవాన్ని తెచ్చిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని ప్రశంసించారు. హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రిగా సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహ పనులు పరిశీలించానన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి , సింగిల్ విండో చైర్మెన్ బులిసిటీ శివయ్య, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు, సామాజిక కార్యకర్త కర్ణకంటి మంజులరెడ్డి పాల్గొన్నారు.

హైడ్రాపై తెలంగాణ తరహా ఉద్యమం

- సచివాలయం ఎదుట బాధితులతో వంటావార్పు పెడతాం
- అనుమతిలిచ్చిన అధికారులు, కమిషనర్లపై చర్యలు తీసుకోండి
- పేద ప్రజల ఇండ్లను కూల్చటం సరిగాదు : కాటిపల్లి వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైడ్రా ఆలోచన బాగున్నప్పటికీ ఆచరణలో సరిగా లేదని బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. అది శిఖం భూమా? చెరువు భూమా? బఫర్ జోన్ భూమా? అనేవి ప్రజలకు తెలియదనీ, పైసాపైసా కూడబెట్టుకుని స్థలం కొనుక్కుని పేదలు కట్టుకున్న ఇండ్లను కూల్చడం సరిగాదని హితవు పలికారు. హైడ్రాపై తెలంగాణ ఉద్యమం తరహాలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. బాధితులతో కలిసి రాష్ట్ర సచివాలయం ఎదుట వంటావార్పు నిర్వహిస్తామనీ, ప్రజల పక్షాన పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. హెచ్ఎమ్‌డీఏ పరిధిలో భూమి ఉందా? లోన్లు వస్తాయా? లేదా? అని మాత్రమే ప్రజలు చూస్తారని తెలిపారు. అస్సలు రియల్టర్లకు అనుమతులు ఎవరిచ్చారు? లే అవుట్ వేయడానికి పర్మిషన్లు ఇచ్చిందెవరు? ప్రభుత్వ అనుమతులతోనే ప్రజలు గతంలో భూములు, ప్లాట్లు కొన్నారు కదా? ఇండ్లు కట్టుకునేందుకు అనుమతి ఎందుకిచ్చారు? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. అధికారుల పాత్ర లేనిదే బఫర్‌జోన్లు, చెరువు శిఖం భూములు రియల్టర్ల చేతుల్లోకి వెళ్లాయా? అని నిలదీశారు. ప్రభుత్వానికి తెలియకుండానే ఎఫ్టీఎల్ ప్రకారం డాక్యుమెంట్లు ఎట్లా తయారయ్యాయని అడిగారు. అనుమతులిచ్చిన అధికారులపైన రేవంత్ రెడ్డి, ఏవీ రంగనాథ్ ఏవిధమైన చర్యలు తీసుకుంటారో చెప్పాలని ప్రశ్నించారు. ఇష్టమొచ్చినట్టుగా డాక్యుమెంట్లు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైడ్రాలో కూలుతున్నవి సామాన్య ప్రజల ఇండ్లు మాత్రమేననీ, బలిసినోళ్ల ఇండ్లు కాదని స్పష్టం చేశారు. దమ్ముంటే నిబంధనలకు విరుద్ధంగా ఇండ్లు కట్టుకున్న మంత్రులు, కాంగ్రెస్ నేతల ఇండ్లు కూల్చాలని సవాల్ విసిరారు. నగరంలో చెరువులెన్ని ఉన్నాయనే దానిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2014లో 169 చెరువులుంటే నేడు 50కి తగ్గాయని చెప్పారు. 2014 నుంచి నేటి వరకు నగర శిఖం, బఫర్, చెరువుల భూములపైనా, లే అవట్లపైనా శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. కూల్చిన ఇళ్లకు నష్టపరిహారం చెల్లించాలనీ, అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పిదాలకు కారణమైన అధికారులను జైళ్లలో వేయాలని కోరారు.

అడవి జంతువుల మాంసంతోనే ముప్పు ?

- సెంట్రల్ ఆఫ్రికాలో ఎబోలా, మంకీపాక్స్‌లకు మూలాలు !
- ఆహార భద్రతతో ముడిపడిన వైనం

జెనీవా : ఎబోలా వైరస్ వ్యాధి (ఇవిడి), మంకీపాక్స్ వంటి వ్యాధులకు మూలాలు 1970వ దశకంలో సెంట్రల్ ఆఫ్రికాలోనే వున్నాయని, కలుషితమైన లేదా విషపూరితమైన అడవి జంతువుల మాంసం ద్వారా ఈ వ్యాధులు సంక్రమించి వుంటాయని భావిస్తున్నట్లు గతేడాది ప్రచురితమైన ఒక అధ్యయన పత్రం పేర్కొంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) కూడా దీన్ని గుర్తించింది. జంతువుల ద్వారా లేదా కలుషితమైన జంతువుల మాసం తినడం ద్వారా కూడా వ్యాధి వ్యాపించే అవకాశం వుందని తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. అయితే ఇక్కడ సబ్ సహారా ఆఫ్రికాలో అడవి జంతువుల మాంసానికి దూరంగా వుండలేరు. ఎందుకంటే ఆ ప్రాంతంలో దీనివల్లే ఆహారభద్రత వుంటుంది. పైగా సంస్కృతీ సాంప్రదాయాలను అనుసరించి కూడా ఈ ప్రాంతంలో ఈ మాంసం తింటారు. అటువంటపుడు జంతువులు, మానవుల మధ్య సంక్రమించే ఇన్ఫెక్షన్లను ఎలా నివారించగలుగుతారు? ప్రధానంగా ఉష్ణమండల, ఉప ఉష్ణమండల ప్రాంతాల్లో మానవ వినియోగం కోసం వేటాడిన భూ సంబంధమైన అటవీ క్షీరదాల మాంసం అని బుష్ మీట్‌ను నిర్వచించారు. ఇటువంటి క్షీరదాలు మొత్తం క్షీరదాల్లో కేవం 1.8శాతమే వుండగా, 70శాతానికి పైగా ఇన్ఫెక్షన్లు లేదా వ్యాధుల కేసులు దీనికి సంబంధించే నమోదవుతున్నాయని ఆ అధ్యయన పత్రం పేర్కొంది. సెంట్రల్ ఆఫ్రికా, పశ్చిమాఫ్రికా, ఆగ్నేయాసియాల్లోని చాలా ప్రాంతాల్లో ఈ మాంసం వినియోగం ఎక్కువ అని కనుగొన్నారు. ఈ మాంసాన్ని వినియోగించే టాప్ 10 దేశాల్లో ఈక్విటోరియల్ గినియా, గినియా-బిసావు, లైబేరియా, మలావి, సియర్రా లియోన్, లావోస్, ఉగాండా, వియత్నాం, కామెరూన్, కోట్ ది ఐవోరిలు వున్నాయి.